# త్యాగరాజ కీర్తనలు

## రెండవ భాగము

(స్వర సహితము)




స్వర సంకలనము :

'కళాప్రపూర్ణ' మంచాళ జగన్నాథ రావు

సంపాదకుడు :

వాద్రేవు పురుషోత్తం



తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ

# త్యాగరాజ కీర్తనలు

## రెండవ భాగము

(స్వర సహితము)

స్వర సంకలనము :

'కళాప్రపూర్ణ' మంచాళ జగన్నాథ రావు

సంపాదకుడు :

వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ప్రచురణ

PLACED ON THE SHELF
Date 2-6-7-96

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి
ప్రచురణ
సెప్టెంబర్ 1981
ప్రతులు 1,000

© T. T. DEVASTHANAMS,
TIRUPATI.

NR44 L67
35 M81.2

వెల : రు. 35-00

NR44 L67
35 M81.2

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE.
Acc. No 27202
Date
TIRUPATI.

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI
No. 2180 Dt.
LIBRARY

ప్రతులకు :
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ముద్రణ :
నాట్యకళ ప్రెస్
6-3-684, ఖైరతాబాద్,
హైదరాబాద్-500 004.

# ముందుమాట

సామవేద కాలంనుంచి గాంధర్వ వేదమనే ఉపవేదం సంగీతాన్ని గురించి ప్రచారంలో వుంది. ఆకాలంనుంచి భారతీయ సంగీతం ఒకటిగానే వుంటూ క్రీ. శ. పదమూడవ శతాబ్దం తరువాత చారిత్రక కారణాలవల్లనైతేనేమి, వీటితో రామామాత్యులు, సోమేశ్వరపండితులు తెచ్చిన మార్పులవల్లనైతేనేమి, అటు ఉత్తర భారత సంగీతం హిందుస్తానీ సంగీతపద్ధతిగాను, ఇటు దక్షిణాత్య సంగీతం కర్నాటక సంగీతపద్ధతిగాను వేర్పడి మహోన్నత శిఖరాల నందుకొన్నాయి.

కర్నాటక సంగీతంలో మొదటినుంచీ ధాతు (సంగీతం), మాతువు (సాహిత్యం) లకు సమాన ప్రాధాన్యత వుంటూ ఆధ్యాత్మిక చింతనకు, లౌకిక, అలౌకిక అనుభవాలకు సంగీతం ఒక సాధనంగా ఏర్పడింది. పదకవితాపితామహులైన అన్నమాచార్యులవారి నుంచి ఆధునిక వాగ్గేయకారులవరకూ సంగీతరచనలలో భక్తి సంగీతంపాలు అధికమే. మధురభక్తి పూరితాలైన అన్నమాచార్యులవారి శృంగారసంకీర్తనలు, క్షేత్రయ్యగారి పదములు మినహాయిస్తే, ఇంచు మించు దాక్షిణాత్య వాగ్గేయకారులందరూ భక్తితత్వాన్నే అవలంబన చేసికొని తమ రచనలను సాగించారు. సాంప్రదాయిక పద్ధతులలో ధాతు మాతువులతో సుసంపన్నంగా విలసిల్లే భక్తి సంగీతానికి మనది కాణాచి. తాళ్ళపాకకవులు, నారాయణతీర్థులు, భద్రాచలరామదాసులు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, త్యాగయ్య యింకా యెందరో వాగ్గేయకారుల రచనలు చెదురు ముదురుగా ప్రచారంలోవున్నాయి.

మన సంస్కృతి, వాఙ్మయము, లలితకళలు వీని పునరుద్ధరణకు, బహుళవ్యాప్తికి తిరుమల తిరుపతి దేవస్థానంవారు అనేకపథకాలను చేపట్టారు. అందులో భక్తిసంగీత ప్రచారంలో భాగంగా త్యాగరాజకీర్తనలు, నారాయణ తీర్థుల వారి తరంగాలు, అప్రచలిత వాగ్గేయకారుల రచనలు స్వరసహిత సంపుటాలుగా అచ్చువేయాలన్నది ఒక భాగమే.

నిజానికి కర్నాటక సంగీతాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనత త్యాగరాజ స్వామికే దక్కుతుంది. ఐతే యీనాడు దొరికిన ఏడువందల వరకు వున్న కీర్తనలైనా స్వరసహితంగా సంపుటాలుగా తెలుగులో లేవంటే ఆశ్చర్యం విచారం కలుగుతాయి. ఏదో ఒక పాఠం అచ్చులోలేని కారణంగా రాను రాను ప్రచారంలో త్యాగరాజకీర్తనల సంఖ్య తగ్గుతూ వస్తూండడమే కాక పాఠ భేదాలు యెన్నో తలయెత్తుతున్నాయి. ప్రముఖసంగీతవిద్వాంసులు, సంగీతవేత్త అయిన కళాప్రవీణ శ్రీమంచాళ జగన్నాధరావుగారు తమవద్ద వేలాదిసంఖ్యలో మన వాగ్గేయకారుల రచనలు ధాతుమాతువులతో అచ్చునకు సిద్ధంగావున్నాయంటే కొంత అతిశయోక్తిగానే తోచింది. ఈ విషయాన్ని ముందుగా వూహించేవనుకుంటా, మంచాళవారు

వ్రాతప్రతులనుకూడా కొన్ని తెచ్చి చూపించారు. అన్నమాచార్యులవారి కీర్తనలను మంచాళవారి ధాతుకల్పనతో మూడుసంపుటాలు తిరుమల తిరుపతి దేవస్థానంవారి ఆధ్వర్యంలోనే అచ్చు వేయడం జరిగింది. త్యాగరాజస్వామివారి కీర్తనలు ౫,౬ సంపుటాలుగా తేవాలని మా సంకల్పం. వీనిలో రెండవ సంపుటం మీ ముందు వుంది. ఈ సంపుటికి 'త్యాగరాజకౌముది' అనే శీర్షిక క్రింద పీఠిక వ్రాసియిచ్చిన ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ ఆవుల సాంబశివరావు గారికి ధన్యవాదాలు.

సహృదయలోకం యీ మా ప్రయత్నాన్ని యెంతగా ఆదరిస్తే అంతగా మా కృషి ఫలించినట్లుగా భావిస్తాం. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

"సంగీత శాస్త్రజ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా"



# త్యాగరాజ కౌముది

అవునుమరి త్యాగరాజునుండి వెల్లివిరిసింది వెన్నెల వెల్లువ. పున్నమి చంద్రుడు సాగరాన్ని తరంగ విన్యాసంతో పొంగించినట్లు, త్యాగరాజు గాన, రాగ, వాగ్గేయ మాధుర్యం రసలోకాన్ని రాగరంజితం చేసింది. ఆనంద డోలికల్లో ఊగించింది. పరవశింప జేసింది. అయినప్పుడు త్యాగరాజు నుండి ప్రవహించిన రాగసుధను కౌముది అనడానికి అభ్యంతరం ఏముంటుంది ? అలా అన్నప్పుడు కౌముదికే గౌరవం. కార్తీక పౌర్ణమినాటి వెన్నెలవన్నెలన్నీ, త్యాగరాజ సంగీత వైభవంలో నిండివున్నాయి కనుక.

త్యాగరాజు కాలం 1767 నుండి 1847 వరకు తలుచుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. 1750 నుండి ఒక శతాబ్దం పాటు వసుధైక సంగీతకళకే ఒక స్వర్ణయుగం. కర్నాటక సంగీత చరిత్రలో ఒక అధ్యాయాన్ని, ఔన్నత్యాన్ని సంతరించి పెట్టిన మూర్తిత్రయం–శ్యామశాస్త్రి (1761 - 1817), త్యాగరాజు (1767 – 1847), ముద్దుస్వామి దీక్షితులు (1776 – 1835) ఆ శతాబ్దంలోనివారు ముగ్గురూ తంజావూరు జిల్లాలోని తిరువారూరుకు సంబంధించినవారే! అలాగే యూరపులో రాగ విభావరిని పోషించిన బీథోవెన్, మోజార్ట్, మెండల్ సోన్, షోపైన్, షూబెర్ట్, వీబర్ ఆ కాలంనాటివారే! ఇది చూచినప్పుడు 'ఆ సమయంలో మానవాళి కళాహృదయం ఒక్కసారిగా పొంగిందా' అనిపిస్తుంది. వీరందరూ తమ సంగీత రచనలతో, ప్రయోగాలతో అపూర్వమైన ధాతుకల్పనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఆనాటినుండి ఈనాటివరకూ వారి ప్రభావం ఇటు దాక్షిణాత్య సంగీతంపైనా, అటు పాశ్చాత్య సంగీతంపైనా చెరగని ముద్రవేసింది.

ఈ ముగ్గురు ప్రముఖ వాగ్గేయకారులూ, తమిళ దేశంలో పుట్టి పెరిగి, గిట్టినా వారి గానసుధను అందించింది తెలుగు, సంస్కృతాలలోనే! తద్వారా తమిళ తెలుగు కళా హృదయాలలో సాన్నిహిత్యాన్ని కలిగించడమే కాక దక్షిణ భారతంలో, కర్నాటక సంగీతంలో ఐక్యతను, సారూప్యాన్ని, సామీప్యతను సృష్టించివెళ్ళారు. అంతకుముందు మధుర నాయకులు, క్షేత్రయ్యల ద్వారా ఆరంభమయిన ఈ సమ్మేళనం, ఈ వాగ్గేయకారత్రయంతో పరిపుష్టిని చెందింది. దాక్షిణాత్య సామీప్యతకు త్యాగరాజు ప్రభృతులు పట్టుకొమ్మలైనారు.

త్యాగరాజు మరణించి, మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్న 1947 నాటికి నూరేళ్లు మాత్రమే అయింది. కాని అంతటి వాగ్గేయకారుని జీవితం దాని వివరాలు మనకు పూర్తిగా తెలియవు. చరిత్ర రచన, పరిశోధన విషయాల్లో భారతీయులకు ఎప్పుడూ ఏమరుపాటే!

బీతోవెన్, మోట్జార్ట్ జీవితాలు పూస గ్రుచ్చినట్లు వివరించబడివున్నాయి. ఏయే ప్రభావాలు, ఏయే పరిస్థితులు, త్యాగరాజు జీవిత గమనాన్ని మలుచుకొంటూ వచ్చాయో, ఆయన సృష్టించిన సంగీత సౌరభాన్ని గుబాళింపజేశాయో స్పష్టంగా చెప్పలేకుండావున్నాం. అందుకనే, పదేపదే పండితులు ఈ విషయంలో శ్రద్ధ చూపుతున్నారు. శ్రమ తీసుకొని పరిశోధనలు జరుపుతున్నారు. ఇది సంతోషించ తగ్గ విషయం.

త్యాగరాజు సంగీతసృష్టి విశాలమైనదని అందరికీ తెలుసు. కాని మొత్తం వారి గళం నుండి ఎన్ని కీర్తనలు పుట్టుకువచ్చాయో రూఢిగా నిర్ణయంకాలేదు. వారి శిష్యులైన సుందర భాగవతార్, కృష్ణభాగవతార్ మొదలైనవారి నుండీ, ప్రశిష్యుల నుండీ సేకరించిన కీర్తనలు మెండు. ఇప్పటికి సుమారు 710 కీర్తనలు దొరికినట్లుగా పండితులు నిర్ధారణచేసారు అవి 103, 104 రాగాలను ఆశ్రయించుకొని ఉన్నట్లుగా కూడా అభిప్రాయం వ్యక్తమవుతూ వుంది.

ఈ రాగాల ప్రశంస వచ్చినప్పుడు ఒక సందేహం కలుగుతుంది. రాగకడలికి చెలియలి కట్టలు కట్టిన 'స్వరార్ణవ' గ్రంథం త్యాగరాజుకి లభ్యమయిందేమో అని కొంతమంది ఊహించు కుంటారు. ఎందువల్లనంటే 'స్వరార్ణవం'లోని రాగాలు కొన్ని ఆయన ఆలాపనచేశారు. వాటిని తీసుకొని కొన్ని కీర్తనలు అల్లారు. అలా జరిగివుంటే 'స్వరార్ణవం' కొంత సార్థకత చెందినట్లే.

పరిశీలన తెలిపేదేమిటంటే, త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు సంగీతరంగ ప్రవేశంచేసి ప్రతిభావ్యుత్పత్తులు సాధించి, సంగీతకళకు ప్రత్యేకమైన, విశిష్టమైన స్థానాన్ని సంతరించిపెట్టారు. అప్పటికి సంగీతం అన్యాశ్రయంగా వుండేది. ప్రత్యేక ప్రతిపత్తి లేక, నాట్యానికి ఒక భాగంగా వుంటూ వచ్చింది. నృత్త, నృత్యాలకు, అభినయానికి, అనువైన రచనలు బహుళ ప్రచారంలో వుండేవి. క్షేత్రయ్యగారి పదాల సొంపుకు ఇంపైన సహవాసిగా సంగీతం వర్ధిల్లింది. అంతకుముందే సుమారు రెండువందల సంవత్సరాల క్రిందట తాళ్ళపాకవారి సంగీత స్రవంతులు ప్రవహించాయి. సంకీర్తన ప్రధానాంశంగా తాళ్ళపాకవారి గాన మాధురి స్రవించినది. వీటిలో సాహిత్యభావం మెండుగావుండి, సంగీత భావం దానికి తోడుగా మాత్రమే వుంటూ వచ్చింది. క్షేత్రయ్యగారి పదవిలాసానికి, అభినయ విన్యాసానికి సరితూగే సంగీతస్థాయి కూడా కావలసి వచ్చింది. వారి పదాలలో సంగీత స్పృహ పెరిగింది.

అన్నమయ్యగారి తరువాత భక్తిసంగీతానికి పాదులుకట్టినవారు భద్రాచల రామదాసు, నారాయణ తీర్థుల వారూను. వారి రచనలు సరళంగావుండి భక్తకూటాలలో అనేక మంది చేరి భజనలు చేసుకోడానికి అనువుగా వుండేవి. అందుచేత అవి మిక్కిలిగా ప్రజాదరణ పొందాయి.

వీటికి తోడుగా యక్షగాన సరళి గొప్ప ప్రచారంలోకి వచ్చింది. జానపదులను సైతం అలరించి ఆకర్షించేకళ యక్షగానం. అన్ని కళలకు అది కాణాచి, అభినయం, నాట్యం, నృత్యం, సంగీతం వీటిని నడుపుతూ కథాగమనం వుండటంచేత యక్షగానం అందరినీ ఆకట్టుకొంటుంది.

ఇట్టిపరిస్థితులలో త్యాగరాజు ఉద్భవించాడు. ఆ ప్రభావం ఆయనమీద కనిపిస్తూనే వుంది. వారు స్వయంగా రెండు యక్షగానాలు రచించారు. అవి (1) నౌకాచరిత్ర, (2) ప్రహ్లాద భక్తివిజయం, అలాగే రామదాసు పలుకుబడికూడా వారిమీద కనిపిస్తుంది.

అయితే త్యాగరాజు కళావేత్త మాత్రమేకాదు–భక్తుడుకూడా. గొప్పకళను సృష్టించాలంటే, కళాకారునికి గొప్పదైన ఆవేశంవుండాలి. త్యాగరాజుకు అట్టి ఆవేశాన్ని కలిగించింది భక్తి. ఆ భక్తిలోనుండి వైరాగ్యం పెరిగింది. త్యాగరాజు పేరులోనే నిలబడివున్నాయి కదా త్యాగబుద్ధీ, వైరాగ్యమూను. ఆధ్యాత్మికత పెరిగి త్యాగరాజు వేదాంతి అయినాడు. త్యాగరాజు కీర్తనా సాహిత్యాన్ని మథించాలంటే వేదాంతశాస్త్రాన్ని, అలంకారశాస్త్రాన్ని అధ్యయనం చెయ్యాలి. ఆ సాహిత్యపు లోతులు అగాధాలుకావు కాని రసజ్ఞులకు, తాత్వికులకు నిరంతరానందాన్ని ప్రసాదించే కళాఖండాలుగా నిలిచేవున్నాయి.

త్యాగరాజకీర్తనలలో ప్రత్యేకతలు, సంగీతసౌరభంతోపాటు, సాహిత్యవైభవం, కవితాప్రాభవం, సంగీతభాగం అలావుంచి, ఆకీర్తనలు చదువుతూవుంటే గొప్ప సాహిత్యాన్ని, మహనీయమైన కవిత్వాన్ని ఆస్వాదిస్తూవున్నట్లు వుంటుంది. తెలుగులోని తియ్యదనాన్ని త్యాగరాజు నిరూపించాడు. గానానికి తెలుగు అనువైనదని వారి కీర్తనలు ఋజువుచేస్తున్నాయి. భావగాంభీర్యప్రకటనలో తెలుగు ఏ మాత్రమూ తగ్గిపోదని ఈ కృతులు స్పష్టం చేస్తున్నాయి. ప్రకృతీ, అందులోని భావాన్నీ, ఆవేశాన్నీ అందించడానికి సరిగ్గా సరిపోయే పదజాలంతో నిండివుంటుంది. ఆ భావానికి, ఆపదజాలానికి తులతూగే స్వరమాధుర్యం కుదిరివుంటుంది. త్యాగరాజు గొప్ప వాగ్గేయకారుడు మాత్రమేకాదు- కవీ, సాహిత్యవేత్తకూడాను.

అట్టి మహనీయమైన వాఙ్మయాన్ని పరిలపరచవలసివుంది. దాగివున్న సాహిత్యాన్ని బహిర్గతం చెయ్యవలసివుంది. తన బృహత్తరగాన, సృష్టిలో త్యాగరాజు ఎప్పుడు ఏకృతులను రచించాడో నిర్ణయించవలసి వున్నది. ఆయన అనుభూతులకు, కీర్తనలకు అవినాభావసంబంధం వుంది. దాన్ని కూలంకషంగా ఆవిష్కరించవలసివుంది!

ఆ ప్రయత్నాన్ని గొప్పవారైన పండితులు లోగడ చాలామంది చేసి వున్నారు. ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఈ సత్కార్యానికి పూనుకోవడం ఆనందించవలసిన విషయం.

అందుకు అన్నిటా అర్హులైన మంచాళ జగన్నాధరావుగారిని ఎంచుకున్నందుకు దేవస్థానంవారిని మెచ్చుకుంటున్నాను. జగన్నాధరావుగారు సంగీతకళకు అంకితమైన అపరత్యాగరాజు. సంగీతం తప్ప మరొక జీవితం ఎరుగని ఋషిపుంగవుడు. అహర్నిశాదులు ఆయనకు అదే యావ. అదే తపన. అదే కృషి. వారికి దృష్టిసన్నగిల్లింది. అట్టి అనుభవం అందరికీ దురదృష్టకరం. కాని మంచాళవారు ఈ అవరోధాన్ని ఒక సోపానంగా మలుచుకున్నారు. బహిరంగంగా చూడలేరు కనక, అంతర్ముఖులైనారు. త్యాగరాజు అంతర్ముఖుడై తాత్విక చింతనతో, భక్తిపారవశ్యంతో తన గాన లహరిని ఎలా ఆలపించాడో, అదేమార్గాన మంచాళవారు తమ సంగీత ప్రపంచాన్ని సృష్టించుకున్నారు. అందులో లీనమైపోయారు. పండితుడు, గాయకుడు, భక్తుడు, అన్నిటినీ మించి మంచి మనిషి అయిన జగన్నాధరావుగారికి త్యాగరాజ కీర్తనల సంకలన కార్యక్రమం అప్పగించడం గొప్పవిశేషం.

ఆ సంకలనాన్ని స్వర సహితంగా సంపుటాలుగా ప్రచురిస్తున్నారు. స్వరంతో పాటు, ఆయా కీర్తనల పుట్టుపూర్వోత్తరాలు, లోతుపాతులు, వాటిలోని సాహిత్య మాధుర్యం, సంగీతవైభవం— అన్నిటినీ మంచాళవారు కమ్మని తెలుగులో వివరించారు. ఇవి చదువుతూవుంటే "త్యాగరాజే స్వయంగా తన కీర్తనలకు వ్రాసిన వివరణాయిది" అనే భ్రమ పాఠకునికి కలుగుతుంది. జగన్నాధరావుగారికృషి, పాండిత్యం, కళానైపుణ్యం ఇందులో అక్షర రూపం ధరించాయి. సార్థకతను సంతరించుకున్నాయి.

ఆవుల సాంబశివరావు
ఉపాధ్యక్షులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం
వాల్తేరు.

15 మే 1981

# ప్రస్తావన

శ్రీమంతమైన భరతభూమిలో కొన్ని వందల సంవత్సరాలనుంచి తెలుగు వారు కళా సరస్వతిని తమ అమూల్యములైన కానుకలతో అలంకరిస్తూనే వున్నారు. దొరికినంత వరకు సంస్కృతాంధ్రములలో లక్షణగ్రంథములు అనేకములు తెనుగువారు రచించారు వీటిలో చాలా వరకు సంస్కృత గ్రంథములు దేశం నలుమూలల ప్రచారంలో వుండి ఇప్పటికి వివిధ దేశభాషలలో టీకా తాత్పర్యములతో అచ్చై నిలిచియున్నవి. సంగీతవాద్యములలో అనేకములగు పరిశోధనలు చేసి వాటిని భారతదేశమంతటను వాడుకొనడానికి వీలు కల్పించినదివారే. నేటికికూడా దక్షిణాదిని నిలిచివున్న సంగీతసంప్రదాయములు ప్రాచీన భారతదేశపు కళావైభవములే దీనికి కారణములు. చరిత్ర పరిశోధించిన వారికి స్పష్టముగనే తెలియవచ్చును. విదేశీయుల ఆక్రమణలు, వారి సామ్రాజ్య స్థాపనా ప్రయత్నములు. కొంతవరకు దక్షిణాదికి ప్రాకక పోవుటయే యిచ్చటి సంస్కృతియందు కలగలుపులు తక్కువగుటకు కారణమని చెప్పవచ్చును.

ఒకరితరువాత ఒకరుగా గడచిన శతాబ్దములలో మహానుభావులైన సంగీత తపస్వులు పుట్టుచు వారి రచనా స్రవంతులను శిష్యప్రశిష్యుల ద్వారా ప్రచారమునందుంచుచు నేటికి మన వరకు ప్రవహించునట్లు పోషించుచునే యున్నారు.

తాళ్ళపాకవారు, వారి తరువాత క్షేత్రజ్ఞులు, అటుపిమ్మట భద్రాచల రామదాసు, వారికి కొంచెమించుమించుకాలము వారను కొనదగు నారాయణ తీర్థులు, తరువాత మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, మొదలగు వాగ్గేయకారులు తమ సంగీత సాహిత్యవైభవముల ఛాయలను నేటికిని మనపై ప్రసరించుచునే యున్నారు. ఇట్టి వాగ్గేయకారుల ప్రభావములు ప్రసరించియే, శ్యామ శాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు, త్యాగరాజ స్వామివంటి మహానుభావులు అవతరించి నేడు మనము విని ఆనందించుచున్న సంగీత సృష్టిని చేయగలిగినారో యేమో!

నేడు మనము సంగీత త్రిమూర్తులని చెప్పుకొనుచున్న ముప్వురిలో, త్యాగరాజస్వామి వారి రచనలు, రచనారీతులు కొంతవరకు తక్కిన యిద్దరికంటె చాల అధికములనియే చెప్పుకొనవలెను. నిజమునకు అయ్యవారి సాహిత్యములను పరిశీలించెడి భాగ్యము కలిగినవారికి, అయ్యవారు నాదవిద్యారహస్యములను కూలంకషముగ నెరిగిన నాదోపాసకులనియు భక్తిజ్ఞాన వైరాగ్యములను త్రివేణీసంగమమును ప్రవహింపజేసిన రససిద్ధులనియు, భూతభవిష్యద్వర్తమానములను దర్శించిన ద్రష్టలనియు తోచక తప్పదు.

త్యాగరాజస్వామివారు సృష్టించిన సంగీత రస జగత్తు అలౌకికము. అయ్యవారి కాలము నాటికి కర్నాటక సంగీతము నాట్యమునకు ఒక అంగముగా రూపుదిద్దుకొని యున్నది. నాట్యమునందు తిరిగి నృత్యము, నృత్తము, అభినయము అను విభాగములకు అనువగు సంగీత సాహిత్యములు అనంతముగా వెలసి ప్రచారమునందు వేళ్ళుపాతుకొని నిలచియున్నవి.

సంగీతమనునది ఆముష్మిక, ఐహిక సంపాదనకు మూలమైనదేయైనను అందుగల రస ప్రవాహము ఐహికానందము వైపునకే ఎక్కువగా ప్రవహించుచుండుట ఆనాటు అధికముగనే యున్నదనుకొనవచ్చును. నృత్త నృత్యములకు కావలసిన గీత వర్ణ ప్రబంధ, దరు, తిల్లానలవంటి రచనలు కొంత ఎక్కువగానే వినబడుచుండెవి. అభినయమునకు అనువగు పదరచన కూడ నాటికి శిఖరస్థాయి నందుకొన్నది. అప్పటికే క్షేత్రజ్ఞులవారి పదములున్నత శ్రేణికి చెందినవై నిలద్రొక్కుకొనియున్నవి. రాజాస్థానములయందు విదుషీమణులైన నర్తకురాండ్రు నాట్య ప్రదర్శనములను ఇచ్చునప్పుడు ప్రక్కవాద్యములు వాయించుటయందును, ఇట్టి నర్తకురాండ్రకు విద్యగరపుట యందును, అభినయాదులు ప్రదర్శించుటకు కావలసిన భావ సంపద పెంపొందింప జేయు సాహిత్యమర్మములు చెప్పుటకును, విద్వాంసులగు పండితులు కృషి చేయుచుండెడివారు. ఇట్లు చేయుటయందు వారికి ఐహికములగు సుఖభోగములకు వలసినన్ని మార్గములు అనాడు యేర్పడి యుండెడివి. ఇట్లు ఆముష్మిక ఫలప్రదమైన సంగీతము, తన ప్రథమధ్యేయమును క్రమముగా పోగొట్టు కొనవలసిన దశకు రాదొడగినది.

మధురభక్తియను నొక సాంప్రదాయమును మహానుభావులైన జయదేవాదులు కొంత రూపునిచ్చి తీర్చిదిద్దినారు. వైష్ణవాచార్యులు అనేకులు తమరచనా వైదుష్యమును మధుర భక్తిసాంప్రదాయములతో నింపివైచిరి. ఇందొకింత హద్దులు తప్పిన శృంగారము కనబడుచున్నను లౌకికమగు విషయ వాసనాలంపటములకు దూరములుగా వారి రచనలు గౌరవింపబడుచుండెడివి. ఇట్టి రచనలు ముఖ్యముగా అభినయమునకు ఎంతగానో ఉపయోగపడుచుండెడివి. వీనియందు నాయికానాయక భావములను, విప్రలంభశృంగారాదులను ప్రదర్శించుటకు అనువులు ఏర్పడి యుండుటను, ముఖ్యముగా సౌందర్యవతులగు యువతులు ప్రదర్శించెడి అవకాశముండుటయు, ఇట్టి రచనలను మనోజ్ఞముగా పాడగల గాయనీగాయకులనాడు కోకొల్లలుగా తయారగు చుండుటయు వీటి ప్రచారమునకు ప్రధానకారణము లనుకొనవచ్చును.

మధురభక్తి సంప్రదాయములు కొంతవరకు వీరశైవుల పరమ మాహేశ్వరారాధన పద్ధతులతో కొంత కప్పబడి మరుగునపడ పోవుచున్న కాలమున తిరుపతి యందు తాళ్ళపాక వారి వంశము ప్రారంభమైనది. శ్రీవేంకటేశ్వరుని నాయకునిగా నెంచి యీ వంశస్థులు సుమారు పదివేలకు పైగా శృంగార, అధ్యాత్మ, వైరాగ్యకీర్తనములను తాముపాడి ఇతరులచే పాడించి ముఖ్యములగు అహోబిలము, శ్రీరంగము, సింహాచలము, శ్రీకూర్మము మొదలగు వైష్ణవ దేవాలయములయందు ఈ సంకీర్తనములను పాడెడివారిని, వీనిని అభినయించగల వారిని నిలిపెడి యాచారమును ప్రోత్సహించి తిరిగి యట్టివి నెలకొల్పి తాళ్ళపాకవారి రచనలు ఆయా దేవళములకు రాగిపట్టములపై వ్రాయించి విద్వాంసులను పంపి ప్రచారమునకు తెచ్చుటకు కావలసిన వన్నియు సమకూర్చుచుండెడివారు.

జయదేవుని గీత గోవిందము నాటినుండియు తాళ్ళపాక అన్నమాచార్యులవారి కాలమువరకు దొరకిన రచనలను కొంత పరిశీలించి చూచినచో సంగీతమనునది సాహిత్యమునందు

గల భావములను ప్రకటించెడి అభినయమునకు తోడుగా నున్నదేగాని వేరుగా లేదని తోచుచున్నది. అప్పటిరచనలు అంతర్గర్భితమగు భక్తిగల శృంగారమునే ఎక్కువగా కలిగియుండెడివి. సంగీత సాహిత్యములొకదానితోనొకటి పోటీబుపడక సాహిత్యమను రాజునకు సంగీతమనునది మంత్రిగా నుండి రాజాజ్ఞకు బద్ధుడగు మంత్రివలె ఒదిగి ఒదిగి యుండెడిది, కనుకనే మాత్రాఛందస్సుల యందు గల వీరి రచనలు బలమగు తాళపు కట్టుబాట్లతో నుండి యేరాగమునందైనను సాహిత్యభావమును తెలిసి పాడగలిగినవారు పాడినచో రక్తికట్టగలిగినవిగా నుండెడివి. ఇందుగల సంగీతము గమక వరికాదుల బరువులు, కాల, పై కాలపు సంగతి సందర్భముల బరువులు లేక సాహిత్యము ననుసరించెడి స్వరసందర్భములు కలిగి యుండెడివి.

ఇట్టి సాహిత్యపు బరువులను కొంతవరకు దించి, సంగీతపు సౌందర్యములను కొంతవరకు పెంచి నాటికాలమాన పరిస్థితులను గమనించి క్షేత్రజ్ఞులు పిటికి జతగా అభినయమును కూడ జోడించి కర్నాటక సంగీత సరస్వతిని తీర్చిదిద్దినారు. క్షేత్రజ్ఞులవారి పదములు చదివి యానందించెడి వారు. ఇది యొక అలౌకిక ఆనంద సాగరమని యందురు. పదములు పాడి ఆనందించెడివారు, ఒక్కొక్క రాగమునందు గల పదము ఆ రాగదేవతా స్వరూపమునకు సంపూర్ణ వివరణమందురు అభినయము తెలిసినవారు యివి యొక రసజగత్తునకు సోపానముల వంటివని యందురు, ఎంకిపాటలు వ్రాసి వన్నెకెక్కిన మహాకవి కీ. శే. నండూరి వెంకట సుబ్బారావుగారు "పద పదను చిత్తరువు'' అని ఊహా చిత్రములను కూడ చూడగలమని ఆనందించినారు.

ఇట్టి పదరచనా శిల్పమునకు తొలుదొల్త అన్నమాచార్యులవారు కొంతవరకు పునాదులను వేసినారని ఇటీవలనే బయల్పడిన తాళ్ళపాకవారి సంకీర్తన భండారము వలన మనకు తెలియ వచ్చుచున్నది. ఏలననగా అన్నమాచార్యులవారికి పూర్వము ఎట్టి సంగీత యోగ్యములగు రచనలుండెడివో తెలిసికొనుటకు ఆధారములు అంతగా దొరకుట లేదు. ఇచట నొక విషయము కొంత స్పష్టముగా చెప్పకొనక తప్పదు. పదమూడవ, పదునాల్గవ శతాబ్దములకు పూర్వము రచింపబడిన సంగీత గ్రంధములయందు తటను శ్రుతుల నిర్ణయములు, తాళదశప్రాణములు మొదలగు శాస్త్రవిషయములపై "వారిట్లు చెప్పిరి, అది తప్పు, వీరిట్లు చెప్పిరి, అదితప్పు. ఇట్లుండుట సరియైన నిర్ణయము'' అనుచు వాదోపవాదములు తప్ప అయా గ్రంధకర్తలకాలము నాటికి వాడుకయందున్న గీతకీర్తనాదుల లక్షణములుగాని, ఆయా కాలములనాటి వాగ్గేయకారుల రచనలుగాని, చరిత్రలుగాని, అప్పటివారు పాడుకొనెడి రచనల స్వరములు మొదలైన ఉపయుక్తములగు విషయములను వివరముగా ఎవ్వరును చెప్పియుండలేదు. కారణము బహుశః యిది శ్రవ్యవిద్య గనుక దీనిని వ్రాయుట అసాధ్యమనియో లేక వ్రాసినను ఉపయోగముండదని యెంచియో అప్పటివారు భావించి యుండవచ్చును కనుకనే అన్నమాచార్యులవారు సంకీర్తన లక్షణములను పర్చరచి అందు వివిధ విధములగు గేయ లక్షణములను, వాటి పేర్లను అందు గమనించవలసిన యితరవిషయములను సోదాహరణగా చెప్పియున్నారు.

అదృష్టవశమున తాళ్ళపాక వారి రచనలు తామ్రఫలకములపై మనకు నేడు లభ్యములగుచుండుటచే ఏల, జోల, శృంగార సంకీర్తనములు, ఆధ్యాత్మ సంకీర్తనములు, వైరాగ్యసంకీర్తనలు, తుమ్మెదపదములు, చందమామ పదములు, ఒకటియననేల, అనేకరకములగు గేయరచనా శిల్పములకు ఆధారములు కనబడుచున్నవి. దురదృష్టవశమున వీనికి సమకూర్చబడిన సంగీతము మాత్రము అంతరించి పోయినది, 'ఇట్లుండి యుండవచ్చును' అని యూహించుటతప్ప వేరు మార్గము లేదు.

ఈ శతాబ్దపు తొలిరోజులలో స్వరములను చదువుకొని పాడుకొనెడి విధమును కొంతవరకైనను తెలియ జేయుటకు అనువగు పద్ధతిని ఆచరణలోనికి తెచ్చి మహానుభావులగు వాగ్గేయకారుల రచనలను గ్రంధ రూపమున ముద్రించి నిలిపెడి ప్రయత్నములు జరిగినవి అప్పటికే ఎందరో మహానుభావుల రచనలకు సంగీతరూపములు నశించి పోయినవి. సాహిత్యములను మాత్రము టీకా తాత్పర్యములతో వ్రాసియుంచుకొనెడి వారైనను యుండుటవలన కొందరి గీత కీర్తనాదుల స్వరూపములు కొంతవరకైనను మనకు లభ్యములగుచున్నవి. మనముందు తరముల వారికి కొంతవరకైనను నేటికి గల, మహానుభావుల రచనలను స్వరసహితములుగా అందించెడి ప్రయత్నము చేయుట న్యాయమని తోచుచున్నది. ఇట్లు జరిగిన ప్రయత్నములలోనివే 1) 1840–59 ప్రాంతములలో ప్రారంభించబడి 1904 నాటికి వెలువడిన 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని', దీనియందు ముద్దుస్వామి దీక్షితుల తండ్రి తాతల పరంపరలలో గల వారి సంగీతరచనలన్నియు దీక్షితులవారి మనుమడగు సుబ్బరామ దీక్షితులవారు వారి స్వంతరచనలతో చేర్చి కూలంకషముగా ముద్రించుకొన్నారు. 2) 1880–90 ప్రాంతములలో తచ్చూరు సింగరాచార్య సోదరులు వారికింకొంత పూర్వులవియు, వారి సమకాలీనులవియు, వారివియు రచనలను నాటికి గల సంప్రదాయములు, పద్ధతులు మొదలగునవియును పుస్తకరూపమున ముద్రించినారు. ఈ శతాబ్దపు తొలిరోజులలో విద్వాంసులనేకులు తమ పాఠాంతరములను గ్రంధ రూపమున వెలువరించి సంగీత విద్యాపిపాసువులకు మహోపకారమును చేసినారు. ఇప్పుడు యిట్టి స్వరరచనా విధానము కొంత స్థాయీభావమునకు వచ్చి ముద్రణాది సౌకర్యములు ఇతోధికముగా పెరిగి గ్రంధములను ఉపయోగించెడి వారి సంఖ్యయు పెరిగి ప్రోత్సాహము ఎక్కువగా కనబడుచున్నది.

సంగీతమునందు గల ఆకర్షణ ప్రభావమునకు వశులు కాని వారుండరు. కనుక తాము ఉపదేశింపదలచిన విషయములను పాటలుగా చెప్పి, తాము పాడి, తమ శిష్య ప్రశిష్యులచే పాడించి, చదువను వ్రాయను నేర్వని వారికైనను కొన్ని మంచి విషయములను మనసునందు నాటునట్లు చేయుటకు మహానుభావులైన వాగ్గేయకారులు తమ రచనల మూలమున ప్రయత్నించిరనుటలో సందేహము లేదు. ఒక విషయమును చదివినప్పుడు కలిగెడి ఆనందముకన్న గేయరూపమున దానిని శ్రావ్యమైన కంఠస్వరము గలవారు పాడినప్పుడు వినెడి వారికి కలిగెడి ఆనందము అధికము. అనుభవైకవేద్యము ! దీనిని గుర్తించిన ప్రాచీనులు సంగీతమును ఆపాత మధుర మనియు, సాహిత్యమును ఆలోచనామృతమనియు చెప్పియున్నారు. మత ప్రచారము

నకును, మానసికౌన్నత్యమును పెంపొందించుటకును, మానవుని యందు గల దుష్ట ప్రవృత్తులను కొంత అదుపులో నుంచుటకును, క్షణికమగు మానవ జీవితమును అలౌకికమగు సంతోష సంపదలతో నింపుటకును సంగీతమును ఒక విశిష్ట సాధనముగా గుర్తించిన మన పెద్దలు ఆయా సందర్భములకు తగిన రీతిని గీత కీర్తనాది రచనలను సృష్టించుకొని యున్నారు.

భాష అక్షరముల కలయిక. ఇట్టి భాషను తీర్చిదిద్ది, సంస్కరించి, చందస్సులను నిర్మించి గద్య పద్యాత్మకములైన కావ్యములు, శాస్త్రములు సృష్టించుకొని అచంద్రార్కమగు కీర్తిని పొందిన వారు మన పూర్వులు. భాషయందు వేరు వేరు భావములను వ్యక్తీకరించుటకెట్లు అనంతములగు పద వాక్యము లేర్పడినవో అట్లే సంగీత శాస్త్రమునందు ఓంకార రూపమగు నాదమునకు సప్తస్వరములతో కూడిన స్థాయిలు, గమకములు మొదలగు కట్టుబాట్లను సృష్టించుకొని ఆనందించిన వారు మన పూర్వులు. ఏబది రెండక్షరములతో అనంతమగు వాఙ్మయము ఎట్లు సృష్టించబడుచున్నదో, అట్లే సప్తస్వరములు, స్థూలములగు పన్నెండు ధ్వనులుగలస్థాయి, వీటితో సంగీతమునందు రాగములను సృష్టించుకొని వానియందు గీత కీర్తనాదులను పాడుకొని ఆనందించిన వారు మన ప్రాచీనులు. వారు తీర్చిదిద్దిన యిట్టి మహత్తరమగు సంపదను క్షణ క్షణ పరివర్తనాత్మకమగు కాల ప్రవాహమున కరిగి నశింపకుండునట్లు కొంతవరకైనను ప్రయత్నించి నిలుపుటకు మార్గముల నన్వేషించుట మన కర్తవ్యము.

త్యాగయ్య వారు "కోలాహల సప్తస్వరముల గృహముల గురుతే మోక్షమురా" అని తమ శంకరాభరణ రాగమునందలి "స్వర రాగ సుధారస" అను రచనయందు చెప్పుచున్నారు. అట్లే యింకను కొన్ని రచనలయందు తాము ముక్తి మార్గమని నమ్మిన యీ విద్యయందుగల రహస్యములను వారు చెప్పుటయు గమనార్హము.

సంగీత విద్యయందుగల ఆముష్మిక మార్గమును అన్వేషించెడివారు అప్పుడును, యిప్పుడును, ఎప్పుడును మన మధ్య ప్రభవించుచునే యున్నారు. ఇట్టి వారిలో కొందరు ఆత్మార్థము తమ ఉపాసనను వినియోగపరచుకొందురు. కొందరు యిట్టి మహదానందకరమగు ముక్తి మార్గము లితరులకు పంచి యిచ్చుటకు ప్రయత్నింతురు. మరి కొందరు యీ విద్యను ఐహికములగు యితర విషయములకును జీవనోపాధికిని వినియోగింతురు. అట్టి వారిలో అయ్య వారు ఏ కోవకు చెందుదురో వారి ముఖారి రాగమునందుగల "సంగీతశాస్త్రజ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా" అను రచనము చెప్పుచున్నది. అను పల్లవియందు "శృంగార రసాద్యఖిల సార పూరిత రామకథానందాదియుత సంగీత శాస్త్రజ్ఞానము" అనుకొన్నారు.

ఇట్లనుటలో నొక పరమ సత్యము అలవోకగా ఉటంకించుకొన్నారు. సృష్టి స్థితి లయములను మూడు శక్తులును అవినాభావ సంబంధములగుటచే రామకథ యందుగల శృంగారము, భక్తి, ముక్తి మొదలగునవన్నియు మనసునందు నింపుకొని గానమునందు పాడి వినెడు వారిని తమతోపాటు తరింపచేయుటయే సంగీత శాస్త్రజ్ఞాన ఫలముగా లభించెడి సారూప్య

సౌఖ్యమని అయ్యవారి తాత్పర్యమై యుండవచ్చును. ఇట్టి జ్ఞానమును పొందిన వారికి కలుగ బోయెడి శుభములను గూర్చి చరణమునందు ఇట్లు వివరించియున్నారు. 'ప్రేమ' అనగా సర్వ జీవుల యందు సమాన దృష్టిగల ప్రేమ, 'భక్తి' తమకన్న అతీతమగు దివ్యశక్తి గల పరమాత్ముని గుర్తించి వానికి వినమ్రులగుటయే భక్తి. "సుజన వాత్సల్యము"— మానవాళికి మేలు చేకూర్చెడి నడవడిగల వారును, ఆదర్శప్రాయములును అగువారు సుజనులు. ఇట్టి వారి యెడ కలిగెడి వినమ్ర ప్రేమ దృష్టియే సుజన వాత్సల్యము ఇవి కల్గిన పిమ్మట అట్టి వారికి శ్రీమద్రమావర కటాక్షము కలుగును. ఇట్టి గుణములను పొందినవారు నియమబద్ధులై సద్బుద్ధి సత్కార్యముల యందును నిష్ఠ గలిగి యుందురు. అట్టి వారికి యశస్సు, ధనము కోరవలసిన యవుసరము లేకుండగనే లభ్యము కాగలవు. మానవుడు యశోధనములకై ఆదినుండి పాటుపడినచో వానికి జ్ఞానము నశించునని కాబోలు ముందుగా 'ప్రేమ, భక్తి, సుజన వాత్సల్యము, శ్రీమద్రమావర కటాక్షము, నేమ, నిష్ఠ' అనునవి ముందు సంపాదించుకొని యశోధనములయందు గల తబ్బిబ్బు లను తప్పించుకొనుడని కాబోలు అయ్యవారి హెచ్చరిక. తాము ఇట్టి సంగీతమును ఆరాధించి నారు. ఇట్లారాధించుటయందు నేర్పును అయ్యవారు కనబరచినారు. కనకనే "నేర్పుగల్గు త్యాగరాజు నేర్చినట్టి సంగీత శాస్త్ర జ్ఞానము సారూప్య సౌఖ్యదమే" అని యన్నారు. ఆము ష్మిక సాధనకు సంగీతమును వినియోగించిన నాదయోగి గనుక ఆ మహానుభావు డట్లనగలిగి నాడు.

అయ్యవారి కాలము నాటికి రాజ సభలయందు గాన విద్యకు కొంత గౌరవము లభించుచున్నను అది పాడి తరించెడి వారికి అంతగా అందుబాటులో నుండక కొంత క్లిష్టములగు మర్మములతో నిండి గురువుల కృప కల్గిననే వచ్చెడిదై, ఆ గురువుల కృపను సంపాదించుటకు ఎట్టి పనులకైనను సిద్ధపడిన వారికే తప్ప అన్యులకు వశము గానిదై యున్నది. అప్పటికి గాన విద్య, శృంగార రస పూరితములగు నాయికా నాయక భావములను వివరించెడి రచనలతో నుండెడిది. సాధారణముగా గోపికా కృష్ణుల ప్రణయ గాథలను వర్ణించెడివిగా రచన లసంఖ్యా కములుగా నాటి వాఙ్మయమున మనకు కనబడుచున్నవి వైష్ణవ సంప్రదాయమున యిట్టి రచన లకు గల ఆకర్షణను గమనించి కొందరు శైవులు తమ శివ దేవునికి కూడ యిట్టి లీలలను సృష్టించుకొని రచనలను చేసుకొన్నారు. అట్టి వాని యందలివే పంచరత్న కవి విరచితమగు "గీత శంకరము" మొదలగునవి. ఇంకను శివ తాండవమును వర్ణించెడి రచన లెన్నియో నాడు వెలసినవి కొంత సంస్కారము గల పండితులకు గాన విద్యను భక్తి మార్గమునకు తరలించి దీనిని, అభినయించెడి వారికి ఉప విద్యగా మాత్రము నిలిచి పోకుండ కాపాడవలెనను ఉద్దేశము కలిగి అట్టి ప్రయత్నములు నాడు కొంత సాగినట్లు తోచుచున్నది.

అగ్ని యనునది పూజించినచో పుణ్య ఫలప్రదమగును. తెలియని వారి చేతులయందు పడినచో వారిని, వారి పరిసరములను భస్మీపటలము చేయును. అట్లే శృంగారమనునది సృష్టికి మూలము. దానిని అలౌకికములగు తెరల మధ్య దాచి యుంచిననే ఐహిక సుఖప్రదమైనను, ఆముష్మిక చింతనమునకు దారి జూపెడిదియై మానవుల కుపయోగ పడును. అట్లు కానిచో

మానవుని యందలి నీచ ప్రవృత్తులను ప్రకోపింపజేసి వాని యధః పతనమునకు దారి తీయును. ఆధ్యాత్మిక శృంగార మనునది యూహించిన మహానుభావుల దృష్టి అతి విచిత్రము. స్త్రీ, పురుషుని యందు వాంఛించెడి సుఖము క్షణికమైనదే యైనను అది సర్వోన్నతము. దీనిని శాశ్వతముగా పొందుటకు జీవుడు తాను స్త్రీయై పరమాత్మను పురుషునిగా భావించి ఆ పరమ పురుషునికి దాసిగా, పత్నిగా, ప్రియురాలిగా తనను సమర్పించుకొని శాశ్వతమగు ఆ సుఖమును పొందుటయే ఆధ్యాత్మిక శృంగారతత్త్వము. జీవులు యిట్టి ప్రయత్నము అను సాధనను చేయుటయేమధుర భక్తి సంప్రదాయము. ఇది పరిణతి పొందని వారిని కొంత తప్పు త్రోవలను తొక్కించునదిగానే కనబడుచున్నది. ఐనను, జ్ఞానులు, తపస్వులు, ద్రష్టలు అయిన వాగ్గేయకారులనేకులు తమ అలౌకిక శృంగార సాహిత్యములతో పరమ పురుషునారాధించుకొని తరించినారు. అట్టి వారిలో జయదేవుడు, తాళ్ళపాక అన్నమయ్య, పెద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు, క్షేత్రజ్ఞులు, లీలాశుకుల యవతారమని చెప్పకొనదగిన నారాయణ తీర్థులు మొదలగువారు. వారి రచనా వైభవములతో ఇంకను మనకు సన్నిహితులుగానే యున్నారు. జీవాత్మ పరమాత్మల ఏకత్వమును సాధించుటకు ఇదియొక విశిష్ట మార్గము.

వైష్ణవ సంప్రదాయమునందలిదగు అధ్యాత్మ శృంగారము దైవభక్తి శూన్యులును సుజ్ఞాన హీనులునునగు వారికి సాధారణమగు కాముక క్రీడలవలెనే తోచును. అట్టి వారి సంఖ్య ఆనాడు అధికముగా నుండుట వలనను సంపన్నులు, ధనవంతులు, రాజులు మొదలగు వారు కళా పోషణ మను పేర కొంత యిట్టి వారిని ప్రోత్సహించుట వలనను, అయ్యవారివంటి మహానుభావులైన వాగ్గేయకారుల యావిర్భావమునకును. అట్టి వారు చేసిన ఆముష్మిక ఫలప్రదమగు సంగీత సృష్టికిని కారణములలో నొకటి కావచ్చును.

అప్పటికే భక్త కూటములు, భజన మందిరములు, దేవాలయ ప్రాంగణములయందు భక్తజన గోష్ఠులు, కొంత కొంత ప్రచారమునకు వచ్చుచుండుటయు, జరిగి యుండవలెను. నాడు భద్రాచల రామదాసు, నారాయణతీర్థ యతీంద్రులు మున్నగు వారి రచనలనేగాక, కొంత కొంత తాళ్ళపాక వారి రచనలు కూడ యీ భక్త బృందములలో పాడుకొనుచుండెడివారు. వారికి ఏక ధాతుకములు, ద్విధాతుకములునగు భక్తిరస పూరితములగు రచనలు పాడుకొనుటకు సులభ సాధ్యములుగా నుండెడివి. ఏలనగా, ఒకరు ఒక పంక్తిని పాడి విడువగా తక్కినవారు స్వర లయబద్ధముగా దానిని తిరిగి యనవలసి యుండుట వలన సంగీతపు బరువు అంతగా ఇందు ఒదుగుటకు వలను పడదు గదా! ఏమైనను నేటికిని తీర్థుల వారి తరంగములు రామదాసుల వారి రచనలు, మనకు కొన్నియైనను లభ్యములగుచున్నవనగా అది యిట్టి భక్త బృందముల కారణముననే యనుకొనుటకు సందేహాము లేదు.

అయ్యవారి చిన్నతనమునందు వారి మాతృశ్రీ రామదాసులు, పురందరదాసులు మొదలగు వారి రచనలు శ్రావ్యముగా గానము చేయుచుండెడి వారట కనుకనే అయ్యవారికి అప్పటికే మహా ప్రసిద్ధుడై రామ సాక్షాత్కారమును పొందిన భక్తులలో నొకరని కీర్తిగలిగిన భద్రాచల రామదాసులు, ప్రహ్లాద పరాశర నారద పుండరీకులతోపాటు ఆరాధనీయులైనారు.

వారు తమ కీర్తనములు కొన్నిటియందు "రామదాసుని రక్షించిన విధముగా నన్నేల రక్షింపవ"ని రామభద్రుని ప్రశ్నించుకొన్నారు. రామదాసులవారి ఏకధాతుక, ద్విధాతుక రచనలును అయ్యవారి దివ్యనామ సంకీర్తనములయందలి యట్టి రచనలను గమనించినచో చాలవరకు భాష, శైలి, సంగీతము రామదాసులవారి యడుగుజాడలలో నడుచుకొన్నట్లు తోచుచుండును.

అయ్యవారి కీర్తనములలో సంగీతపు బరువులను కొంత పెంచినవియు అనేకములు గలవు సుమారు వంద సంవత్సరములకులోపున, వెలసిన మహా విద్వాంసులు కొందరు అయ్యవారి రచనలకు ఈ సంగీతపు బరువులు యింకను అధికముగా పెంచిరని పెద్దలు చెప్పుదురు. ఏది యెట్లున్నను కృతి కీర్తనాదులకు సంగతులను చేర్చుకొనెడి పద్ధతి అయ్యవారి కాలమునుండియే ప్రారంభమైనదని అనుకొనవచ్చును.

అప్పటికి వాడుకయందు ఎక్కువగానున్న అభినయ విద్యకు అనుబంధముగా నుండెడి సంగీతమునందును వివిధ విధములగు భావములను అభినయమందు ప్రదర్శించుటకు అనువుగా సంగతులను వేయుటయనునది జరుగుచునే యుండియుండవచ్చును. అది భక్తిసంగీతమునందును చోటు చేసుకొనుట అయ్యవారి కాలమునుండి ప్రారంభమైనదేమో!

నేటికిని పదము, శ్లోకము మొదలగువానిని అభినయించునప్పుడు వేరు వేరు భావములను ప్రకటించుటకు ఒకే వాక్యమును పలుమార్లు పాడుచుండుట మనము గమనించుచునేయున్నాము. నేడు నాట్యము సంగీత సంపర్కమును పూర్తిగా పోగొట్టుకొనినట్లు కనబడుచున్నది. కనుకనే కర్ణ కఠోరములగు గొంతులతో ఒక వాక్యమును ఒకే స్వరములయందు భావ హీనములుగా ఉప విద్యా నిర్వాహకులు పాడుచుండగా బంగారు బొమ్మల వంటి సౌందర్యము గలిగి మనోజ్ఞమగు అభినయ విద్య నభ్యసించిన వారైన నర్తకులు నర్తకురాండ్రు నాట్యమును ప్రదర్శించుచున్నారు. ఇది చూచుటకు ఎంత బాగున్నను వినుటకు అతి పేలవముగా నుండుననుటలో సందేహము లేదు.

నిజమునకు ముక్తిసాధనములగు యీ విద్యలను వాటివాటికి కావలసిన హంగులను సమకూర్చుకొనిగాని ప్రదర్శించుట న్యాయముగాదు. ఇట్లే కంఠస్వరమునందు మార్దవము ఆకర్షణ విద్యయందు అధికారము లేనివారగు గాయకులు మహానుభావుల రచనలను అపభ్రంశములగు ఉచ్చారణలతో అర్థహీనమగు రణగొణధ్వనియా యనునట్లుండ ప్రదర్శించుచున్నారు. ఇట్టివి విని, చూచి ఆనందించెడి రసికలోకమునకును యిప్పుడు కొదువకనబడదు.

అయ్యవారి రచనలయందు మాటలు, వానికి తగిన స్వర సందర్భములు కలిగి కాల ప్రమాణములను తెలిసినవారు పాడి వినిపించదగిన రచనలెన్నియోగలవు. తిరిగి ఈ కాలప్రమాణమును సరిహద్దులు తప్పిపోవుటయు జరిగి కొంత కాలమగుచున్నది. సుమారు ఏబది యేండ్ల క్రిందట వినిన కొన్ని రచనలు నేడును వినుచున్నాము. అవి నానాటికి విమానవేగమువలె తమ గమ

నమునందలి వేగమును పెంచుకొనుచు వెనుకటి కాలమున విన్నవారికి 'యిదియేనా ఆ రచన' అనిపించెడి విధముగా రూపుమారివినబడుచున్నది. 'వెనుకటివారివలె పాడినచో నే దెవరువిందురు' అని కొందరు బుద్ధిమంతులు ప్రశ్నించుచుందురు. వెనుకటివారి రచనలట్లేయుంచి తమకు తోచినవి తామే రచించుకొని పాడుకొనవచ్చునుగదా. అట్లు చేయక వెనుకటివారి రచనలోని సౌందర్య శిల్పమును చెరిపి పాడుచేయుటకు మనకేమి అధికారముగలదని వీరికి తోచకుండుట శోచనీయము. ఉదాహరణకు పూర్వనిర్మిత మహా మందిరములవంటివి నేడు మనము నిర్మించుకొనుటలేదు అయ్యవారు చెప్పినట్లు 'వాసగుడిసెలయందే' మనము నివసించుచున్నాము. వీనిని మన యవసరములకు, మన యంతస్థులకు తగిన రీతిని ఏర్పరచుకొనుచున్నాము. తాజ్ మహాలును ఒక మధ్య తరగతి కుటుంబపుటావాస యోగ్యముగాను, మధురమీనాక్షీదేవాలయమును సామూహిక విపణి స్థలముగాను మార్చుకొనుచున్నామా? ఇకముందు అట్లు చేసెడి ప్రబుద్ధులును అవతరింతురేమో! భక్తిరస దృష్టిలేనివారికి కాళిదాసు కవిత్వమునందును, శంకర భగవత్పాదుల వంటివారి దేవీస్తోత్రములయందును అమ్మవారి వర్ణనలలో అపభ్రంశములగు అవయముల స్వరూపములే కనబడవచ్చును. అట్లే వస్తుగౌరవము తెలియనివారికి రాళ్ళు, రత్నములు, ఒకే విధముగా నుండవచ్చును. ప్రాచీనమైనదంతయు మూఢాచారముగనే తోచెడివారిని యేమనుకొనవలసినది? ప్రాచీనుల సంప్రదాయములను గౌరవించి పాటించదలచినవారు పాటించవచ్చును, లేనివారు వానిని వదలి యూరకుండవచ్చును. కాని వంకరటింకరలుగా చేయుటమాత్రము న్యాయముకాదు. అనేక విషయములయందు ప్రాచీనులు నేటివారమగు మనకన్న తెలిసినవారు, గొప్పవారు అనుకొనుటలో దోషము లేదు.

ఒకప్పుడు గానసభలయందు సుమారు మూడు నాలుగు గంటల వ్యవధిలో అయ్యవారి రచనలు పది పన్నెండయినను వినబడుచుండెడివి. ఇందుకొన్ని మధ్యమకాలమున, కొన్ని విలంబకాలమున నుండెడివి. కొన్నిటియందుగల రసవత్తరమగు వాక్యములను గైకొని నెరవులుచేసి విస్తరించుట జరుగుచుండెడిది. గంభీరములును శ్రోతలయందధికులకు అర్థమగునవియును ఘన, నయ, దేశీయ రాగములను కొన్నిటిని ఆలపించుచుండెడివారు. ఇట్టి సభలలో శ్యామశాస్త్రిలవారివియు, దీక్షితులవారివియు, పట్నం సుబ్రహ్మణ్యయ్యగారివియు రచనలు అచ్చటచ్చట ఒకటి రెండు వినవచ్చుచుండెడివి. సభాంతమున చిన్న చిన్న రచనలగు జావళి, తిల్లాన మొదలగునవి పాడి ముగించుచుండెడివారు. నేడు గాన సభల యందు ఆ విద్యలో కృషిచేసిన వారికేచెప్పుటకు వీలుకానంత క్రొత్తవియు, శ్రోతలకు అద్భుతాశ్చర్యములను మాత్రము కలిగించెడివియు నగు రాగములు వినవచ్చు చున్నవి. మహోన్నై వేద్యమునకు ఒక కల కండముక్కను పెట్టుకొన్నట్లు అయ్యవారి కీర్తనలు ఒకటి రెండు మధ్యమకాల రచనలు దురితముగా పాడి ముగించి తక్కిన వాగ్గేయకారుల రచనలు ఇష్టమైనచో పాడి మిగిలిన సమయమంతయు నేటి విద్వాంసులు స్వీయ రచనలకు వినియోగించుచున్నారు.

భాషయందు గాని, భావములయందుగాని, రాగసంచారములయందు గాని పరిపక్వత కనబడని యిట్టిరచనలను పాడి శ్రోతలయందు, కర్నాటక సంగీతముపై విముఖతను కొంతవరకు

పెంచుచున్నామేమో ననుభావము వీరియందు కలుగకుండుట శోచనీయము. అట్లని నేడు మనము వినుచున్న కొత్తరచనలన్నియు యిట్టివేయని అనుకొనరాదు. నూతనరచనలను, రాగ సృష్టిని చేయగలవారు, చేసినవారు ఎందరో వాగ్గేయకారులు గడచిన వందయేండ్లలోను మన మధ్య మసలినవారు, యింకను మసలుచున్నవారు వున్నారు. ఎవరి ప్రతిభ యెట్టిదని నిర్ణయించెడి యధికారము వారు ఆత్మవిమర్శనతో సంతరించుకొని నిర్ణయించుకొందురుగాక, లేకున్నచో తరతరములుగా మనకు సంక్రమించిన మహోన్నత విద్యయగు శాస్త్రీయసంగీతమే తన నామ రూపములను మార్చుకొనవలసివచ్చును.

కీర్తన లేక కృతి యననవి చెప్పునప్పుడు అవి చెప్పెడి యధికారము మనకు కలదా యనునది విమర్శించుకొననిచో హాస్యాస్పదము కాదా! 'నిధిచాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా నిజముగ తెల్పవే మనసా' అనువాక్యములను చెప్పిన అయ్యవారు ఉంఛవృత్తితో జీవితాంతము రాముని సన్నిధియందే గడపినారు. తంజావూరు ప్రభువులు పంపిన ధనకనక వస్తు వాహనాదులను తృణముగానెంచిన ఆ మహానుభావులు నాడు చెప్పిన యిట్టి సూక్తులు నేటికినీ నిలచియున్నవనగా వారి త్రికరణశుద్ధి తెలియుచునే యున్నది కదా! అట్టి త్రికరణ శుద్ధి యున్నచో చెప్పెడివారు చెప్పనూ వచ్చును. వినెడివారు విననూవచ్చును అట్లే ఇరువదియెనిమిది పదములు కాంభోజిరాగమునందు చెప్పిన క్షేత్రజ్ఞులను, ముప్పది రెండు కీర్తనములు తోడి రాగమున చెప్పిన అయ్యవారిని ఆనందభైరవి రాగమునందు సుమారు పది రచనలను చెప్పిన రామదాసులను, ఒక్కొక్క రాగమునందు కొన్నివందల రచనలను చెప్పిన తాళ్ళపాకవారిని, తానే సుమారు నూరు నూట యేబది రాగములను సృష్టించుకొన్న అయ్యవారిని దృష్టియందుంచుకొని సంగీతరచనలను చేయగల సామర్థ్యమున్నచో ఎవరు కాదనగలరు. ఇచ్చట కర్ణాకర్ణిగ వినవచ్చు, మహానుభావులగు శ్యామ శాస్త్రిలవారి వాక్యమునొకదానిని ఉదహరించుచున్నాను.

'కాంభోజిరాగమున తమరు కీర్తనేల చెప్పలే'దని ఎవరోవారిని అడిగినారట దానికి వారు 'క్షేత్రజ్ఞులు కాంభోజియందు ఎవరికిమాత్రము చెప్పుటకేమి మిగిల్చినారు' అని నారట. అట్టి మహానుభావులే యిట్లనగా యితరుల సంగతి చెప్పవలెనా!

సంప్రదాయసిద్ధముగా వినవచ్చుచున్న రాగములను వినిపించుటయందు ఒక విధమైన చిన్నచూపు కనబడుచున్నది ఇది యెంతవరకు సరియైనది అనునది వారు వారు తెలిసికొనవలసిన విషయము.

సంగీతము నవరస భరితమై యుండక అద్భుతరసమును మాత్రము అందించెడిదిగా నున్నచో రసములన్నిటికిని పరమావధియగు ఆనందము కలుగదుగదా! ప్రారంభించినతోడనే గాయకుడు కాంభోజి పాడుచున్నాడని శ్రోతలు గుర్తించినచో 'అహో! ఈ సంగతి తరువాత యీసంగతి వచ్చును. ఇచ్చట గమకములిట్లు పలికి మనకు ఆనందము నిచ్చును.' అని వారు గాయకునివెంట అతడు కొనిపోవు ఆనందసీమలకు చేరవలెనేగాని 'యిదియేమి రాగము! ధ్వని

వలెనున్నది. దీనివలెనున్నది. స్వరముల పోకడ తెలియకున్నదే !' అను భావములు కలుగుటవలన గాయకుడు చూపదలచిన ఆనందసీమలను చూడకయే పోవుదురు. అట్టి సందర్భములలో గాయకుని ప్రతిభ శ్రోతలహృదయములయందు నిలువ నేరక వృథాయగును. ఇప్పటికిని వయసు మళ్ళిన పెద్దలు తాము తమ అనుభవములను చెప్పుకొనునపుడు కొందరు గాయకులు పాడిన రాగములు చెప్పుకొనుచు 'కాంభోజి వీనిసొమ్ము. శంకరాభరణము వాని సొమ్ము. తోడి వినవలెనన్న వారే పాడవలెను' అని చెప్పుకొనుట మనము వినుచుందుము. నేటి సభలకు పోయివచ్చినవారిని 'ఏమిపాడిరి, ఎట్లుపాడిరి' యనియడిగినచో వారు విన్న రాగముల పేర్లైనను చెప్పలేక పోవుచున్నారు. కారణము, వారింతవరకది వినలేదుగనుక. ఇట్లు నూతనమనుకొను మార్గమున నడచుటకు ప్రయత్నించినచో కర్నాటక సంగీతపు పరమావధుల గతి ఏమగునో తలచుకొనుటకు కొంత విచారముతో కూడిన భయము కలుగుచున్నది.

పాతక్రొత్తల కలయిక వలన కొంతవరకు సంప్రదాయములను రక్షించుకొనుచు నూతన సృష్టిని చేసికొనవచ్చునేమో ! సమర్థులైనవారు సృష్టించిన వానియందలి మంచి తప్పక నిలుచును. ప్రతిభావంతమైన ప్రాచీన కళయు మాసిపోకుండ కాపాడుకొనవచ్చునని తోచుచున్నది.

అయ్యవారి కీర్తనలలో కొన్ని దివ్యనామ సంకీర్తనములు కనబడుచున్నవి. ఇందు అనేక చరణములుండి వానియందు మనోజ్ఞములగు భావములను వ్యక్తీకరించుచు వారు చెప్పియున్నారు. నేటియలవాటు ప్రకారము పల్లవి. అను పల్లవి, ముద్రాచరణము మాత్రము పాడుకొని మనము ముగించుచున్నాము. ఇట్లు చేయుటవలన ద్రష్టలును, మహానుభావులును నగు వాగ్గేయకారులు మనకు ప్రసాదించిన భావసంపదను మనము పోగొట్టుకొనుచున్నాము. నిజమునకు భగవద్భక్తిని మనయందు పెంపొందించి మానవత్త్వమును, ఆర్ద్రతను, ఉచితానుచిత జ్ఞానమును మంచి చెడ్డల వివక్షతయు మనయందు సుబోధకములగు నట్లు చేయుటకే వాగ్గేయకారులు కృతి రత్నములను వెలయించినారను విషయము క్రమముగా మనము మరచిపోవుచున్నామేమో! కొన్ని కీర్తనములయందు పల్లవి, అనుపల్లవి. ఒకే చరణము కలిసియు కనబడుచున్నవి. వీటికి కొన్ని సంగతులు కలిగి ఒక్కొక్కప్పుడు సాహిత్యపు వివరములే తెలియనంతటి సంగీతముతో నివి నిండియుండును. భావుకులగు గాయకులు ఈ సంగతులను కల్పించి ప్రచారమునకు తెచ్చియుందురని తోచుచున్నది. ఏమైనను మహావిద్వాంసులచే కల్పింపబడిన యీసంగతులు కొన్ని రచనలయందు అతి మనోజ్ఞములుగా నున్నవి.

అయ్యవారికిపూర్వులగు వాగ్గేయకారులు జటిలములగుసాహిత్యములతోతగుమాత్రపు సంగీతముతో రచనలు చెప్పుకొన్నట్లు పరిశీలించినవారికి తెలిసియేయుండును. అట్టి రచనలను కూడ అయ్యవారెన్నిటినో చెప్పియున్నారు. వీనియందు పల్లవి, అనుపల్లవియునుండి చరణములు మిశ్రమను ప్రక్రియందు నిబద్ధములై యుండును. వేరు వేరు మాతువులకు, వేరు వేరు ధాతు

వులు కలిగియుండుటయు కద్దు. అట్టివే అయ్యవారి పంచరత్నకీర్తనలు. ఒక చరణముననే ధాతువును కల్పించి అట్లే తక్కిన చరణములు పాడుకొనునట్లేర్పరచిననియు కొన్నియున్నవి 'కాల కనకమయచేల' వంటివి యీ కోవకు చెందిన కీర్తనలు.

సాధారణముగా వాగ్గేయకారులు తమ రచనలయందు నమ్మిన దేవీదేవతలను వర్ణించుట, వారి ప్రభావములను చెప్పుట, వారు భక్తులను ఎవరెవరిని ఎప్పుడెప్పుడు ఎట్లు కాపాడిరో కీర్తించుట మొదలగునవి చేయుచుందురు. అయ్యవారి కీర్తనములయందును యిట్టివి కలవు. పురాణ ప్రసిద్ధములును అతి ప్రాచీనములును అగు ఇతిహాసములను దృష్టియందుంచుకొని వర్ణించిన సన్నివేశములును అనేకములుగలవు. నిందాస్తుతియను నొక ప్రక్రియ ఇతరులరచనలయందు వలెనే అయ్యవారి రచనలయందును కనవడుచున్నది. ఇది యెక్కువగా భద్రాచల రామదాసులవారి రచనలయందు మనకు కనబడును. బహుశః వారి వరవడియే అయ్యవారు అందిపుచ్చుకొన్నారేమోననుకొనవచ్చును. మహాభక్తులగు అయ్యవారు మధురభక్తిజోలికి కొంత తక్కువగానే పోయినారనుకొనవచ్చును. కాని అసలే లేదనుటకు వలనుపడదు. కొన్ని రచనలయందు కొంత కొంత మధురభక్తి భావగర్భితములగు మాటలు సొంపుమీర కనబడుచున్నవి. 'లావణ్యరామ' అనుపూర్ణ షడ్జమ రాగమునందలి కీర్తన, 'ఎందుకౌగిలింతు' అను శుద్ధదేశియందలికీర్తన వంటివి గమనించినచో యీ విషయము స్పష్టమగును.

అయ్యవారికి పూర్వులైన క్షేత్రజ్ఞులు, వారికి పూర్వులైన అన్నమాచార్యులవారు మధురభక్తినిఆలంబనముగాగైకొని చెప్పిన వేలాదిరచనలు ప్రసిద్ధములేకదా! అందుప్రత్యేకముగా క్షేత్రజ్ఞులు వేరొకరసము జోలికే పోలేదనుకొనవచ్చును. అన్నమయ్యవారు కొన్ని వైరాగ్య సంకీర్తనములను చెప్పియున్నారు. కాని అన్నమయ్యవారి ముప్పది రెండువేల రచనలయందును వైరాగ్య సంకీర్తనలు మూడు నాలుగు వేలు మాత్రమే. అనగా శృంగారసంకీర్తనల సంఖ్యను బట్టి చూచినచో వారును తమ పదకవితా పితామహబిరుదును శృంగారసంకీర్తనలయందే నిలుపుకొన్నారేమోనని తోచుచున్నది.

ఇట్లు శృంగార రసమును ఆలంబనముగా చేసికొని చెప్పిన వారేయైనను తాళ్ళపాక వారికి శ్రీవేంకటేశ్వరుడు ఇష్టదైవము. వారు చెప్పిన వన్నియు ఆదేవుని లీలా విలాసములే. అట్లే క్షేత్రజ్ఞులకు మువ్వగోపాలుడు ఇష్టదైవము. ఏ దేవాలయమునందు ఏ దేవుని వారు దర్శించినను ఆ స్వామియందు వారు తమ మువ్వగోపాలునే చూచుకొన్నారు. ఇదియొక విచిత్రమగు భావప్రకటనము.

ధన్యాసిరాగమునందలి ఒక పదమునందు 'చక్కని దయగలదా ? యిది నీ జాగా ! చెప్పందిలింగా ! ఇక్కడికి వచ్చినది హెచ్చుకంచివరదా !' అని చెప్పి చివరి చరణమునందు ఎవ్వారో యీ పడకింటిలో నవ్వేది చెప్పందిలింగా ! మువ్వగోపాలుడుగాక మరెవ్వరు కంచివరద" అని తన

ఆరాధ్యదైవమగు మువ్వగోపాలుని చెవ్వంది లింగడగు నటరాజస్వామి యందును కంచివరదరాజ స్వామియందును మువ్వగోపాలుని మూర్తినే చూచుకొన్నారు. అట్లే అన్నమయ్యవారు తమ సంకీర్తనములలో శ్రీవేంకటేశ్వరునియందు అహోబల నారసింహుని, శ్రీరామచంద్రుని, గోపాలబాలుడగు శ్రీకృష్ణ పరమాత్ముని దర్శించుకొనుట సువిదితమే. అయ్యవారు ఎందరు దేవతలను దర్శించి వారిపై కృతిరత్నములను పాడుకొన్నను వారికిని, తమ ఆరాధ్య దైవమగు శ్రీరామచంద్రునికి గల పురాణ ప్రసిద్ధములగు బాంధవ్యములను చెప్పుకొనక విడువలేదు.

అయ్యవారి కాలమునాటికి తంజావూరు ప్రభులు, మధుర ప్రభువులు, యక్షగానములను ప్రోత్సహించుచు తాము కూడ కొన్ని యక్షగానములను రచించుచు, ఇతరుల రచనలను తమ ఆస్థానములయందు ప్రదర్శింపజేయుచు నాట్య విద్యయందు కొంత భిన్నత్వముగల నాటక రూపమును తెచ్చి వినోదించు చుండెడివారు. యక్షగానములయందు తక్కువపాత్రలుండి, కథాగమనమును చెప్పెడి సందర్భమునకు తగిన రీతిని సంగీత నృత్యాభినయములు కలిగి, వచన రూపమున పరస్పర సంభాషణలు తక్కువ కనబడుచుండెడివి. ఇట్టి యక్షగానములయందు సౌందర్యవతులును, అభినయమునందును, సంగీతమునందును ఉన్నతశ్రేణికి చెందిన స్త్రీ పురుషులు, మంచి విద్యాగంధము, అనగా, సంస్కృత కావ్యాలంకార నాటకాదులను బాగుగ నెరిగినవారును యుండెడివారు. రాజుల యాస్థానములయందు యిట్టివి ప్రదర్శింబడు చుండెడివి గనుక ఇందు కొంత శృంగారపు పాలు ఎక్కువగానే యుండెడిది. ఈ ప్రక్రియ జనాదరణమును పొందుచుండుటచే నాటి విద్వాంసులు ఒకటి రెండు యక్షగానములనైనను రచించి పేరు ప్రఖ్యాతులు గడించవలెనను కాపత్రయపడుచుండెడివారు.

అనాటి యక్షగానములను కొన్నిటిని పరిశీలించినచో వానియందు మత ప్రచారమునకునై ప్రత్యేకముగ వ్రాసినవియు, ఆధ్యాత్మిక విద్యను సామాన్యులకు సులభసాధ్యములుగా బోధించుటకు వ్రాసినవియు, హాస్యరసమును మాత్రము ఒప్పించెడివియు ఎన్నియో విధములగు కథావస్తువులతో మనకు నేటికిని కనబడుచున్నవి. ఇట్టి యక్షగాన ప్రక్రియయొక్క ఆకర్షణ అయ్యవారిపైనను కొంత ప్రసరించినట్లు తోచుచున్నది. అదిగాక త్యాగయ్యగారి తాతగారైన గిరిరాజకవి యక్షగానకర్త అయ్యవారు ప్రహ్లాదభక్తవిజయము, నౌకాచరిత్రము అను రెండు యక్షగానములను చెప్పియున్నారు. ఇందు ప్రహ్లాదభక్తవిజయమనునది సంపూర్ణముగా భక్తిరసప్రధానమై మంచి కృతిరత్నములతో నలరారుచున్నది. రెండవదియగు నౌకా చరిత్రము గోపికాకృష్ణుల లీలా వినోదములను చెప్పునదియై మధురభక్తి భావ పూరితములును శృంగార రసగుళికలును నగు కీర్తనలతో నొప్పుచున్నది.

సీతాకల్యాణమను మరియొక యక్షగానము వీరు రచించినట్లు తెలియుచున్నది. కాని లభ్యమగుటలేదు. ఇందలి గీతకీర్తనాదులు వారి ఇతర రచనలయందు కలిసిపోయి వేరు చేయుటకు వలనుపడుటలేదో యేమో! అట్టి యక్షగానమే అయ్యవారు రచించియున్నచో కాంభోజి రాగమునందు 'మాజానకి చెట్టబట్టగా' మధ్యమావతియందలి 'అలకల్లలలాడగగని' శంకరాభరణమునందలి 'సీతాకల్యాణమే' వంటి కొన్నిరచనలయందలి సందర్భములు ఆ యక్షగానమునందలివే యైనను కావచ్చునని తోచుచున్నది. పరిశీలించినచో ఇంకను యిట్టివి యెన్నియో కీర్తనలు కనబడి వానిని వరుసక్రమముగా అమర్చినచో సీతాకల్యాణమును యక్షగానముగా రూపొందవచ్చుననుటలో ఆశ్చర్యము లేదు.

సంగీత సాహిత్యములయందు అసామాన్యమగు ప్రజ్ఞగల వారగుటచే అయ్యవారు ఆయా సందర్భములకు తగిన రాగములను నృత్యాభినయములకు తగివినయునగు రచనలను ఈ యక్షగానములందు యిమిడ్చుకొన్నారు. సామాన్యులకు వీధిభాగవతములు, యక్షగానములు, హరికథలు పురాణకాలక్షేపములు వంటివి మాత్రమే ఆనాడు అందుబాటు నందుగల వినోద కాలక్షేపములు

ఇట్టివి సాధారణముగా దేవాలయ మంటపములయందును, గ్రామములయందలి రచ్చబండల వద్దను, ధనవంతులగు వారి యిండ్లలో జరిగెడి శుభ కార్యములయందును, దేవీనవరాత్రులు, శ్రీరామనవమి, విఘ్నేశ్వర చతుర్థి మున్నగు పండుగల సందర్భముల యందును విద్యావంతులు ప్రదర్శించుచుండెడివారు. ఇట్టివి చూచుటకు నేడు మనము చెల్లించుచున్నట్లు ప్రవేశ రుసుము చెల్లించవలసిన యవుసరము లేకుండుటవలన సామాన్య ప్రజానీకము పోయి చూచి విని యానందించుటకు యవకాశము కలుగుచుండెడిది. కనుకనే నాడు మంచి, చెడు, న్యాయము, అన్యాయము, ధర్మము, అధర్మము, పెద్ద, చిన్న వంటి గుణములు, విషయములు, వివక్షతలు. సామాన్యప్రజలకు కూడ తెలియుచుండెడివి. సత్పౌరులుగా వారు ఎట్లు మసులుకొనవలె ననునది ప్రత్యేకముగా వారికి ఒకరు చెప్పవలసిన యవుసరముండెడిది కాదు.

ఆధ్యాత్మిక విద్యా రహస్యములను వెల్లడి పరచెడి కృతిరత్నములు కోకొల్లలుగా అయ్యవారు చెప్పియున్నారు. నిజమునకు అయ్యవారు చెప్పినన్ని చిత్ర విచిత్రములగు విషయములను ఇతర వాగ్గేయకారులెవ్వరును చెప్పలేదనియే భావించవచ్చును. అయ్యవారు శివ కేశవ భేదమును పాటించని వారు గనుక శివ లీలలను తెలియచెప్పెడి రచనలను ఎన్నిటినో చెప్పియున్నారు. రామాయణము, రామాయణమునందలి రామకథలు చెప్పుచున్నప్పుడు కథాసన్నివేశమునందలి పాత్రలలో తాము నొకరై వారు మనకు రచనలయందు కనబడుచుందురు,

ఇతర దేవీ దేవతలను వర్ణించుచు వారు చెప్పిన రచనల యందును శ్రీరామచంద్రునికిని ఆ దేవీ దేవతలకునుగల బాంధవ్యములను చెప్పుకుని 'మీ రాముని నమ్మిన వాడను నేను సుమా' అని విన్నవించుకొందురు. ఉదాహరణకు "రామ సహోదరి" అని అమ్మవారిని పలుకరింతురు. కుమారస్వామిని పొగడుచు, "నీవు మా రామునికి భాగినేయుడవు సుమా" అని యందురు. శంకరుని కీర్తించుచు "సతత రామనామ స్మరణానందుడవగు నీకు తప్ప తారక మంత్ర మహిమ ఎవరికి తెలియవయ్యా!" అని అందురు. సీతా, లక్ష్మణ భరత శత్రుఘ్నులను, ఆంజనేయుని, విభీషణాదులను "మీరు మీతోబాటు రామునికి సేవ చేయుటకు నాకును అనుజ్ఞ నీయరాదా! ఏమయ్యా రామచంద్రా, వారితోబాటు నన్నును నీ దాసిగ చేసికొనరాదా!" అని రాముని కడ తమ సన్నిహితత్వమును ఊహించుకొని చెప్పుకొందురు.

వైష్ణవ మత సంప్రదాయములను అన్నమయ్యావారు బాహాటముగా కొనియాడినారు. రామదాసులు వైష్ణవ మతము పేరెత్తక పోయినను రామకృష్ణులను మాత్రము కొనియాడినారు. అయ్యావారు రాముని త్రిమూర్తులకును అతీతుడగు పరబ్రహ్మ స్వరూపముగా భావించినారు. తొంబదియారు కోట్ల తారక మంత్ర పునశ్చరణ జరిగిన తరువాత వారికి రామ సాక్షాత్కారము కలిగినదని కనా వినుచున్నాను. రాముని వారు దర్శించిన విధము వారి రచనల యందు పరిశీలించినచో రూపలావణ్యములు, ధైర్య పరాక్రమములు, దుష్ట శిక్షణ శిష్ట రక్షణా క్రమములు, భక్త వాత్సల్యములు చెప్పెడి రచనలు కొన్ని మనకు కనబడుచున్నవి. కొన్నిటి యందు రాముని రూపమున కనబడుచున్న "యిది" పరబ్రహ్మస్వరూపమని వర్ణించిన కీర్తనలు కూడ కలవు.

సామవేదము నుండి పుట్టినదియును ఓంకార రూపమును నగు సంగీతమును, అందలి సప్తస్వర, మూర్ఛన గమక తాళ, యతి విన్యాసాదులను గూర్చియు, అయ్యావారు ఎన్నియో కీర్తనలయందు ప్రత్యేకముగా చెప్పియున్నారు. మహత్తరమగు సంగీత విద్యయందు భక్తిని మేళవించి అధ్యయనము చేసినవారే నాదోపాసకులని, అట్టి యుపాసనవలన జీవన్ముక్తులగుట సులభ మార్గమనియు, ఇట్టి ఓంకారనాద ముద్భవించెడి విధమిది యనియు చెప్పిన రచనలును ఎన్నియో కలవు.

ఆర్భాటములతో భావ శూన్యమై గారడి విద్యవలె సంగీతము పాడెడివారిని గురించి అయ్యావారు ఎన్నియో కీర్తనములయందు పరితపించుటయు మనము గమనించవచ్చును. భక్తుల వలె వేషము వేసుకొని ఇతరుల ధనములు, కాంతలు మొదలగు వాటికి ఆశపడుచు మోసగాండ్రై తిరిగెడి వారిని చూసి అయ్యావారు చింతించుటయు కొన్ని కీర్తనములలో మనకు కనబడుచున్నది.

తనచుట్టు తిరిగెడి వారు తన్ను హేళనచేయుట, కొంచెపరచుట, దుర్భాషలాడుట తన పూజా విధానమును గర్హించుట మొదలగునవియు అయ్యవారు శ్రీరామ చంద్రునికి విన్నవించుకొన్న సందర్భములును అనేకరచనలయందు కనబడుచున్నవి. వీని వలన నాటి నాగరక జీవనము లెట్లుండెడివో అనునది తెలిసికొనుటకు మనకు అవకాశము కలుగు చున్నది.

కొన్ని కొన్ని కీర్తనములయందు అయ్యవారిచ్చిన యుపమానములు హాస్యరసపూరితములుగా కనబడుచున్నను హృదయాంతరాళములయందు తగులవలసినచోట గాయమును తగిలించెడివిగా నేయున్నవి. 'తన తలుపోకరింటికి తీసిపెట్టి కాకుక్కల గాయురీతి'. 'మనసు విషయ నట విటుల కొసగితే', 'సోమిదమ్మ సొగసుగాండ్ర గోరితే సోమయాజి స్వర్గార్హుడగునా', 'వేగ లేచినీట మునిగి బూది పూసి వ్రేళ్ళ నెంచి వెలికి వేషధారులై' వంటివి కోకొల్లలుగా కనబడి మనము నిత్యజీవితమున చేసెడి పనులను చూచి వెక్కిరించి అయ్యవారు నవ్వుచున్నారా యనునట్లుండును. కాంతాకనకములకును, భోగభాగ్యములకును ఆశపడి ధనికులను, ప్రభువులను ఆశ్రయించి యూళ్ళవెంబడి తిరిగి పొట్టకై తాపత్రయ పడెడి వారిని చూచి మోసపోకుమని మనసునుద్దేశించి అయ్యవారు చెప్పుకొన్న ఎన్నియో రచనలను మనము గమనించవచ్చును. ఒకటి యన నేల, జీవితానుభవముల నెన్నిటినో అయ్యవారు తమ ఆరాధ్యదైవమగు శ్రీరామచంద్రుని కడ విన్నవించు కున్నారని వారి రచనలను ఆమూలాగ్రము పరిశీలించినవారికి తోచకమానదు.

అయ్యవారి కాలము నాటికి గల రచనలయందు ప్రధానముగా తిశ్ర త్రిపుట తాళము కనబడుచున్నది. ఇదియు ఆవర్తనమునకు ఏడక్షరముల కాలముగాక పదునాలుగు, అచ్చటచ్చట ఇరువది ఎనిమిది అక్షరముల కాలప్రమాణము కలిగినవిగా వాడుచుండెడివారు. ఇట్లు విలంబ కాలమున త్రిపుట తాళము వాడుటయందు అభినయమునకు పనికి వచ్చు పదములు, సొగసుగల రాగ భావములతో నడపుటకు అనువుగా నుండెడిదని భావించి యుండవచ్చును. ఈ తిశ్రజాతి త్రిపుటయందు లఘువునందలి రెండుక్రియలను త్రోసి ఎత్తుగడయుండి రెండవయావర్తనమునకు సమమునుండి ఎత్తుగడ కలిగి లఘువునందలి మూడు క్రియలకు ఆరు అక్షరముల కాలము, పన్నెండక్షరములకాలము సుళువుగా పలుకగలిగినంతటి విలంబమగు కాలప్రమాణమును పాటించుచుండెడివారు. విలంబకాలమున క్రియకు నాలుగక్షరముల వంతున లెక్కించు నప్పుడు ఇరువది ఎనిమిది అక్షరములు ఆవర్తనమునకు వచ్చుచున్నవి. ఇట్లు వచ్చునప్పుడు ఐదుజాతుల నడకలును యిందు యిముడుచున్నవి. ఎట్లనగా మూడు, నాలుగు ఏడు, ఐదు, తొమ్మిది సంఖ్యలుగల ఐదు జాతులను కూడినచో యిరువది యెనిమిది యగుచున్నది. ఇందు తీర్మానములు, ముక్తాయిలు, అందముగా నప్పించుకొనుటకు వీలుకలుగుచున్నది. త్రిపుట తాళమున ఆవర్తనము పెద్దదిగాక మరియునంత చిన్నదిగాక పదమునందలి వాక్య భావమును ప్రదర్శించుటకు సౌలభ్యమును కలుగుచున్నది.

మధ్యమకాలము, దురితకాలములయందు పదతురములు లేక క్రియలు గల యిదియే చాపు తాళమగుచున్నది. సంకీర్తనములను పాడుకొనునపుడు, అదియును ఒకరుగాక పెక్కు మంది కలిసిపాడు కొనునపుడు చాపు తాళపునడక సులభముగా నుండి మాటలు దూరదూరముగా జరుగక యుండుటకు వీలున్నది గనుక అయ్యవారు చాపుతాళమునందు కొన్ని రచనలు చెప్పియున్నారు.

నిజమునకు అయ్యవారి రచనలు దొరికినంతవరకు పరిశీలించి చూచినచో ఆదితాళము, రూపకతాళము, చాపుతాళము, ఝంపెతాళములను నాలుగు తాళములయందును క్రమముగా సంఖ్యలు తగ్గుచు కనబడుచున్నవి. ఆదితాళమునందలి రచనలు విలంబకాలమున క్రియకు నాలుగతురముల వంతున నడిచెడివి కొంత తక్కువగనే యున్నవని అనుకొనవచ్చును. మధ్యమ కాలమునందు నడుచునవి సంఖ్యయందు హెచ్చుగనే యున్నవి. ఇట్టిరచనలలో క్రియకు రెండతురముల వంతున సాగెడి తాళమునందు మూడతురములు త్రోసి యెత్తుగడలు కలిగిన కీర్తనల సంఖ్య ఎక్కువ, విలంబకాలమునందలివి కొన్నియు, మధ్యమకాలమునందలివి కొన్నియు రచనలు సమమునుండి లేక రెండతురములు త్రోసి ప్రారంభించునవియు కొంత యధికముగనే యున్నవి. చతురశ్రరూపకమునందు గల రచనలు పరిశీలించినచో ఆవర్తనమునకు సరిగా విరిగెడి వాక్యములు కలిగి పదవిభాగములను చేయుటయందు పాడెడివారికి శ్రమకలిగించని సొగసైన రచన లెన్నియో కలవు. అల్లే చాపు తాళమునందును రచనలు కనబడుచున్నవి. ఇట్టి వాని యందు కొన్నటికి కాలప్రమాణము దించి త్రిపుటతాళమునందు పదములవలె పాడెడి పద్ధతియు కొంత ప్రచారమునకు వచ్చినది. అట్టిరచనలలో ఖరహరప్రియ యందుగల 'ప్రక్కలనిలబడి' మోహన యందుగల 'ఎవరురా నినువిన' కల్యాణియందుగల 'నిధిచాల సుఖమా' అహిరియందలి 'చల్లరే' వకుళాభరణమునందలి 'ఎరాముని నమ్మితినో' తోడి రాగమునందలి 'ఎందుదాగినాడో' వంటివి ఎన్నియోకలవు. వీటికి యీ మార్పును యెవరైన తెచ్చిరో లేక విలంబకాలప్రమాణము యొక్క ప్రభావము కొంత అయ్యవారిపైనను ప్రసరించినదో చెప్పుట కష్టము.

ఝంపె లేక కురు ఝంపె అను తాళము నందుగల రచనలు ఐదతురములు గల మాటలతో అందముగా సాగిపోయెడివి అయ్యవారు కొన్నిటిని చెప్పియుగ్నారు. మధ్యమావతి యందలి 'నామపై పలికేరు' యదుకుల కాంభోజి యందలి 'హెచ్చరికగా రారా', 'శ్రీరామ జయరామ', బిలహరి యందలి 'తొలిజన్మమున చేయుదుడుకు' వంటివి కురు ఝంపె యందు కన బడెను మణిపూసల వంటి రచనలు. ఉదాహరణలిచ్చుచు పోయినచో యిచట మరియొక సూచీ పట్టిక తయారగును, గనుక స్థాలీ పులాక న్యాయముగా కొన్నిటిని మాత్రమే చెప్పుట జరుగు చున్నది.

కురు ఝంపె. త్రిపుట, చాపు తాళములలో అనాది నుండియు ఒక చక్కని ఏర్పాటు కనబడుచున్నది. రెండా వర్తములు కలిపి వాక్యములను ఒదిగించు కొని అందుగల మొదటి ఆ వర్తము ఝంపె తాళము ఐనచో ఒక అక్షరము. త్రిపుట, చాపు తాళములలోనైనచో రెండక్షరముల కాలమును త్రోసి యెత్తుగడ యుండి రెండవయావర్తము సమము నుండి యెత్తుచు రచన సాగును. ఇట్లు నడచు చుండుట వలన గతియందు ఒక చిన్న విన్యాసము గలిగి వాక్యముల పొందిక అందముగా నడచు చుండును. అట్లే ఆదితాళము, రూపక తాళము వచ్చునప్పుడు ఆ వర్తముల సంఖ్య మూడు, నాలుగు, ఎనిమిది చొప్పున నుండవలె ననునదియు ఒక పద్ధతియే, కాని మహానుభావులైన ప్రాచీన వాగ్గేయ కారుల రచనలు లభ్యమైనంత వరకు పరిశీలించినచో సరి సంఖ్యా సూత్రమును అంతగా పాటించినట్లు తోచుటలేదు. అయ్యవారి సమ కాలీనులగు దీక్షితుల వారి రచనలు కొన్నిటికి మూడావర్తముల వల్లవియు, మూడావర్తముల మిశ్రమును వెరసి ఆరు ఆ వర్తములకు వచ్చెడి రచనలు అనేకములు కనబడు చున్నవి.

అట్లే అయ్యవారి కీర్తనముల యందు మూడా వర్తములకు వచ్చెడి మధ్యమ కాలపు కీర్తనములును, కొన్నిటిని సమ సంఖ్యకు కూర్చుటకు ఒక యావర్తనమును ఆకార ఇకారములతో పెంచి స్వర సందర్భములను కూర్చుకుని పాడుచున్నారు. ఇట్లు పాఠాంతరముగా స్థిర పడి పోయిన కీర్తనములును కొన్ని కనబడు చున్నవి. అట్టి వానిలో 'రాగసుధారస' అను ఆందోళిక రాగ కీర్తనమొకటి

ఇట్లు చేయుట 'తప్పా', 'ఒప్పా' అనునది చెప్పజాలము కాని, సంప్రదాయములను పరిరక్షించి నిలుపుకొంద మనుకొను వారికి యిట్టివి సమ్మతములు కావనుటలో సందేహములేదు.

కొన్ని కీర్తనలకు రాగములను సృష్టించుట యందును, వానికి నామకరణములు చేయుట యందును అయ్యవారు కొంత చమత్కారమును చేసియున్నారు. అట్టివి ఆయా కీర్తనములకు వ్రాసిన యవతారికల యందు ఉదహరించియే యున్నాను. ఇచ్చట ఒకటి రెండిట్టి వానిని చూపుచున్నాను. చంద్రవంశము నందు పుట్టిన వాడగు శ్రీకృష్ణపరమాత్ముడు అర్జునునకు గీతాసారము నుపదేశించిన సందర్భమును చిన్న చిన్న మాటలతో చెప్పుచూ 'బాగాయెనయ్యా నీ మాయలెంతో' అను కీర్తనమును చంద్రజ్యోతి రాగమున చెప్పియున్నారు. 'ఎవరైనతేరా' అను కీర్తనమును సిద్ధసేన రాగము నందు చెప్పుటను గమనించగా తపస్సిద్ధులు, యోగ సిద్ధులు, మంత్ర సిద్ధులు మొదలగు వారందరు దీనుల బాధలను శ్రీరామునితో విన్నవించెడివారు ఒకరైనను తేరా అను భావము గోచరించుచున్నది. అట్లే చిత్తమును రంజింప తేసెడిదగు నాద విద్యకు మూలాధారుడగు పరమశివుని 'నాదతనుమనిశం' అని కీర్తించుచు

చెప్పిన రచన చిత్తరంజని రాగమునందు కనబడుచున్నవి. ఇట్లే కొన్ని రాగములింకను కనబడు చున్నవి. ఇట్టి రాగములందు అయ్యవారి రచనలు ఒకటి రెండు మాత్రముండుట వలనను, అవి ప్రాచీనములుగాకుండుట వలనను యిట్లూహించుటకు తావు కనబడుచున్నది.

కొన్ని రాగములయందుగల రచనలయందలి సంగతులు సందర్భములు అయ్యవారు చెప్పెడి విషయమును మన మనోవీధిని స్పష్టికరించగలవిగా తోచుటయు గమనార్హము. అట్టి రచనలయందు దేవ గాంధారి రాగమునందలి 'క్షీరసాగర', అభేరి రాగమునందలి 'నగుమోము ఖరహరప్రియి రాగమునందలి 'ప్రక్కల నిలబడి' కాంభోజిరాగము నందలి 'ఎవరిమాట' మొదలగునవి ఎన్నియో కలవు. ఇట్లు అయ్యవారికీర్తనముల యందలి రాగ తాళములను, రచనా సౌందర్యములను పరిశీలించి పరిశోధించి చిత్రవిచిత్రములగు విషయములను తెలిసికొని రస పిపాసవులగు వారికి తెలియజెప్పి ఆనందింప జేయగల సద్విమర్శకులు చేయుదురుగాక.

ఇప్పటికిని దక్షిణ దేశమునందు త్యాగరాజస్వామిని త్యాగ బ్రహ్మమని అత్యంత గౌరవముతో వారి రచనలను పాడి, విని ఆనందించెడి వారు తలచుకొను చుందురు. ఇట్లే మహానుభావులైన ప్రాచీన వాగ్గేయ కారులను గూర్చి దక్షిణాపథమునందు చెప్పుకొనుట తెనుగు వారికి ఆనందమును కలిగించెడి విషయము భాషరాని వారైనను, నేటికిని అనేకులగు వాగ్గేయకారుల రచనల నెన్నిటినో కుల ధనముగా శ్రద్ధపరచుకొని పాడి, పాడించి తరించు చున్న మన పొరుగు రాష్ట్రము వారికి తెనుగు వారెంతయో ఋణపడి యున్నారు. సంస్కృతి మనది, దానిని పరిరక్షించినది వారు. ఇది గుర్తింపక ఒత్తులు లేవు. తప్పులు పాడుచున్నారు అని వారిని దూషించెడి వారునూ మనలో యెందరో కలరు. భాషనెరిగి ఉచ్చారణ తెలిసి, అర్థ భావములను గుర్తెరిగి పోషించి పాడి వినిపించి ఆనందింప జేసినచో కాదనెడి వారెవరైనా గలరా ? ఆంధ్రదేశమునందు వెలసిన మహా విద్వాంసుల రచనలు నామ మాత్రముగనైనను మిగుల్చుకొనలేక పోతిమి గదా ! ఇప్పుడు వినబడుచున్న యీ కొద్ది రచనలనైన మనము సంపాదించుకొనుట జరిగినదనగా నిది యితరులకు ఆరచనల యందును, రచయితల యందును గల భక్తిప్రపత్తులే కారణమని యనుకొనుటలో అతిశయోక్తి లేదనుకొందును.

అయ్యవారిముద్రను గూర్చి కొన్ని తర్క వితర్కములు వినబడుచుండుట కద్దు. వారి కీర్తనములను దొరికినంతవరకు పరిశీలించగా అందు కొన్ని చిత్రములు కనబడుచున్నవి. 'త్యాగరాజనుత' అనునప్పుడు కొన్నిటియందు త్యాగరాజస్వామి యగు 'పరమశివునిచే కీర్తింపబడెడివాడా ! అను అర్థము సుబోధకముగానున్నది. పరమశివుని కీర్తించెడి రచనల యందు 'త్యాగరాజనుత' అని యున్నను అవి అన్వయమునందు తన నుద్దేశించి చెప్పుకొన్నదిగా

కనపడుచున్నది. ఇట్లే ఆయా సందర్భముల యందు సాహిత్యమును పరిశీలించి తెలుసుకొనుట న్యాయము. కొన్నిటియందు 'శ్రీత్యాగరాజనుత' అనియు గనబడుచున్నది. ఇట్టివి చాల వరకు సాంబశివుడగు త్యాగరాజస్వామిని అన్వయింపవలెయునవియే యగును. జగదంబపై అయ్యవారెన్నియో రచనలను చెప్పుకొన్నారు. ఇట్టి రచనలయందును 'త్యాగరాజనుత' యను ముద్ర కనబడుచున్నది. వానికినీ అర్థము నన్వయించుకొనగా 'స-అంబ', అంబాసహితుడగు సాంబుడే మనకు అన్వయమునకు వచ్చుచున్నాడు. అదియునుగాక సుమారు ఒక శతాబ్దము పాటు తెనుగువారు అయ్యవారి కృతుల జోలికి పోయినవారు కారు. ఇవి మహాభక్తిశ్రద్ధలతో అయ్యవారి యందలి ప్రేమాభిమానములతో భాష తెలియనివారు పాడుకొనుచు ఉండుట వలన అవుసరమైనను లేకున్నను అందులోనున్ననూ లేకున్నను త్యాగరాజస్వామివారి నామధేయమునకు ముందు శ్రీని చేర్చుకొని వారు పాడుకొన్నారేమోనని అనుకొనుటలో అనుచితము కనబడదు.

అర్థమునెరిగి అన్వయము తెలిసి అక్షరముల పొందికలో దిద్దుబాట్లుచేసికొని త్యాగరాజస్వామివారి కీర్తనలు పాడుకొనెడివారు లేరా ? లేనివి చేర్చి వున్నవి విడిచియు అర్థముననర్థము చేసి పాడుకొనుచున్నవారును లేరా ? కనుకనే త్యాగబ్రహ్మము వారి సంగీత సాహిత్యములకు యిన్ని పాఠాంతరములు పుట్టినవి.

అయ్యవారు అంబను కీర్తించుచు ఎన్నియో కీర్తనలు చెప్పుకొన్నను ఇందు బహు కొద్ది రచనలు మాత్రమే మనకు వినబడుచున్నవి. శ్యామశాస్త్రిలవారు, దీక్షితులవారు దేవీస్తుతులనేకములు చెప్పుకున్నారు. సంగీత త్రిమూర్తులు కొంచెమించుమించుగ ఒకే కాలమున ప్రభవించి తమ కృతిరత్నములను చెప్పియుండుటచే అయ్యవారి రచనలయందలి అంబపరముగా చెప్పిన రచనలు కొంత తక్కువ ప్రచారమునకు జరిగిపోయినవేమోనని తోచుచున్నది. అట్లే దీక్షితులవారు రామకృష్ణాది దైవములపై చెప్పిన కీర్తనలు కొంత తక్కువగానే ప్రచారమునకు వచ్చినవి. శ్యామశాస్త్రిలవారు వారి కీర్తనలన్నియు అంబాపరముగా చెప్పినవే యిప్పుడు కనబడుచున్నవి. వారును ఇతరదైవములపై రచనలు చెప్పియున్నారో లేదో తెలుసుకొనుట కొంత కష్టసాధ్యము. ఏది యెట్లైనను అత్యంత మధురమైన అంబపరమగు అయ్యవారి కీర్తనలు ప్రచారమునందు తక్కువగా నున్నవనుటలో సందేహములేదు.

అయ్యవారి కీర్తనలు సుమారు ఏడు వందలకుపైగా లభ్యమగుచున్నవి. ఇందువారు ఉపయోగించుకొనిన రాగముల వివరములు కొంత పరిశీలింతము. అయ్యవారు వాడిన రాగములు సుమారు రెండు వందలు. వీనియందు మేళకర్తలుగా వారి కాలమునాటికే స్థిరపడియున్న

డెబ్బది రెండు మేళములలో నలువది రెండు మేళములయందు వారి రచనలు కనబడుచున్నవి. ఇరువది రెండవ మేళమగు శ్రీరాగమునకు బదులుగా ఖరహరప్రియను, యిరువది యెనిమిదవదగు హరికేదారగౌళకు బదులుగా హరికాంభోజిని అయ్యవారు సృష్టించి ఆ మేళములకు జన్యములుగా అనేక రాగములను చెప్పియున్నారు. అయ్యవారి కాలమునాటికి సర్వాంగ సుందరములుగా రూపొందిన ప్రాచీన రాగముల యందు సుమారు అరువదికి పైగా రాగములలో వారి రచనలు కనబడుచున్నవి. కొన్ని కీర్తనల యందు శత రాగరత్నమాలికచే శ్రీరాముని కీర్తించితినని అయ్యవారు చెప్పుకొన్నారు. అట్టివాటిని గుర్తించుటకు ప్రయత్నించగా సుమారు నూరు రాగములకు పైగా కనబడుచున్నవి. వీనిలో కొన్ని ప్రాచీన వాగ్గేయకారులగు తాళ్ళపాక వారి రచనలు గల రాగిరేకుల యందు యిప్పుడు దొరకుట వలన మనకు యీ రాగములు తాళ్ళపాకవారి కాలమున వాడుకలో నున్నట్లు తెలియుచున్నది. కాని అయ్యవారి కాలము నాటికే తాళ్ళపాక వారి రచనలు మరుగున పడి సుమారు రెండు మూడు శతాబ్దములై యుండును కదా! అయ్యవారి కాలము నాటికి ప్రాచీన వాగ్గేయకారులు అని మనము గుర్తించుచున్నవారగు మహానుభావులు క్షేత్రజ్ఞులు, భద్రాచల రామదాసులు, నారాయణ తీర్థులు. ఏలననగా వీరి రచనలు ఒక్కొక్కరివి నూరు నూటయేబదియైననూ దొరకుచుండుటచే వీరి రచనల యందు గల రాగములలోను, అయ్యవారి రచనల యందు గల రాగములలోను, దొరకినంత వరకు తాళ్ళపాకవారి తామ్రఫలకముల యందలి రచనలలోని రాగములలోను గల సామ్యాసామ్యములను పరిశీలించి చూచి, తాళ్ళపాకవారి కాలమున యిన్ని రాగములు వాడుకయందుండి క్షేత్రజ్ఞుల కాలము నాటికి యిన్ని మాత్రమే మిగిలి తక్కినవి అంతరించిన వనియు క్షేత్రజ్ఞులవారి కాలమున నుండిన రాగములలో రామదాసులవారు, నారాయణ తీర్థులవారు రచనలు చెప్పెడి కాలమునాటికి మిగిలిన వెన్ని, పోయిన వెన్ని అనియు చూడవలెను. ఇట్లు చూడగా మిగిలిన రాగములను అయ్యవారు ఉపయోగించిన రాగములతో పట్టికలను ఏర్పరచుకొనినచో అయ్యవారి కాలము నాటికి మిగిలిన ప్రాచీన రాగములెన్ని, అప్పటికే ఏర్పడుచున్న మేళకర్తలలో జనరంజకముగా వాడుకయందున్న వెన్ని అను సంఖ్యలు నిర్ధారణకాగలవు. మిగిలినవి అయ్యవారు సృష్టించిన రాగములని అనుకొనక తప్పదు. ఇందుకొన్ని రాగ నామములు తాళ్ళపాకవారి రచనల యందున్నను అవి యంతరించి అయ్యవారిచే తిరిగి రూపు నిర్ధారింపబడి యుండుట వలన వాటిని కూడ అయ్యవారే పునఃసృష్టిచేసిరని యనుకొనక తప్పదు,

జరిగినది, జరుగుచున్నది అర్థము చేసుకొని జరుగ బోవునది కొంత ఊహించుటకు ప్రయత్నించుట మానవ స్వభావము కదా! అయ్యవారి కాలము నాటికే అంతరించిన రాగము

లలో కొంత రుచి, మాధుర్యము మొదలగు లోపములు వుండి యుండవచ్చును. అట్లు కానిచో రుచి మాధుర్యము గల రక్తి రాగములగు కాంభోజి, శంకరాభరణము, అఠాణా, నీలాంబరి, ఆహిరి, ఆంద భైరవి, మొదలగునవియు అంతరించిన రాగములలోనికి చేరకుండుటకు కారణము వేరేమియు నుండ కూడదు కదా! ఇప్పటికిని అయ్యవారిచే సృష్టింపబడినవి. ఉద్ధరింప బడినవి, అనుకొన దగిన అనేక రాగములలో అయ్యవారి రచనలు ఒకటి రెండు తప్ప యితరుల వాగ్గేయ కారుల రచనలైనను మనకు కనబడుచుండుట లేదు. కారణమేమై యుండునని పరిశీలించగా యీ రాగములకు సంచార పరిధులు తక్కువ, సౌందర్య పూర్ణములగు సందర్భములు మరియును తక్కువ, వున్నవాటిని అయ్యవారు వాడుకొననే వాడుకున్నారు. కనుక అట్టి రాగముల యందు రచనలు చెప్పుటకు నిజమునకు ఎవరికిని ఏమియు మిగిలియుండక పోవచ్చునని తోచు చున్నది.

ఒక ముఖ్యమగు విషయము యిచ్చట చెప్పుకొనక తప్పదు. ఏదైన ఒక రాగమును నాలుగైదు స్వరములు గల సంగతిగా ఆరంభించిన వెంటనే యిది యీ రాగము అని శ్రోతలకు తెలియవలెను. అట్లు తెలియని రాగములు కూడ కలవు. వాని యందలి రచనల ద్వారా అవి గుర్తింపబడును. అట్టి సందర్భములలో ఆ రాగమునకు స్వతంత్ర ప్రతిపత్తి లేదు. అది రచనా శ్రయము అనుకొనక తప్పదు, నీలాంబరి, కాంభోజి, కల్యాణి, భైరవి మొదలగు ప్రాచీన రాగములను ఏ స్వరముల నుండి ఎట్లారంభించి ప్రస్తరించినను శ్రోతలకు యిది యీ రాగము అని ఆరంభించుట తోడనే స్పష్టముగా తెలియును. ఇట్టివి రచనాధారములు కావు గనుకనే యిన్ని వందల యేండ్ల నుండియు మహత్తరములు, సౌందర్యపూర్ణములు నగు వాని రూపము లను నిలుపుకొని నిత్య నూతనమగు రచనలతో నలంకరింపబడి మనకు, వీనుల విందొనరించు చున్నవి.

అయ్యవారి సృష్టి యందుగల కొన్ని అందమైన రాగముల యందు వారికి తరువాతి వారైన పట్నం సుబ్రహ్మణ్యయ్యగారు కొన్ని రచనలను చెప్పియున్నారు. గనుక నేటికిని కొన్ని యైనను నిలిచియున్నవి. సర్వవరచి భద్రపరచుకొనక పోయినచో నేటికి నిలచినవియూ రేపటికి లుప్తమై పోవచ్చును. ఎవరికి దొరికినన్ని రచనలు వారు సంపాదించుకొని కులధనము వలె దాచు కొనెడి యలవాటు సంగీత విద్వాంసులకు అనాది నుండియు గల గుణమే. ఇట్లువారు దాచు కొనిన వాటిలో కొన్నిటిని మహాప్రసాదముగా కొందరు శిష్యులకు చెప్పుటయు, మిగిలినవి 'అయ్యో ఎవరికినీ చెప్పక పోతిమే' అని చింతించుచు తమతో పాటే అంతరింప జేయుటయు యిట్టి విద్వాంసులకుండెడి సుగుణములలో నొకటియే కదా! ఇట్లు లుప్తమై పోయినవి పోగా మిగిలిన కొన్నిటినైనను నిలుపుకొనుటకు ప్రయత్నించుటయే బుద్ధిమంతుల లక్షణమని తోచు

చున్నది. పరిశోధనయను దానికి అవధులు లేవు. మన దేశమునందు అనేక విషయములను పరిశోధించి ఎన్నియో సమస్యలకు సమాధానములు చెప్పి కాల గర్భమున మరుగుపడి యంతరించుచున్న మహత్తరవిషయములను మిగిలినంతవరకు భద్రపరచి లోకమునకు వెల్లడి చేసి మన తరువాతి తరముల వారికి అందించవలెననెడి తపన జిజ్ఞాస మనము నేర్చుకొని చేయుట కారంభించి యింకనూ ఒకటి రెండు శతాబ్దములు కాలేదు. ఇట్లెవరైనను చెప్పినచో యీ నిజము కొంత కటువుగనే యుండును. పాశ్చాత్యులు మన దేశమునకు వచ్చి సంగీతాది కళలను అభ్యసించుటకు కష్టపడి అవుసరమగు భాషలను సహితము అధ్యయనము చేసి మనము గమనించుటకు ప్రయత్నించని విషయము లనేకములు చెప్పగలుగుచున్నారు. ఇట్టిపనులు మన సంగీతాభిమానులగు యువ కళాకారులకు చేయు ప్రోత్సాహము కలుగుగాక.

ఒకప్పుడు సంస్కారవంతులు కాని కారి చేతులలో సంగీత విద్య కొన్ని ఆటు పోటులకు గురియైనది ఇప్పుడు విద్యావంతులు, వివేక జ్ఞానము గలవారు ఈ విద్యను జీవనోపాధిగా గైకొని గౌరవముగా భృతి సంపాదించుకొనుటకు అవకాశములు మెండుగా వేర్పడి యున్నవి. కనుక ప్రత్యేకముగా దీక్షబూని అవసరమైన స్థలములకు పోయి ఆయా వ్యక్తుల నుండి విషయములను సేకరించినచో ఇతర విద్యల మాట యెట్లున్నను సంగీతవిద్యకు మాత్రము మహోపకారము కలుగును. కాని వాద్యములను వాయించువారు గానమునందు కృషిచేసిన వారును వారి వారి సంసారములను పోషించుకొనెడి తాపత్రయముల యందే తీరికలేని వారై యున్నారు. ప్రభుత్వసంస్థలు, విశ్వ విద్యాలయములు, మొదలగునవి పూనుకొని ఇట్టి కృషి చేసెడి వారికి కావలసిన సౌకర్యముల నిచ్చి పని చేయించినచో సుమారు వెయ్యి రచనలకుపైగా చెప్పిన చెయ్యూరు వెంకటరామశాస్త్రి, అసంఖ్యాకములగు రచనలను చెప్పిన ఇనుప గుగ్గిళ్ళ వెంకటరామశాస్త్రి, యింకను పల్లవి గోపాలయ్య కూవనస్వామి, దొరస్వామి, అకుమళ్ళ వెంకటసుబ్బయ్య, వీణ కుప్పయ్య. ముత్యాలపేట త్యాగయ్య, సుబ్బరాయశాస్త్రి, ఒకరననేల ఇట్లు శతాధికులైన వాగ్గేయకారుల రచనలతో బాటు అయ్యవారివి, క్షేత్రజ్ఞుల వారిని, రామదాసులవి, నారాయణ తీర్థుల వారివి ఎన్ని సంపాదించగలమో ఊహింపజాలము. సుమారు నలుబది సంవత్సరముల పాటు ఇదియొక మానసికానందకరమగు విషయముగా మాత్రము భావించి, అనేకములగు యితర యిబ్బందులను, అటంకములను ప్రక్కకు జరుపుకొనుచు నావంటి ఒక సామాన్యుడుపైన పేర్కొన్న వాగ్గేయ కారుల రచనలు సుమారు పదిహేను వందలకు పైబడి సంపాదించి భద్రపరచ గలిగితినే. ఇదియే పనిగ పెట్టుకొని ప్రయత్నించెడి అవకాశములు గల వారికి యింకను యెన్ని లభ్యములై యుండెడివో కదా యనిపించును.

అయ్యవారు ఘనరాగ పూర్వపంచకమునందును, ఘనరాగ ఉత్తర పంచకమునందును గల పదింటిలో సాళంగనాట తప్ప తక్కిన తొమ్మిది రాగములయందును రచనలను చెప్పి

యున్నారు. ఇందు గౌళ, బౌళియను రాగములయందు మాత్రము ఒక్కొక్క రచనయే కనబడుచున్నవి. నాట, శ్రీ, నారాయణగౌళ, రీతిగౌళ, కేదార యనురాగములందు మూడు నాలుగు రచనలు చొప్పున కనబడుచున్నవి. ఆరభి, వరాళి రాగములయందు కొంచె మధికముగనే రచనలు కనబడుచున్నవి. శంకరాభరణము, తోడి మొదలగు ప్రసిద్ధ రాగములయందునూ రచనలెక్కువగనే యున్నవి. ఏరాగమునందెన్నిరచనలు చెప్పియున్నారను విషయమును సూచించుపట్టిక యీగ్రంథములయందు పొందుపరచడమైనది. అట్లే అయ్యవారు సృష్టించినవి, లేక పునరుద్ధరించినవి, అనుకొనవలసిన రాగములను అనుబంధమునగల రాగముల పట్టికలోగాని, ఆయా కీర్తనల రాగలక్షణములలోగాని పేర్కొనబడినది. అదియే విధముగ వారు వాడిన మేళకర్తలు, ప్రాచీనరాగములుకూడ గుర్తింపబడినవి,

అయ్యవారు వాడిన తాళములలో ఆదితాళమునందుగల రచనలు నాలుగువందలకు పైగా కనబడుచున్నవి. వారి కాలమునాటికి బహుళ ప్రచారమునందుండిన త్రిపుట తాళప్రభావము అయ్యవారిపై కొంత హెచ్చుగనే ప్రసరించియుండవలెను. గనుకనే త్రిపుట, లేక చాపు అను తాళమునందు సుమారు నూటయిరువది రచనలు, రూపకతాళమునందు సుమారు నూటపద్ది రచనలు, ఝంపెతాళమునందు సుమారు ముప్పది రచనలు, తిశ్రఏక, చతురశ్ర ఏక, ఏకవంటి తాళములలో బహుతక్కువ రచనలు కనబడుచున్నవి.

మహానుభావులైన అయ్యవారి రచనలయందలి యేకొద్దిరచనలకో తప్ప ధాతు స్వరూపములు నిర్దుష్టముగా పరిష్కృతములై లిపిబద్ధముగా నుంచబడకుండుట కొంత విచారమునే కలిగించుచున్నది. ముద్దుస్వామి దీక్షితులవారి మనుమలగు సుబ్బరామ దీక్షితులవారు వారి వంశమునందలి వాగ్గేయకారుల రచనలన్నియు కొంచెమించుమించుగా ఎట్టయపురసంస్థానాధిపతుల సహాయముతో సంగీత సంప్రదాయ ప్రదర్శినియను గ్రంథరూపమున వెలువరించి యుంచుటవలన వారి రచనలయందలి ధాతుమాతువులు కొంతవరకైనను పరిరక్షితములుగా కుండ నిలిచియున్నవి. కాని మహానుభావులగు అయ్యవారికి ఎందరో శిష్యప్రశిష్యులుండియు వారి రచనలను ఇట్లు స్వరబద్ధము చేసి పరిరక్షించుటకు పూనుకొనిన వారు లేనట్లు తోచుచున్నది.

ఇందు నేను పొందుపరచిన పాఠములను వేరు వేరు రూపములను యితరులగు మహావిద్వాంసులకడ నుండినను యుండవచ్చును. ఏదైనను ఒక రూపమున సమగ్రముగా అయ్యవారి సంగీత సాహిత్యములను గ్రంథరూపమున ముద్రించి యుంచినచో ముందుతరములలో బుద్ధిమంతులగువారు పరిశోధించి వానియందలి కొదువలను పూర్తిచేయగలరని భావించి చేసినదియే యీ ప్రయత్నము.

సంగీత సాహిత్యములలో సంగీతమును శ్రవ్య విద్యయని పెద్దలు చెప్పుదురు. వేదము నెట్లు పాఠము చెప్పుకొందురో అట్లే సంగీతమును గురుముఖత అభ్యసింపవలెనన టలో సందేహము లేదు. నేటికాలమున స్వరలిపిలోనికి యీ సంగీతమును బంధించుటకు చక్కటి ప్రయత్నములు జరుగుచున్నవి. ఇది ముదావహము. కొలది వినికియున్న పెద్దవారు ముఖారిరాగమునందు గల స్వరములను చూచి వాని యందలి గమకవరికాదులను అన్వయింప జేసుకొని తాళబద్ధముగా రచన రూపు చెడకుండ ధాతువును తెలిసికొని తాముపాడి శిష్యులకు పాఠము చెప్పెడి యలవాటు యిటీవలి వందసంవత్సరములలో బాగుగనే ప్రచారములోనికి వచ్చినది. ఇది యెంత నిర్దుష్టముగా నున్నను అహిరి, అఠాణ, తోడి, దేవగాంధారి, సౌరాష్ట్రిలవంటి కొన్ని రాగములుసంప్రదాయముల నెరిగిన గురువులవలననే, తెలిసికొనక తప్పదు, ముఖ్యముగా భాషాంగరాగములు చాల వరకు యీ కోవకు చెందినవియే యనునది నిర్వివాదాంశము ఇట్లు స్వరబద్ధముచేయబడిన రచనల ధాతు రూపములు స్థిరముగా నుండి వానికి అచ్చటచ్చట శక్తిగలవారు కొన్ని సంగతులను, సందర్భములను, సమకూర్చుకొని పాడినను, రచన స్వరూపమును కోల్పోవక నిలిచియుండుటకు వీలగుచున్నది. కర్ణాకర్ణి పాఠాంతరములు ఎక్కువై అయ్యవారి రచనలలో అనేకములగు మార్పులు చేర్పులు యిప్పటికే ఏర్పడిపోయినవి. రానున్న తరములవారికైనను స్థిరమగు ఒక పాఠమును కల్పించి మన మేర్పరుపనిచో అయ్యవారి రచనలకు ధాతు స్వరూపములు మాసిపోయి, యింతవరకు సంగీత రూపములను పోగొట్టుకొని ప్రతిపదార్థ టీకా తాత్పర్యములతో సాహిత్యములు మాత్రము మనము నిలుపుకొన్న యెందరో వాగ్గేయకారుల రచనల వలెనే ప్రాణములేని బొమ్మలవలె నిలిచిపోగలవను భావముతో కొంత సాహసమేయైనను. యీ పనికి పూనుకొంటిని,

నాలుగువేల రెండువందల రచనలను చెప్పిన క్షేత్రజ్ఞులవారి పదములలో సుమారు మూడువందల సాహిత్యములు మాత్రము అక్కడక్కడ దొరుకుచున్నవి. సుమారు నూట ఏబది పదములకు అచ్చటచ్చట ధాతు స్వరూపములు మిగిలియున్నవి. భద్రాచల రామదాసులు ఆంధ్రదేశపు పొలిమేరలు దాటినట్లు కనబడదు. కాని దక్షిణ దేశపు మూలమూలలో యీ మహానుభావుని రచనల ధాతువులు, వివిధ క్షేత్రములలో అయా దేవతలపై క్షేత్రజ్ఞులు చెప్పిన పదములు, గోలకొండ తానీషా వుంచిన బందిఖానాలో రామదాసులవారు పాడిన కీర్తనలు. మూల మూలల మనకందు బాటులో లేకుండ దక్షిణాదిన మరుగుననున్న ఎన్నియో అయ్యవారి కీర్తనలు, వీటన్నిటిని మనము యిప్పటికే పోగొట్టుకొని యున్నామోయేమోనని తోచినప్పుడు నయనములశ్రుజలపూరితములై హృదయము ద్రవించిపోవును.

స్వర లిపిని వ్రాయుటయందు జరిగిన కొన్ని పరిశోధనలు మనము గమనించవలసి యున్నది. సుబ్బరామ దీక్షితులువారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు దశవిధ గమకములు, పంచాదశవిధ గమకములు వీటికి గుర్తులనేర్పరచి ప్రచురించియున్నారు. ఇది చాలవరకు వైణికులకు మాత్రము సులభగ్రాహ్యము గాని యితరులకు అతికష్ట సాధ్యమై యుండి పోయినది. వారి తరువాత తచ్చూరి వారు ప్రచురించిన సంగీతగ్రంథములలో వేరొక పద్ధతి నవలంబించినారు. గుర్తులు వేయకయే ధాతుమాతువులను వచనగ్రంథములవలె ముద్రించినారు. ఇందుగల రచనలకు కాలము, పై కాలము, నిలుపులు, మొదలగునవి తెలుసుకొనుటకే ప్రత్యేకమగు పరిశ్రమకావలసి యుండును. కృష్ణస్వామయ్యవారు పట్నం సుబ్రహ్మణ్యయ్యగారి శిష్యులు. 'శతకీర్తనస్వరావళి' యని అయ్యవారి రచనలు నూరింటిని గ్రంథరూపమున ప్రకటించియున్నారు. నిజమునకు యిన్ని రచనలు అయ్యవారివి సమగ్రముగా గ్రంథరూపమున స్వరసహితముగా తెనుగులో ముద్రింపబడినది యీ గ్రంథమొకటియే నేమో. ఇందు కాలప్రమాణములను చూపుటయందును మాతువునందలి యక్షరములయందుగల అకార ఇకారములను సూచించుటకును, వీరు ఉపయోగించిన పద్ధతి మరియు విచిత్రముగా నున్నది. ఇందు కొన్ని పుటలయందు +, × గుర్తులు మాత్రముండి ఎచటనో 'గమ' అనియు, లేక 'రిగ' అనియు మార్పు సూచింపబడియున్నవి. ఇదియు అత్యంత చతురులైన వారికి గాని సాధింపనలవికానిదిగనే యున్నది. ఇట్లే యింకను కొన్ని గ్రంథముల యందు స్వరమంతయు ఒక పంక్తి క్రింద యింకొక పంక్తిగా వ్రాసి హ్రస్వదీర్ఘాక్షరములు మాత్రము చూపి, కాలము పైకాలములు, మాత్ర, కాలపు నిలుపులు చూపక, సాహిత్యమును విడిగా వచనమువలె చూపబడినది. వీటిని అప్పటివారు ఎట్లుపయోగించుకొనినారో తెలియదు గాని నేడివి నిరుపయోగములు, ఇరువదవ శతాబ్దపు మొదటి ఇరువదియైదు సంవత్సరములలో మహానుభావులగు కె. వి. శ్రీనివాస అయ్యంగారు మహాదాతలగు అది అండ్ కో వారి సహాయమున కొంతవరకు అయ్యవారి కీర్తనలు మేళకర్తక్రమమున జన్యజనకముల పద్ధతిలో ముద్రించుటకు ప్రయత్నించిరి. కాని కారణాంతరముల వలన యీ ప్రయత్నము హరి కాంభోజి జన్యమగు సురటిరాగము వరకు మాత్రము అచ్చయి నిలిచిపోయినది. వీరి గ్రంథములయందు చూపిన పద్ధతి కొంతవరకు ప్రౌఢముగా నుండి విద్వాంసులగు వారికి విశదము కాగల రీతిని యున్నది. వారు ప్రతి పదార్థము, టీకా తాత్పర్యము, అవతారిక వంటివియు పొందు పరచి మనోజ్ఞముగా వారికి దొరికినంతవరకు రచనలను అచ్చొత్తించియున్నారు.

ప్రస్తుత గ్రంథముల యందు కాల ప్రమాణములను లెక్కించు కొనుటకు సులువుగా నుండవలెనని చుక్కలను మాత్రముపయోగించుట జరిగినది. అట్లే క్రియకు నాలుగక్షరముల కాలమున పాడుకొన వలసిన రచనల క్రియకును రెండక్షరముల వంతున లెక్కించు కొనుటకు

వీలుగా వ్రాయుట జరిగినది. గమకములను సూచించు ప్రయత్నము ఇందు జరుగలేదు. ఒక రాగమున కీర్తన, కృతి, అభ్యసించిన వారికి అందలి గమకములను ఎత్తిచూపుట అనవసరమని భావించట జరిగినది. అయ్యవారి కీర్తనములలో అనేకములు మధ్యమ కాల పరిధి యందే నడచు నవి యున్నవి. విలంబకాలమున తాళమును లెక్కించు కొనుచు పాడుకొన వలసిన రచనలకును మధ్యమ కాలపు తాళ గణితమునే సూచించినను పాఠమైన వెనుక వారికిష్టమగు కాల ప్రమాణ మున తాళమును లెక్కించు కొనవచ్చును గదా! ముఖ్యముగా యీ పద్ధతి విద్యార్థులకు సులభముగా నుండునని భావించి యిట్లు వ్రాయుట జరిగినది.

సుమారు నాలుగైదు దశాబ్దముల వెనుక ఊహించిన నా పథకములకు స్థిరమగు రూపమున నేటికి అవతరింప జేయుటకు నాకు తోడ్పడిన తిరుమల తిరుపతి దేవస్థానముల వారికి తి-తి-దే.ల నిర్వహణాధికారి శ్రీ పి. వి ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారికిని యింకను యిట్టి మహాత్కార్యములను కొనసాగించునపుడు సందర్భోచితములగు సూచనలనిచ్చి తోడ్పడిన మిత్రులనేకులకును, నాకు పాఠములేని కీర్తనలను చెప్పి వాటిని సేకరించు కొనుటకవకాశముల నిచ్చిన అనేకులగు విద్వాంసులకును, నా విద్యా గురువులై, తమిళ తెనుగు భేదములేక, కన్న తల్లి వలె నన్నాదరించి ప్రేమతో తన వద్దనున్న రచనలనన్నిటిని నాకు చెప్పి, ఎప్పటికైనను వీటిని భద్రముగా నుంచి పదిమందికి పనికివచ్చెడి విధముగా చేయగలవని యేదైన చేయుమని ఆశీర్వదించి నన్ను తీర్చిదిద్దిన కీ. శే. సీతామహాలక్ష్మి అమ్మాళ్ గారికి, వారి భర్త శ్రీ పద్మనాభ అయ్యరు గారికి, నా ప్రథమ గురువులగు కీ. శే. బ్రహ్మశ్రీ ఆదిరాజు నరసింహ మూర్తిగారికి, యింకను అనేకులగు పెద్దలకును కృతజ్ఞతలు చెప్పుకొను చున్నాను.

కొన్నికొన్ని పనులు చేయునప్పుడు ఆ పనులకు భవిష్యత్తు నందు కలుగబోవు విలువలను, అవసరములను మనమూహింప జాలము. నేను రచనలను సేకరించు చుండు నపుడు నాలుగైదు దశాబ్దముల తరువాత వీనిని గ్రంథ రూపమున వెలువరించ గలిగెడి భాగ్యమును పొందుదునని ఊహించిన వాడను, కాను గనుక, ఎవరి వద్దనుండి ఏయే రచనలు సంపాదించితిని, వారి గురువు లెవరెవరు, వారి సంప్రదాయములేవి యను విషయములను సేకరించుట యందు శ్రద్ధ చూపించ కుండ నుంటిని.

నిజమునకు నేను స్వహస్తముతో వ్రాయుట, నాకు గల పాటి దృష్టితో చదువుట జరుగుచున్న కాలములో దీనిని ముద్రించుటకు నేడు వచ్చిన యవకాశములు రాలేదు. పూర్తిగా నాకు గల వ్రాయుట, చదువుటలను యీ శక్తులు పోయినవెనుక యిట్టి పనులు చేయ వలసిన యవసరము లేర్పడినవి. నాకడ గల గ్రంథమును ఎటులైనను పరిష్కృతమగు వ్రాత

ప్రతులుగా నిలుపుదమను నుద్దేశ్యముతో మా తమ్ముని కుమార్తెలు చి॥సౌ భోగులాంబ చి॥సౌ ధరణి, నా కుమార్తె చి॥సౌ సుబ్బలక్ష్మి, నాకడ విద్యనభ్యసించుటకు వచ్చిన చి.సౌ శాంత, కుమారి చి.సౌ. కోటీ శశిరేఖ మొదట నన్ను ఒప్పించి వ్రాసెడి, చదివెడి పనులు వారుచేయుచు, క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసులవారి కీర్తనములు, త్యాగరాజస్వామివారి కీర్తనలు నారాయణ తీర్థులవారి తరంగములు కొంతవరకు అన్నమాచార్యులవారి కీర్తనలు మొదలగునవి వ్రాతప్రతులు సిద్దపరచిరి. క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసు కీర్తనలు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు శ్రీ కె, ఆర్. పరమహంస ప్రత్యేకాధికారిగా వున్నకాలమున ముద్రించిరి.

తిరిగి తిరుపతి దేవస్థానముల వారితో పరిచయము ప్రారంభమై వారికి తెలిసి, నాకడ గల అన్నమాచార్యులవారి రచనలను సంపుటములుగా ప్రచురించుటకు అనుజ్ఞ దొరకినది. మొదటి రెండు సంపుటములు వెలువడిన తదుపరి మన సంస్కృతికి ప్రతీకలై, భక్తిరస పూరితములగు త్యాగరాజస్వామివారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, మరుగునపడిన ఇతర వాగ్గేయ కారుల రచనలు కూడ అచ్చువేయుటకు తి తి. దే. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారు దయతో అనుమతించిరి. అంతవరకు అరకొరగా పడియున్న సంగీత సరస్వతిని తిరిగి యలంకరించి వెలికి తెచ్చుటకు నా శిష్యురాండ్రు కొందరు పూనుకొన్నారు. చి.సౌ. బి. కె మల్లేశ్వరి అయ్యవారి కీర్తనములకు అవతారికను తీర్చిదిద్దుట యందు నాకు తోడ్పడినది అట్లే స్వరపరచునపుడు, అయ్యవారి కీర్తనలకు స్వరలిపి వ్రాయుటలో వోర్పు, నేర్పులతో సహకరించినది చి.సౌ. హైమవతి.

చెప్పినవి చెప్పినట్లు వ్రాయుచు తమకు తోచిన సందేహములను తీర్చుకొనుచు గ్రంథములను నిర్దుష్టముగా వ్రాయుట యొక ఎత్తు. ఇట్లు వ్రాసిన ప్రతులలో తుడుపులు, మార్పులు, చేర్పులు గమనించుచు తిరిగి ముద్రణకు సరియగు ప్రతిని సిద్ధము చేయుట మరియొక ఎత్తు. వందలు వేలు పుటలు గల నా గ్రంథములను సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది వెలికి తెచ్చుట యందు చిన్నతనము నుండియు నాకు తోడునీడగా నుండి నా కన్నులును చేతులును తానేయై నిస్స్వార్థములగు భక్తిశ్రద్ధలతో నీడవలె నన్నంటి చేయుచున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునకు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుడు సమస్త సౌభాగ్యములను ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాను

నా గ్రంథముల యందలి సాహిత్య భాగములను సరిచూచి నన్ను తన యాప్త మిత్రునిగా భావించుచు సహాయపడుతున్న కళాప్రపూర్ణ శతాధిక గ్రంథకర్త, విఖ్యాత రచయిత్రి

యగు చిరంజీవి రావూరి భరద్వాజను శ్రీ వేంకటేశ్వరుడే యగు రామభద్రుడు ఆశీర్వదించి ఇతోధికములగు ఖ్యాతి, గౌరవ సంపదల నిచ్చుగాక యని ప్రార్థించుచున్నాను.

ఈ గ్రంథములయందు తమ పరిశీలనాత్మకములగు భావములను వ్యాస రూపమున అందించిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఆవుల సాంబశివరావు గారికి, కోరినంతనే ప్రథమసంపుటమును ఆమూలాగ్రము పరిశీలించి తమ అమూల్యములైన అభిప్రాయములను అందించిన కళాప్రపూర్ణ ఈమని శంకరశాస్త్రి గారికి, తి. తి. ఆస్థాన విద్వాంసులు శ్రీ నూకల చిన సత్యనారాయణ, చి. సౌ శ్రీరంగం గోపాలరత్నంగార్లకు పండిత పక్షపాతము, సద్భావ సంపద, న్యాయవిమర్శనా దృష్టి మొదలగు సద్గుణములను ఇతోధికముగా శ్రీ వేంకటేశ్వరుడగు రామభద్రుడు ప్రసాదించి మన సంస్కృతిని చిరస్థాయిగా నుంచుటకై వారు చేసెడి మంచి పనులను నిర్విఘ్నముగా సాగునట్లు చేయుగాక అని ప్రార్థించుచున్నాను.

కీర్తనములను సేకరించుటయందు నాకు తోడ్పడిన అనేకమంది విద్వాంసులలో చిరంజీవి అకెళ్ళ మల్లికార్జున శర్మ (వాయులీన విద్వాంసులు,) చిరంజీవి చల్లా కృష్ణమూర్తి శాస్త్రి (గాత్ర, వాయులీన విద్వాంసులు) శ్రీ పి. కుప్పస్వామి అయ్యర్ (వాయులీన విద్వాంసులు) ముఖ్యులు. వీరియందు అయ్యవారి కృపా కటాక్షము, రామభద్రుని దయ ఇతోధికముగా ప్రసరించి యింకను వారు కళాసేవ చేయుటకు ఆయురారోగ్యైశ్వర్యములను ప్రసాదింతురుగాక. గ్రంథములను అత్యంత సుందరముగాను అతిశీఘ్రముగతిని ముద్రించి అందించిన నాట్యకళ ముద్రణాలయము వారికి, తి. తి. దేవస్థానముల సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు గారికి, పి. ఆర్. ఓ. శ్రీ రావుల సూర్యనారాయణ మూర్తిగారికి, తదితర అధికారులకు, ఇటువంటి మహాత్కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక.

కొన్ని కొన్ని మహత్తరములైన పనులు చేయునప్పుడు ఎంత శ్రద్ధా భక్తులతో పర్యవేక్షించు కొన్నను అక్కడక్కడ చిన్న చిన్న లోపములు, తప్పులు. పొరపాట్లు దొరలుట అనివార్యము ఇట్టివి ఒక చేతిపై జరుగుట మరియు కష్టము. సుమారు పది పన్నెండు సంపుటములకు పైగా ఒక్కొక్కటి సుమారు ఐదువందల పుటల గ్రంథములను ముద్రించవలెనన్న, వ్రాత ప్రతులు ఎన్ని పుటలు వ్రాయవలసి యుండునో సాధారణులకు ఊహించుటయే కష్టము. ఒకరు వ్రాసినది మరియొకరు చదివి, ఇవి క్రొత్తవారు చదివినను సరిగా అవగాహన యగుటకు వీలుగా నున్నవా-యనునది చూచుకొన వలెను. అప్పుడు ఆ ప్రతికొక శుద్ధప్రతి ముద్రణశాలకు అందించుటకు వీలుగా మరియొక ప్రతిని సిద్ధపరువ వలసి యున్నది. ఇట్లు ముద్రణశాలకు వెళ్ళిన ప్రతినుండి పదహారు పేజీలు కల ఫారములు ఒక్కొక్కచే సరిచూచుటకు పంపగా వాటిని సవరించి సరిచూచు చుండవలెను. సరిచూచి పంపిన వెనుక అచ్చైన శుద్ధ ఫారములు ఒక్కొక్క ప్రతిగా వచ్చు చుండును. ఇది తిరిగి సరిచూచి తప్పొప్పుల పట్టికను తయారు చేయవలసి యుండును.

ఒక గ్రంథమును వెలికి తెచ్చుటయందు, యింతటి సాంకేతిక తతంగముండును. ఇంకను యిట్టి కార్యములు కొన్ని సంవత్సరముల నుండి సంపాదించిన విషయములను క్రోడీకరించి వెలువరించ వలసినవిగా నున్నచో ఇందు మనకు సహాయము చేసిన వ్యక్తులను పేరు పేరు వరుసలతో జ్ఞప్తి యందుంచుకొని కృతజ్ఞతలు చెప్పుకొనుట కొంత కష్టసాధ్యమే. అందునను చెప్పుట, చదివి వినిపించుకొని వినుట తప్ప వేరు విధముగా చెయ్యజాలని నావంటి వారికి ఇట్టి తప్పులు దొర లుట మరియును సహజము, సహృదయులు గ్రంథముల యందలి ఉపయోగములను గమనించి ఆనందింతురుగాక. కృతి కీర్తనములను పాడుకొనెడి యంతస్తుకు పెరిగిన విద్యార్థులకు స్థాయి గుర్తులు, కాలపు గుర్తులు, హ్రస్వ దీర్ఘాక్షరములు అచ్చుపడుట యందు పొరపాట్లుదొరలినను వానిని దిద్దుకొని సరిచేసుకొను సామర్థ్యము గలిగియుండురు కదాయని తప్పొప్పుల పట్టికను ప్రత్యేకముగా తయారుచేసి ఇందు చేర్చలేదు.

చెదురు మదురుగాపడివున్న కీర్తనలపాఠాంతరములు సరిచూచుకొనుటకును, సాహిత్య ముల యందలి స్ఖాలిత్యములను, అస్తవ్యస్తములను పరిష్కరించుకొనుటకును నాకు తోడ్పడిన గ్రంథముల పట్టికను ఈ గ్రంథము చివర చేర్చియున్నాను. మహానుభావులగు ఆయా గ్రంథ కర్తలకు నా కృతజ్ఞతా పూర్వక వందనములు.

విద్యార్థులు, విద్వాంసులు, సహృదయులు, రసికజనులు యీ గ్రంథమునుపయో గించుకొని అయ్యవారి కృపకు పాత్రులగుదురుగాక.

—మంచాళ జగన్నాథరావు
కర్నాటక సంగీత ప్రయోక్త
ఆకాశవాణి, హైదరాబాద్

# గ మ ని క

1. స్థాయి గుర్తు :

మంద్ర తారస్థాయిలను సూచించుటకు స్వరములకు పైన, క్రింద చుక్కలను పెట్టుట జరిగినది.

ఉదా॥ స ని ధ ప - - - మంద్రస్థాయి
స రి గ మ - - - తారస్థాయి

ఇట్లు చుక్కలతో చూపని స్వరములు మధ్యస్థాయి యందలివని గుర్తించవలెను.

2. కాల ప్రమాణము :

దీర్ఘాక్షరమునకు ప్రక్కగా ఎన్ని చుక్కలున్న అన్ని అక్షరముల కాలము ఆదీర్ఘాక్షరము నిలుప వలెనని గుర్తించవలెను.

ఉదా॥ సా । - ఇది మూడక్షరముల దీర్ఘము

ఇట్లే ఆవర్తనమునకు ముందు చూపిన చుక్కల సంఖ్యను గుర్తుంచుకొని అన్ని అక్షరములను వదలి ఎత్తుగడ యనునది గమనించ వలెను.

ఉదా॥ - - - గ ప గా రి । సా - -

అనగా మూడక్షరములు వదలి ఎత్తునదియు, పద గద్యమునందు దీర్ఘాక్షరము తాక రెండక్షరములు నిలుపుమనియు యర్థము,

3. ఆది తాళము

క్రియకు రెండక్షరముల వంతున నడిచెడి మధ్యమకాల ప్రమాణముగల తాళమునందే యిందలి రచనలన్నియు వ్రాయబడి యున్నవి. ఇట్లు చేయుటవలన విలంబకాల కీర్తనములకు సహితము కాల ప్రమాణమును మనసునందు నిలుపుకొని లెక్కలు కట్టుకొను భారము కొంత తగ్గి సులభముగా పాఠము చేసుకొనుటకు వీలుండునని యెంచి అట్లు చేసితిని. ఆయా రచనలను గమనించినచో యిది తెలియవచ్చును.

సాధారణముగా యిప్పుడు వచ్చుచున్న సంగీత గ్రంథములలో కనబడుచున్నట్లు స్వరములకు క్రిందుగా గాక పైన ఒక గీత యుంచినచో పాడెడి వేగమునకు రెట్టింపనియు రెండు గీతలుంచినచో ఆ రెట్టించిన కాలమునకు రెట్టింపనియు గుర్తించవలెను,

ఉదా॥ గ మ గ మ ప ద ని స ని ద పా - ।

యిట్లు చూపినచో ఎనిమిదక్షరములు గల ఆది తాళమందలి లఘువునందలి నాలుగు క్రియలగుచున్నవి.

4. రూపక తాళము :

ఇందుగల ఆరు క్రియలను ఆరక్షరముల కాలముగనే పరిగణించుట జరిగినది.

ఉదా॥ స స రి గా - ॥ మ ప ద ప ప మ గ గ రి ॥

5. చాపు లేక త్రిపుట తాళము :

ఏడు క్రియలను ఏడక్షరములుగా చూపుట జరిగినది.

ఉదా॥ - - గ మ । పా మా ॥ గ రి । స ని ని ధ నీ - । సా - - ॥

ఇట్లువచ్చునప్పుడు రెట్టింపు కాలము రావలసి వచ్చినచో క్రియకు రెండక్షరముల వంతున పై కాలపు గీతలతో చూపుట జరిగినది

6. ఝంపె తాళము :

ఇందుగల క్రియలైదింటికిని ఐదక్షరముల వంతుననే వ్రాయుట జరిగినది. చాపు, త్రిపుట, రూపకములకు వలెనే కాల ప్రమాణమును రెట్టించవలసిన సందర్భములను పై కాలపు గీతలతో సూచించుట జరిగినది,

కీర్తనములు వ్రాయునపుడు పల్లవులకు, అను పల్లవులకు, గల సంగతులను కొంత విస్తృతముగనే వ్రాయుట జరిగినది. అయ్యవారి కీర్తనముల యందు చాలవరకు చరణము నందలి రెండవ ఖండము అను పల్లవి వలెనుండుట అందరికిని తెలిసిన విషయమే, కాని సాహిత్యాక్షరములను ఆవర్తపు క్రియలయందెట్లు సర్దుబాటు చేయవలెనో సూచించుటకు గాను అను పల్లవియందు గల పీలైనన్ని సంగతులకు స్వరములు వ్రాసి సాహిత్యము నమరించి చూపుట జరిగినది. తక్కిన సంగతులయందు సాహిత్యము యిట్లే సంపకము చేసుకొని పాడుకొనవచ్చును,

పల్లవి, అనుపల్లవి, చరణముల యంత్యములందు నిలుపు సూచించ బడినది. ఇది సూచన మాత్రమే. వారి వారి మనోభావములకు తోచిన విధముగా నిలుపులు చేసుకొన వచ్చును, కొన్ని రచనలయందు, ముఖ్యముగా దివ్యనామ సంకీర్తనల యందు చరణము లెక్కువగా నున్నవి. ఒక్కొక్క చరణమునకునూ సాహిత్యాక్షరములను క్రియల యందు పంచు కొనుచు స్వరములు వ్రాయుటకు ప్రయత్నించినచో గ్రంథములయందు పుటల సంఖ్య వందల నుండి వేల సంఖ్యకు పెరుగ వచ్చునను భయముతో ఒక్క చరణమునకే స్వరమును చూపుట జరిగినది. తక్కిన చరణముల భావమెరిగి మొదటి చరణము వలనే పాడుకొనవచ్చును.

— సంగీత సంకలనకర్త

# త్యాగరాజ స్వామి

'గిరిజరాజసుత తనయ', 'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకు తండ్రి', 'దొరకు నా యిటువంటి సేవ' అను కీర్తన మూడవ చరణములో 'రామ బ్రహ్మతనయుడౌ త్యాగరాజ', అని. 'నౌకా చరిత్ర'లో "కాకర్లాంబుధి చంద్రుడు, శ్రీకరుడగు త్యాగరాజు చిత్తనివేశ (పద్యం)" యీ విధంగా తన వంశం గురించి, తాతగారిని గురించి, తల్లిదండ్రులను గురించి, త్యాగరాజ స్వామివారే చెప్పుకున్నారు. క్రి. శ. 1600 ప్రాంతంలో త్యాగరాజు ముత్తాతగారైన కాకర్ల పంచనద బ్రహ్మంగారు కంభం తాలూకాలోని కాకర్ల అనే గ్రామం నుండి తంజావూరి దగ్గర నున్న తిరువాలూరు అను పుణ్యక్షేత్రమునకు వెళ్ళి యుండిరి. ములకనాటి వారు, భారద్వాజస గోత్రులు, వేదశాస్త్ర పురాణాదులయందు నిపుణులు ఐన పంచనద బ్రహ్మముగారి ఐదుగురు పుత్రులలో కనిష్ఠుడగు గిరిరాజ బ్రహ్మముగారు కవి వాగ్గేయకారుడు. తంజావూరును పాలించిన సాహజీ మహారాజు (క్రి. శ. 1684–1711) ఆస్థానము నలంకరించిన వాడే గిరిరాజ కవి. గిరిరాజకవి పెక్కు యక్షగానములను రచించెను. వీరికి కూడ ఐదుగురు కుమారులు. వారిలో రామబ్రహ్మము గొప్ప విద్వాంసుడు. సుప్రసిద్ధుడు. తంజావూరు సంస్థాన ఆస్థాన వైణికులు వీణ కాళహస్తయ్య కుమార్తె సీతమ్మ, రామబ్రహ్మము గారి పత్ని. సీతమ్మ చక్కని గాయని, పురందరదాసు కీర్తనలు, రామదాసు కీర్తనలు ఎన్నో ఆమెకు కంఠస్థములు. రామబ్రహ్మము గారు గొప్ప పౌరాణికులు కూడ. వారి రామాయణ ప్రవచనమును విని ఆనందించి తంజావూరు ప్రభువులు ఆయనకు పశుపతి కోవిల గ్రామమున కొంత భూ వసతిని, తిరువాలూరు గ్రామము నందొక గృహమును బహుమానమిచ్చి సత్కరించెను.

రామబ్రహ్మముగారికి ముగ్గురు కుమారులు మొదటి యిద్దరు పుత్రులు చిన్నతనము నుండి చెడు సహవాసములకు లోనై అల్లరి చిల్లరి పనులు చేయుచు తల్లిదండ్రులకు మనస్తాప కారకులై యుండిరి. అట్టి సమయములో తిరువాలూరిలో వెలసియున్న త్యాగరాజ స్వామి దంపతులకు స్వప్నమున కనపడి తమకు కలుగబోవు మూడవ కుమారుడు తమ వంశమును పావనము చేయు మహాభక్తుడు, గొప్ప వాగ్గేయ కారుడు నారద వాల్మీకి, సరస్వతుల అంశమున జన్మించునని, అతనికి తన పేరు పెట్ట వలసినదని చెప్పి అంతర్ధానమయ్యెనట. అట్లే తమకు జనించిన మూడవ కుమారునికి త్యాగరాజస్వామి అని పేరు పెట్టిరి. క్రి. శ. 1767 మే 4వ తేదీ సర్వజిత్ సంవత్సర చైత్ర బహుళ దశమినాడు త్యాగయ్య జన్మించినట్లుగా పండితులు నిర్ణయించారు.

చిన్నతనం నుంచీ త్యాగరాజు భక్తి, దయాపరత్వం, వినయ విధేయతలు, విద్యాభ్యాసము నందాసక్తి కలవాడై తల్లితండ్రులకు అమితానందము కల్గించెను. కాని పెద్ద

కుమారుల అగడాలకు తిరువాలూరులో పుండరీక, దగ్గరలోనే వున్న పంచనద క్షేత్రమయిన తిరువయ్యారు చేరినారు. ఇచ్చట కూడ తంజావూరు నేలుచున్న తులసింగ మహారాజుగారు రామ బ్రహ్మం గారిని ఆదరించి తిరుమంజన వీధియందొక గృహమునిచ్చిరి. బాల్యము నుండి తల్లి, త్యాగయ్యకు పూజా సమయములలో జయదేవుని అష్టపదులు, పురందరదాసు, రామదాసు కీర్తనలు, తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలు నేర్పి, పాడిస్తూ వుండేవారట. సంస్కృతాంధ్రములను తండ్రి గారి వద్ద నేర్చుకొని పాండిత్యము సంపాదించి కొంతకాలానికి అయనే స్వయంగా కీర్తనలు వ్రాయడం ప్రారంభించాడట. ప్రతిరోజూ పూజా సమయంలో యింటిలోని గోడలమీద దివ్యనామ సంకీర్తనలు వ్రాస్తూ పాడుతూండడం రామ బ్రహ్మంగారు చూచి, వాటిని జాగ్రత్తగా వ్రాసికొని విద్వాంసులకు చూపగా, వారు త్యాగయ్య భక్తికి, కవితాశక్తికీ మెచ్చుకొని ఆ కీర్తనలను గ్రంథంగా వ్రాసి వుంచమని సలహా యిచ్చారట. త్యాగయ్య పాడేతీరు, కంఠము మనోహరంగా వుండటం చూచి తులజాజీ మహారాజు ఆస్థాన విద్వాంసులు శొంఠి వెంకట రమణయ్యగారి వద్ద శిష్యునిగా ప్రవేశ పెట్టిరట. ఏకసంత గ్రాహియైన త్యాగయ్య గురువుగారి దగ్గర ఒక్క సంవత్సరంలో నేర్చుకొన వలసినదంతా నేర్చుకున్నాడట. వీణ కాళ హస్తయ్య త్యాగయ్యకు తాతగారు. వీరివద్ద చాలా సంగీత గ్రంథాలుండేవి. త్యాగయ్య ఆ గ్రంథాలన్నీ చదివి మననం చేసుకొన్నాడు. ఇలా వుండగా రామకృష్ణానందస్వామి అనే మరుద నల్లూరు మఠ సన్యాసివచ్చి త్యాగయ్యకు నారదోపాస్తి మంత్రం ఉపదేశించారట. తిరువయ్యారు లోని పంచనదీశ్వరాలయం వద్ద ఆ మంత్రాన్ని త్యాగయ్య పునశ్చరణ చేయగా ఒకనాడు నారదుడే యతి వేషంలో త్యాగయ్యకు దర్శనమిచ్చి 'స్వరార్ణవ' మనే సంగీత గ్రంథాన్ని, 'నారదీయము'నే మరో సంగీత గ్రంథాన్ని యిచ్చి అంతర్ధానమయ్యారట.

త్యాగయ్యకు 18వ యేట పార్వతమ్మ అనుకన్యతో వివాహము జరిగింది. ఆ తర్వాత రెండేండ్లకే త్యాగయ్య తండ్రి గారైన రామబ్రహ్మంగారు పరమపదించారు. ఆటు పిమ్మట ఐదేండ్లకు భార్య పార్వతి మరణించగా ఆమె చెల్లెలు కమలాంబను త్యాగయ్య కిచ్చి ద్వితీయ వివాహం జరిపించారు.

త్యాగయ్య రెండవ అన్నగారైన రామనాథము చిన్న తనముననే మరణించెను. పెద్దన్నగారైన పంచాప కేశునికి జపేశుడని నామాంతరము. తండ్రి మరణానంతరం జపేశుడు, త్యాగయ్య వేరుపడి, పిత్రార్జితమైన యింటిలోనే చెరిసగం భాగములోనూ వుంటూండే వారు. పూజా మందిరముననున్న శ్రీరామ పంచాయతన విగ్రహమును త్యాగరాజు అత్యంత భక్తితో నిత్యము పూజచేయుచు వచ్చిరి.

పరమ భక్త శిరోమణియైన త్యాగయ్య జీవనోపాధికి నరుల కొలువున చేరి పనిచేయుట కిచ్చగించక తంబుర పట్టి, ఒకరిద్దరు శిష్యులు తాళం వేస్తూ వెంటరాగా, రామనామ సంకీర్తనం చేస్తూ గ్రామంలోని గృహస్థులు హృదయ పూర్వకంగా యిచ్చిన బియ్యం, పప్పులు మొదలైన వస్తువులను ఉంఛ వృత్తి చేసి సంపాదించుకొని దేవతార్చనా సంకీర్తనాదుల తరువాత శిష్యులతో కలిసి భుజించేవారట. అన్నగారైన జపేశునకు యిది నచ్చదు రాజాస్థానములో అందరినీ మెప్పించేలా పాడి ధనము సంపాదించక యీ తిరిపెపు బ్రతుకు వరించడం చూసి జపేశుడు మండి పడుతూ వుండేవాడు. త్యాగయ్యను నానా అగచాట్ల పాలూ చేస్తూ వుండేవాడు. అయితే త్యాగయ్య గారి కీర్తి ప్రాకిన తరువాత వారు చేయు ఉంఛవృత్తి సమయములు గొప్ప దేవోత్స వముల వలె తిరువారూరి వీధులు అలరారుతూ, ఊరిలోని గృహస్థులందరూ భక్తి గౌరవాలతో వారి శక్త్యానుసారము సమర్పణలు చేయు చుండిరి. వారింట జరుగు రామారాధన మహోత్సవ మును చూచుటకు పొరుగూళ్లనుండి వచ్చుచుండెడి భక్త జనులకు కూడ భోజనముల నిడు చుండిరి. ఈ విధంగా ఉంఛవృత్తితో నిత్యరామ సంకీర్తనలతో నలభై యేండ్లు గడిచాయి.

త్యాగరాజు సంగీత సాహిత్య, వేద పురాణేతిహాస, జ్యోతిష, గణిత శాస్త్రము లందు మంచి పాండిత్యము సంపాదించిరి. సంగీతంలో వీణ, కిన్నెర మొదలగు వాద్యములలో భూలోక నారదులనెడి కీర్తిని పొందిరి. సంగీతము నందే కాక వీరికి జ్యోతిష గణిత శాస్త్రాదులలో కూడా అనేకమంది శిష్యులుండెడివారు.

త్యాగయ్యగారి కీర్తి దేశం నలుమూలలా వ్యాపించింది. ఆనాడు విద్వాంసులు, గాయకులూ త్యాగయ్యగానం విని తరించాలని తహతహలాడేవారు. రాజాస్థానములవారు వీరిని ఆహ్వానించి, ఆశ్రయమిచ్చి అపూర్వ సన్మానాలు చెయ్యాలని అభిలాష చూపేవారు. తాతగారి కాలంనుండీ మిత్రులైన ప్రభువులు తంజావూరు మహారాజు రెండవ, శరభోజీమహారాజు అమూల్యములైన కానుకలు పంపుతూ తమకొలువు పావనంచేయవలసిందిగా కబురుపంపినారు. ఈ మంచిఅవకాశాన్నైనా తమ్ముడు జారవిడువకుండా స్వీకరిస్తాడని ఆశపడ్డాడు, అన్న జపేశుడు. కాని నిరాడంబరజీవి, మహాయోగి, జ్ఞాని అయిన త్యాగయ్యగారు యీ ప్రలోభాలకు లోను గాక రాజాహ్వానాన్ని తిరస్కరించారు.

తనఆహ్వానాన్ని మన్నించనందుకు కోపగించి శరభోజీమహారాజు ఇద్దరు దండనాధులను తిరువయ్యారు పంపించారు, వారు వెళ్ళగానే రాజుగారికి విపరీతమైన కడుపునొప్పి కలిగి చికిత్సకు లొంగలేదు. తిరిగి ఆదండనాధులను వెనుకకు తిరిగి రావలసినదని ఆజ్ఞ యివ్వగానే కడుపునొప్పి మటు మాయమయిందట. అప్పుడు శరభోజీమహారాజు తన తప్పును గ్రహించి అట్టిమహానుభావులను అవమానించదలచిన తనకు మంచి గుణపాఠము జరిగినదని యెంచి, తానే స్వయముగా

తిరువయ్యారుకు పోయి త్యాగయ్యగారి గానమాధుర్యాన్ని విని తరించేరట. ఇటువంటివే ఎన్నో మహిమాన్విత సంఘటనలవల్ల త్యాగరాజు మహాపురుషుడైన భక్తుడని ఆయనకీర్తిలోకమంతటా వ్యాపించింది.

కూటికి, గుడ్డకు అక్కరకురాని తమ్ముని రామపూజపై విసుగుచెంది అన్న జపేశుడు త్యాగయ్యపూజించుకొనే రామపంచాయతన విగ్రహాలను రహస్యంగా తీసుకుపోయి కావేరిలో పారవేసెనట. త్యాగయ్య తెల్లవారిలేచి తెలిసికొనెను. ఆసంఘటన త్యాగయ్యగారి రామభక్తిని మరింత అధికంచేసిందిగాని తగ్గించలేదట. నిశ్చలభక్తితో దీనుడై రాముని అనేకరీతుల ప్రార్థించి, బతిమాలి వేడుకున్నారట. కొన్నాళ్ళకు రాముడే కలలో కనబడి విగ్రహాలు కావేరీనదిలో ఫలానా ఘట్టంలో దొరుకుతాయని చెప్పినట్లు త్యాగయ్య ఘట్టానికి పోయి వెదుకగా ఆ విగ్రహాలక్కడలభించినట్లు చెబుతారు. అన్నగారు తనను యెట్టియిబ్బందులకు గురిచేసినా, వారిపై త్యాగయ్యకు మాత్రం భక్తిగౌరవాలు వుంటూనే వచ్చాయి. ఒకసారి అన్న అస్వస్థుడై ఆపదలో వుంటే త్యాగయ్య తన ఆరాధ్యదైవమైన శ్రీరామచంద్రుని అనేకవిధముల ప్రార్థించినాడనియు, ఆవెంటనే జపేశునికి స్వస్థతచేకూరి, మనసు మారి క్రమముగా రామభక్తుడైనాడనియు చెప్పుదురు.

త్యాగయ్యగారికి రెండవభార్యయైన కమలాంబవలన సీతాలక్ష్మి యనుకమార్తె కలిగినది. తరువాత త్యాగయ్య శిష్యులను వెంటపెట్టుకొని క్షేత్రదర్శనానికి బయలుదేరి కాంచీపురము, తిరువొత్తియూరు, కోవూరు, నాగులాపురం, తిరుపతి, పుత్తూరు, కంచి, వాలాజీపేట, శ్రీరంగం, నాగపట్టణం, తపస్తీర్థం, ఘటికాచలం మొదలైన అనేక క్షేత్రాలను దర్శించి అక్కడి వేల్పులను సేవించుకొని, కొన్నిచోట్ల కొన్నినాళ్ళు ఆగుతూ అనేక ఆశ్చర్యకరమైన అనుభవాలకు లోనైనారు.

చరమకాలంలో త్యాగయ్యగారి కీర్తి మహావాగ్గేయకారునిగా, పరమభక్తాగ్రేసరునిగా ఉన్నతశిఖరాలను చేరంది, క్రీ. శ. 1847 సంవత్సరం పుష్యశుద్ధ దశమినాటిరాత్రి ఆయనకు ఒక స్వప్నంవచ్చింది. ఇంక పదిరోజులలో భౌతికదేహం చాలించి, పరమాత్మసాయుజ్యం కలుగుతుందని ఆయనకు ఆకలలో ప్రబోధం కలిగింది. ఆమరునాడు పుష్యశుద్ధ ఏకాదశి త్యాగయ్యగారు సంకీర్తనవేళ సమావేశమైన శిష్యబృందాన్ని, పురజనులను 'పుష్యబహుళ చతుర్థినాడు ఒక అద్భుతం జరుగగలదు. మీరందరును తప్పకరండని' ఆహ్వానించారట. పుష్యబహుళ చతుర్థినాడు పరమహంస బ్రహ్మానందేంద్రస్వామి అధ్వర్యమున సన్యాసాశ్రమం స్వీకరించారు. వారి సన్యాసాశ్రమనామం నాదబ్రహ్మానందస్వామి. అక్కడ సమావేశమయిన వారందరితో రేపటి ఉదయం 11

గంటలకు శ్రీరామచంద్రమూర్తి నన్ను తనకడకు తీసుకొనిపోవుదురని చెప్పి 'ఈ క్షణంనుంచీ భజనగోష్టి ప్రారంభించ'మని ఆజ్ఞాపించారు. తిరువయ్యారు అంతటా యీవార్త వ్యాపించింది. మర్నాడు ఉదయం 11 గంటలకు యోగసమాధిలో కూర్చున్న నాదబ్రహ్మానందస్వామి కపాలము నుండి దివ్యతేజస్సు పైకిపోయి పరమాత్మలో లీనమయింది.

శ్రీత్యాగరాజస్వామివారిని వారి శిష్యులు, తిరువాయూరు పౌరులు అతిభక్తిశ్రద్ధలతో కావేరి ఒడ్డున సమాధిచేసి వారికోరిక ననుసరించి బృందావనము నేర్పరచిరి.

**త్యాగరాజస్వామివారి శిష్యులు :**

సంగీతవిద్యలో అయ్యా భాగవతులు, వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, మానాంబు చావడి వెంకటసుబ్బయ్యర్, తిల్లస్థానం రామయ్యంగార్, తంజావూరిరామారావు, లాల్‌గుడి రామయ్య, నైకారపట్టి సుబ్బయ్య, ఉమయాల్పురం కృష్ణభాగవతులు, సుందర భాగవతార్. సోజిరిసీతారామయ్య, వంగవరం నీలకంఠయ్య, తిరువత్తియూర్ వీణకుప్పయ్య గణేశయ్య, వెంకటాచలపతి భాగవతార్, సుబ్బరాయశాస్త్రి మొదలగువారు శిష్యులు.

వీరిలో వాగ్గేయకారులైనవారు. వీణకుప్పయ్య కృతులను వర్ణాలను రచించారు. శ్యామశాస్త్రిగారి కుమారుడు సుబ్బరామశాస్త్రి కృతులను వర్ణాలను రచించారు. మానాంబు చావడి వెంకటసుబ్బయ్య కృతులను రాగమాలికలను రచించారు. వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, వాలాజీపేట కృష్ణస్వామిభాగవతులు యిద్దరూ కృతులను, వర్ణాలను, స్వరజతులను రచించారు

త్యాగయ్యగారి శిష్యులలో ప్రసిద్ద సభాగాయకులైనవారు ఉమయాల్పురం కృష్ణ భాగవతులు, సుందరభాగవతులు, గోవిందశివన్, సభాపతిశివన్, తంజావూరు రామారావు తిల్లస్థానం రామయ్యంగార్, కన్నయ్యభాగవతులు,అయ్యాభాగవతులు. నెంకరప్పాటి సుబ్బయ్య, నేమంసుబ్రమణ్యయ్య, గణేశయ్య. వంగవరం నీలకంఠయ్య, సుబ్బరాయ భాగవతులు, గణేశయ్య, సోజిరిసీతారామయ్య, లాల్గుడిరామయ్య, మొదలైనవారు.

త్యాగయ్యగారి శిష్యులలో మానాంబుచావడి వేంకటసుబ్బయ్యగారి శిష్యులు సుసర్ల దక్షిణామూర్తిశాస్త్రులుగారు. వీరిని కృష్ణామండలం, వీరిశిష్యులలో ప్రముఖులు శ్రీపారువల్లి రామకృష్ణయ్యపంతులుగారు. వీరికి ప్రసిద్ధులగు శిష్యులనేకులు గలరు.

త్యాగయ్యగారికి మంత్ర, జ్యోతిషములలో శిష్యుని వాలాజీపేట పొట్టిజోస్యర్, కుంభకోణం అరాముదయ్యంగార్.

**కొన్ని కీర్తనరచనా సందర్భములు :**

చిన్నప్పుడే పూజామందిరంలో తల్లిగారు పాడేకీర్తనలు వింటూ, భాగవతాన్ని శ్రద్ధగా చదువుకుంటూ, రామపంచాయతన పూజచేస్తూ ఉండడంవల్ల స్వయంగానే కీర్తనలు వ్రాసే అదృష్టం కలిగింది. ఒకనాడు దేశికతోడిలో 'నమోనమో రాఘవాయ' అనే దివ్యనామ కీర్తన వ్రాశారు. ప్రతిరోజు ఆవిధంగా దివ్యనామసంకీర్తలను వ్రాస్తూ పాడుతూవుండేవారు.

నారదమహర్షి యతివేషంలో వచ్చి స్వరార్ణవము, నారదీయము అనే గ్రంథాలను యిచ్చి అంతర్ధానమైన వెనుక గురువర్యుని గురించి భైరవిరాగంలో 'రాజిల్లువీణకల్గు గురురాయ,' అని, కానడరాగంలో 'శ్రీనారద నాదసరసీరుహ భృంగ' అని విజయశ్రీ రాగంలో 'వరనారద నారాయణ' అని స్తుతిస్తూ కొన్ని కీర్తనలను రచించారు. ఈ విషయమునే శంకరాభరణ లోని 'స్వరరాగసుధారస' అన్న కీర్తన నాల్గవచరణంలో వివరంగా చెప్పారు.

రామతారకమంత్రాన్ని తిరువయ్యూరులోని పంచనదీశ్వరాలయంలో నిష్టగాజపిస్తూ 88 పండ్లయ్యేసరికి 96 కోట్లు పునశ్చరణ పూర్తిచేశారు. అప్పుడు శ్రీరామచంద్రుడు లక్ష్మణ సమేతంగా విశ్వామిత్రయాగ సంరక్షణచేస్తున్ననాటి రూపంలో ప్రత్యక్షమై ఒకక్షణకాలం దర్శనమిచ్చి అంతర్థానమయ్యారు. అప్పుడు ఆనందపారవశ్యులై అఠాణారాగంలో 'ఏలనీదయరాదు', అన్నకీర్తన వారు చూచిన రూపమును చిత్రీకరించినరీతిని వర్ణించారు. మధ్యమావతి రాగంలో అలకలల్లలాడగ|'గని' అనే కీర్తన, యదుకుల కాంభోజిరాగంలో 'శ్రీరామజయరామ' అనే కీర్తనలలో యిదే దివ్యమంగళ విగ్రహాన్ని ప్రప్రథమ దర్శనంలో చెరగని ముద్రవేసిన ఆ రూపాన్ని పదే పదే వర్ణించారని అనిపిస్తుంది. తదాదిగా వాల్మీకి 24 000 శ్లోకాలుగా రామాయణాన్ని రచించిన విధంగా త్యాగరాజ స్వాముకూడా 24వేల కీర్తనలను చెప్పారని వాడుక కలదు.

అన్నగారైన జపేశుడు పిత్రార్జితమైన యింటిని రెండుభాగములుగా విభజించి ఉత్తరపువాటా తాను తీసుకొని దక్షిణపువాటా తమ్మునికిప్పించాడని అప్పుడే మధ్యమావతి రాగంలో 'నాదుపై బలికేరు నరులు' అనేకీర్తనలో తన మనోవేదన నంతా ఆ శ్రీరామ చంద్రునికి విన్నవించుకున్నారు. ఇల్లే తమ మనస్తాపమును సౌరాష్ట్రరాగంలోని 'రామరామ గోవింద రక్షించు ముకుంద' అనేదివ్యనామములోకూడా చెప్పుకొని రక్షింపుమని వేడుకున్నారు.

'తానెప్పుడూ రాముడు, రాముడు అనే భజనచేస్తూంటాడుగాని తిరువయ్యూరులో వెలసిన ధర్మసంవర్ధని దేవిని తలవనేతలవడు' అని కొందరు త్యాగయ్యపైన చాడీలు చెప్పుకుంటూ

నిందలువేస్తూంటే అవి త్యాగయ్యచెవినిపడి 'కరుణజూడవమ్మా' అనే తోడికీర్తనలోయీ అపవాదుకు తాను తగనని ఆమెకు విన్నవించుకుంటూ వేడుకున్నారు.

తంజావూరు ప్రభువులు అమూల్యవస్త్రాభరణాది కానుకలను పంపి తమ కొలువుకు ఆహ్వానిస్తే వాటన్నిటినీ తిరస్కరించి 'నిధిచాలా సుఖమా–రాముని సన్నిధిసేవ సుఖమా' అనే కల్యాణిరాగకీర్తనపాడి రాజాహ్వానాన్ని కానుకలను నిరాకరించారు ఆ నిరాడంబరజీవి, మహాయోగి.

అలాగే త్యాగయ్యగారి శిష్యులైన కన్నయ్య భాగవతులు మొదలైన వారిద్వారా త్యాగయ్యగారి కృతులను విని ముగ్ధులై తమ ఆస్థానగాయకుడైన వడివేలుద్వారా తిరువాంకూర్ మహారాజు, ఆహ్వానాన్ని పంపినప్పుడు సాళగ భైరవిరాగంలో 'పదవీ నీసద్భక్తియు గల్గుటే' అనేకృతి చెప్పినారట.

త్యాగయ్యగారి జీవితంలో తొలిరోజుల్లో ఒకనాడు యింట్లో తినుబండారలన్నీ నిండుకున్నాయి ఇంటినిండా శిష్యులు, భక్తులు యెంతోమంది వున్నారు. రాత్రి 11 గంటల వేళ ఒక ముసలిదంపతులు సేవకుని నెత్తిమీద పెద్దమూటతో సహాదిగారు. వారికి తలుపుతెరచి త్యాగయ్య విచారపూరిత వదనంతో అతిధులకు పెట్టడానికి యింట్లో అన్నీ నిండుకున్నాయని చెప్పారట, అందుకావృద్ధు విచారం వలదనీ, అన్నీవున్నాయని చెప్పి నౌకరును వంటచేయమని అజ్ఞాపించి, దంపతలిద్దరూ త్యాగయ్యగారితో మాట్లాడుతూ కూర్చున్నారట. వంటకాగానే దైవనైవేద్యం చేసి అంతా ఆరగించారు. వృద్ధునిభార్యే అందరికీ వడ్డించింది. భోజనాలయ్యాక కూడా రాత్రి చాలాసేపు ముచ్చటించుకొని త్యాగయ్యగారిని గొప్పవాడవౌతావని దీవించి ఆదంపతులు, సేవకుడు కూడా కనబడకుండా అదృశ్యులైనారట. అప్పుడు వారు సీతారామాంజనేయులేనని గ్రహించి త్యాగయ్య మోహనరాగంలో 'భవనుత' అనే కీర్తన రచించి స్తుతించినారట.

గంగాతీరమునందున్న రామదాసులను ఒక భక్తునికి శ్రీరామచంద్రుడు దర్శనమిచ్చి త్యాగరాజు దర్శనార్ధము వారిని తిరువైయారుకు పొమ్మని యానతిచ్చెనట. రామదాసులును భగవంతుని యానతిప్రకారము తిరువైయారుకు వచ్చి అయ్యవారిని దర్శించి, రామసన్నిధిలో నొకముహూర్తకాలము గానముచేసి తమస్వప్నవృత్తాంతమును, అయ్యగారికిని, సభికులకును దెలిపి వెడలిపోయెనట. ఇట్లు తమ గృహమునకు రామభక్తులు, శ్రీరామునిచేతనే ప్రేరేపితులై వలుమారులు రాగా జూచి సంతోషముతో 'ఎందరో మహానుభావులు' అనే శ్రీరాగకీర్తన 'విడులకు మ్రొక్కెద' అనే మాయామాళవగౌళ కీర్తనములచే రామభక్తులను కొనియాడి తరువాత శ్రీరామభద్రుని ధ్యానించితోడిరాగంలో 'దాశరధీ నీఋణము దీర్పనాతరమా' అను కీర్తనమును

పాకీంట అన్నగారైన జపేశుడు పూజావిగ్రహములను పారవేసినప్పుడు తమ ప్రాణముకంటే ప్రియమగు విగ్రహములు గానరాకయుండుటజూచి పరితపించి కీర్తన పరంపరలుగా తమ ఆవేదనను, ఆర్తిని, మనస్తాపాన్ని వ్యక్తంచేస్తూ వేడుకున్నారు. అఠాణారాగంలో 'ఏపాపము చేసితిరా రామా.' దేవగాంధారి రాగంలో 'నామొఱాలకింప', కాపి రాగంలో 'అన్యాయము సేయకురా', నభోమణిరాగంలో 'నాయెడవంచన', శంకరాభరణరాగంలో 'మఱియాదగాదురా', భైరవం రాగంలో 'మరియాదగాదురా', మణిరంగు రాగంలో 'రానిదిరాదు', తోడి రాగంలో ఎందుదాగినాడో', హరికాంభోజిరాగంలో 'ఎంతరాని', రీతి గౌళరాగంలో 'చేరరావదేమిరా', మార్గ హిందోళ రాగంలో 'చలమేలరా', కాంభోజిరాగంలో 'మరి మరినిన్నే', కోకిలధ్వని రాగంలో 'కొనియాడే, శ్రీరంజని రాగంలో 'మారుబల్కకున్నావేమిరా', సారంగ రాగంలో 'ఏమిదోవ', ఆంధాళి రాగంలో 'అభిమానము' హరికాంభోజిరాగంలో 'రామానన్ను', దేవమనోహరి రాగంలో 'కులబిరుదును', శంకరాభరణ రాగంలో 'ఏమిసేరము'. అఠోగిరాగంలో 'నన్నుబ్రోవ', హరికాంభోజి రాగంలో 'ఎందుకునిర్దయ' యదుకులకాంభోజిరాగంలో 'పాహి రామచంద్ర. సురటిరాగంలో 'వేరెవ్వరేగతి' 'రామచంద్రనీదయ' రాగపంజరంలో 'సార్వభౌమ', సరస్వతీ మనోహరి రాగంలో 'ఎంత వేడుకొందు', బేగడరాగంలో 'తనవారి తనము', నీలాంబరి రాగంలో 'మాటాడవేమినాతో', ఖమాచ్ రాగంలో 'సీతాపతీ', బంగాళ రాగంలో 'సాటిలేదనుచు', శుద్ధ సావేరి రాగంలో 'కాలహరణ మేలరా' కోలాహలం రాగంలో 'మదిలోయోచన', ఆహిరి రాగంలో 'అదయశ్రీ', సావేరిరాగంలో 'దరిదాపులేక', సుపోషిణి రాగంలో 'రమించువారెవ్వరే', దర్బారురాగంలో 'రామాభిరామ' జనరంజని రాగంలో 'నాడాడినమాట' షణ్ముఖప్రియ రాగంలో 'వద్దనేవారు', నవనీతం రాగంలో 'లేమిదెల్ప', చంద్రజ్యోతి రాగంలో 'బాగాయెనయ్య', భూపావళి రాగంలో 'తనమీదనే', భవప్రియరాగంలో 'శ్రీకాంతనీ', ధన్యాసి రాగంలో 'నీచిత్తము', దేవక్రియ రాగంలో 'నాటిమాట' అనేకీర్తనలు పాడుతూ మనోవేదన చెందుతూండగా ఒకనాటిరాత్రి స్వప్నమునందు స్వామిప్రత్యక్షమై కావేరి నదిలో ఒక షట్టంలో దొరుకుతాయి అని చెప్పి అంతర్ధానం అయ్యారు. త్యాగరాజస్వామి అక్కడికిపోయి యెచ్చట వెదుకుటయో తెలియక కర్నాటక బెహాగ్ రాగమున 'నేనెందు వెదకురా' అనే కీర్తన పాడగా విగ్రహములు కనబడినవని, ఆనందపరవశుడై బిలహరిలో 'కనుగొంటిని' యను కీర్తన, అసావేరి రాగంలో 'రార మా యింటిదాక,' ఖరహర ప్రియ రాగంలో 'రఘువీర,' సూర్యకాంతం రాగంలో 'ముద్దుమోము,' మధ్యమావతి రాగంలో 'అలకల్లలాడగ,' యదుకుల కాంభోజి రాగంలో 'శ్రీరామ జయరామ' కీరవాణి రాగంలో 'కలిగియుంటే గదా,' అసావేరి రాగంలో ఏపనికో జన్మించితి మొదలైన కీర్తనలు పాడి, యా విగ్రహములను తిరు మంజనముగావించి కొలువుకూటమున జేర్చి యలంకరించి వసంత

రాగంలో 'ఎట్లు దొరికితివో', సారంగ రాగంలో 'ఎంత భాగ్యము', నట భైరవి రాగంలో 'కొలువై యున్నాడే' తోడి రాగంలో 'కొలువ మరెగదా' బిలహరి రాగంలో 'దొరకునా యిటు వంటి' మొదలగుననేక కీర్తనములను పాడి శ్రీరామ చంద్రుని ఆరాధించెను.

తమ కుమార్తె వివాహ సందర్భమున త్యాగయ్య గారి శిష్యులైన వాలాజా పేట వెంకట రమణ భాగవతార్ గారి శిష్యులును, చిత్రకారుడునునైన రాయవేలూరు పల్లవి యల్లయ్య గారు తాను వ్రాసిన సీతాలక్ష్మణ హనుమత్సమేత కోదండ రామస్వామి వారి పెద్ద చిత్రమును, శాలువ, వస్త్రములు త్యాగయ్య గారికి కానుకగా సమర్పించెను. త్యాగయ్యగారు అందలి కోదండరామ చిత్రమును ఆత్రముతో పూజా గృహమునకు తీసుకొనివెళ్ళి పూజించి మోహన రాగంలో 'ననుపాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథ' అని ఆ చిత్రమును వర్ణించుచు అతి మనోహరముగ తన్మయులై పాడగా అందరు ఆనంద పరవశులై ఆశ్చర్యపడిరి. ఇప్పుడు కూడ ఈ పటము పంచనద బ్రహ్మముగారి ప్రపౌత్రుడైన రాముడు భాగవతార్ వద్ద తిరువాదిలో పూజలోనున్నది.

**క్షేత్ర యాత్ర :**

తండ్రిగారైన రామబ్రహ్మం గారి స్నేహితులు కాంచీపుర మఠాధిపతులు అయిన ఉపనిషత్ బ్రహ్మ స్వాములవారు త్యాగయ్యగారి సంగీత సాహిత్య, జ్యోతిష, మంత్ర శాస్త్రములందలి అపార పాండిత్యమును గురించి, అఖండ రామభక్తి పారవశ్యమును గురించి విని తాము మిక్కిలి వృద్ధులై యుండుట చేత రాజాలమని, త్యాగయ్య గారిని కాంచీ పురము రమ్మని కోరినారు. ఆ కారణము చేత త్యాగయ్య వారు క్షేత్రయాత్ర సంకల్పించుకొని అనేక మంది శిష్యులతో బయలు దేరినారు.

తమ ప్రియ శిష్యులు వీణ కుప్పయ్యగారి ప్రార్థనచే చెన్న పట్టణమునకు సమీపమున నున్న తిరువత్తియూరు చేరి అచట వారము రోజులుండి నిత్యము సాయంత్రము భగవదారాధన చేయునపుడు అద్భుతముగా ఒక్కొక్క కొత్త కీర్తన కల్పించి పాడుతూ వుండేవారు. ఆ ఆరాధన సభలకు విచ్చేసిన కోవూరి సుందర మొదలయారు వారింటికి త్యాగరాజ స్వామిని భక్తి పూర్వకముగా తీసికొని వెళ్ళినారట. తిరువత్తియూరు (ఆదిపురం) లోని త్రిపురసుందరి మీద ఐదు కృతులు చెప్పారు. సావేరిరాగంలో'కన్నతల్లి', ఆరభి రాగంలో'సుందరి నిను' బేగడ రాగంలో 'సుందరి నన్నిందరిలో', కల్యాణి రాగంలో 'సుందరి నీ దివ్య రూపము,' శుద్ధసావేరి రాగంలో 'దరిని తెలుసుకొంటిని' అనునవి యీ ఐదు కీర్తనలు. చెన్నపట్నంలో ఉన్న రోజులలో తిరువళిక్కేణి పార్థ సారధి స్వామివారి దర్శనము చేసినప్పుడు అసావేరి రాగంలో 'సారివెడలిన' అనే కీర్తన పాడి ఆ స్వామిని సేవించారు.

సుందర మొదలియారు కోరికపై కోవూరి వెళ్ళినప్పుడు అచ్చట సుందరేశ్వరుని దర్శించినప్పుడల్లా కృతులను పాడినారు. శహానరాగంలో 'ఈ వసుధ నీ వంటి దైవము' ఖరహరప్రియ రాగంలో 'కోరి సేవింపరారే', పంతువరాళి రాగంలో 'శంభో మహాదేవ' కల్యాణి రాగంలో 'నమ్మివచ్చి నన్ను నయముగ,' శంకరాభరణ రాగంలో సుందరేశ్వరుని', వీనిని సామాన్యముగ కోవూరి పంచరత్నములు అందురు.

త్యాగయ్య గారికి ధనమిచ్చిన నిరాకరింతురని తెలిసి సుందరేశ మొదలియారు శ్రీరామకైంకర్యమునకు తన ధనము వెచ్చించ వలెనని ఆయనకు తెలియకుండ శిష్యులతో చెప్పి త్యాగయ్య గారి పల్లకిలో ఒక మూల వెయ్యి బంగారు నాణెముల నుంచి త్యాగయ్య గారిని ఊరి చివర వరకు సగౌరవముగా సాగనంపిరి.

అడవులు దట్టముగానున్న మార్గము నందు పోవుచుండగా దొంగలు కొందరు ఆ పల్లకిని చుట్టుకొని విండ్లయందు చిన్న చిన్న రాలను బెట్టి వారిని గురిమాసి కొట్టసాగిరి. శిష్యులకు భయమువేసి 'స్వామీ! దొంగలు వచ్చి యున్నారు భయముగా నున్నది. యేమి చేయుదము' అనిరి. అందులకు త్యాగరాజస్వామి 'మన కేల భయము ? మనవద్ద నేమున్నది ?' అనిరి. అందులకా శిష్యులు 'స్వామీ! కోవూరు సుందరేశ మొదలియారు వేయి బంగారు నాణెముల నుంచి నొకదానిని పల్లకిలో నుంచినారు' అనిరి. ఆ సొమ్ము దొంగల కిచ్చి వెయ్యం'డని అయ్యవారనగా, వారి శిష్యులలో తంజావూరు రామారావు 'ఇది రామకైంకర్యము నకై యిచ్చిన సొమ్ము రాముల వారిది, మన సొంతము కాదు' అనగా 'అయితే రాముడే తన సొమ్ము, తాను కాపాడు కుంటాడు మీరు నిశ్చింతగా నుండు'డని చెప్పి అయ్యవారు దర్బారు రాగంలో 'ముందు వెనుక', ఖరహరప్రియ రాగంలో 'రఘువీర' అనే కీర్తనలు పాడి ప్రార్థించగా, అప్పుడు శ్రీరామ లక్ష్మణులు మంచి యౌవనముతో గూడిన యుద్ధ వీరుల వలె వేషము వేసుకొని పల్లకికి ఇరు ప్రక్కల నిలిచి, బాణముల వేయ దొడగిరి. ఆ బాణములు దొంగలను గాయపరచు చుండినను ప్రాణాపాయకరములు కాలేదు. దొంగలును పల్లకి కిరు ప్రక్కల నిలుచుండిన భటుల యొక్క సౌందర్యాతిశయమును, పరాక్రమమును చూసి నిశ్చేష్టులై గమనించు చుండిరి ఇంతలో తెల్లవార వచ్చెను. రామలక్ష్మణులు అంతర్ధానమైరి. ఇదంతయు త్యాగరాజస్వామికి గాని, వారి శిష్యులకు గాని తెలియదు పిమ్మట దొంగలు స్వామివారి వద్దకు చేరి తాము దొంగలమనియు, మార్గమంతటను తమ పల్లకి కిరు ప్రక్కల నిలుచుండి తమను కాపాడిన ఆ భటుల దర్శనమునకై వచ్చి యున్నామనియు తెల్పగా, తన్ను రక్షించి యంతర్ధానమైనది, శ్రీరామలక్ష్మణులేనని నిశ్చయించి, ఆనంద బాష్పము లొలుక మధ్యమావతి రాగంలో 'ఎవరిచ్చిరిరా' అనే కీర్తన, కైకవశి రాగంలో 'వాచామ గోచరమే!

అనే కీర్తనపాడి శ్రీరామచంద్రుని కొనియాడిరి. నాటినుండి దొంగలును శ్రీరామభక్తులై త్యాగరాజస్వామివారి పల్లకీ మోసికొని పోవుచుండిరి.

మార్గమధ్యమున నాగులాపురం సమీపము నందు యాత్రార్థము తిరుపతి పోవుచున్న ఒక బ్రాహ్మణదంపతులు వారి బిడ్డ, ఆగ్రామము చేరిరనియు, ప్రమాదవశాత్తు ఆబ్రాహ్మణుడు మరణించగా ఆతనిభార్య విలపించుచున్న దనియు శిష్యులు చెప్పగా ఆదివిని అయ్యవారు జాలి నొంది ఆ బ్రాహ్మణుని మృత దేహము దగ్గరకుపోయి వాని మెడలో తులసి మణుల హారము చూచి హరిదాసునిగా గుర్తించి బిలహరి రాగంలో 'నాజీవాధార' అనే కీర్తన పాడి శ్రీరామ చంద్రునిప్రార్థించగా నిదుర మేల్కాంచిన వానివలె ఆతడు లేచి కూర్చుండెనట. అంతవారు త్యాగరాజస్వామికి నమస్కరించుకొని వారి యుత్తరవు పొంది తిరుపతి చేరిరి.

అటు తర్వాత త్యాగయ్యవారు తిరుపతికి చేరి కొండమీద తిరుమలకు పోయి ఏడు కొండలవాని దర్శనము కొఱకై ఆలయములోనికిపోగా స్వామి ముందు ఒక తెర అడ్డముగా నుండి అక్కడ కొంతసేపు వేచియుండినగాని దర్శనముకాదని విని చింతించి, అది తన దుర దృష్టమని నిశ్చయించుకొని గౌళిపంతు రాగంలో 'తెరతీయగరాదా, లోని, తిరుపతి వేంకట రమణ మచ్చరమను' అని దీనంగా వేడుకున్నారు. అంతట ఎవరో మహాభక్తులు వచ్చిరని తెలిసి కొనియో, ప్రబోధింపబడియో అర్చకులు వచ్చి తెర తొలగించిరి. అంత పరమానంద భరితులై త్యాగయ్య మధ్యమావతి రాగంలో 'వెంకటేశ నిను సేవింపను పదివేల కన్నులు కావలెనయ్యా' అని పాడి పరవశులైనారు.

తరువాత శిష్య బృందముతో కంచి చేరుకొని శ్రీ ఉపనిషత్ స్వాములవారిని దర్శించి వారి యాశీర్వచనమును బొందిరి. అచ్చట ఏకాంబ్రనాథస్వామి, వరదరాజ స్వాములను దర్శించిరి. సర్వభూషణి రాగంలో 'వరదరాజ నినుకోరి వచ్చితి,' రాగపంజర రాగంలో 'వరదా నవనీతాశపాహి' మధ్యమావతి రాగంలో కామాక్షి మీద 'వినాయకునివలెను' అన్న కీర్తనలు పాడారు.

కంచి నుండి వాలాజాపేట చేరి అచ్చట తమ ప్రియ శిష్యులు వాలాజాపేట వెంకట రమణ భాగవతుల ఇంట కొన్ని దినములుండిరి. అచటి నుండి తిరువయ్యారు తిరిగి వెళ్ళిరి. కొన్నాళ్ళుండి క్షేత్రయాత్ర తిరిగి ప్రారంభించిరి.

'రాజువెడలె జూతాము రారె కస్తూరిరంగ రాజువెడలె' అను దేశిక తోడి కీర్తన పాడి శ్రీరంగపురమునకు బయలుదేరి వచ్చి శ్రీరంగధాముని సేవించి కాంభోజి రాగంలో

'ఓరంగశాయీ', అఠాణ రాగంలో 'జూతాముర్రారే' సారంగలో 'కరుణ జూడుమయ్య' దేవగాంధారి రాగంలో 'వినరాద నా మనవి' కీర్తనలు పాడిరి.

శ్రీరంగపురము నుండి నాగపురము చేరి అచ్చటి కాయజారోహణస్వామి జాయయగు నీలాయతాక్షిని సేవించి సావేరి రాగంలో 'కర్మమే బలవంతమాయె తల్లి కాయజారోహణజాయ' అని పాడిరి. లాల్‌గుడి (తపస్తీర్థము)లో దేవి శ్రీమతి మీద తోడి రాగంలో 'గతినీవని', భైరవి రాగంలో 'లలితే శ్రీ', మధ్యమావతి రాగంలో 'దేవి శ్రీ తపస్తీర్థ' కాంభోజి రాగంలో "మహితప్రవృద్ధ" అనే కీర్తనలను గానం చేశారు.

షోలంగపురంలో యోగలక్ష్మీనరసింగస్వామి మీద బిలహరి రాగంలో "నరసింహా నను బ్రోవవే", యోగాంజనేయస్వామి మీద వసంత వరాళిలో "పాహి రామదూత" పూర్ణలలితలో "కలుగునా పదనీరజసేవ" అను కీర్తనలు పాడియున్నారు.

"మనసు నిల్పశక్తి లేకపోతే" అను అభోగి రాగములోని కీర్తనలో "మధుర" అనునది మధుర క్షేత్రమున కన్వయించి అయ్యవారు మధుర కూడ వేంచేసిరని కొందరు చెప్పుచున్నారు. ఇట్లే "కోటి నదులు ధనుష్కోటిలో నుండగా" అను తోడిరాగ కీర్తనలోని ధనుష్కోటి నాధారముగా చేసుకొని ధనుష్కోటి యాత్ర చేసినారనియు వ్రాయుచున్నారు.

చివరి రోజులలో వృద్ధాప్యము బాగా ప్రవేశించిన తరువాత త్యాగయ్యగారి ద్వితీయ కళత్రమగు కమలాంబగారు సుమంగళిగా మోక్షపదవిని పొందిరి. ఆమె బాగా జబ్బుపడినప్పుడు విచారవదనులై త్యాగయ్యవారు అఠాణా రాగంలో "ఏ పాపము చేసితిరా" అని వేడుకున్నారని, ఆమె చనిపోయిన తరువాత బిలహరిలో "తొలి జన్మమున జేయు దుడుకు తెలిసెను రామ" అను కీర్తన పాడి మనస్సుకు సమాధానము తెచ్చుకొనిరి. 1846లో యిది జరిగిన నాటి నుండి విరాగియై కేవలము సన్యాసి వలెనే ఉండిన, ఒక దినము అయ్యవారి ఎదట శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమై "తండ్రీ! త్యాగరాజా! నేటికి పది నెలలు గడచిన వెంటనే నీవు ప్రాణవియోగమును చెందుదువు. ఇంకను నీకొక జన్మ గల"దని పలికి యంతర్ధానుడాయెనట. ఈ వార్త విన్న అయ్యవారు చింతాక్రాంతులై ముఖారి రాగంలో 'క్షీణమై తిరుగ జన్మించు', సారమతి రాగంలో 'మోక్షము గలదా', తోడిలో 'నీదయ రావలెగాక', పున్నాగవరాళిలో 'పట్టివిడువరాదు', ఆరభిలో 'సాధించెనె' మొదలగు కీర్తనలను పాడి రామపాదారవిందములపై వ్రాలి సదా వేడుకొనుచుండెను. కాలము రామభజనతో గడుపుచు వచ్చెను. తరువాత రెండేండ్లకు పరాభవ సంవత్సర పుష్యశుద్ధ ఏకాదశి రాత్రి భజన సమయమందు కఫాన

రాగంలో "గిరిపై నెలకొన్న రాముని గురి తప్పక గంటి" అను కృతినిపాడి తనకు పునర్జన్మలేని భగవత్ సాయుజ్యము ప్రాప్తి కానున్నదని తెలిసికొనిరి. బహుళపంచమినాడు ఉషఃసమయమున అనేకులు భక్తులు, శిష్యులు వచ్చియుండగా శ్రీరామచంద్రమూర్తి ఆరాధనచేసి అందరూ భజన చేయుచుండగా, రామనామఘోష జరుగుచుండగా నాగధీశ్వరి రాగంలో 'పరమాత్ముడు' మనోహరి రాగంలో 'పరితాపముగని యాడిన పలుకులు మరచితివో' అని ప్రార్థించిరి. తరువాత దీనముగా ధన్యాసిరాగంలో 'శ్యామసుందరాంగ' అని ప్రార్థించిరి.

ఉపనిషత్తుల విజ్ఞానాన్ని, సూత్రాలు వ్యాఖ్యా వివరణములతో మానవుని ఆధ్యాత్మి కౌన్నత్యాన్ని వెయి విధముల చాటిన ప్రవక్తలెందరో వున్నారు. అందు జ్ఞాన, కర్మ, ఉపాసన, భక్తి, అర్చన అనే విభాగాలతో ప్రత్యేక సిద్ధాంతములు గోచరించును. వీటి వేరు వేరు తత్త్వాలను తెలుసుకొని వాటి పరస్పర సామరస్యాన్ని గుర్తించి ఏక లక్ష్యోన్ముఖానికి వేత్తలైన వారు చేరగలుగుతారు. కాని సామాన్యులకు ఇవి పరస్పర భేద వాదాలుగా మాత్రమే అర్థమయి దేని యందూ నిలకడలేక కొట్టుమిట్టాడుతారు. త్యాగరాజస్వామి యీ సమస్యలనర్థం చేసు కొని పై వివరించిన ప్రత్యేక సిద్ధాంతాలను అన్నిటినీ ఆత్మానుభూతితో భక్తి అనే సూత్రం ద్వారా ముడిపెట్టి మానవుని జన్మ మొదలు ముక్తివరకూ కొలువుతీర్చి తుదకు భగవద్రూపునిగా నొనర్చి అంతా రామమయమే అన్న ఏక లక్ష్యమునకు సమన్వయ పరచారు.

ఈ భక్తి యోగము తనకు అనాది నుంచీ సద్గురువుల ఉపదేశమేనని, సంప్రదాయ సిద్ధమేననియు వివరిస్తూ.

కాంతా మణిరాగంలో 'పాలింతువయ్యా పాలించవో' అన్న కీర్తనలో వేర్కొన్నారు. భక్తిమార్గ ఔన్నత్యాన్ని చాటుతూ ఎన్నో కీర్తనలు చెప్పారు. జయ మనోహరి రాగంలో "నీభక్తిభాగ్య సుధానిధి", సరస్వతీ రాగంలో "అనురాగములేని", సాళగభైరవి రాగంలో "పదవిని సద్భక్తియు గల్గుటే" శుద్ధ బంగాళరాగంలో "రామభక్తిసామ్రాజ్య", మధ్యమావతి రాగంలో 'రామ కథాసుధారసం', శంకరాభరణ రాగంలో 'స్వర రాగసుధారసయుతభక్తి', ఆందోళిక రాగంలో 'రాగసుధారస' అని వర్ణిస్తూ విశేషించి తన దేవతామూర్తియగు శ్రీరాముని నాదరూపునిగా వర్ణించి దేవతాంతరములను ఆ రామ రూపముగా అఠాణరాగకీర్తన "నాద సుధారసంబిలను"లో భావించారు.

తానుపాసించునదంతయు తన ఆత్మగా అను సంధానించుటయే భక్తియొక్క పూర్ణ లక్షణము. దీనినే జ్ఞానమందురు ఇట్టి పరిపూర్ణమైన ఆత్మ పరామర్శతో గూడిన జ్ఞానయోగమే

త్యాగరాజుని భక్తియోగము యొక్క స్వరూపమని అనేక కీర్తనలలో స్పష్టమవుతుంది పూర్వీ కల్యాణి రాగంలో 'జ్ఞాన మొసగరాదా', యోగసంప్రదాయము ననుసరించి తోడి రాగంలో 'కోటినదులు ధనుష్కోటిలో' అనే కీర్తనలో యోగదర్శన పద్ధతిని సూచించారు. శుష్కతర్కము, ఆచరణ శూన్య వేదాంతము ఆయనకు నచ్చేవిషయాలు కావు. అందుకే కల్యాణిరాగంలో 'భజనసేయవే మనసా' అనే కీర్తనలో 'వాదతర్కమేల' అంటారు త్యాగరాజస్వామి.

ఈ విధంగా రామభక్తి సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన శ్రీత్యాగరాజస్వామి యొక్క విశుద్ధ హృదయ దర్పణమునందు ప్రతిబింబితాలైన భావచిత్రాలు అనంతములు. వారి సంగీత సాహిత్యరత్నాకర మందలి సూక్తి రత్నములు రాగరంజితములై ఆ చంద్రార్కము నిత్యనూతన కాంతులతో వెలుగొందుచూ సహృదయలోకానికి ఆనంద పారవశ్యాలనిచ్చి శ్రీరామానుగ్రహ పాత్రులను చేయగలవియై యున్నవి త్యాగరాజకీర్తనలు ఆంధ్రభాషకు, తెలుగుజాతికి గర్వకారణాలు మాత్రమే గాక దాక్షిణాత్యపు ప్రాంతాలన్నిటికీ చెలియలికట్టగా అలరారుతూ కర్నాటక సంగీత సాంప్రదాయమునకు మనకు మూల పురుషులలో ఒకరై నిలిచారు నాదయోగి త్యాగరాజస్వామి.

—వాడ్రేవు పురుషోత్తం
సంపాదకుడు

# సంగీత ప్రశస్తి

మానవాళి సంస్కృతికి తోడ్పడే అమూల్యమైన సేవచేసిన దేశం ధన్యమైనది. తమ తమ పరిస్థితి ప్రభావాలకు అనుగుణంగా ప్రతి దేశమూ మానవాళి ప్రగతికి దోహదం చేయడానికి తమవంతు సేవ చేస్తూనే వచ్చాయి. ఈ సాంస్కృతిక రంగంలో భారతదేశం వహించిన పాత్ర విస్తృతమైనది, వైవిధ్యంతో నిండినది, అమూల్యమైనది.

మన దేశంలో ఆధ్యాత్మిక చింతన, సంగీతకళద్వారా ఆధ్యాత్మిక తత్త్వాన్ని తెలుసుకోవడం ప్రాచీనకాలం నుండీ వస్తూన్న మార్గాలలో ప్రధానమైనది. అట్టి మార్గాన్ని అలంబనగా సంగీతయోగియై తరించిన శ్రీ త్యాగరాజస్వామి సిద్ధిపొంది నూటముప్పై సంవత్సరాలు పైబడ్డాయి. త్యాగరాజస్వామి నిశ్చలత్వము, విశ్వాసము, త్రికరణశుద్ధి కలిగిన గాఢ భక్తి వీరిని మహాపురుషునిగాను, సాటిలేని మేటి వాగ్గేయ కారునిగాను మనకు ఆ చదువుల తల్లి సరస్వతీ కటాక్షము ఇచ్చిన కానుక.

ఉత్కృష్టమైన సాహిత్యాన్ని దివ్యమైన సంగీతంతో చేర్చి నిరుపమానమైన పంచ రత్నాలు అనే గొప్ప సంగీత శిల్పాలతోపాటు, ప్రాచీన ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, సెలయేటి ప్రవాహం రాగ పద యమకములు కలిగి భక్తి పూరితాలై మధ్యమకాలంలో భజన పద్ధతికి తగిన దివ్యనామ సంకీర్తనలు సంస్కృతాంధ్రములలో మనకు అందించారు త్యాగరాజ స్వామి. అవి సాహిత్య ప్రధానాలు. సాహిత్యమనే పంజరంలో చిక్కుకొని వున్న సంగీత మనే రామ చిలుకను సాహిత్య బంధాలనుండి విముక్తి చేసి, సాహిత్య ప్రాధాన్యతను తగ్గించి, సంగీతంలో స్వేచ్ఛా విహారం చేయడానికి వీలైన కీర్తనలనూ రచించి, సంగీత ప్రపంచంలో నూతనము, సుందరము అయిన దివ్య భవనాలను నిర్మించి, సంగీత కళను సర్వాంగ సుందర మొనర్చారు త్యాగరాజస్వామి.

ఈ నూతన శిల్పంలో ముఖ్యాంశం మనం వింటూన్న 'సంగతులు' అనేది. ఏదేనా ఒక భావాన్ని ఎన్ని విధాల సహజంగా వ్యక్తం చేయవచ్చునో దాని కనుగుణంగా రాగ విన్యాసాలతో పాడడం యీ సంగతులలో ఒక భాగం. కీర్తనలోని భావానికి, రసమునకు సరిపోవునట్లు రాగాన్ని వృద్ధి చేసి సంచారాలను చూపుతూ పాడడం రెండవ భాగం. ఈ కీర్తనలకు సంగతులే జీవం. సంగతులతో నాట్యమాడే సంగీతాన్ని మనకు భిక్ష పెట్టిన మహానుభావులు త్యాగరాజ స్వామి.

ఖరహర ప్రియ, హరికాంభోజి, చక్రవాకం, మాయా మాళవగౌళ మొదలైన మేళకర్త రాగాలను ప్రచారంలోనికి తెచ్చిన ఘనత త్యాగరాజ స్వామిదే. ఈ రాగాలలోను, వాటి జన్య రాగాలలోను ఎన్నో రచనలను చేశారు అయ్యవారు. భక్తి పూరితుడై, అంతరాత్మచే ఉద్బోధితుడై ఆవేశంతో నిండి పొంగే హృదయంతో అనేక భావాలు వెల్లడించడంలో క్రొత్త రాగాలను త్యాగరాజ స్వామి సృష్టించారు.

సంగీత శాస్త్రంలోని రహస్యాలను, సంగీతాన్ని చరిత్రానుచితంగా మేళవించి చేసిన చిత్ర కల్పనలను త్యాగరాజ స్వామి తమ రచనలలో నిగూఢంగా ఇమిడ్చారు. 'స్వరజాతి మూర్ఛనా భేదం' సంగీత విద్వాంసులు తెలుసు కొనవలయునని 'వీణావాదన తత్త్వజ్ఞులై' యుండాలని త్యాగరాజ స్వామి చెప్పారు.

పురాణపురుషుడగు నారదముని వలెనే ఆయన శిష్యుడు త్యాగరాజ స్వామి సర్వకాల సర్వావస్థల యందూ సంగీతంలో పరతత్త్వాన్ని శ్రీరాముని రూపాన్ని కీర్తించి సాధించారు.

ఇటువంటి మహా వాగ్గేయ కారుడు 24వేల కీర్తనలు రచించారని వినడం తప్ప యిప్పుడు లభ్యమైనవి ఒక వెయ్యికి లోపునే వుంటాయి. వీటికైనా ఒక శాశ్వత రూపం కల్పించే విధంగా ధాతు మాతువులను కలిపి అచ్చువేసే ప్రయత్నం యిప్పటి వరకూ తెలుగులో, అంటే సమగ్రమైన గ్రంథాలుగా రూపొందించే ప్రయత్నం జరుగలేదనే చెప్పాలి. ఇది ఆంధ్రులు నిజంగా విచారించ వలసిన విషయమే. ఇప్పటికైనా తిరుమల తిరుపతి దేవస్థానం వారు యీ మహాత్కార్యాన్ని చేపట్టి సాధిస్తున్నారూ అంటే ఆ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కృపా కటాక్షాలు యీ నాటికి ఆ మహా వాగ్గేయకారుని సంగీతాన్ని అక్షర బద్ధం చేసి మనకు సంపుటాలుగా ప్రసాదిస్తున్నాయి.

సంగీత విద్వాంసులలో విద్యానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ పేరెన్నిక గన్న కళాకారులు ఒక కోవకు చెందిన వారైతే, సంగీత శాస్త్రాధ్యయనాన్ని సాధించి ప్రచారంలోకి తెస్తూన్న విద్వాంసులు మరొక కోవకు చెందుతారు. అయితే విద్యా ప్రదర్శనా పాటవాన్ని, శాస్త్రాధ్యయన ప్రచారాన్ని సమన్వయ పరచి భావితరాల వారికి మన సంగీత కళా రహస్యాలను అందించే తపన వున్న విద్వాంసులు బహు కొద్దిమంది. అందులో కళాప్రవీణ శ్రీ మంచాళ జగన్నాధరావు ముఖ్యులు. తమ నలభై యేళ్ళ కృషి, సాధన ఫలితంగా యిలాంటి ఉద్గ్రంథాలను మనకు అందిచే అనుభవం, శక్తి, అధికారం, ఓపిక సంపాదించి, సాధించారు. అన్నమాచార్యుల వారి అధ్యాత్మ శృంగార సంకీర్తనలు, క్షేత్రజ్ఞుల వారి పదాలు, భద్రగిరి రామదాసుల వారి

కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు, యిలాంటి అనేక ఉద్గ్రంథాలను లోగడ వీరు వెలువరించారు. ఇప్పుడు త్యాగరాజ స్వామి వారి కీర్తనలు సంపుటాలుగా వెలువరిస్తున్నారు. ఇది ముదావహం.

ప్రతి కీర్తనకు అవతారిక ద్వారా ఆ కీర్తనలోని ప్రధానాంశాన్ని అంతరార్థాన్ని చక్కగా వివరించడం, పాడుకొనే వారికి యెంతో సహకరించే విధంగా వుంది. రాగలక్షణాలను విపులంగా, నిష్కర్షగా చర్చించి సంగీత విద్యార్థులకు యెంతో మేలు చేకూర్చి, యీ గ్రంథాలకు ఒక విశిష్ట స్థానాన్ని ఆపాదించారు మంచాళవారు.

ఇదే విధంగా సంగీత ప్రచారం చేయడానికి, ఇటువంటి గ్రంథాలను సంగీత ప్రపంచానికి అందించడానికి, శ్రీ మంచాళ వారికి అవకాశమును, ఆయురారోగ్యములను ప్రసాదించమని ఆ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నాను

'కళాప్రపూర్ణ' ఈమని శంకరశాస్త్రి
ఆంధ్రప్రదేశ్ ఆస్థాన వైణిక విద్వాంసులు
ఆం. ప్ర. సంగీత అకాడమీ సలహాదారులు.

న్యూఢిల్లీ
8–8–81

Sangeeta Vidyasagara, Sangeeta Sudhakara
Nadasudharnava,
Asthana Vidwan, Tirumala Tirupati Devasthanams
**NOOKALA CHINNA SATYANARAYANA** B. A.,
Principal
Govt. College of Music & Dance, Hyderabad.

సికింద్రాబాద్
11-8-81

కళాప్రవీణ శ్రీ మంచాళ జగన్నాధరావుగారిచే స్వరసంకలనము చేయబడిన శ్రీ త్యాగరాజస్వామివారి కీర్తనల పుస్తకము ప్రథమ సంపుటము నేను బాగా పరిశీలించినాను.

చాలా విషయములలో చాలా విధములుగా ఈ పుస్తకము చాలా బాగుంది చాలా ఉపయోగకరంగా ఉంటుందని నాకు తోచింది.

ఇందు సులభమైన శైలిలో స్వరరచన ఉండి విద్యార్థులకు సైతం సులభంగా స్వరం చూసి పాడుకోవడానికి వీలుగావుంది.

విద్వాంసులకు కొత్త కీర్తనలు నేర్చుకోవడానికి కూడా చాలా వీలుగావుంది. ఈ పుస్తకంలో రాగ లక్షణాలు కూడా సంక్షిప్తంగా ఆయా కీర్తనలకు ముందుకు ఉండటం చాలా ఉపయోగకరం.

కీర్తనల యొక్క సాహిత్య భావార్థంకూడా ఈ పుస్తకంలో వ్రాయడం చాలా విశేషం.

త్యాగరాజస్వామివారి కీర్తనలు అన్నీ ఈ మొత్తం సంపుటాలలో పూర్తిగా వ్రాయటానికి పూనుకొనిన శ్రీ జగన్నాధరావుగారు ధన్యులు, అభినందనీయులు. నిజజీవితంలోనూ, అడుగడుగునా ఈ గ్రంధరచనా కృషిలోనూ అన్నగారైన రావుగారికి తోడు, నీడ అయి సౌమిత్రిని మరపించే శ్రీ పురుషోత్తం కడుంగడు శ్లాఘనీయులు.

సూచన :– ఆదితాళ విలంబకాల కీర్తనలను తరువాత సంపుటాలలో గుర్తిస్తే స్వరాన్ని చూసి పాడుకొనేవారికి సులభతరం అవుతుందని నా మనవి. భాషాంగ రాగకీర్తనల స్వరాలకు అన్యస్వరాలు కూడా గుర్తిస్తే బాగుంటుంది.

తెలుగునాట శ్రీత్యాగరాజస్వామివారి రచనలను స్వర, సాహిత్య, రాగ వివరణలతో విపులంగా సులభంగా కూలంకషంగా సంకలనం చేయడం ఒక మహాత్కార్యం, ఒక మహా యజ్ఞం.

ఈ సంపుటాలన్నిటినీ సంగీత ప్రపంచం, విద్వాంసులు, రసికులు, విద్యార్థులు, కళా సంస్థలు, వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ కూడా ఆదరిస్తూ, అభిమానిస్తూ ప్రోత్సహిస్తూ ఉపయోగాన్ని సత్ఫలితాలను పొందుతుందని భావిస్తున్నాను.

'సుందరకృప'
6-1-349/1, పద్మారావునగర్
సికింద్రాబాద్–500 025

నూకల చిన్న సత్యనారాయణ

# అభిప్రాయం

సంగీతం సామవేదకాలంనుంచీ పుట్టి అన్నివిధాలా అభివృద్ధిచెందుతూన్నప్పటికీ, నిజానికి కర్నాటక సంగీతానికి అత్యున్నతస్థాయి లభింప జేసిన కీర్తి శ్రీ త్యాగరాజస్వామివారిదే నని చెప్పక తప్పదు. భగవంతుడు, శ్రీత్యాగరాజస్వామిని ఒక వరప్రసాదిగా సంగీతాన్ని యీ లోకంలో ఉద్ధరింప జెయ్యమని పుట్టించాడనడానికి ఎట్టి సందేహమూలేదు. కనుకనే ఎన్ని శతాబ్దాలు గడిచినా శ్రీఅయ్యవారి రచనలు ఎందరో మహాపండితుల పరీక్షలకు నిలిచి అటు సంగీతంలోను, ఇటు సాహిత్యంలోను కూడా ఒక స్థానాన్ని సంపాదించుకున్నాయి. వీరి రచనలకు గాని వాటిలో ఇమిడివున్న సంగీతానికి గాని భవిష్యత్తులో కూడా ఎట్టి చలనమూ కలుగబోదని నిర్ధారణ గావింపబడింది

శ్రీత్యాగరాజస్వామి కొన్నివేలవరకూ రచనలు రచించినా వాటిల్లో ఏ కొద్ది మాత్రమో మనకు అందుబాటులోవుండి వాటిల్లో కొన్ని మాత్రమే ప్రచారంలో వున్నాయన్న విషయం తలుచుకుంటే యెంతో బాధ కలుగుతుంది. ప్రచారంలోవున్న ఆ కొద్దిరచనలైనా సరియైన పుస్తకరూపంలో అందరికీ అందుబాటులో లేకపోవడం శోచనీయమైన విషయమేమరి. పూర్వకాలంనుంచీ కొంతమంది పెద్దలు చాలాకీర్తనలను పుస్తకరూపంలో ప్రచురించి కొంత మహోపకారం చేసినమాట వాస్తవమే. కాని అవి కూడా ప్రచురణప్రతులు దొరకడంలేదు. అక్కడక్కడ యేవో చిన్న చిన్న పుస్తకాలలో యేకొద్ది కీర్తనలో అందించిన మహానుభావులూ వున్నారు. కాని సంగీతలోకం ఏదో పెద్ద కొరతగానే ఈ సమస్యను మనస్సులోనే వుంచుకొని బాధపడుతున్న యీతరుణంలో అంధకారంలో ఆశాకిరణం మెరిసినట్లు శ్రీమంచాళ జగన్నాధరావుగారు ఈమహత్కార్యాన్ని చేపట్టి దేశానికి, సంగీతప్రపంచానికి మహోపకారం చేశారని చెప్పక తప్పదు.

సంగీతాభివృద్ధికి వెనుకటి రోజుల్లోలాగ కాక యీనాడు రేడియో, టెలివిజన్, టేపు రికార్డరు, సినిమాలు, ఇంకా ప్రభుత్వంవారు స్థాపించిన సంగీతకళాశాలలు, ఇతర సాంస్కృతిక సంస్థలు యింకాయెన్నో మార్గాలద్వారా అభివృద్ధికి అవకాశాలున్నాయి. ఈలాంటి తరుణంలో మనకు సరియైన, అందరికీ అందుబాటులోవున్న చక్కని చిట్ట (స్వరలిపిలేదా notation)) కలిగిన కీర్తనలు మనకు దొరకడం లేదంటే అది చాలా విచారించవలసిన విషయమే మరి. అనుకూలమైన చిట్టతో కూడిన కీర్తనలకోసం నావిద్యార్థి దశనుండీ నిరీక్షిస్తూ వచ్చానంటే అతిశయోక్తికాదు. ఐతే యీనాటికి నేను అనుకున్న, కోరుకున్నవిధంగా శ్రీజగన్నాధరావుగారు చక్కటి స్వరలిపితో కూడిన శ్రీత్యాగరాజస్వామివారి కీర్తనలను ఏడువందలకు పైగా సంపాదించి సంపుటాలుగా తీర్చిదిద్దుతూ సంగీతలోకానికి మహోపకారం చేస్తున్నారు. నిజంగా వారు అభినందనీయులు.

ఇక పుస్తక సంకలన విషయం పరిశీలిస్తే – సులభంగా అందరికీ అర్థమయ్యేరీతిలో స్వరలిపి పండువొలిచి చేతిలో పెట్టినట్లుగా వుంది. దానికి తోడు స్వరలిపిలో వినియోగించిన గుర్తులు అందరికీ అర్థమయ్యే విధంగా అందించారు శ్రీజగన్నాధరావుగారు. తేలికగా అందరూ చూసి చదువుకొని పాడుకోగల్గిన రీతిలోవుండి విద్యార్థులకూ, విద్వాంసులకు కూడా

ఉపయోగపడే విధంగావున్నాయి. ఈ మొదటి సంపుటి శ్రీత్యాగరాజస్వామివారి 142 కీర్తన లతో శోభాయమానంగా విరాజిల్లుతోంది.

ఈ గ్రంథంలో యింకో విశేషమేమిటంటే శ్రీరావుగారు మేళకర్తల వరుసతో మొదటి మేళకర్తతో ప్రారంభించి, ఆ మేళకర్త తాలూకు జన్యరాగాలలోని కీర్తనలను వరుస క్రమంలో అచ్చువేయడంద్వారా ఒకే రాగంలోని అన్ని కీర్తనలూ ఒకేచోట పొందుపరచడం జరిగింది. అది నిజంగా విద్యార్థులకుగాని, విద్వాంసులకుగాని చాలా వుపయోగంగావుంటుంది. ఉదాహరణకు తోడిరాగమే తీసుకుంటే యీ రాగంలోవున్న 88 కీర్తనలూ మనకు ఒకే పుస్తకంలో ఒకదాని తరువాత ఒకటి దొరకడం అనేది చాలా విశేషం. అదే విధంగా మిగిలిన రాగాలలో కీర్తనలు కూడా మనకు వరుసగా పొందుపరచి అందించారు శ్రీరావుగారు. ఈ పద్ధతి అవలంబించడంవల్ల అసలు దొరకని కీర్తన అంటూ వుండదు. ఇది నిజంగా సంగీత పిపాసువులకు మహోపకారంగా భావించవచ్చు.

రాగలక్షణం క్లుప్తంగా యిస్తూ భిన్నాభిప్రాయాలు, వివాదాంశాలు వున్నచోట అవి నిష్కర్షగా పేర్కొంటూ, సూక్ష్మంగా అందరికీ అర్థం అయ్యేటట్లు ఆయా కీర్తనలయొక్క అర్థభావాన్ని వివరిస్తూ, దానిక్రింద కీర్తనయొక్క పూర్తి సాహిత్యాన్ని యిచ్చి అటు తరువాత కీర్తనయొక్క స్వరలిపిని అనువైన గుర్తులతో వ్రాశారు. ఇది చాలా సంప్రదాయ సిద్ధంగా ఉండి చదువరులకు, నేర్వరులకు ఎంతో సహాయకారిగావున్నది.

ఇన్ని విశేషాలతో కూడిన పుస్తకాలు ఇదివరకెన్నడూ వెలువడలేదు ఈ పుస్తకాలు ముఖ్యంగా విద్యార్థులకు అన్ని విధాలా ఉపయోగంగా వుంటాయి. ప్రతి విద్యార్థీ ఈ పుస్తకా లన్నిటినీ సంపాదించుకొని సంగీతాభ్యాసం చేసినచో వారికి యెంతైనా తోడ్పడగలవు. ముఖ్యంగా స్వరలిపి (notation) అంటే యేమిటి? అది తేలికగా ఎలా వ్రాయాలి? ఎలా చదవాలి అని తహ తహ లాడుతూన్న విద్యార్థి లోకానికి ఈ పుస్తకాలు ఎంతో మహోప కారులుగా నిలిచి పనిచేస్తాయని చెప్పడానికి ఎలాంటి సందేహమూ లేదు.

శ్రీ జగన్నాథరావుగారు తలపెట్టిన ఈ మహత్కార్యానికి తిరుమల తిరుపతిదేవ స్థానంవారు, కళాహృదయులు, కళాపోషకులు తిరుమల తిరుపతి దేవస్థానముల కార్య నిర్వహణాధికారి శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, I.A.S. గారు చేయూతనిచ్చి ఈ సత్కార్యాన్ని నిర్విఘ్నంగా జరిపిస్తున్నందుకు వారెంతైనా అభినందనీయులు.

శ్రీ శ్రీనివాసుడు, ఆ సరస్వతీమతల్లివారి హృదయాన్ని అలరింపజేసి ఈ మహ త్కార్యాన్ని పూర్తి చేయిస్తారని ఆశిస్తున్నాను.

ఈ పుస్తకాలు సంగీతలోకం యొక్క ఆదరణపొంది, బహుళ ప్రచారంలోనికి రాగలవనడానికి ఎట్టి సందేహమూ లేదు.

ఎస్. గోపాలరత్నం

ప్రిన్సిపాల్

శ్రీ భక్తరామదాసు, గవర్నమెంటు సంగీత కళాశాల

తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన విద్వాంసురాలు.

సికింద్రాబాద్

18-8-81

# విషయసూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | సుగుణములే చెప్పుకొంటి | చక్రవాకం | రూపకం | 1 |
| 2 | రామంభజేహం సదా | చక్రవాకం | ఆది | 4 |
| 3. | చల్లగ నాతో బల్కుమీ రామ | వేగవాహిని | ఆది | 6 |
| 4. | మనసా యెటులోర్తునే | మలయ మారుతం | రూపకం | 10 |
| 5. | కృతపురి క్షేత్ర గిరీశ సబేశ | మలయ మారుతం | ఆది | 14 |
| 6. | ఎంత ముద్దో ఎంత సొగసో | బిందు మాలిని | ఆది | 17 |
| 7. | ఎన్నడు జూతునో ఇనకుల తిలకా | కళావతి | ఆది | 20 |
| 8. | ఒకసారి చూడగ రాదా | కళావతి | ఆది | 23 |
| 9. | ఎటుల బ్రోతువో తెలియ | సౌరాష్ట్ర | చాపు | 26 |
| 10. | ఘుమ ఘుమ ఘుమ యని (నౌ) | సౌరాష్ట్ర | చాపు | 29 |
| 11. | అల్లకల్లోలమాయె నమ్మా (నౌ) | సౌరాష్ట్ర | ఆది | 32 |
| 12. | దేవరామ రామ మహాదేవ | సౌరాష్ట్ర | రూపకం | 34 |
| 13. | నేరమా రామ రామ నీకిది | సౌరాష్ట్ర | ఆది | 36 |
| 14. | పాహిమాం హరే మహానుభావ (ది) | సౌరాష్ట్ర | రూపకం | 40 |
| 15. | పాహి పాహి దీనబంధో (ది) | సౌరాష్ట్ర | ఝంపె | 42 |
| 16. | మేలు మేలు రామనామ సుఖమీ ధరలో (ది) | సౌరాష్ట్ర | ఆది | 44 |
| 17. | రామ రామ గోవింద (ది) | సౌరాష్ట్ర | ఆది | 46 |
| 18. | వినయమునను కౌశికుని వెంటచని | సౌరాష్ట్ర | త్రిపుట | 48 |
| 19. | శ్రీ గణపతిని సేవించరారే | సౌరాష్ట్ర | ఆది | 52 |
| 20. | మేలుకో దయానిధీ మేలుకో (ఉ) | సౌరాష్ట్ర | రూపకం | 56 |
| 21. | పవమానసుతుడు బట్టు (ది) | సౌరాష్ట్ర | ఆది | 58 |
| 22. | ఏమేమో తెలియక బలికెదరు (వౌ) | సౌరాష్ట్ర | చాపు | 60 |
| 23. | ఎంతనుచు వర్ణింతునే | సౌరాష్ట్ర | చాపు | 62 |
| 24. | ఏమని నెఱనమ్ముకొందుము కృష్ణా (నౌ) | సౌరాష్ట్ర | చాపు | 65 |
| 25. | రారా నన్నేలుకోరా శ్రీ రఘువీర | సౌరాష్ట్ర | చాపు | 68 |
| 26 | ఎన్నడో రక్షించితే | సౌరాష్ట్ర | ఆది | 71 |
| 27. | నీవే కన్నడ చేసితే నేనెవరితో | సౌరాష్ట్ర | చాపు | 74 |
| 28. | కాలసంహారకరుణాకర | సౌరాష్ట్ర | ఆది | 77 |
| 29. | ముద్దుమోము ఏలాగు చెలంగెనో | సౌరాష్ట్ర | ఆది | 80 |
| 30. | వరశిఖివాహన వారిజలోచన | సుప్రదీపం | ఆది | 83 |
| 31. | సీతమ్మ మాయమ్మ | లలిత | రూపకం | 86 |

| | | | | |
|---|---|---|---|---|
| 32. | మరియాదగాదయా | భైరవము | ఆది | 89 |
| 33. | ఫణిపతిశాయీ మాంపాహి | ఝుంకారధ్వని | ఆది | 92 |
| 34. | కలుగునా పదనీరజసేవ | పూర్ణలలిత | ఆది | 95 |
| 35. | ఆనందమానందమాయెను (ది) | భైరవి | ఆది | 98 |
| 36. | ఉపచారములను చేకొనవయ్యా | భైరవి | ఆది | 101 |
| 37. | ఉపచారముచేసేవారున్నారని | భైరవి | రూపకం | 105 |
| 38. | ఏనాటినోముఫలమో | భైరవి | ఆది | 109 |
| 39. | తనయుని బ్రోవ జనని వచ్చునో | భైరవి | ఆది | 112 |
| 40. | నీవంటిదైవము నేగాన | భైరవి | ఆది | 116 |
| 41. | రామకోదండరామ (ది) | భైరవి | ఆది | 123 |
| 42. | లలితే శ్రీప్రవృద్ధే శ్రీమతి | భైరవి | ఆది | 125 |
| 43. | శ్రీరఘువర సుగుణాలయ | భైరవి | ఆది | 129 |
| 44. | సర్వాంతర్యామి నీవనే | భైరవి | ఆది | 131 |
| 45. | రక్షబెట్టరే దొరకు | భైరవి | ఆది | 135 |
| 46. | కొలువైయున్నాడే కోదండపాణి | భైరవి | ఆది | 138 |
| 47. | ఇందుకా పుట్టించితివి | భైరవి | ఆది | 144 |
| 48. | నమ్మినవారిని మఱచేదిన్యాయమా రామ | భైరవి | ఆది | 146 |
| 49. | శ్రీనారదముని గురురాయగంటి | భైరవి | ఆది | 149 |
| 50. | నిజమైతే ముందర నిలువుమీవేళ (ప్ర.భ) | భైరవి | చాపు | 152 |
| 51. | తనయందే ప్రేమయనుచు | భైరవి | చాపు | 154 |
| 52. | నాథా బ్రోవవే రఘునాథా బ్రోవవే (ది) | భైరవి | ఆది | 157 |
| 53. | అనాథుడనుగాను రామ నే | జింగ్లా | ఆది | 159 |
| 54. | సామజవరగమన | హిందోళ | ఆది | 162 |
| 55 | మనసులోని మర్మమును తెలుసుకో | హిందోళ | ఆది | 166 |
| 56. | ఎంతనేర్చినా ఎంతజూచిన | ఉదయరవిచంద్రిక | ఆది | 169 |
| 57. | ఓరామ రామ సర్వోన్నత | నాగగాంధారి | చాపు | 173 |
| 58. | రామ రామ నీవారము | ఆనందభైరవి | ఆది | 175 |
| 59. | క్షీరసాగర విహార | ఆనందభైరవి | ఆది | 178 |
| 60. | నీకే తెలియకపోయిన | ఆనందభైరవి | ఆది | 180 |
| 61. | మోక్షముగలదా భువిలో | సారమతి | ఆది | 184 |
| 62. | సుందరతరదేహం | సారమతి | రూపకం | 188 |
| 63 | శ్రీరామపాదమా నీకృపజాలునే | అమృతవాహిని | ఆది | 192 |
| 64. | మరుగేలరా ఓరాఘవా | జయంతశ్రీ | ఆది | 195 |
| 65. | రార సీతారమణీ మనోహర | హిందోళవసంతం | రూపకం | 198 |
| 66. | సముఖాన నిల్వగల్గునా | కోకిలవరాళి | ఆది | 201 |

| | | | | |
|---|---|---|---|---|
| 67. | కలిగియుంటేకదా కల్గును | కీరవాణి | ఆది | 204 |
| 68. | ఏటి యోచనలు చేసేవురా | కిరణావళి | ఆది | 209 |
| 69. | వరాకునీకేలరా రామ | కిరణావళి | ఆది | 212 |
| 70. | నాదలోలుడై బ్రహ్మానందమందవే | కల్యాణవసంతము | రూపకం | 216 |
| 71. | కనులుతాకని పర కాంతల | కల్యాణవసంతము | రూపకం | 219 |
| 72. | కోరిసేవింపరారే | ఖరహరప్రియ | ఆది | 222 |
| 73. | చక్కని రాజమార్గము | ఖరహరప్రియ | ఆది | 225 |
| 74. | చిత్రరత్నమయ శేషతల్పమందు | ఖరహరప్రియ | ఆది | 233 |
| 75. | చేతులార శృంగారము | ఖరహరప్రియ | ఆది | 236 |
| 76. | నడచి నడచి చూచెదరయోధ్య | ఖరహరప్రియ | ఆది | 241 |
| 77. | పాహిరామ రామయనుచు (ది) | ఖరహరప్రియ | త్రిశ్రలఘువు | 246 |
| 78. | ప్రక్కలనిలబడి కొలిచేముచ్చట | ఖరహరప్రియ | త్రిపుట | 248 |
| 79. | రామ నీ సమానమెవరు | ఖరహరప్రియ | రూపకం | 252 |
| 80. | రామానీయెడప్రేమరహితులకు | ఖరహరప్రియ | ఆది | 256 |
| 81. | పట్టివిడువ రాదు నాచెయి | ఖరహరప్రియ | ఆది | 263 |
| 82. | రామ కోదండరామ పాహి | ఖరహరప్రియ | చాపు | 266 |
| 83. | విడెము సేయవే నన్ను | ఖరహరప్రియ | ఆది | 267 |
| 84. | పేరిడి నిను పెంచిన వారెవరే | ఖరహరప్రియ | ఆది | 272 |
| 85 | రఘువీర రణధీర రారా | ఖరహర ప్రియ | రూపకం | 274 |
| 86. | పరబ్రహ్మమునే పతియని | ఖరహర ప్రియ | ఆది | 278 |
| 87. | చేరరావదేమిరా రామయ్య | రీతిగౌళ | ఆది | 281 |
| 88. | సీతానాయక శ్రితజన పోషక (ది) | రీతిగౌళ | ఆది | 285 |
| 89. | ద్వైతము సుఖమా | రీతిగౌళ | ఆది | 287 |
| 90. | నన్ను విడచి కదలకురా | రీతిగౌళ | చాపు | 291 |
| 91. | నీదయ గల్గుటే భాగ్యమని | రీతిగౌళ | ఆది | 293 |
| 92. | పరిపాలయ పరిపాలయ (ది) | రీతిగౌళ | రూపకం | 296 |
| 93. | రాగరత్న మాలికచే రంజిల్లునట | రీతిగౌళ | రూపకం | 298 |
| 94. | బాలే బాలేందు భూషణి | రీతిగౌళ | ఆది | 302 |
| 95. | జోజో రామ ఆనంద ఘన | రీతిగౌళ | ఆది | 305 |
| 96. | బడలిక దీర వవ్వళించే | రీతిగౌళ | ఆది | 307 |
| 97. | ఎన్నాళ్ళు తిరిగేది | మాళవశ్రీ | ఆది | 312 |
| 98. | చిన్ననాడె నాచెయి బట్టితివి | కళానిధి | ఆది | 314 |
| 99. | మృదుభాషణ నత విభీషణ | మారువ ధన్యాసి | ఆది | 317 |
| 100 | అతడే ధన్యుడురా ఓ మనసా | కాపి | చాపు | 320 |
| 101. | అన్యాయము సేయకురా | కాపి | ఆది | 323 |
| 102. | ఎన్నాళ్ళు నీదోవ జూతురాము (ది) | కాపి | చాపు | 327 |

| | | | | |
|---|---|---|---|---|
| 103. | ఏది నీబాహు బల పరాక్రమము | కాపి | ఆది | 329 |
| 104. | చూతాము రారె యీవేడ్కను (సౌ) | కాపి | త్రిపుట | 332 |
| 105. | నిత్యరూప ఎవరి పాండిత్యమేమి | కాపి | రూపకం | 335 |
| 106. | పాహిమాం శ్రీరామచంద్ర (ది) | కాపి | చాపు | 339 |
| 107. | రామ రఘుకుల జలనిధి సోమ | కాపి | రూపకం | 341 |
| 108. | రామపాహి మేఘశ్యామపాహి (ది) | కాపి | చాపు | 345 |
| 109 | సుందర దశరథ నందన (ది) | కాపి | ఆది | 347 |
| 110. | పాహి కల్యాణరామ (ది) | కాపి | ఆది | 349 |
| 111. | నీవల్ల గుణ దోషమేమి | కాపి | ఝంపె | 351 |
| 112. | ఇంత సౌఖ్యమని నేచెప్పజాల | కాపి | ఆది | 354 |
| 113. | ఇందుకా యీ తనువును పెంచిన (ది) | ముఖారి | చాపు | 357 |
| 114. | ఏలావతారమెత్తు కొంటివో | ముఖారి | ఆది | 360 |
| 115. | ఎంతని నేవర్ణింతును శబరి | ముఖారి | రూపకం | 364 |
| 116. | కారు బారు సేయువారు గలరే | ముఖారి | ఆది | 368 |
| 117. | సంగీతశాస్త్ర జ్ఞానము | ముఖారి | ఆది | 372 |
| 118. | తలచినంతనే నా తనువై తే | ముఖారి | ఆది | 375 |
| 119. | సరసీరుహానన రామ | ముఖారి | ఆది | 378 |
| 120. | క్షీణమై తిరుగ జన్మించే | ముఖారి | ఆది | 382 |
| 121. | చింతిస్తున్నాడే యముడు | ముఖారి | ఆది | 386 |
| 122. | మురిపెము కలిగెగదా రామ | ముఖారి | ఆది | 389 |
| 123. | ఏమని వేగింతునే శ్రీరామరామని | హుసేని | ఆది | 393 |
| 124. | రామా నిన్నే నమ్మినాను | హుసేని | ఆది | 395 |
| 125 | వినతాసుత వాహనరారా (ప్ర. భ) | హుసేని | ఆదిప | 399 |
| 126. | రామ రామ సీతా (ది) | హుసేని | రూకం | 401 |
| 127. | సర్వలోక దయానిధే (ది) | హుసేని | త్రిశ్రఏక | 403 |
| 128. | భజరామం సతతం (ది) | హుసేని | ఆది | 405 |
| 129. | ఎవరికై యవతారమెత్తితివో | దేవ మనోహరి | చాపు | 407 |
| 130. | మృత్యుంజయ కృపాకర | దేవ మనోహరి | రూపకం | 411 |
| 131 | కుల బిరుదును బ్రోచుకొమ్మ | దేవ మనోమరి | రూపకం | 414 |
| 132. | కన్నతండ్రి నాపై కరుణమానకే | దేవ మనోహరి | ఆది | 418 |
| 133. | ఎవరని నిర్ణయించిరిరా | దేవామృత వర్షిణి | ఆది | 421 |
| 134. | ఎవరైన తేరా పెద్దలు | సిద్ధసేన | ఆది | 423 |
| | అనుబంధం 1 | కృతజ్ఞత | | 429 |
| | అనుబంధం 2 | మొదటి, రెండవ సంపుటముల లోని కీర్తనల అకారాది పట్టిక | | 430 |
| | అనుబంధం 3 | రాగముల పట్టిక | | 439 |

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "స్నాన సంధ్యాదులు చేయుట, వేదాధ్యయనాదులను చేయుట, మొదలగునవి నే నెరుగను, స్వామీ ! ఈ కలియుగమునందు జీవులు తరించుటకు నామ సంకీర్తనమే శరణ్యమగు మార్గము గనుక నే నీ సుగుణములను చెప్పుకొనుచున్నాను శ్రీరామచంద్రా !' అని త్యాగరాజస్వామి విన్నవించుకొనుచున్నారు.

**రాగ లక్షణం :**

చక్రవాకము సంపూర్ణ సంపూర్ణము. 16 వ మేళకర్త. ఇందు ప్రాచీనుల రచనలు అచ్చటచ్చట కానవచ్చుచున్నవి. దీనిని ఉత్తరదేశీయులు 'ఆహిర్ భైరవ్' అని యనుచున్నారు. ఇందు పూర్వాంగమునందు వచ్చుచున్న శుద్ధ రిషభ, అంతరగాంధార, శుద్ధ మధ్యమములును, ఉత్తరాంగమునందుగల చతుశ్రుతి ధైవత కైశికి నిషాదములను కలుపుచుండెడి సంగతులయందలి గమకములు ఒకప్పుడు ఆహిరిరాగమును ధ్వనింపజేయు నట్లు పాడెడివారో యేమో తెలియదు. కాని యిప్పుడుగల రాగస్వరూపము ఇందలి గమకములు గమనించినచో ఇదియొక ప్రత్యేకత కలిగిన రాగముగా స్ఫురించుచున్నది.

**చక్రవాకం – రూపకం**

ప. సుగుణములే చెప్పుకొంటి – సుందర శ్రీరఘురామ ! ॥సు॥

అ. ప. వగలెఱుంగలేక ఇటు – వత్తునను చు దురాసచే ! ॥సు॥

చ. స్నానాది సుకర్మంబులు – వేద ధ్యయనంబు లెఱుగ
శ్రీనాయక క్షమియించుము – శ్రీత్యాగరాజవినుత ! ॥సు॥

ప. - ప ద । ని ద పా ॥ మ మ గ । మా మ గ రి స ॥
- సు గు । ణ ము లే ॥ - చె - । ప్పు కొం - - టి ॥

స స ని ధ । ని స స రి స రి ॥ గ రి । గా మా ॥
సుం - - - । ద ర శ్రీ - - - ॥ ర ఘు । రా మా ॥

2. - ప ద । ని ద ప ని ద ॥ ద ప మ గ । ప మ గ స రి స ॥
- సు గు । ణ ము లే - - ॥ - - చె - । ప్పు - కొం - - టి ॥

స స ని ధ । ని స స రి స రి ॥ గ రి । గా మా ॥
సుం - - - । ద ర శ్రీ - - - ॥ ర ఘు । రా మా ॥

3. - ప ద । ని ద ని స రి స ని ॥ ద ప మ గ । ప మ గ స రి స ॥
- సు - । గు ణ - ము - - లే ॥ - - చె - । ప్పు - కొం - - టి ॥

స స ని ధ । ని స స రి స రి ॥ గ రి । గా మా ॥
సుం - - - । ద ర శ్రీ - - - ॥ ర ఘు । రా మా ॥

4. స స ని ధ । ని స స రి స రి ॥ గ రి గ మ । ప ద ని ద ప మ గ రి ॥ గ మ
సుం - - - । ద ర శ్రీ - - - ॥ ర - ఘు - । రా - - - మ - - - ॥ - -

5. స ని ధ ని । స రి గ మ ప ద ని స ॥ రి గ రి స ।
సుం - - - । ద - ర - శ్రీ - - - ॥ ర - ఘు - ।

ని ద రి స ని ద ప మ ॥ గ మ
- - రా - - - మ - ॥ - - ॥సు॥

అ.ప. - ని ద । - ని సా స ని ॥ రి । రి రి సా
- వ గ । - లె రుం గ - ॥ లే । క ఘు ట్టు

- ని ద | - ని సా స ని || రీ | రి స ని ద ని స రి ||
- వ గ | - తెరుం గ - || తే | క యి - టు - - - ||

గా | మ గ రి స ని || ద ని రి | - స ని ద స ని ద || ప మ
వ | త్తు - వ ను చు || దు - రా | - క - చే - - - || - - ||సు||

చ. - మా | మా మ మ || గా | ప మ గ స రి స || - సా | స స ని ధ ని ధ
- ప్నా | నా ది సు || క | ర్మ - - - బు లు || - వే | ద - - - ధ్యా -

ని ధ | ని రి రి రి || - ప ద | ద స ని ద ప || - ద ని | సా - ని రి రి |
నం - | బు తె రు గ || - శ్రీ - | నా - - య క || - తు మి | యఃం - - పు ము |

- గ | మ గ రి స ని || ద ని స రి | స ని ద స ని ద ప మ || గ మ
- (శ్రీ) | త్యా - - - గ || రా - - - | జ - వి - ను - త - || - - ||సు||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు నీలమేఘ శ్యాముడగు శ్రీరామచంద్రుని మూర్తివిశేషములను, పరాక్రమాది గుణములను త్యాగరాజస్వామి వర్ణించియున్నారు

**చక్రవాకం — ఆది**

ప. రామం భజేహం సదా రాక్షసకుల భీమం ॥రా॥

అ. ప. శ్యామం సకలసుజన హృదయ జలధి
సోమం జనకసుతాభిరామం ! ॥రా॥

చ. సుందరముఖ మరవిందనయన మఘ
బృందపర్వత పురందర మనఘ స
నందన నుత మానంద జలధి మహీ
బృంద సుభూషణ వందితచరితం . ॥రా॥

2. ధీరం సురపరివారం భువ నా
ధారం సుగుణాకారం సమ లం
కారం దుర్జన దూరం శ్రీరఘు
వీరం మే హృది వారం వారం ! ॥రా॥

3. రాజంనతసురరాజం స్తుత గజ
రాజం శృతి వినుతాజం నుత రతి
రాజం తురగ విరాజం సుజన స
మాజం త్యాగరాజ రాజం ! ॥రా॥

ప. దా - ద పా ప మ | గ ప మ గ | రీ - రి ||
రా - మం - - భ | జే - - - | హం - స ||

సా - - - - - - - | - - ద ని̣ | స రి గ మ ||
దా - - - - - - - | - - రా - | ఈ స కు ల ||

దా - ద పా ప మ | గ ప మ గ | రీ - రి ||
భ - మం - భ - | జే - - - | హం - - ||

సా - - - - - - - | - - - - - | - - - - - ||
దా - - - - - - - | - - - - - | - - - - - || ||రా||

అ. ని̣ ధ నీ̣ రి స రి మ | గ మ ద ప | ద ని ద ని ||
శ్యా - మం స క ల సు | జ న హృ ద | య జ ల ధి ||

రి స రి ని ద ని స ని | ద ప మ ప | మ గ రి స ||
సో - మం - జ న క సు | తా - - భి | రా - మం - || ||రా||

చ. గ మ ప మ గ రి స ని̣ | ధ ని̣ ప̣ ధ | ని̣ స గ స ||
సుం - ద ర ము ఖ మ ర | విం - ద న | య న మ ఘ ||

ని̣ ధ ని̣ రి స రి గ రి | ని̣ స రి గ | మ ప మ గ ||
బృం - ద స - ర్వ త పు | రం - ద ర | మ న ఘ స ||

మ గ ప మ ద ప ని ద | స ని రి స | గ రి గ స ||
నం - ద న ను త మా - | నం - ద జ | ల ధి మ హి ||

రి సి రి ని స ద ని ప | ద మ ప గ | మ రి గ స ||
బృం - ద సు భూ - ష ణ | వం - ది త | సు చ రి తం || ||రా||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "అసమాన శూరుడవగు ఓరామచంద్రా ! చల్లగనాతో పలుక రాదా ? నామనసునందు నిన్నే నిలుపుకొని ప్రేమించుకొంటిని. ఓ ఉరగశయనా ! శ్రీహరీ !" అని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు. ఇదియు నొక మధుర భక్తిభావ పూరితమగు రచనయే.

**రాగ లక్షణం :**

వేగవాహిని 16 వ మేళమగు చక్రవాకమునకు జన్యము.

**ఆరోహణ :** స రి గ మ ద ని ద స

**అవరోహణ :** స ని ద ప మ గ రి స

దీనిని వెంకటమఖి సంప్రదాయమున సంపూర్ణసంపూర్ణముగనే చెప్పియున్నారు. ఇది రక్తిరాగము. ప్రాచీనము.

ఇందు ఇతరవాగ్గేయకారుల రచనలేవియు లేవనియే చెప్పుకొనవచ్చును. ఇదియు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి యనుకొనవచ్చును. వారికి సమకాలీనులగు ముద్దుస్వామి దీక్షితులవారి రచన యొకటి యీ రాగమున కనబడుచున్నది. మహానుభావులగు ఆనాటి వారికి ఒకరు చెప్పిన రాగములలో ఇంకొకరు రచనలు చెప్పకూడదనెడి చిన్నబుద్ధివుండివుండక పోవచ్చును. రామస్వామి దీక్షితులవారు సృష్టించిన హంసధ్వనిరాగమునందు అయ్యవారు కొన్ని రచనలు చెప్పియున్నారుగదా ! అల్లే దీక్షితులవారు సృష్టించినదని చెప్పుకొనబడుచున్న అమృత వర్షిణి రాగమునందు అయ్యవారి రచన ఒకటి యిప్పుడు బయల్పడినది.

### వేగవాహిని — ఆది

ప. చల్లగనాతో బల్కుమీ రామ
సారస వదన సాధుసంత్రాణ ! ॥చ॥

అ. ప. ఉల్లమునను నీకే మరులు కొన్నాను
ఉరగశయన నా తప్పులెంచక నీవు ! ॥చ॥

చ. నిరుపమశూర నిఖిలాధార
పరకామినీ దూర పాపవిదార
సరసిజనేత్ర శ్యామలగాత్ర
వరత్యాగరాజ హృద్వారిజ మిత్ర ! ॥చ॥

1. - - స రి గ మా | గ మ గ రి | స రి గా ||
- - చ - ల్ల గ | నా - - - | తో - - ||

- - గా - - రి | సా - - | సా సా ||
- - ప - - లుకు | మి - - | రా మా ||

2. - - స రి గ మా | గ మ గ రి | స రి గ మ ||
- - చ - ల్ల గ | నా - - - | తో - - - ||

గా స రి గా రి | సా - - | సా సా ||
ప - - - లుకు | మి - - | రా మా ||

3. - - స రి గ మా | గ మ గ రి | ప రి గ మ ||
- - చ - ల్ల గ | నా - - - | తో - - - ||

- - స రి ప మ గ రి | సా - - | స రి గ మ ||
- - ప - - - లుకు - | మి - - | రా - మ - ||

4. - - దా - ప పా | మా ప ద ప ద | ప మ మా మ గ రి ||
- - చ - ల్ల గ | నా - - - - | తో - - - - - ||

- - స రి ప మ గ రి | సా - - | స రి గ మ ||
- - ప - - - లుకు - | మి - - | రా - మ - ||

5. - - దా - ద దా | ప ద ని ద | ప మ గ స ||
- - చ - ల్ల గ | నా - - - | తో - - - ||

రి స రి ప మ గ రి | సా - - | సా స రి గా ||
- ప - - - లుకు - | మి - - | రా మ - - ||

6. - - స రి ప మ ప | గ మ గ రి | ప మ గ రి స రి గా ||
- - చ ల్ల - గ - | నా - - - | తో - - - - - - ||

- - స రి ప మ గ రి | సా - - | పా సా ||
- - బ - - - ల్కు - | మి - - | రా మ ||

1. - - గ రి ప ప మ | దా దా | దా ని ద పా ||
- - సా - ర స - | వ ద | న - - - ||

- - మ ప మ ద ప మ | గ మ గ స | రి రి ||
- - సా - - ధు సం - | త్రా - - - | ణ - ||

2. - - గ రి ప ప మ | దా దా | దా ని ద దా ని ద ||
- - సా - ర స - | వ ద | న - - - - - ||

పా స స ని ద ప మ | గ మ గ స | రి రి ||
- సా - - ధు సం - | త్రా - - - | ణ - ||

3. - - గ రి ప ప మ | దా దా | ని ద సా ||
- - సా - ర స - | వ ద | న - - ||

- - ని దా ప మా | గ మ ప మ గ రి | స రి సా ||
- - సా - ధు సం | త్రా - - - - - - | ణ - - || ||వల్లగ||

అ.ప. - - ప దా ని దా | సా సా | సా ద స రి స ||
- - ఉ - ల్లి ము | న ను | నీ కే - - - ||

రి స రి గ గ రి | స రి స రి గా | రి సా ||
- మ రు లు కొ - | న్నా - - - - | - ను ||

- - స సా స సా | స ని దా | సా - - ||
- - ఉ ర గ శ | య - న | నా - - ||

- - ని దా ప మా | మ గ ప మ | గ స రి ||
- - త - ప్పు లెం | చ - క - | నీ - వు || ||వల్లగ||

చ. - - ప పా ప ప మ | గ మ గ రి | గ గ మా ||
- - ని రు ప మ - | కూ - - - | రా - - ||

- - స రి గా మా | గ రి రీ గ రి | రీ సా ||
- - ని ఖి లా - | ధా - - - - | - ర ||

- - స రీ గా మ | పా - - | పా పా ||
- - ప ర కా మి | నీ - - | దూ ర ||

- - మ ప మ ద దా | పా ద ప మా | పా పా ||
- - పా - - ప వి | దూ - - - | - ర ||

- - ప మ దా ని దా | సా సా | సా ద స రి స ||
- - ప - ర సి జ | నే - | త్ర - - - - ||

రీ స రీ గ గ రి | స రి స రి గ గ | రీ సా ||
- ప్యా - మ ల - | గా - - - - - - | - త్ర ||

- - ప సా సా స | స ని దా | సా - - ||
- - వ ర త్యా గ | రా - - | జ - - ||

- - ని దా పా మ | గ మ ప మ | గ స రీ || - -
- - హృ - ద్వా రి | జా - - - | మి - త్ర || - - ||చల్లగ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు కలియుగమునందు రాజస తామస ప్రకృతులు గల జనులధికులై యున్నారు. వీరితో చెలిమిచేసి కాలమును వృథాచేయకు మనియు, దినకరకుల భూషణుడు అనుట వలన కాలస్వరూపుడగు శ్రీరామచంద్రుని తత్త్వమును తెలుసుకొని, సమయమును భగవచ్చింతనమునందు సద్వినియోగము చేసికొనుచు దినములను గడుపుమనియు తన మనసునుద్దేశించి త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు.

**రాగ లక్షణం :**

మలయమారుతము ఇప్పటి 16వ మేళమగు చక్రవాకమునకు జన్యము.

**ఆరోహణ** : స రి గ ప ద ని స

**అవరోహణ** : స ని ద ప గ రి స

ఈ రాగమునందు ఇతరుల రచనలు కానవచ్చుటలేదు. ఇదియు అయ్యవారు సృష్టించుకొనిన రాగములలోనిదిగనే కనబడుచున్నది.

**మలయ మారుతం — రూపకం**

ప. మనసా యెటులోర్తునే నామనవిని చేకొనవే ఓ ! ||మ||

అ. ప. దినకర కులభూషణుని దీనుడవై భజన జేసి
దినము గడుపుమనిన నీవు వినవదేల గుణవిహీన ! ||మ||

చ. కలిలో రాజస తామస గుణములుగలవారి చెలిమి
కలసి మెలసి తిరుగుచుమటి కాలముగడపక నే
సులభముగా కడతేరను సూచనలను దెలియజేయు
ఇలను త్యాగరాజుమాట వినవదేల గుణవిహీన ! ||మ||

ప. గ గ | పా - గ ని ద || పా | ప గ ద ప గ రి స రి ||
మ న | సా - - యె టు || లో | ర్తు - నే - - - నా - ||

2. గ ప | ద ని ని సా ని దా || పా | ప గ ద ప గ రి స రి ||
మ న | సా - - - యె టు || లో | ర్తు - నే - - - నా - ||

3. గ ప | ద ని స రి ని స ని ద || పా | ప గ ద ప గ రి స రి ||
మ న | సా - - - - - యె టు || లో | ర్తు - నే - - - నా - ||

1. గ ప దా | ప ద నీ ద ని సా || ని ద ప గ | ద ప గ రి గ రి స రి ||
మ - న | వి - ని చే - - || కొ - న - | వే - - - నా - - - ||

2. గ ప ద ని | స రి గ రి స ని ద ని || రి స ని ద | ప గ ద ప గ రి స రి ||
మ - న - | వి - ని - చే - - - || కొ - న - | - - వే - నా - - - ||

3. గ ప | ద ని సా రి గ రి స ని ద || పా | ప గ ద ప గ రి స రి || సా | - - - - ||
మ న | సా - - - - - - - ఎ టు || లో | ర్తు - నే - - - - - || - | - - - - ||

౮. ప. - గ ప | - ద నీ స స || స స ని ద | ని స స స ||
- ది న | - క ర కు ల || భూ - - - | - ష ణు ని ||

2. - గ ప | - ద నీ ద ప || ద ద ని | స స ని రి స రి ||
- ది న | - క ర కు ల || భూ - - | - ష - ణు - ని ||

3. - గ ప | - ద నీ ద ప || ద ప గ ప | ద ని స రి గ రి స ||
- ది న | - క ర కు ల || భూ - - - | - - ష - ణు - ని ||

4. - గ ప | - ద నీ స స || సా రి స ని ద | ని రి స రి స రి ||
- ది న | - క ర కు ల || భూ - - - - | - ష - ణు - ని ||

1. సరిగరి । గగరిగా ॥ పగగరి । రిసాస ॥
దీ - - - । నుడ - వై ॥ భ - జ - । నజేసి ॥

2. - సరి । - గరిగా ॥ పగగరి । రిసాస ॥
- దీ - । - నుడవై ॥ భ - జ - । నజేసి ॥

- నిస । - రిసారిరి ॥ దనిసా । సనిదసనిదపా ॥
- దిన । - ముగడుపు ॥ మ - ని । న - నీ - - - వు ॥

1. గప । దనిదప ॥ పగపగ । పగదపగరిసరి ॥
విన । వదే - ల ॥ గు - ణ - । వి - హీ - - - న - ॥

2. గపదా । పపదనిద ॥ దనిసరి । సనిదపగరిసరి ॥
వి - న । వదే - - ల ॥ గు - ణ - । వి - హీ - - - న - ॥ ॥మనసా॥

చ: - నిద । - పా - దా ॥ నిద । పదనిదప ॥
- కలి । - లో - రా ॥ జప । తా - - మన ॥

గప । దనిదప ॥ పగపగ । దపగపరిస ॥
గుణ । ములుగల ॥ వా - - - । రి - చె - లిమి ॥

పరిగా । గరిగపగరిసా ॥ సప । సధనిధనిధ ॥
క - ల । సి - మె - ల - సి ॥ తిరు । గు - చు - మరి ॥

ధధని । నసరిగగ ॥ పాపగ । పా - - ॥
శా - - । లము - గడ ॥ - పక । నే - - ॥

1. - గప । - దనిసస ॥ ససనిద । నిససస ॥
- సుల । - భముగా - ॥ క - డ - । తే - రను ॥

2\. గప | - ద నీ దప || దదని | సా - నిరిరి ||
సుల | - భము గా - || క డ - | తే - - రను ||

- సరి | - గరి గగ || పగ | రిసా స ||
- సూ - | - చన లను || తెలి | య జేయు ||

- నిస | - రి సా రిరి || దనిసా | సని దసనిదపా ||
- ఇల | - ను త్యా - గ || రా - - | జు - మా - - - ట ||

గప | దనిదప || పగపగ | పగదపగరిపరి ||
విన | వదే - ల || గు - ణ - | వి - హీ - - - న - ||

2\. గపదని | సరిగరిసనిదని || రిసనిద | పగదపగరిసరి ||
వి - న - | వ - దే - - - ల - || గు - ణ - | వి - హీ - - - న - ||మనసా||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు కృతపురి క్షేత్రగిరీశుడైన పరమశివుని కీర్తించుచు, "ఓంకార స్వరూపుడవైన నీవు శృతి విభాగములతో కూడిన రాగములు, వానియందు పాడబడెడి గీతములు మొదలగు నాద విద్యయందుగల సుస్వర లయాదులను నాకు తెలుపరాదా ? తేజోమయుడవగు సుందరాంగుడవునీవు, నీకు తారతమ్యములుండునా ? ఇది తరుణమని యెంచి తామసము సేయక దయతో నన్ననుగ్రహించుటకు రారా, దిక్కునీవనుచు సేవించుచున్నాను." అని అయ్యవారు దివ్యకుండలధారియు ధీరవరాననుడును యగు శంకరుని ప్రార్థించుచున్నారు.

సంగీత మర్మములను తెలిసినవాడగు సాంబశివుని.ఓంకారరూపుడని యెంతో అందముగ అయ్యవారు కీర్తించి ప్రార్థించుకొన్న ఈ కీర్తనము ఇప్పుడు ప్రచారమునందంతగా కనబడుట లేదు. బహుశః సాహిత్యపుకట్టుబాట్లను అన్వయ సౌందర్యమును ఎరుగని వారు దీనిని ప్రక్కగా ముంచుటయేకారణము కావచ్చును.

**మలయమారుతం - ఆది**

ప. కృతపురి క్షేత్రగిరీశ నటేశ
గీతనాద సుస్వర మిపుడు తెల్పరాదా ! ॥కృ॥

అ. ప. శృతి రాగలయ సూక్ష్మతర విభాగ
సుందరాంగ సకల శోభిత తేజోమయ ! ॥కృ॥

చ. తారతమ్యములేక ఎక్కువ దయతో
తరుణమిదే రారా తామసము సేయక
ధీరవరానన దివ్యకుండలధర
దిక్కునీవని శ్రీత్యాగరాజు సేవించిన ! ॥కృ॥

1. - గ గా రి గా పా - ద ని ద | ని ద ప ద ప ప | గ ప గ రి సా ||
- కృ త పు రి తే - - త్ర గి | రీ - - - శ స | జే - - - శ ||

- స స స ని̣ ని̣ ధ ని̣ స స | రి గ ప ద | ని ద పా గ ప గ రి ||
- గీ త నా - - - ద సు స్వ | ర మి పు డు | తె - ల్ప రా - - - ||

2. స గ గా రి గా ప ద ని ద ని సా | సా రి స ని ద ప ప | పా ద ప గ రి సా ||
ద కృ త పు రి తే - - త్ర - గి | రీ - - - - శ స | జే - - - - - ||

- స స స ని̣ ని̣ ధ ని̣ స స | రి గ ప ద | గ ప ద ని ద ప గ రి ||
- గీ త నా - - - ద సు స్వ | ర మి పు డు | తె - ల్ప - రా - - - ||

3. స గ గా రి గా ప ద ని స రి గ స స | ని స రి స ని ద ప గ | ద ప గ రి సా ||
ద కృ త పు రి తే - - - త్ర - గి - | రీ - - - శ - స - | జే - - - శ ||

ని̣ స రి స ని̣ ధ ని̣ స రి గ రి గ ప | ద ని స రి గ రి సా |
గీ - - - త - నా - - - ద సు స్వ | ర - మి - పు - డు |

గ ప ద ని ద ప గ రి ||
తె - ల్ప - రా - - - ||

స గ గా రి గా ప దా ని దా ప | పా - మ పా | - - - -
ద కృ త పు రి తే - - త్ర గి | రీ - - శ | - - - -

చ. - స స సా స ని ని ద ని ద ప గ | ప ప ద ని | ద ప ద ని స స ||
- శృ తి రా గ - ల - య - - - | సూ క్ష్మ త ర | వి - భా - - గ ||

- ని స రి సా - స స ని దా ని | - ప దా ని దా | ప గ ద ప గ రి సా ||
- సుం - ద రాం - గ స - క ల | - శో - భి త | తే - జో - మ - య ||

2. - స̇ స̇ స̇ రి̇ గ̇ ప̇ గ̇ రి̇ స̇ ని ద ని స̇ రి̇ | గ̇ రి̇ స̇ ని రి̇ స̇ ని ద |
- శృ తి రా - గ - ల - - - య - - - | సూ - త్ర - ధ - ర - |

ని ప ద ని స̇ స̇ ||
వి - శా - - ర ||

- ప గ పా దా - ద ని స ని ద పా | రి̇ స̇ ని ద స̇ ని ద ప |
- సుం - ద రాం - గ స - క - ల | లో - కి - త - - - |

ని ద ప గ ద ప గ రి ||
తే - జో - మ - య - ||

స రి గ గా రి గా ప గా ని దా ప | పా - మ పా | - - - - ||
- - శృ త పు రి షే - త్ర - గి | రీ - - శ | - - - - ||

చ. - ని ద పా - ద పా పా ద ప ప గ | ప ద నీ ద పా | గ ప గ రి సా ||
- కా ర త - మ్యము తే - - - - | క ఎ - క్కు వ | ద - య - తో ||

గ పా గ రి స ని̣ ని̣ ధ ని̣ స | స రి గ ప | ద ని ద దా ప
త రు ణ మి దే - - - రా ర | కా - మ స | ము సే - య క

- స̇ స̇ స̇ స̇ ని ని ద ని ద ప గ | ప ప ద ని | ద ప ద ని స̇ స̇ ||
- - ధీ ర వ రా - - న - న - | ది వ్య కుం - | డ - ల - ధ ర ||

- ని సా రి̇ సా స̇ ని ని ద ద ప దా | - ప దా ని దా |
- ది - క్కు నీ వ - ని - త్యా - గ | - రా - జ నే |

ప గ ద ప గ రి సా ||
వి - - - చి - న ||

- గ గా రి గా ప దా ని దా ప | పా - మ పా | - - - - ||
- శృ త పు రి షే - - త్ర గి | రీ - - శ | - - - - ||

**అవతారిక :**

శ్రీకీర్తనమునందు శ్రీరామచంద్రుని సౌందర్యమును చూచి ముక్తి మార్గాన్వేషులై అరణ్యములయందు తపస్సు నాచరించుకొను మహర్షులుకూడ మోహపరవశు లై నారనియు, అప్పుడు శ్రీరామచంద్రుడు ఆ ముముక్షువులను "గోపికలుగా ద్వాపరయుగమున మీరు జన్మింపుడు, నేను కృష్ణావతారమును ధరించి భూమియందవతరించినపుడు మీ మనోభీష్టము లను తీర్చెద"నని వారికి సెలవిచ్చినట్లు శ్రీమద్రామాయణము నందుగల ఇతి వృత్తమునుతలచు కొని అయ్యవారు శ్రీరామచంద్రుని సొగసును వర్ణింపుచు లోకోక్తులైనసామెతలను ఉదహ రించుచు పొగడుచున్నారు. ఇందుచమత్కారములగు రెండు సామెతలను అయ్యవారు వాడి యున్నారు. పెండ్లిచూపులకై వచ్చినవాడు తనకు కాబోవు అత్తపై మనసుంచి ఆమెబిడ్డను పెండ్లియాడినట్లు, "పాలకై కొనిపోయిన దుత్త పాలయందలి రుచి మరగినట్లు" ముక్తి మార్గాన్వేషులైన ముముక్షువులగు ఋషులు పరమాత్ముని సౌందర్యమునకు ముగ్ధులై నిష్కామ్య సుఖములను కోరక కామసుఖములను కోరిరని, ఇది యంతయు నీ సౌందర్యము వలననే వచ్చినది సుమాయని చమత్కరించినారు.

**రాగ లక్షణము :**

బిందుమాలిని యిప్పటి వాడుకప్రకారము 16వ మేళమగు చక్రవాకమునకు జన్యము

ఆరోహణ : స గ రి గ మ ప ని స

అవరోహణ : స ని స ద ప గ రి స

ఈ రాగమునందన్యుల రచనలు కానవచ్చుటలేదు. ఇదియు సంగీతసృష్టికర్తయగు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి యనుకొనవచ్చును.

**బిందుమాలిని — ఆది**

ప. ఎంత ముద్దో ఎంత సొగసో ఎవరివల్ల వర్ణింప తగునే ! ॥ఎం॥

అ ప. ఎంతవారలైనగాని కామ చింతాక్రాంతులైనారు ! ॥ఎం॥

చ. అత్త మీద కను లాసకు దాసులు సత్తభాగవత వేసులైరి
దుత్తపాలరుచి తెలియు సామ్యమే ధురీణుడౌ త్యాగరాజనుతుడు ! ॥ఎం॥

ప. - గా రి గ గ మా | ప గా రి | స ని సా ||
- ఎం త ము - ద్దో | - ఎం త | సొ గ సో ||

2. - గా రి గ మ పా మ ప | - గా రి | స ని సా ||
- ఎం త ము - - ద్దో - | - ఎం త | సొ గ సో ||

3. - స గ రి గ మ ప ని ప ని స | - ని స ద ప | ద ప ద ప గ రి గ రి ||
- ఎం - - త ము - - - ద్దో - | - ఎం - - త | సొ - గ - సో - - - ||

4. ప గ రి గ మా శ గ మ ప ని ప ని స | - ద ని ద ని ధ ప |
- ఎం - త - ము - - - ద్దో - - - | - ఎం - - - త - |

ప గ ద ప ధ ప గ రి ||
సొ - గ - సో - - - ||

స ద దా ద దా ద ద ప | - ద ప దా ప | ద శ ద ప గ రి గ రి || స రి
- ఎ వ రి వ ల్లి వ - | - ర్ణిం - - ప | త - గు - నే - - - || - -

ప. - ప ని పా ని సా | స ప ని స రి గ | - రి స స ||
- ఎం త వా ర లై | న గా - - - ని | - శా - మ ||

- పా ని ని దా ద ప గ ప | - గ ద ప | గ రి స రి || -
- చిం త - - క్రాం - - - | - ల - - | ట్యో ద రు - || - ||ఎంత||

చ. - ప ప పా ప గ ద ప ద | - ప గ మా పా | ద ప గ రి శ ||
- అ త్త మీ ద - క - ను | - లా - స కు | - - దా ష్టు లై ||

- స రి గ రి మ మ మ మ | - గ మ పా ప ని | సా ద పా ||
- న - త్త ఖా - గ ప త | - వే - ము లై - | - - రి ||

పనిపానిసస | స పని సరి గ | - రి సస ||
దు త్తపా ల రు చి | - తె లి యు - సా | - మ్య మే - ||

పానినిదా దప గ ప | - గ ద ప | గ రి స రి ||
ధు రీ - ణు డౌ - త్యాగ | - రా - జ | ను - తు డు || ||ఎంత||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "పున్నమ చంద్రునివంటి నీ ముఖ సౌందర్యమును లక్ష్మణుడు, భరతుడు, సుగ్రీవుడు, ఆంజనేయుడు మొదలగు భక్తులు నీకు సన్నిహితులై యుండి, దర్శించుచు ఒకరితోనొకరు ముచ్చటించుకొనుచుందురట. నాకెన్నడు కలుగునో కదా అట్టి భాగ్యము" అని త్యాగరాజస్వామి తన ఇష్టదైవమును అడుగుచున్నారు.

**రాగ లక్షణము :**

కళావతి ఇప్పటి 16వ మేళమగు చక్రవాకజన్యము. ఈ రాగమునందు త్యాగరాజస్వామివారిని కాక అన్యులరచనలు కానవచ్చుటలేదు.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ద ప మ గ స రి స

ఇదియు అయ్యవారి శతరాగ రత్నమాలిక లోనిదియె కావచ్చును.

**కళావతి — ఆది**

ప. ఎన్నడు జూతునో ఇనకుల తిలకా ని ॥ ॥ఎన్న॥

అ.ప పన్నగశయన భక్తజనావన
పున్నమచంద్రుని బోలు ముఖమ్మును ॥ ॥ఎ॥

చ. ధరణిజ సౌమిత్రి భరత రిపుఘ్న వా
నర యూథపతి వరుడాంజనేయుడు
కరుణను ఒకరునొకరు వర్ణింప నా
దరణను పిలిచే నిను త్యాగరాజార్చిత ! ॥ఎ॥

ప. - - రి మా గ పా | రి రి స ధ | రి స రీ || - - స రి మ పా |
- - ఎ - న్న డు | జూ - - - | తు - నో || - - ఇ న కు ల |

దా ద ప | ప మ గ స ||
తి ల - | కా - - - ||

2. రి స రి ప మా | గ స రి | స ధ రి స || రి రి మా ప దా |
- ఎ - న్న డు | జూ - - | తు - నో - || - ఇ న కు ల |

దా ద ప | ప మ గ స ||
తి ల - | కా - - - ||

3. రి స రి ప మా | గ స రి | స ధ రి స || రి ద దా ద ద ప |
- ఎ - న్న డు | జూ - - | తు - నో - || - ఇ న కు ల - |

పా ద ప పా ద ప | ప మ గ స ||
తి - - ల - - | కా - - - ||

4. రి స రి ప మా | గ స రి | స ధ రి స || రి ద దా ద దా |
- ఎ - న్న డు | జూ - - | తు - నో - || - ఇ న కు ల |

దా స ద పా ద ప | మా ప మ గ స ||
తి - - ల - - | కా - - - - ||

రి రి మా గ సా | స ధ రి స | రి సా ||
- - - న్న డు | జూ - - - | తు నో ||

ప. - - ప దా ప దా | పా స ద | రి స రీ ||
- - చ - న్న గ | ళ య - | న - - ||

- - స రీ మ గా | స రి మ గ | రి రి సా ||
- - శ - క్ర జ | వా - - - | వ - న ||

NR44 L67
35 M81·2
SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
27202
TIRUPATI.
ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
LIBRARY

- - దా - ద దా | ద ద ప మ | ప ద సా ||
- - పు - న్న మ | చం - - - | ద్రు - ని ||

- - నీ దా ప మా | ప మ గ స | రి రి సా ||
- - బో - లు ము | ఖ - - - | ము్మ - ను || ||౨||

చ. - - ప పా ప పా | పా ద సే దా | పా పా ||
- - ధ ర ణి జ | సౌ - - - | మి త్రి ||

- - మ మా గ సా | ప ధ రి ప | రీ మా ||
- - భ ర త రి | పు - - - | ఘ్న వా ||

- - మ గా స రీ | మా - - | మ గ స రి ||
- - న ర యూ - | ధ - - | ప - తి - ||

సా సా స ధ రి స | రీ మా | గ స రీ ||
వ రు డాం - జ - | నే - | యు - - ||

మా ప దా ప దా | సే సే సే ద | రీ సే రీ ||
డు శ రు ణ ను | ఒ క రు - | నొ క రు ||

- - సే రీ మ గా | సే రి మ గ | రి రి సా ||
- - వ - న్ని ప | నా - ద ర | ణ - ను ||

- - ధ దా ద దా | ద ద ప మ | ప ద సా ||
- - పి లి చే - | ని - ను - | బ్యా - గ ||

- - సేన దా ప మా | ప మ గ స | రి రి పా ||
- - రా - జా - | ర్చి - - - | త - - ||

- - రి మా గ సా | స ధ రి ప | రీ సా ||
- - ఎ - న్న డు | జా - - - | తు నో ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "దేవతలు వారికి రాజగు ఇంద్రుడు, మునులు, మొదలగువారు నీవు శుద్ధాంతరంగుడవు, కరుణాకరుడవు అని చెప్పుకొనుచున్నారు. దేవతలు, సూర్యచంద్రులు వారివారి స్థానములయందు నెలకొనియుండుటకు నీ కరుణాకటాక్షమే కదా కారణము! అట్టి నీకు నాయందు దయలేదా ? ఒక్కసారి క్రీగంట చూడరాదా !" అని అయ్యవారు శ్రీరాముని ప్రార్థించుచున్నారు.

**కళావతి – ఆది**

ప. ఒకసారి చూడగరాదా ! ॥ఒ॥

అ. ప. శుకమాన సార్చిత పాద సదా
శుద్ధాంత రంగనుదముతో రామ ! ॥ఒ॥

చ. వరులైన దిగేశులు చంద్ర వికా
కరమౌని వరాదులు రామ నీ
కరుణా కటాక్షముచేత వెల
సిరేగాని త్యాగరాజనన్నుత ! ॥ఒ॥

ప. - - - మ మ మ గ స రి | పా - ద | ద సా రి స రీ ||
- - - ఒ క సా - - రి | చూ - డ | గ రా - - - ||

2. షు ప ద ప మ ప దా ప మ గ స రీ | సా - స ధ | స ధ ధ స రి స రి ||
దా - - - ఒ - క - పా - - రి | చూ - డ - | గ - రా - - - - ||

3. మ ప ద సీ ద ప పా ద ప మ మా ప మ గ స రీ |
దా - - - - - ఒ - - క పా - - - - రి |

స ధ స రి మా ప మ | ప ద సా సీ ద ప మ ||
చూ - - - - - - | డ - గ రా - - - ||

గా మ గ సా రి స రి మ మ మ గ స రి | సా - - | - - - - ||
దా - - - - - - ఒ క పా - - - | రి - - | - - - - ||

అ. ప. - - - ద ద సా రీ | సా - సీ రీ | మా గా సీ ||
- - - శు క మా న | సా - ర్వ - | త పా ద ||

2. రీ సా సీ ద ప మ ప ద సీ ద సా | ద సీ రీ సీ రీ సీ రీ || మ ప మ గా - సీ ||
స దా శు - క - మా - - - న | సా - - - - ర్వ - || త - - పా - ద ||

రి సా ధా సా రీ | సా సీ సీ ద | ప మ ప ద సీ ద ప మ ||
స దా శు ద్ధాం త | రం గ ము ద | ము - తో - - - - - ||

గ స రి మ మ మ గ స రి | సా - - | - - - - ||
రా - మ ఒ క సా - - - | రి - - | - - - - ||

చ. - - - మ మ మా రి | మ పా మ | ప దా ప ||
- - - వ రు లై న | ది గీ శు | లు చం ద్ర ||

మ మా మ మ మ గ స రి | ప ధా స రి | స రి మ ప దా ప
వి ఖా శ ర మౌ - - ని | వ రా దు - | లు - రా - - మ

మా - ద ద సా రి | సా - స రి | మా గా స ||
నీ - క రు ణా క | టా - క్ష - | ము చే త ||

రి సా దా సా రి | సా స స ద | ప మ ప ద స ద ప మ ||
వె ల సి రే - | గా ని భ్యా - | గ - రా - జ - స - ||

గ స రి మ మ మ గ స రి | సా - - |
ను - త ం క సా - - - | రి - - |

★ LIBRARY ★ ANNAMACHARYA KALA MANDIRAM No. .......... TIRUPATI.

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "వట్టిగొడ్డురీతి భక్షించి తిరుగుట, పుట్టుకతోనే లోభులైన వారిని పొగడి యాచించుట, దుష్టులతో గూడి దుష్కృత్యములు చేయుట మొదలగునవి చేయుచు, ఆహారనిద్రాదులకు వశుడనై జీవితమును జంతుసమానముగా వ్యర్థపుచ్చుచున్నాను. అట్టి నన్ను నీవెట్లు కాపాడుదువోకదా !" అని త్యాగరాజస్వామి వ్యసనపడుచున్నారు. ఈ కీర్తనమును చక్రవాకమునను పాడుటకలదు. కానిఇది- సౌరాష్ట్రిరాగమునందే యొప్పుచుండుట గమనార్హము. ఇదియే మాపాఠము.

**రాగ లక్షణము :**

సౌరాష్ట్రి ప్రాచీనరాగము. ఇందు రెండు నిషాదములు వచ్చుచుండుటవలన ఇది భాషాంగము 'ని సాని' అననువప్పుడు కాకలి నిషాదము 'ద నీ ద' అనునప్పుడు కైశికి నిషాదము పలికించుట సంప్రదాయము. ఇందుగల ధైవతములన్నియు చతుశ్శ్రుతి ధైవతములే గనుక దీనిని వాడుకలో 16వ మేళమగు చక్రవాకము జన్యమని చెప్పుట యుచితము. వెంకటమఖి సంప్రదాయమున దీనిని మాయామాళవ గౌళజన్యముగానే చెప్పియున్నారు. కాని పదములు, కీర్తన మొదలగు రచనలలో ఎచటను శుద్ధ ధైవత ప్రయోగము కానరాదు. ఇది రక్తిరాగము.

**ఆరోహణ :** స రి గ మ ప ద ని స

**అవరోహణ :** స ని ద ని ద ప మ గ రి స

**సౌరాష్ట్రి – చాపు**

ప. ఎటుల బ్రోతువో తెలియ నేకాంతరామయ్య ! ॥ఎ॥

అ. ప కటకట నా చరితము కర్ణకఠోరమయ్య ! ॥ఎ॥

చ. వట్టిగొడ్డు రీతి భక్షించి తిరిగితి
పుట్టులోభులను పొట్టకై పొగడితి
దుష్టులతో గూడి దుష్కృత్యములు సల్పి
అట్టుబడిన త్యాగరాజుని దయతో ! ॥ఎ॥

ప.  - - ప స | స మ గ  గ  మ || పా - మా - | ద ప ధా ||
- - ఎ టు | ల - - ట్రో - || తు - వో - | తె లి య ||

1.  ద ని సా | స ని దా ని ద పా || ప మ ధ పా మ | గ మ గ స  రి || పా
ఏ - - | కాం - - త - - || రా - - - - | మ - - - య్య || - ||ఏ||

2.  ద ని స రి గ రి | స  ని ద ని ద ప || ప మ ద పా మ | గ మ గ స రి || సా
ఏ - - - - - | కాం - - - - త || రా - - - - - | మ - - - య్య || - ||ఏ||

అ. ప. - - ని ద | పా - ద ద ప మా || గ మా ద పా | ద ద ద సా ని ||
- - క ట | క - - ట - - || నా - - - | చ రి త - - ||

సా స రి | గా గ మా గ || రి సా | స ని దా ని ద పా ||  ప  మ గ రి ||
ము క - | ర్ణ క - - || ఠో - | ర - - మ - - || య్యా - - - ||ఏ||

చ.  - - ప | పా పా || పా ప మ | మ గ సా రి || రి గ |  ప మ గ రి స స ||
- - వ | ట్టి గొ || డ్డు - - | రి - - తి || - క | ఱం - - - - చి ||

స ని ధ ధ స ని | స రి స రి ||
తి - - రి - - | గి - - తి ||

2.  - - గ మ | ద ప ప ద ప ద || ప మ మా | మ గ సా రి
- - వ - | ట్టి - గొ - - - || డ్డు - - | రి - - తి

రి స రి | గ మ ప మ గ రి సా || స ని ధ ధ స ని | స రి స రి ||
- క - | ఱం - - - - - - || తి - - రి - - | గి - - తి ||

- - ప | పా పా - మ || మ గ ప మ గ స | రి రి ||
- - పు | ట్టు లో - - || ఖు - - ల - - | ను - ||

స రి | గా మా || దా - ద పా | పా పా ||
పా - | ట్ట కై || పా - గ - | డ తి ||

- - ని ద | పా - ద ద ప మా || గ మా గ రి | గ మ పా ||
- - దు - | ష్టు - - ల - - || తో - - - | గూ - డి ||

- - గ మ | దా ద ప || దా - ద స ని | స రి సా ||
- - దు - | ష్కృ త్య - || ము - లు - - | స లి పి ||

- - స రి | గా గ మా గ || రి సా | స ని దా ద సా ని ||
- - ర - | ట్టు చే - - || సి న | శ్యా - - గ - - ||

సా స రి | స ని దా ని ద పా || ప మ ద పా మ | ప మ గ స రి || సా
రా - - | జా - - ని - - || ద - - య - | తో - - - - || ను ||౨||

**అవతారిక :**

నౌకాచరిత్రము యక్షగానమునందలిదగు ఈ కీర్తనమున గోపకుల గోప భామినులు శ్రీకృష్ణునితో యమునా విహారమునకు పోవుటకు బయలువెడలినప్పటి వారి వయ్యారములు, అలంకరణపుసొగసులు. అలదుకొనిన ఘుమఘుమలు మొదలగునవి కన్నులకు కట్టినట్లు త్యాగ రాజస్వామి వర్ణించుచున్నారు.

**సౌరాష్ట్రము - చాపు**

ప. ఘుమ ఘుమ ఘుమ యని వాసనతో
ముద్దుగుమ్మలు వెడలిరి చూడరే ! ||ఘు||

అ ప. మమతతోను సురవరు లెల్ల సుర తరు
సుమవాసనలు గురియింప వేడ్కగ ! ||ఘు||

చ. నలువంక పగలు వత్తులు తేజరిల్లగ
చెలగి సాంబ్రాణి పొగలు గ్రమ్మ గంధ పొ
డులు చల్లుచు బయ్యెదల దీయుచు బన్నీ
రులు చిలుకుచు యదుకుల వీరునితో ! ||ఘు||

బంగారు చీరలు రంగైన రవికలు
నుంగరములు వెలయంగ సొగసుగ భు
జంగ శయనుడగు రంగపతిని జూచి
పొంగుచు దనివార గౌగలించుచును ! ||ఘు||

వరమైన కనక నూపురములు ఘల్లన
నురమున ముత్యాలసరులెల్ల గదలగ
కరమున సొగసైన విరి సురటులచే వి
సరుచు త్యాగరాజవరదుని పొగడుచు ! ||ఘు||

ప. ద దా - ని | సా సా - ని || స సా - ని | ద నీ ద పా ||
ఘు మ - - | ఘు మ - - || ఘు మ - - | య - - ని ||

పా ప మ | ద ప ప మ || మ గ మా | మ గ స రి ||
వా - - | న - న - || తో - - | ము - - ద్దు ||

సా - | స ని ధ ధ సా ని || స స రి | గా మా ||
గు - | మ్మ - - లు - - || వె డ - | లి రి ||

పా ప మ | ద ప ప మ || మ గ రి | గా మా ||
జూ - - | - - - - || డ - - | తే - ||   ఘుమ||

అ. ప. ద ద ని | సా స ని | సా రి గ | రి స సా ||
మ మ - | త తో - | సు - - | సు - ర ||

స స రి | సా ని ని || ద దా | ద నీ ద పా ||
వ రు - | లె ల్ల - || సు ర | త - - రు ||

ద దా - ని | సా సా - ని || ద దా | ద ని ద పా ||
సు మ - - | వా న - - || న లు | కు - - రి ||

పా ప మ | ద ప ప మ || మ గ రి | గా మా ||
యిం - - | - - ప - || వే - - | ద్య గా ||   ||ఘుమ||

చ. ప పా | పా ప మ || మ గ మా | మ గ స రి ||
వ ర | మైన - || క - న | క - - మా ||

స రి | పా ప మ || మ గ మా | మ గ ప రి ||
పు ర | ము లు - || ఘ - - | ల్లి - - న ||

స స రి | సా సా - ని || ద సా - ని | సా రి స రీ ||
ను ర - | ము వ - - || ము - - - | శ్యా - - ల ||

స స రి | గా మా || ప పా | ద నీ ద పా ||
స రు - | తె ల్లి || క ద | ల - - గ ||

ద ద ని | సా సి ని || సా రి గ | రి స సా ||
క ర - | ము న - || సొ గ - | సై - న ||

స స రి | సా స ని || ద దా | ద నీ ద పా ||
వి రి - | సు ర - || టు ల | చే - - - ||

ద దా - ని | సా సా - ని || ద దా | ద నీ ద పా ||
వి స - - | రు చు - - || శ్యా గ | రా - - జ ||

పా ప మ | ద ప ప మ || మ గ రి | గా మా ||
వ ర - | దు - ని - || పొ - గ | డు చు || ||ఘుమ||

**అవతారిక :**

నౌకాచరిత్రమను యక్షగానమునందలిదగు యీకీర్తనమున శ్రీకృష్ణదేవునిపై మరులు కొన్న గోప భామినులు ఆ దేవునితో యమునా విహారమునకు ఓడయందు పోయి యున్నప్పుడు, గాలివాన ప్రారంభమై, యమునానది అల్లకల్లోలముకాగా, రహస్యముగా తమ ప్రియుని తెచ్చితిమనియు, నాతనిని యిల్లు చేర్పుట తమ భారమనియు చెప్పుకొనుచూ, యమునానదిమతల్లిని శాంతించుమనియు, తమ సర్వస్వములనైన నిచ్చెదమనియు గోపికలు వేడుకొనుచున్నట్లు త్యాగరాజస్వామి చెప్పుచున్నారు.

సౌరాష్ట్రము – ఆది

ప. అల్లకల్లోల మాయె నమ్మా యమునాదేవి మా
యార్తులెల్ల దీర్పుమాయమ్మా ! ॥అల్ల॥

అ. ప మొల్లలచే బూజించి మ్రొక్కెదము బ్రోవుమమ్మ ! ॥అల్ల॥

చ. మారు బారికి దాళలేక యీరాజ కు
మారుని దెచ్చితి మిందాక
తారుమారాయె బ్రతుకు తత్తరించున దెందాక ! ॥అల్ల॥

గాలివానలు నిండారాయె మాపనులెల్ల
గేలిసేయుట కెడమాయె
మాలిమితో మమ్మేలుచుగని యెడబాయనాయె ! ॥అల్ల॥

సొమ్ములెల్ల నీ కొసగెద మమ్మాయమునాదేవి యీ
సుముఖుని గట్టు జేర్పవమ్మ
యెమ్మెకాని బలిమిని యేల దెచ్చితిమమ్మ ! ॥అల్ల॥

నళిన భవుడు వ్రాసిన వ్రాలు ఎటులైన గాని
నాధుడు బ్రతికి యుండిన జాలు
ప్రళయములయ్యెను పవని చేసిన భామలు ! ॥అల్ల॥

దేహములెల్ల నొసగెదమమ్మా
ఓదేవి కృష్ణదేవుని గట్టు జేర్పుమమ్మా
మోహనాంగుని మేము మోసబుచ్చితిమమ్మ ! ॥అల్ల॥

మేమొక్కటెంచ బోతిమమ్మా మాపాలిదేవు
డేమేమో యెంచుకొన్నాడమ్మా
రామరో శ్రీత్యాగరాజాప్తుని కాయమమ్మా ! ॥అల్ల॥

ప. స రి గ మా గ రి స రి ప ని | ద దా ప ద | ద ప ప మ గ మ గ రి ||
అ - ల్ల - - క ల్లో ల మా యె | అ ల్ల క - | ల్లో - ల - మా - యె - ||

ద ని స రి గ మ ప ద ని ద ప మ గ రి | స సా రి స ని స ని ద |
అ - ల్ల - - - క - ల్లో - ల - మా యె | అ ల్ల - - - - క - |

ని ద ప మ గ మ గ రి ||
ల్లో - ల - మా - యె - ||

పా - ద పా ప మ గ మ ప మ గ స రి | స రి రి స ని | సా - - ||
అ - ల్ల - క - ల్లో - ల - మా - యె | న - - - - | మ్మా - - ||

స రి గ మ పా ప మ మ గ మా మ గ రి | సా రి గ రి స స ని | స రి రి ప సా ||
ఆ - - - - త్రు - లె - - ల్ల - ను | దీ - - - - ర్చ - | మ - మ్మ - - ||
||అల్ల||

అ. ప. ద ని స ని ద ని ద ప ప ద ని ద ప మ గ మ | ప పా ద |
నె ు - ల్ల - - - ల - చే - పూ - జిం - చి - | మ్రొ క్క ము |

ప ద ప మ గ రి రి ||
బ్రో - వు - మ - మ్మ ||
||అల్ల||

చ. స రి గ మ పా ప మ గ మ గ స రి స | స సా రి గ | రి స ని స స ||
మ రు బా - రి కి - తా - క - లేక | ఈ రా జ - | కు - మా రు ని ||

స రి గ మ పా ప మ గ మ గ రి సా | - - - - | స రి రి స ని ||
తె - చ్చి - తి మిం - దా - - - క | - - - - | ఓ - య - మ్మ ||

ద ని స ని ద ని ద ప ప ద ని ద ప మ గ మ | ప పా ద | ప ద ప మ గ రి రి ||
తా రు మా - రా - యె - బ్రు - తు - కు - త - | త్తరించు | నెం - - - దా - క ||
||అల్ల||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శివ కేశవులకు గల యభేదమును వారి సన్నిహితత్వమును తెలియజెప్పుచూ, రాఘవుడైన శ్రీరామచంద్రుని మహాదేవుడైన పరమేశ్వరుని త్యాగరాజ స్వామి కీర్తించుచున్నారు.

సౌరాష్ట్ర - రూపకం

ప. దేవ రామ రామ మహాదేవ రాఘవ ! ॥దే॥

అ ప. భావజారి రూప ఖేల భావ పావ నావమహా ! ॥దే॥

చ. శంకర కరుణాకరా నిశంకర ధృతశరభక్త వ
శంకర దనుజావహా నిశ్శంక రసిక త్యాగరాజ ! ॥దే॥

ప. పా | మ మ గ రి స || స ని ధ | ధ ని సా - ని ||
దే | వ రా - - మ || రా - - | మ మ హో - - ||

స రి | గ మ ప మ గ రి రి || సా | సా స రి గ మ ||
దే - | వ - రా - - - ఘు || వా | - - - - - ||     ||దేవ||

2. ద ద ప మ | గ రి గ మ ప ప || గ మ ద | ద ద ని సా ||
దే - - - | వ - రా - - మ || రా - - | మ మ - హో ||

ద స ద ప | మ గ మ గ స రి || సా | - - - - ||
దే - - - | వ రా - - - ఘు || వా | - - - - ||     ||దేవ||

అ. ప. దా | ని సా రి || స రి గ | రి సా స ని || ద ని స | స స ని ద ద ||
భా | వ జా రి || రూ - - | ప ఖే ల - || భా - - | వ పా - - వ ||

ద ప మ | మ గ రి స రి గ మ ||
నా - - | వ - మ హో - - - ||     ||దేవ||

చ. మా | మ గ రి స రి || సా | ని ధా ని || సా | మ గ ప మ ||
శం | - క ర క రు || ణా | క రా ని || శం | క ర ధృ త ||

ద ప | దా ని స || రి గ | రి స ద ని || సా | రి స ని స ||
శ ర | భ క్త వ || శం - | క ర ద ను || జా | హ వ ని - ||

దా | ప మ గ రి || స ని ధ | ని స రి గ మ ||
శ్యం | క ర సి క || త్యా - - | గ రా - జ - ||     ||దేవ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు తారకాధిపతియైన చంద్రునివంటి ముఖము గల శ్రీరామ చంద్రుని చూచుచు మైమరచిన వేళ తన వలన నేదైన యపచారము జరిగినదేమో నని శ్రీరాముని పాదములనే తలచుకొనుచు త్యాగరాజస్వామి తన మైమరపునకు మన్నింపుమని వేడుకొనుచున్నారు. ఇందలి పదములకూర్పు గమనించినచో మధురభక్తిభావమున అయ్యవారు తాను నాయికయై స్వామిని ఆరాధించుకొన్నారను భావము కలుగుచున్నది.

**సౌరాష్ట్ర – ఆది**

ప. నేరమా రామ రామ నీకిది
నీరజాత నా జీవాధార ! ॥నే॥

అ. ప. మారకోటి సౌందర్యమునుగని
మదిలోన సుంత మఱచియుంటే ! ॥నే॥

చ. కోరి కోరి నీదుకొలువు సేయువేళ
సారమైన పద సారసముల పొం
గారజూచి యురమున నుంచుదామో
కనులనొత్తుదామో యని
కూరిమిని బ్రహ్మానంద మందుచును
గొంత మైమఱచి యుంటిని గాని
తారకాధి పానన పావన సీ
తా నాయక శ్రీత్యాగరాజునిపై ! ॥నే॥

ప. ని స ని ద దా ద ని । ద ప పా । పా ప మ ॥
నే - - - ర మా - । - - రా । - మ - ॥

గ మ మ గ సా రి గ మ । పా - - । ప మ ప ద ॥
రా - - - - మా నీ - । కి - - । ది - - - ॥

2. ని స రి స నీ ద దా ద ని । ద ప ప మ । ద ప ప మ ॥
నే - - - - - ర మా - । - - రా - । - - మ - ॥

గ మ మ గ సా రి గ మ । పా - - । ప మ ప ద ॥
రా - - - - మా నీ - । కి - - । ది - - - ॥

3. ని స రి స స ని దా ని ద పా । ప మ గ మ । ద ప ప మ ॥
నే - - - ర - - మా - - । - - రా - । - - మ - ॥

గ మ మ గ సా రి గ మ । పా - - । ప మ ప ద ॥
రా - - - - మా నీ - । కి - - । ది - - - ॥ ॥నేర॥

1. ద ని ద ప ప మ గ మ । గ రి రి స । రి గ మ ॥
నీ - - - ర - జా - । - - తు - । - నా - ॥

- గ మ పా మ దా । నీ స ని దా ని ద । ప మ ప ద
- జీ - - - వా । ధా - - - - - । ర - - -

2. ద ని ద ప ప మ గ మ । గ రి రి స । రి మ గ ॥
నీ - - - ర - జా - । - - తు - । - నా - ॥

రి స స రి గ మ ప మ । ద ని స ద । ప మ ప ద ॥
- - జీ - - - వా - । ధా - - రా । - - - - ॥ ॥నేర॥

అ. ప. - - మా - మ గ మ | పా ప మ | ద ప దా ||
- మా - ర కో - | టి - - | పొం - - ||

- - మ ప దా ద ప | దా ని సా ని | రి స రి ||
- - ద - - ర్య - | ము ను - - | గ - ని ||

2. ని ద పా మా - మ గ మ | మ గ రి స రి | గ మ పా ||
- - - మా - ర కో - | - - - - టి | పొం - - ||

- - మ ప దా ద ప | దా ని సా ని | రి స రి ||
- - ద - - ర్య - | ము ను - - | గ - ని ||

గ మ గ రి స రి స ని | దా ద ని | ద ప పా ||
మ - ది - లో - - - | న సుం - | - - త ||

ప మ ద ప ప మ గ మ | మ గ రి స రి | గ మ ప ద ||
మ - ర - చి - యుం - | - - - చే - | - - - - || ||నేర||

చ. - - గా - మ పా | - - ప మ | పా ద ని ||
- - - కో - రి కో | - - రి - | నీ దు - ||

1. ద ప మ ప ద ని ద ప | పా ప మ గా | మ గ సా రి ||
- - కొ - లు - వు - | సే యు - - | వే - - ళ ||

2. ద ప మ ప ద ని స రి | స ని దా ని ద పా | ప మ గా మ గ సా ||
- - కొ - లు - వు - | సే - - యు - - | వే - - ళ - - ||

రి మా - మ గ మ | గ రి రి | గ మ పా ||
- సా - ర మై - | - - న | ప - ర ||

ప మ దా - ద పా | ప మ గ రి | గ మ గ ప ||
- - - సా - ర స | ము - ల - | పొం - - - ||

రి గా - మ గ మ | గ రి రీ | స రి స ని ||
- గా - ర జూ - | - - చి | యు - ర - ||

ధా ని సా రి సా | రీ మ గ | రి రి మా ||
- ము న నుం - | చు దా - | - - మా ||

- - గ మ గ రి రీ | గ మ పా | ప ద ని ద ||
- - క - ను - ల | నొ - - | త్తు - - - ||

ప మ ద ప మ గ ప మ | గ రి మ గ | మా పా ||
- - దా - - - మో - | - - య - | ని - ||

- - మ గా మ పా | పా ప మ | పా ద ని ||
- - కూ - రి మి | ని - - | బ్ర హ్మే - ||

ద ప పా - - ప మ | మ గ మా | ద ప దా ||
- - నం - - ద - | ముం - దు | చు - ను ||

- - ద ని సా స ని | ద ప ప మ | ద ప ప మ ||
- - కొం - త మై - | - - మ - | ర - చి - ||

గ మ గ రి రీ రీ | గ మ గ రి | సా - - ||
యుం - - - టి ని | కా - - - | ని - - ||

- - మా - మ పా | - - ప మ | ద ప దా ||
- - తా - ర కా | - - ధి - | పా - - ||

- - మ ప దా ద ప | దా ని సా ని | రీ స రీ ||
- - న - న పా - | వ న - - | సీ - - ||

గ మ గ రి స రి స ని | దా ద ని | ద ప ప మ ||
తా - - - నా - య - | క శ్రీ - | - - త్యా - ||

ద ప ప మ గ మ గ రి | రీ స రి | గ మ ప ద ||
గ - రా - జు - - - | ని పె - | - - - - || ||నేర||

**అవతారిక :**

దివ్యనామ సంకీర్తనముల యందలిదగు ఈ కీర్తనమున శ్రీరామచంద్రుని పదములను తాను ఎట్లు నమ్మినదియు రామనామ సంకీర్తనమును ఎట్లు చేసినదియు చెప్పుచు "పాహిరామ చంద్రా ! అనుచు నే పుట్టితినయ్యా !" అని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు. బలవత్తరములగు పంచేంద్రియములను అదుపునందుంచుకొని సర్వకాల సర్వావస్థలయందును భగవన్నామ సంకీర్తనము, సంస్మరణము, సచ్చింతన, దర్శన అర్చనాదులను చేసెడి భక్తాగ్రేసరుల చరిత్రయే ఈ కీర్తనమునందలి విషయమని తోచుచున్నది.

**సౌరాష్ట్ర – రూపకం**

ప. పాహిమాం హరే మహానుభావ రాఘవ ! ||పా||

చ. పాహిరామ యనుచు రేయిపగలు గొలిచితి
పాహిరామ నీవను సంపదను వలచితి ! ||పా||

2. పాహిరామ యనుచు సాటి పాటి కోరితి
పాహిరామ నామముతో ఫలము లేరితి ! ||పా||

3. పాహిరామ యనుచు భువిని బాగ బుట్టితి
పాహిరామ యనుచు గట్టి పట్టు బట్టితి ! ||పా||

4. పాహిరామ యనుచు నీదు పదము నమ్మితి
పాహిరామ యనుచు మనసు బాగు గ్రమ్మితి ! ||పా||

5. పాహిరామ యనుచు నీదు పదము వాడితి
పాహిరామ యనుచు బరమపదము వేడితి ! ||పా||

6. పాహిరామ యనుచు ధ్యాన పరుడనైతిని
పాహి త్యాగ రాజ వినుత భక్తుడైతిని ! ||పా||

ప. సా | రి గా మ || పా | మ దా ద || పా | మ గా రి || సా | సా - - ||
పా | హి మాం పా || రే | మ హా ను || భా | వ రా ఘు || వా | - - - ||పాహి||

చ. పా | మ గా రి || స స | రి సా ని̣ || స స | రి గ గ మ || పా | - పా - ||
పా | హి రా మ || య ను | చ రే యి || ప గ | లు వే - డి || తి | - - - ||

దా | ని సా స̇ ని || ద ద | ద ని ద ప మ || మ గ | మ గ గ రి ||
పా | హి రా మ - || నీ - | వ ను - సం - || ప ద | సు వ ల చి ||

సా | - - - - ||
తి | - - - - || ||పాహి||

**అవతారిక :**

దివ్యనామ సంకీర్తనములయందలి దగు ఈ కీర్తనమున దీనులకు బాంధవుడగు రామచంద్రుని దివ్యగుణములను వర్ణించుచు త్యాగరాజస్వామి స్తోత్రము చేయుచున్నారు.

**సౌరాష్ట్ర - ఝంపె**

ప. పాహి పాహి దీనబంధో మాం పాహి పరానందసింధో ! ॥పా॥

చ. తారకాసుర వైరి నుతరామ తారక శుభకరచరిత ! ॥పా॥

2. బ్రహ్మ రుద్రాది సభే శారీభసింహాసన జితభేశ ! ॥పా॥

3. శక్రారిజనక సంహారగణ శంఖచక్రాది ధరాశ్రితచరణ ! ॥పా॥

4. రాఘవాన్వయ సుప్రదీప సుఖ రాఘవన కుమార రూప ! ॥పా॥

5. శర శర జగదాధార అఖిలా శర శర దాశుగ ధీర ! ॥పా॥

6. కువలయదళ పమనేత్ర పాలిత కువలయదళితామిత్ర ! ॥పా॥

7. కమలాహిత గుణ భరితరామ కమలాహిత ధరవినుత ! ॥పా॥

8 త్యాగరాజనుత శరణని త్యాగరాజధర సుగుణ ! ॥పా॥

ప. దా । ని పా ॥ స ని । స రి రి ॥ సా । స ని స ని ॥
పా । హి పా ॥ హి - । దీ - న ॥ బం । ధో - - - ॥

ద ద । ద పా ॥ మ గ । రి స రి ॥ స ని । సా రి ॥
- మాం । - - ॥ పా - । హి - వ ॥ రా - । నం ద ॥

గ మ ప ద । ని ద ప మ గ రి ॥ గ మ । పా మ ॥
సిం - - - । - - - - - - ॥ ధో - । - - ॥ ॥పాహి॥

చ. పా । ద పా ॥ మ గ । రి రి స ॥ స ని ధ । స ని స ॥
శా । ర దా ॥ సు ర । వై - రి ॥ సు - త । రా - మ ॥

రి స । రి గ మ ॥ ప ప । మ దా ॥ ద ద । ద పా ॥
దా - । - ర శ ॥ శు భ । క రా ॥ చ రి । తా - ॥ ॥పాహి॥

**అవతారిక :**

ఈ కీర్తనమున రామనామస్మరణ సుఖమును వర్ణించుచు, దాహముగొన్న వారికి నీరు దొరకినప్పుడు కలుగు సుఖము, దరిద్రునకు ధనము లిచ్చిన సుఖము, దిక్కుతోచనివానికి ధైర్యముకలిగినప్పటి సుఖము, ఆకలిగొన్న వానికి అన్నము దొరకినప్పటి సుఖము, క్రోధునకు శాంతముకలిగినప్పటి సుఖము, శ్రీరామునిపై భక్తిగలిగి గాన రసము తెలిసిన వారికి కలుగు సుఖము, పామరులతో చెలిమిచేయని పండితులకు కలుగు సుఖము, వేదాంతవిచారము చేయు వారికి కలుగు సుఖము, నిర్గుణ పరబ్రహ్మము సంధానమువలన కలుగుసుఖము, రాజస తామసాదులను త్యజించి చేయు పూజలవలని సుఖము, మొదలగు సుఖములన్నిటికన్నను శ్రీరామనామ స్మరణము వలన కలుగుచున్న సుఖము అధికమైనదనియు, ఆనందదాయకమైనదనియు. కోరదగినదనియు, త్యాగరాజస్వామి చెప్పుచున్నారు. ఇదియు దివ్యనామసంకీర్తనముల యందలిదగు రచనయే.

**సౌరాష్ట్ర - ఆది**

ప. మేలు మేలు రామనామ సుఖమీ ధరలో మనసా ! ॥మే॥

అ. ప. ఫాలలోచన వాల్మీకాది బాలానిలజాదుల సాక్షిగ ! ॥మే॥

చ. నిండుదాహముగొన్న మనుజులకు నీరు త్రాగిన సుఖంబుకంటే
చండ దారిద్రపు మనుజులకు ధన భాండమబ్బిన సుఖంబుకంటే ! ॥మే॥

2. తాపమ్మునైరించని జనుల కమృత వాపి యబ్బిన సుఖంబుకంటే దరి
దాపులేక భయమందు వేళ ధైర్యముకల్గు సుఖంబుకంటే ! ॥మే॥

3. ఆకలివేళల పంచభక్ష్యపరమాన్నమబ్బిన సుఖంబుకంటే
శ్రీకరుడౌ శ్రీరాముని మనసున చింతించు సుఖంబుకంటే ! ॥మే॥

4. సారహీనమౌ క్రోధ సమయమున శాంతముకల్గు సుఖంబుకంటే
నేరని మూఢులకు సకలవిద్యాపారము తెలియు సుఖంబుకంటే ! ॥మే॥

5. రామునిపై నిజభక్తికలిగి గానరసము తెలిసిన సుఖంబుకంటే
పామర చెలిమి సేయని వారి భావములోని సుఖంబుకంటే ! ॥మే॥

6. చేయదగు వేదాంత విచారణ చేయగ కల్గు సుఖంబుకంటే
బాయక నిర్గుణ భావముగల పరబ్రహ్మానుభవ సుఖంబుకంటే ! ॥మే॥

7. రాజస తామస గుణములు లేని పూజల గల్గు సుఖంబుకంటే
రాజ శిఖామణి యైన త్యాగరాజు కొసంగు సుఖంబుకంటే ! ॥మే॥

ప. దరిసా సనిదా నిదపా । పా పదదనిద । పమగమరి ॥
మే-లు మే- - - - లు । రామ-నా- - । మ-సు-ఖ ॥

సని ధా సా సని సా రిసరి । గమపమగరిపమ । గసరిరిససా ॥
మీ- - ధర-లో - - - । మ-న - - - - - । - - - - - - ॥ మే॥

అ. ప. - దని సా రిసరి । సరినీనిసదా । దనీదపా ॥
- ఫాల లో చన- । వా- - ల్మి- - । కా- - ది ॥

దనిసరిసనిసా సనిదా నిదపా । పాదనిదపపమ ।
జా- - -లా- - ని - - ల- - । జా - -దు-లు- ।

గమగరిగమపద ॥ నిస
పా- - -డ-గ- ॥ - -  ॥మే॥

చ. - రిరి రి స రి । గమపదనిదపమ । గమగా రిస ॥
- నిందు దా హా ము । గో - - -న్న-మ - । ను- జా లకు ॥

సా స స ని ధా ధ సస ని । స రిగమ । పమదా దప ॥
నీ రు బ్రా- - గిన- - । సుఖం-బు । కం- - చే- ॥

- ద ని సా రి స రి । సరినీ నిసదా । దనీదపప ॥
- చం డ డా రి ద్రపు । మ-ను జు - ల । కు- - ధన ॥

ద నిసరి సని సా సనిదా నిదపా । పాదనిద ప పమ ।
కాం-డ -ము- వచ్చి- న సు- - । ఖం- -బు -కం- ।

గమగరిగమపద ॥ నిస
- - - -చే- - - ॥ - -  ॥మే॥

**అవతారిక :**

దివ్యనామ సంకీర్తనములలోనిదగు యీకీర్తనమునందు "కలియుగమునందలి మనుజులు మూర్ఖులు, మదమెక్కినవారుగ నుండుచు, కామదాసులై యుక్తాయుక్తంబులు లక్ష్యము చేయక, దుర్వృత్తులయందు తిరుగుచు, సృష్టిస్థితిలయములకు మూలకారణుడవైన నీకు మహిమ కలదా, లేదాయని శంకించు హీనులై తమను పొగడెడి వారిని గౌరవించుచు, హరిదాసుల నీసడించు చున్నారు. ఇట్టి దుష్టులను దండించుటకు నీ పరాక్రమమెందు బోయినదయ్యా !" అని త్యాగరాజస్వామి కాలమహిమకు తమ మనసునందు బాధపడుచూ, శ్రీరామచంద్రునితో మొఱబెట్టుకొనుచున్నారు.

**సౌరాష్ట్రి – ఆది**

ప. రామ రామ గోవింద రక్షించు ముకుంద ! ॥రా॥

చ. కలియుగ మనుజులు నీకు మహాత్మ్యము
కలదు లేదనే కాల మాయెగా ! ॥రా॥

2. కాముని దాసులు నాపలుకుల విని
కావలసినటుల నాడ నాయెగద ! ॥రా॥

3. పామరులను గని సిగ్గుపడుచు మఱి
మోము మఱుగు జేసి తిరుగనాయెను ! ॥రా॥

4. క్రొవ్వుగల నరుల గొనియాడగ జిఱు
నవ్వులతో నను జూడ నాయెగద ! ॥రా॥

5. మతి హీనులు శ్రీపతి దాసులకి
గతి రారాదని బల్కనాయెగద ! ॥రా॥

6. నమ్మినాడనే పేరుకైన నీ
తమ్మునితోనైన బల్కవైతివి ! ॥రా॥

7. కార్యాకార్యము సమమాయెను నీ
శౌర్యమెందు దాచుకొంటి వయయో ! ॥రా॥

8. రాగ రాగ బ్రతుకిట్లాయెను శ్రీ
త్యాగరాజ నుత తరుణము గాదు ! ॥రా॥

ప.　స సరిగా మా | పదనిదపమగరి | రిగరిసా ||
రా మ - రా మ | గో - - - - - - - - | విం - - ద ||

- రి సా స న్ని ధ ధ సా ని | స రిగ మ ప మ గ స | రి గ రి సా || - స
- ర క్షిం చు - - వు - - | కుం - - - - - - దా - | - - - - || - రా

చ.　- ని ద ప మా ద ద | ద సా ని సఁ రిఁ | సా సా ||
- క లి యు గ మ - | ను - - జు - | లు నీ ||

సా - - రిఁ రిఁ సా | సఁ ని దా దా ని ద | పా - - ||
కు - - మ - హో | - - - త్యా - - | ము - - ||

మా గా మా - - | పా - ప ద | ద నీ ద పా ||
క ల దు - - | లే - ద - | నే - - - ||

ని దా ని సఁ సఁ సఁ ని ద ద ప | గ మ ప ద ని ద ప మ |
కా - - - ల మా - - - యొ | గా - - - - - - - - |

గ మ ప మ గ రి సా || - స
- - - - - - - - || - రా

**అవతారిక :**

ఈ కీర్తనమున దేవతలు భక్తులను పొగడుచుండెడి నాడుము, సాగర శయనుడును, ఆగమ వినుతుడును నగు అపరమాత్మని చూచెడి దెన్నటికోయని శ్రీరామచంద్రుని పాదములు, హస్తములు, నయనములు, అలంకారములు, శీవి, దయాగుణములు మొదలగునవి తలంచుచు త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు.

ఇందు రామాయణము నందలి కొన్ని గాథలను ఒక్కొక్క వాక్యముగా క్రోడీకరించి పాడుకొన్నారు. 'ఘనుడైన శివుని చాపమును ద్రుంచిన పాదము' అనుటలో విల్లునెక్కిపెట్టిన విధానమును అయ్యవారు వివరించినారు. పాదాంగుష్ఠమున వింటి ఒద్దకు గల ఒక కొనను అదిమి పట్టి రెండవప్రక్కగల కొనను వంచి నారి బిగించెడి ఈ పద్ధతి నేడు మనకు తెలియుటకే అవకాశములు లేవు. మరియొక చరణమునందు "దినమును లంకవర్ధిల్లజూచే లోచనమును" అని యనుటలో సుందరమైన ఒక గాథను అయ్యవారు చెప్పుచున్నారు. విభీషణుడు శ్రీరామచంద్రునికడ శలవు గైకొని పట్టాభిషేకానంతరము లంకకు పయనమైపోవుచు 'స్వామీ, మీ ముఖకమలమును మీ శుభదృష్టిని నాకు ప్రసాదించుటకు మీ మూర్తిని నాకు ఇప్పించు' మని అడుగగా శ్రీరామచంద్రుడు అట్లేయని తన ప్రతిమను చేయించి అతనికిచ్చి 'దీనిని నీ వెచ్చట ప్రతిష్టించదలచితివో అచ్చటనే నేలపై నుంచవలెను. వేరొకచో దానిని భూమిపై నుంచితివా అది నీకు తిరిగిరాదు' అని చెప్పగా అతడట్లేయని లంకకు పోవుచుండగా సంధ్యాసమయమాయెను. బ్రహ్మనిష్ఠాగరిష్ఠుడగు ఆ మహాత్ముడు సంధ్యవార్చుకొనకుండ ముందునకు పోలేక దర్భలను పరచి భూమికి అంటకుండ రామునివిగ్రహమును దక్షిణాభిముఖముగా పరుండబెట్టి సంధ్యవార్చుకొని విగ్రహము నెత్తుకొనబోగా ఆమూర్తిని కదల్పవశముగాక తన తెలివి లేమికి దుఃఖించుచుండగా స్వామి సాక్షాత్కరించి 'భక్తాగ్రేసరా నీయందే వసించియున్న నన్ను అనునిత్యము దర్శింతువుగాక, దక్షిణాభిముఖుడనై పరుండియుండిన నేను నా శుభదృష్టితో లంకను వర్థిల్ల జేయుదును. చింతింపకుము' అని అనతిచ్చి యాభక్తుని ఊరడించి పంపి నాటినుండియు శ్రీరంగశాయిగా శ్రీరంగపట్టణములో వసించియున్నాడని ఇతిహాసము. ఒక్కమాటలో దీనిని అయ్యవారు వివరించియున్నారు. ఇట్లే అయ్యవారు ఎన్నో విచిత్రములగు గాథలను తమ కృతిరత్నములలో ఇముడ్చుకొన్నారు.

**సౌరాష్ట్రి – త్రిపుట**

ప. వినయమునను కౌశికుని వెంటచని నంభ్రము
లను జూచే దెన్నటికో అందు

వెనుక రాతిని నాతి చేసిన చరణము
లను జూచే దెన్నటికో
ఘనుడైన శివుని చాపమును ద్రుంచిన పాద
మును జూచే దెన్నటికో
జనకరాజు పాల గడిగిన యా కా
ళ్ళను జూచే దెన్నటికో ! ॥వి॥

చనువున సీతను బొట్టు కట్టిన కర
మును జూచే దెన్నటికో కోప
మున భృగుసుతు చాప బల మందుకొన్న బా
హును జూచే దెన్నటికో
వనమున జని విరాధుని జంపిన చేతు
లను జూచే దెన్నటికో
ముని జనులను గని యభయమిచ్చిన హస్త
మును జూచే దెన్నటికో ! ॥వి॥

తనకు దానే కాకాసురుని గాచిన కర
మును జూచే దెన్నటికో తృణ
మున బహురథముల బొడిచేసిన యస్త్ర
మును జూచే దెన్నటికో
ఘన బలుడైన వాలిని జంపిన బాణ
మును జూచే దెన్నటికో ఆ
వననిధి మదగర్వ మణచిన సాయక
మును జూచే దెన్నటికో ! ॥వి॥

కనికరమున విభీషణుని జూచిన కన్ను
లను జూచే దెన్నటికో రావ
ణుని గొట్టి పేద కపులు లేవజూచు దృ
ష్టిని జూచే దెన్నటికో
వనచరాధిపుని జల్లగ జూచిన నేత్ర
మును జూచేదెన్నటికో అను
దినము లంక వర్థిల్లను జూచులోచన
మును జూచేదెన్నటికో ! ॥వి॥

ఘనమైన పుష్పకమున రాజిల్లిన సొగ
సును జూచే దెన్నటికో శర
తుని గని చెయి బట్టుకొని వచ్చిన వేడు
కను జూచేదెన్నటికో
కనక సింహాసనమున నెలకొన్న శ్రీ
విని జూచే దెన్నటికో వర
మునులు రాజులు గూడిసేయు నలంకార
మును జూచే దెన్నటికో ! ॥వి॥

అగమ వినుతుని యానంద కందుని
బాగ జూచే దెన్నడో పరమ
భాగవత ప్రియుని నిర్వికారుని
రాగ జూచే దెన్నడో
సాగర శయనుని గరుణా జలధిని
వేగ జూచేదెన్నడో వర
త్యాగరాజాది దేవతలు పొగడుకొన్న
లాగు జూచే దెన్నడో ॥వి॥

గ మా । దా పా ॥ ప ప మ । గ రి రీ ॥ స స ని । ధా నీ ॥
వి న । య ము ॥ న ను - । కా - శి ॥ కు ని - । వెం ట ॥

స స రి । గా గ రి ॥ గ గ మ । పా ప మ ॥ దా - । ద ని సా స ని దా ॥
చ ని - । న యం - ॥ ఘ్రు - - । జూ చే - ॥ దె - । న్న - - టి - - ॥

ద నీ ద పా । పా పా ॥ గ మా । దా ద ప ॥ ద నీ । సా స ని ॥
కో - - - । అం దు ॥ వె ను । క రా - ॥ తి ని । నా తి - ॥

సా రి గ రి స । సా స ని దా ॥ ద ద ప । పా ప మ ॥ గ గ రి । రీ రీ ॥
జే - - - - । సి న - - ॥ చ ర - । ణ ము ॥ ల ను - । జూ చే ॥

సా ని । ప ధ నీ సా ॥ గ మా । దా పా ॥ ప ప మ । గ రి రీ ॥
దె - । న్న - టి కో ॥ ఘ న । మై న ॥ శి వు - । ని - చా ॥

స సని | ధా నీ || సస రి | గా గ రి || గ గ మ | పా పమ ||
పము - | ను ద్రుం || చిన - | పా ద - || ముసు - | చూ చే - ||

దా - | దని సా స ని దా || దనీ దపా | పపమా ||
దె - | న్న - - టి - - || కో - - - | జనక ||

గ మా | దా దప || దనీ | సా స ని || సా రి గ రి స | సా స ని దా ||
రా - | జు పా - || అ - | కడి - || గి న - - - | యా - - - ||

ద దప | పా పమ || గ గరి | రి రి || సా ని | స ధ నీ సా ||
కా - - | శ్యను - || చూ - - | చే - || దె - | న్న - టి కో || ||విన||

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
27202
TIRUPATI

NR44'667
35 M81·2

**అవతారిక :**

ఈ కీర్తనమునందు విఘ్నరాజైన గణపతిని ప్రార్థించుచు, ఆదేవునికి ప్రీతిపాత్రము లగు ఫల పుష్పాదులను వర్ణింపుచు, నృత్యగానములకు ఆనందించు నా ఏకదంతుని రాక మృదంగ శబ్దములయందు సూచించుచు, త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు. విఘ్నరాజగు గణనాథుడు శివునిపాదములను అనయము మనసు నందుంచు కొనువాడట. ద్రష్టయగు త్యాగ రాజస్వామివారు తప్ప వేరొకరు గణనాథుని యీ విధముగా కీర్తించగలరా ?

**సౌరాష్ట్ర – ఆది**

ప. శ్రీగణపతిని సేవించరారే శ్రితమానవులారా ! ॥శ్రీ॥

అ. ప. వాగాధిపతి పూజల జేకొని బాగ నటింపుచును వెడలిన ! ॥శ్రీ॥

చ. పనస నారికేళాది జంబూఫలము లారగించి
ఘన తరంబునను మహిపై పదములు ఘల్లుఘల్లున నుంచి
అనయము శివుని చరణయుగముల హృదయంబున నుంచి
వినయమునను త్యాగరాజ వినుతుని వివిధగతుల ధళాంగుమని వెడలిన ! ॥శ్రీ॥

ప. - దా - ని సా | స ని సా స ని దా | ద నీ ద పా ||
- (శ్రీ) - గ ణ | ప - - తి - - | ని - - - ||

ప మ ద ప మ మ గ మా | మ గ సా రి | రి రి ||
సే - విం - ప రా - - | - - - రే | - - ||

2. సా దా - ని స స సా | స ని సా రి స ని సా ని | ద నీ ద పా ||
- (శ్రీ) - - - గ ణ | ప - - - - తి - - | ని - - - ||

- ప మ ద ప ప మ మ గ రి | స రి గ మ ప ద ని ద | ప మ గ స రి ||
- సే - విం - ప - రా - - | - - - - - - - - | - - - - - రే ||

3. సా దా - ని స స సా | ని స రి గ మ గ రి | స ని దా ని ద పా ||
- (శ్రీ) - - - గ ణ | ప - - - తి - - | ని - - - - - - ||

- ద ద ప మ ద ని సా స ని ద ని ద ప | ద ద ప మ గ మ గ స | రి - - ||
- సే - - - విం - - ప - రా - - - | - - - - - - - - - | రే

సా స రి సా - - | స ని ధా ధ స ని | సా - రి గ మ ప ||
- శ్రీ - త మా - - | న - - వు - - | ల - - - - - - ||

గ స రి సా - - - - | గ మ ప ద ని స రి స | ని రి ని ద ప మ గ రి || గ మ పా
(శ్రీ) - - - - - - - - | - - - - - - - - | - - - - - - - - || - - -
||(శ్రీ)||

అ. ప. - - పా ప మ దా ని | సా స నీ దా | ని స రి స రి ||
- - వా - - గా ధి | ప తి - - | సు - - - - ||

- - - స ని స స ని సా | స ని సా స ని దా | ద నీ ద పా ||
- - - పూ - - జ - ల | చే - - - - - | కొ - - ని ||

2. - - ని ద ప మ గ రి గ మ ప ప మ | దా సా | ని స రి స రీ ||
- - వా - - - - - - - గా - - ధి - | వ తి | సు - - - - - ||

- - - స ని సా రి గ రి స స | స ని సా స ని దా | ద నీ ద పా
- - - పూ - - జ - ల - - | చే - - - - - - | కొ - - ని

3. - - ని ద ప మ గ రి గ మ పా ప మ | గ మ ప ద ని స రి గ |
- - వా - - - - - - - గా - - ధి - | ప - - - తి - - - |

రి స ని ద ని స రి స ||
సు - - - - - - - ||

రీ - స ని సా రి గ రి స స | స ని సా స ని దా | ద నీ ద పా ||
- - పూ - - జ - ల - - | చే - - - - - - | కొ - - ని ||

- - సా స ని స గ రి స - | ని స రి స ని సా ని | ద నీ ద పా ||
- - శా - - గా - - నం - | టిం - - - - - - - | పు - - చు ||

గ మ ప ద ని స రి స స ని దా ని ద పా | ద పా మ గ మ గ రి |
వె - - - - - - - ద - - లి - - | న - - - - - - - |

స రి గ మ ప మ గ మ || పా - మ
- - - - - - - - - || - - -

||శ్రీ||

చ. ద ద ప పా ప ప మ మా | మ గ ప మ గ స రీ | స రి రి స సా ||
వ న స నా రి కే - - | శా - - - ది - - | జం - బూ - - ||

స ని ధ ని పా రి గ మ | ప మ ప ద | ద నీ ద పా ||
ఫ - ల ము లా ర గిం - | - - - పు | చు - - - ||

మ ని ద పా ప ప ప మ | మ గ మా మ గ రీ | స స రి స స ని̣ ||
ఘ న త రం బు గ ను - | మ - హి మై - - | వ ద - ము లు - ||

స ని̣ ధా ధ ధ సా ని స రి రి | మా - గ ప మ గ స | రీ సా ||
ఘు - - ల్లు ఘు - - ల్లు మ న | నుం - - - - - - | చి - ||

స̇ స̇ ని ద ద ప ప మ మ గ మా | గ రి స రి | స ని̣ ధ సా - ని̣ ||
అ న - ఘ ము హా రి - చ - ర | ణ యు గ ము | హృ - ద యాం - - ||

స రి గ మ పా ద సి ద | పా - - | స̇ ని ద ని స̇ ||
బు జ ము న నుం - - - | చి - - | వి - న య ము ||

స̇ రి̇ గ̇ మ̇ గ̇ స̇ రి̇ స̇ | స̇ ని దా ద ని సా | స̇ ని సా రి̇ స̇ ||
న నః త్యా - గ రా - జ | వి - ను తు - డు | వి - వి ధ గ ||

స̇ స̇ ని రీ̇ రి̇ సా స̇ ని | ద ప పా - మ | మ గ ప మ గ రి గ మ || పా ప మ
తు ల - ధీ త్త ళాం గు - | ధి క తోం - - | మ - ని - వె - డ - || లి న -

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నారదాదిమునులు, ఇంద్రాది దేవతలు, బ్రహ్మ, చంద్రశేఖరుడు మొదలగు వారందరునూ నిన్నుకొలుచుటకు ఎదురు చూచుచున్నారు. వెన్న పాలు మొదలగు నైవేద్యములతో నీకు ఆరగింపు బెట్టుటకు భక్తులు ఆత్రుతతో వేచియున్నారు. నీ వంశమునకు మూలకారకుడైన ఆదిత్యుడు ఆకసంబునందుదయించి యున్నాడు. తామర రేకులవంటి కన్నులు తెరచి మమ్ముల నాదరించవలె, మేలుకోవయ్యా !" అని శ్రీరామచంద్రుని త్యాగరాజస్వామి ప్రార్థించు చున్నారు.

ఉత్సవ సంప్రదాయ కీర్తనముల యందలిదియగు ఈ రచన యందు తారస్థాయి సంచారములు లేవు, గనుక మధ్యమ శృతియందే పాడుకొనెడి వాడుక యున్నది.

**సౌరాష్ట్ర - రూపకం**

ప. మేలుకో దయానిధీ మేలుకో దాశరథీ ! ॥మే॥

అ. ప. మేలుకోదయానిధీ మిత్రోదయమౌ వేళ ! ॥మే॥

చ. నారదాది మునులు సురలు వారిజభవు డిందుకళా
ధారుడు నీ సన్నిధినే కోరి కొలువుగాచినారు ! ॥మే॥
వెన్నపాలు బంగారు గిన్నెల నే నుంచినాను
తిన్నగారగించి రేటకన్నులతో నన్ను జూడ !
రాజ రాజాది దిగ్రాజులెల్ల వచ్చినారు
రాజనీతి తెలియ త్యాగరాజవినుత నన్ను బ్రోవ ! ॥మే॥

ప. - గ మ మ గ స రి | సా - స ని ధ నీ ధ ||
- మే లు కో - - ద | యా - ని - ధీ - - ||

ప రి రి రీ రి | గ మ ప మ గ రి గ మ || ప మ
- మే లు కో - | దా - శ ర ధీ - - - || - - ||మే||

అ. ప. - గ మ మ గ స రి | సా - స ని ధ నీ ధ ||
- మే లు కో - - ద | యా - ని - ధీ - - ||

ప రి రీ రి రి | గ మ ప మ గ రి గ మ || ప మ
- మి త్రో ద య | మౌ - వే - శ - - - || - - ||మే||

చ. - రి రి రీ రి | గ మ పా ప మ గ స రి రి ||
- వె న్న పా లు | బం - - గా - - - - రు ||

- గ మ పా ప | ద నీ ద ప పా ప ||
- గి న్నె లో న | యుం - - చి నా ను ||

ప మ గా మా మ గ స రి | సా - స ని ధ నీ ధ ||
- - తి న్న గా - - ర | గిం - చి - తే - - ||

ప రి రి రి రీ | గ మ ప మ గ రి గ మ || ప మ
టక న్నుల తో | న న్ను బ్రో - వు - ము - || - - ||మే||

**అవతారిక :**

దివ్యనామ సంకీర్తనములలోనిదగు యీమంగళమునందు త్యాగరాజస్వామి, శ్రీరామచంద్రుని పాదపద్మములయొద్ద కూర్చొని యున్న హనుమంతుని, అంకయుగమునందు విరాజిల్లు తల్లి సీతమ్మను, విశాలవక్షమునందు మెరయుచున్న హారములను, చంద్రునికన్న చక్కనిదగు మోమున విలసిల్లు చిరునవ్వులను, పొగడుచూ, వానికి హారతులుచెప్పుచూ, ప్రహ్లాదనారదాది భక్తులెల్ల పొగడుచుండే నీ నామరూపములకు నిత్యజయమంగళమని ఆపాదమస్తకమును స్వామిని వర్ణింపుచు శుభములు కోరుచున్నారు.

మహాత్ములను, దేవతామూర్తులను దర్శించుటకు వెళ్ళినవారి దృక్కులు ఆమూర్తుల పాదపద్మములయందే కేంద్రీకరించి సాష్టాంగదండప్రణామములు చేసి ఆవెనుక వారిని సేవింపవలె నను భాగవతసంప్రదాయమును భారతీయులు పాటింతురు. ఈవిషయమును అయ్యవారు స్వామివారి పాదములు, అంకములు, యురము, ముఖము, వర్ణింపుచూ క్రమముగా మూర్తిని దర్శించిన పిదప స్వామికి కొలువు చేయుచున్న ప్రహ్లాదనారదాది భక్తులను తిలకించి, పులకించి, పొగడినట్లు యిందు కనబడుచున్నది ఈ కీర్తనమునందు రాముని తారకనామములకు, తరువాత సాకారమగు రూపమునకు, మంగళము చెప్పుటయందు అయ్యవారి భక్తి అనన్య సామాన్యమై తోచుచున్నది.

**సౌరాష్ట్ర – ఆది**

ప. పవమాన సుతుడు పట్టు పాదార విందములకు ! ॥నీ॥

2. నీనామ రూపములకు నిత్యజయ మంగళం ! ॥నీ॥

3. పంకజాక్షి నెలకొన్న యంకయుగమునకు ! ॥నీ॥

4. నవముక్త హారములు నటియించే యురమునకు ! ॥నీ॥

5. నళినారిగేరు చిరునవ్వుగల మోమునకు ! ॥నీ॥

6. ప్రహ్లాద నారదాది భక్తులు పొగడుచుండే ! ॥నీ॥

7. రాజీవ నయన త్యాగరాజ వినుతమైన ! ॥నీ॥

ని ద ప మ దా సా సా | - స స రి | సా స ని దా ||
ప - వ - మా - న | - సు తు డు | ప ట్టు - - ||

దా స స ని దా ద నీ ద | ప పా మ | గ మ ప ద ||
పా - దా - - ర - - | - విం ద | ము ల కు - ||

దా సి స ని దా ద నీ ద | ప పా మ | ద ప మ గ రి ||
నీ - నా - - మ - - | - రూ ప | ము ల కు - - ||

- స ని ధ ధ ధ సా ని రి | - గ మ ప మ | మ గ రి సా ||
- ని - - త్యా జ - - య | - మం - - గ | ళం - - - ||   ||పవ||

**అవతారిక :**

నౌకాచరిత్రము అను యక్షగానము నందలిదగు యీకీర్తనమునందు గోపభామినుల భయాందోళనములను జూచి, శ్రీకృష్ణ భగవానుఁడు తాను సముద్రమున సోమకుని జంపి వేదములను తెచ్చుట, మందరగిరిని మోచి దేవాసురులకు తోడ్పడుట, మకరిని ద్రుంచి గజేంద్రుని రక్షించుట మొదలగు విషయములను చెప్పుచూ, భక్తపరాధీనుడగు తానుండగా వారికి భయమేమియు లేదని వారి వెరపుడిపిన రీతిని త్యాగరాజస్వామి వివరించుచున్నారు.

**సౌరాష్ట్ర – చాపు**

ప. ఏమేమో తెలియక బలికెదరు చెలులార
నామీద దయలేక ! ॥ప॥

చ. మును మందరగిరి మునుగ కూర్మమై వీపున దాల్చగ లేదా ॥ప॥

2. కరిరాజు మకరిచే గాసిచెందగ నేను కరుణజూడలేదా ! ॥ప॥

8 వెలువక నీరు జొచ్చిన సోమకుని గొట్టి వేదము తేలేదా ! ॥ప॥

4. కాళిందిలోని కాళియుని మదంబును కాల నణచలేదా ! ॥ప॥

5. త్యాగరాజునకు సఖుడైన నాదు ప్రతాపము వినలేదా ! ॥ప॥

ప. ప దా । ద స సా ॥ స ని దా । ని ద పా ॥
ఏ - । మే - మో ॥ తె - లి । య - క ॥

ప మ ద । పా వ మ ॥ గ మా । మ గ సా రి ॥
బ లి కె । ద రు - ॥ చె లు । లా - - రా ॥

సా స । - ని స రి ॥ గ మ ప ద ప మ । గ మ గ స రి ॥
నా మీ । - ద ద య ॥ లే - - - - - । క - - - - ॥ ॥ప॥

చ. ద ద స । స స స స ॥ ధ రి స ని । సా ని ద ని ద పా ॥
ము ను మం । ద ర గి రి ॥ ము ను గ - । కూ ర్మ - మై - వీ ॥

ప మా । గ మ ప ద ॥ ద ని సా । ని ద ని దా ప ॥
పు న । దా - ల్చ గ ॥ లే - - । దా - - - - ॥ ॥ప॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు పరమాత్ముడగు ఇందిరా రమణుని అలంకార శోభను కొనియాడుచు మెరుగు బంగరు చేలముకట్టి భక్తులగు సజ్జనుల హృదయములు ఝల్లుమను నట్లు బంగరు నూపురములను ఘల్లుమనిపించుచు, కస్తూరితిలకమును ధరించి జలజాతుడు యురము నందు ముత్యాలహారములు కదలుచుండగ తుంబుర నారదులుగని కొనియాడుచు గానము చేయుచుండగా, వేంచేయుచున్నాడని, అయ్యవారు ఆనందపారవశ్యమున ప్రహ్లాదభక్తవిజయ మను యక్షగానమున చెప్పియున్నారు.

**సౌరాష్ట్ర - చాపు**

ప. ఎంతనుచు వర్ణింతునే యీ యిందిరా రమణుని నే ! ॥ఎం॥

అ ప. సంతతము నమ్మిన సజ్జనుల యా
సంతదీర్చు వసంత సుకుమారుని ! ॥ఎం॥

చ. మెరుగు బంగరు చేల మిరవొంద మఱియు నూ
పురములు ఘల్లనగ భక్తులగని
కరుణామృతము చల్లగ యోగుల ద
హారములు ఝల్లనగ వేంచేసిన ! ॥ఎం॥

2. తిలకము వెలగగ జలజాతు డిలను గ
దలు తీవి వినిపింపగ దుంబురు నార
దులు గని నుతియింపగ సురలు సుమ
ముల వాన గురియింపగ వేంచేసిన ! ॥ఎం॥

3 ఘన నీలమును గేరు తనువుపై బునుగు చం
దనము పరిమళింపగ బాగుయుర
మున ముక్తామణులాడగ త్యాగరాజు
గని చేలాగియ్యగ వేంచేసిన ! ॥ఎం॥

ప. - - గ మ ద ద ద ప | మ ప ద పా మ మ గ రి సా ||
- - ఎం - త ను చు - | వ - - ర్ణిం - తు - - నే ||

సా స రి సా స ని ధా | ధ ధ ధ ధ ని సా రి స రి ||
యీ ఇ - ది రా - - | ర మ - ణు ని నే - - - || ||ఎం||

అ. ప. రి గ మ ద ప దా | ద ప ద ద ని స స ||
- సం - త త ము | న - మ్ము న జ్జ ను ల ||

రీ స రి గ మ గ రి సా | ని స ని ద ని ద పా పా ||
యా నం - త - - - దీ | ర్చు - - - - - వ సం ||

గ మ ద ప దా ద ప | ప మ గ మ దా ప మ గ రి సా ||
త - - - సు కు - | మా - - - - రు - - - ని || ||ఎం||

చ. - - మ మ మా మా | గ మా ద పా ప మ గ మ గ స రి ||
- - ఘ న నీ ల | ము - ను - గే - - - రు - - ||

రి స రి స ని ధా ని స రి స | ప స రి గా మా ||
- త ను వు - - పై - - - | పు ను - గు - ||

పా గ మ దా ద ప | మ ప దా ప ప మ గ మ గ స రి ||
చం ద న ము ప రి | మ - - - ళం - - - ప - - ||

రీ - గా మా | పా - ప మ దా ||
గా - ఖా - | గా - యు - - ||

పా గ మ ద ప దా | ద ప ద ద ని స స ||
ర ము - న - ము | క్తి - మ ణు లా - డ ||

కనపడుచున్నది, ఇట్లే ఆయా సందర్భముల యందు సాహిత్యమును పరిశీలించి తెలుసుకొనుట న్యాయము. కొన్నిటియందు 'శ్రీత్యాగరాజనుజ' అనియు గనబడుచున్నది. ఇట్టివి చాల వరకు సాంబశివుడగు త్యాగరాజస్వామిని అన్వయింపజేయునవియే యగును. జగదంబపై అయ్యావారెన్నియో రచనలను చెప్పుకొన్నారు. ఇట్టి రచనలయందును 'త్యాగరాజనుత' యను ముద్ర కనబడుచున్నది. వానికినీ అర్థము నన్వయించుకొనగా 'స-అంబ', అంబాసహితుడగు సాంబుడే మనకు అన్వయమునకు వచ్చుచున్నాడు. అదియునుగాక సుమారు ఒక శతాబ్దము పాటు తెనుగువారు అయ్యవారి కృతుల జోలికి పోయినవారు కారు. ఇవి మహాభక్తిశ్రద్ధలతో అయ్యవారి యందలి ప్రేమాభిమానములతో భాష తెలియనివారు పాడుకొనుచు ఉండుట వలన అవసరమైనను లేకున్నను అందులోనున్ననూ లేకున్నను త్యాగరాజస్వామివారి నామధేయమునకు ముందు శ్రీని చేర్చుకొని వారు పాడుకొన్నారేమోనని అనుకొనుటలో అనుచితము కనబడదు.

అర్థమునెరిగి అన్వయము తెలిసి అక్షరముల పొందికలో దిద్దుబాట్లుచేసికొని త్యాగరాజస్వామివారి కీర్తనలు పాడుకొనెడివారు లేరా ? లేనివి చేర్చి వున్నవి విడిచియు అర్థముననర్థము చేసి పాడుకొనుచున్నవారును లేరా ? కనుకనే త్యాగబ్రహ్మము వారి సంగీత సాహిత్యములకు యిన్ని పాఠాంతరములు పుట్టినవి.

అయ్యవారు అంబను కీర్తించుచు ఎన్నియో కీర్తనలు చెప్పుకొన్నను ఇందు బహు కొద్ది రచనలు మాత్రమే మనకు వినబడుచున్నవి. శ్యామశాస్త్రులవారు, దీక్షితులవారు దేవీస్తుతులనేకములు చెప్పుకున్నారు. సంగీత త్రిమూర్తులు కొంచెమించుమించుగ ఒకే కాలమున ప్రభవించి తమ కృతిరత్నములను చెప్పియుండుటచే అయ్యవారి రచనలయందలి అంబపరముగా చెప్పిన రచనలు కొంత తక్కువ ప్రచారమునకు జరిగిపోయినవేమోనని తోచుచున్నది. అట్లే దీక్షితులవారు రామకృష్ణాది దైవములపై చెప్పిన కీర్తనలు కొంత తక్కువగానే ప్రచారమునకు వచ్చినవి. శ్యామశాస్త్రులవారు వారి కీర్తనలన్నియు అంబాపరముగా చెప్పినవే యిప్పుడు కనబడుచున్నవి. వారును ఇతరదైవములపై రచనలు చెప్పియున్నారో లేదో తెలుసుకొనుట కొంత కష్టసాధ్యము. ఏది యెట్లైనను అత్యంత మధురమైన అంబపరమగు అయ్యవారి కీర్తనలు ప్రచారమునందు తక్కువగా నున్నవనుటలో సందేహములేదు.

అయ్యవారి కీర్తనలు సుమారు ఏడు వందలకుపైగా లభ్యమగుచున్నవి. ఇందువారు ఉపయోగించుకొనిన రాగముల వివరములు కొంత పరిశీలింతము. అయ్యవారు వాడిన రాగములు సుమారు రెండు వందలు. వీనియందు మేళకర్తలుగా వారి కాలమునాటికే స్థిరపడియున్న

**అవతారిక :**

ఈ కీర్తనము నౌకాచరిత్రమను యక్షగానమునందలిది. ఇందు మధురభక్తిభావముతో గోపికలు శ్రీకృష్ణపరమాత్మని మేలమాడుచున్నట్లు అయ్యవారు చెప్పుకొన్నారు "కృష్ణా! నిన్ను ఎట్లు నమ్మవచ్చును నీవు వెన్న దొంగిలించితివి. ఆచేతనే నిన్నదలింపవచ్చిన గొల్లపడుచుల ముఖములకు రాచితివి. యజ్ఞపత్నులు నీయందు మక్కువచేరాగా వారిని నీ వేణుగానముతో మత్యపరచితివి. నీయందు మక్కువగల వ్రజభామినిని వదినెగారి వేషమునవచ్చి శృంగారము లొలుక బోసితివి. ఇట్టి వాడవగు నిన్ను నమ్మి మేమేమగుదుమో తెలియకున్నది" అనుచు గోపికలు గానము చేయుచున్నట్లు అయ్యవారీ కీర్తనను కూర్చినారు.

**సౌరాష్ట్రి – చాపు**

ప. ఏమని నెఱనమ్ముకొందుము కృష్ణా ఎందుకింతవాడు ! ||ఏ||

అ. ప. జలక మాడు వేళ వలువలు దాచి మమ్మలయింపగ లేదా ! ||ఏ||

చ. ముదితల రమ్మని తిలకము దిడి పంటమోవి నొక్కలేదా ! ||ఏ||

మునునీవు వెన్ననారగించి తరుణుల మోమున బూయలేదా ! ||ఏ||

వదినెగారి చందమున వచ్చి పావడ వదలించి పోలేదా ! ||ఏ||

దొరికితివని చాడి చెప్పబోతే దల్లియురమున నుండలేదా

కామించి యజ్ఞపత్నులు వేడగ వేణుగాన మొనర్పలేదా ! ||ఏ||

ఆనాడు పొంగలి నీకిడి కొన్నాళ్ళు వాననుండలేదా

ధరను త్యాగరాజ వినుతుని పలుకులు తప్పిపోదనలేదా ! ||ఏ||

ప. - - ద ని సా సా - ని || ద స ద ప ప మ గ మ రి ||
- - ఏ - మ ని - - || న - - మ్ము కొం - - - దు ||

సా - రి స ని స ధా || ధాం ధ ద ని సా ||
ము - కృ - - - ష్ణ || - ఎం దు - కిం ||

ని స రి స రి రి రి || గ మ ద పా మ గ మ గ రి స రి గ మ || పా
త - - - - వా - || దు - - - - - - - - - - - - - || - ||ప||

అ ప - - ని ద పా ప మ గ మ || పా మ దా - ద ని సా ||
- - జ ల జ మా - - - || దు - - - వే - ళ ||

రి సా ని స రి స రి || - - స రి గ మ ప మ గ రి గ రి ||
వ లు వ - - - లు || - - దా - చి - - - మ - - - ||

స రి గ రి స ని ద ప దా || ప మ గ మ దా ప మ గ రి స రి గ మ || పా
మ్మ - - ల - - గుం - ప || గ - - - - లే - - - దా - - - || - ||ప||

చ. - - ప పా పా || మ ప దా ని ద పా ప మ గ స రి ||
- - అ నా డు || పొం - - - - - - గ - - - లి ||

- - రి సా స ని ధా || ధ ని సా రి స ని స రి రి ||
- - నీ కి ది - - || కో - - - - - - - న్నా ళ్ళు ||

రి గ మ పా ప ద ని ద పా ప మ || గ మా గ రి గ మ ప మ పా ||
- వా - న - - - - - నం - - || డ - - - లే - - - దా ||

- - ని ద పా ప మ గ మ || పా మ దా - ద ని సా ||
- - ధ ర ను త్యా - - - - || గ - - - రా - జ ||

రి సా ని స రి స రీ || - - స రి గ మ ప మ గ రి గ రి

పి ను తు - - - ని || - - ప లు కు - - - లు - - -

స రి గ రి స ని ద ప దా || ప మ గ మ దా ప మ గ రి స రి గ మ || పా

త - - ప్పి - - పో - లే || ద - న - - లే - - - దా - - - || - ||ప||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నీలమేఘశ్యాముడవైన నీకు నాయందు దయరాదా ? సంసారకాననమున దిక్కుతెలియక తిరుగాడుచుండు నాకు నీ తారకనామమే సుగమమగు మార్గముగా నున్నది. సీతామహాదేవి హృదయ కమలమునందు విహరించెడి ఓ మహానుభావా ! నీవు సంసారసాగరమును దాటించెడి యోడవంటివాడవు, జాగుసేయక భూదేవికి జామాతవైన ఓ శ్రీరామచంద్రా ! రారా ! నన్నేలుకోరా !" అని అయ్యవారు పరంధాముడగు రఘురాముని వేడుకొనుచున్నారు.

సౌరాష్ట్ర - చాపు

ప. రారా నన్నేలుకోరా శ్రీ రఘువీర నన్నేచ మేరా ! ॥రా॥

అ. ప. సారా సారోదార యఖిలా
ధారాద్భుతగుణ ధారాళముగ ! ॥రా॥

చ. ధారాధారాభ శరీర నాయెడ నీవు
నేరమెన్నక యాదుకోర శ్రీరామ సం
సార కానన సంచారుడైన నాకు
సారమౌ నామమే తారకమౌర ॥రా॥

2. సీతాహృత్కమల భద్యోజాతా ప్త జనపారి
జాతా ఘననిధి పోతాబ్జ హితకుల
జాతరక్షించు విధాత జనక ఇష్ట
దాతవైన సాకేతా రారా ! ॥రా॥

3 రా జాగేలా ధర జామాత వై
న జాలెటికిన ఓ యాజానుబాహుజ వి
రాజమాన ద్విజ రాజానన సుర
రాజార్చిత త్యాగరాజ నుతాజ ! ॥రా॥

ప. - - ద ని । సా స ని ద ని ॥ ధా - పా - । ప మ గ మ రి ॥
- - రా - । రా న - - - ॥ న్నే - లు - । కో - - - రా ॥

పా స ని । ధా ని స రి స ॥ స రి గ రి । స రి గ మ
శ్రీ ర ఘు । వీ ర - - - ॥ న - న్నే - । చ - మే -

పా ద ని । స రి గ మ గ రి స ని ॥ ద ని సా రి స ని స ।
రా రా - । రా - - - న - - - ॥ న్నే - లు - - - - ।

ని ద ని ద ప మ గ స ॥
కో - - - రా - - - ॥

రి స ప । స ని ధా ని స రి స ॥ రి గ మ ప దా । ప మ గ గ రి గ మ ॥
శ్రీ ర ఘు । వీ - - ర - - - ॥ న - న్నే - - । - చ - మే - - - ॥

పా ద ని । సా స ని ద ని ॥ సా - । - - - - ॥
రా రా - । రా - - - - ॥ - - । - - - - ॥ ॥రా॥

అ. ప. - - ప । పా ద ప ప మ దా ॥ ద ని సా । ని స రి స రి రి ॥
- - సా । రా - - - - సా ॥ రో - - । ధా - - - ర య ॥

స స స రి । గ మ గ రి స స ని ॥ ద ని స ని । ద ని ద ప ప మ గ రి ॥
ఖ లా ధా - । రా - - - దు్భ త - ॥ గు ణ - - । ధా - రా - ళ - ము - ॥

స రి గ మ ద ని । సా స ని ద ని ॥ సా - । - - - - ॥
గ - - - రా - । రా - - - - ॥ - - । - - - - ॥

చ. దా - । ద ప ప మ ॥ గ మా । గ స రి ॥
రా - । జా - గే - ॥ ల ద । ర - - ॥

సా - | స ధ఼ి ధా ధా || న఼ి స రి స రీ | సా - - ||
జా - | మా - - త || వై - - - - | - -

రి స రి | గా మా || ప ప మ | దా ద ప ||
న - - | జా - || లె లి - | గి ఓ - ||

గ మా | పా ప మ || గ మ గ | రీ సా
యా - | జా ను - || బా - హు | జ వి

గ మా | ద ప దా || సా ని | రి స రీ ||
రా - | జ - మా || న - | ద్వి - జ ||

ద ని సా రి స ని స | స ని దా ద ని ద ప || ద ని సా - ని | రి స రీ ||
రా - - - - - - | జా - - న - - - || న - - - - | సు - ర ||

స రి గ మ గ రి | సా - ని ద ని || స రి సా - ని | ద ప ద ని ||
రా - జా - - - | ర్పి - - - త || శ్యా - - - - | గ - - - ||

స రి సా - ని | ద ప ప మ || గ మ గ రి సా | స రి గ మ ప ద ని ద
రా - జ - - | ను - - - || బా - - - - | జ - - - - - - -

ప మ గ మ ద ని | సా స న఼ి ద ని || సా - | - - - - ||
- - - - రా - | రా - - - - || - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నీవు ఎన్నడో భక్తులను రక్షించితివని విని నిన్ను శరణంటిని. పన్నగశయనుడవైన ఓ పెద్దదేవుడా ! నేడు నన్ను మరచుట తగునా? లోకులు నేనిచ్చువెలుగునకు ఆశపడుచు చీకటియందుందురు. నేనేల పోవలెనని లోక బాంధవుడు తన గమనమును మానుకొనుచున్నాడా ? తన జలములకై ఆశించి ప్రజలు పడిగాపులు పడియుందురని తెలిసియు తన ప్రవాహమును ఆపుకొని కావేరి నిలిచిపోవుచున్నదా ? అట్లె ఎన్నడో నీవు విభీషణాదులను కాపాడితినని నావంటి వారిని రక్షింపక విడిచెదవా ?" అని అయ్యవారు శ్రీరామచంద్రుని భక్త పరిపాలనా గుణమును ఎత్తి చెప్పుకొనుచు తన్ను కాపాడుమని ప్రార్థించుచున్నారు

సౌరాష్ట్ర – ఆది

ప. ఎన్నడో రక్షించితే నీవిపుడీ వగనుండవలెనా ! ॥ఎ॥

అ.ప. పన్నగ శయన పెద్దల స్వభావ మట్లుండగ బాగుగ నన్నేని ! ॥ఎ॥

చ. చీకటిచేతను గాసి జెంది యీ లోకులు సకలకర్మలకై మన
రాకకొరకు జూచెదరని తెలిసి విభాకరుడు మదిని
ప్రాకటముగ దారాను చెల్లునని వ్యాకులుడై అతివేగమునను
వేకువజామున తోషముకలగ నుశాకరుణనరుణుని బనుపలేదా ! ॥ఎ॥

2. నీరులేక సజ్జన గణములు మన దారిని జూచేరనుచు దెలిసి కా
వేరె తాను రాను చెల్లుననుచు విచారహృదయురాలై
సారెకు వచ్చుననుచు ఆ సంతోషము పీరులకెల్లను గల్గ బడమటి
మారుతి చంచలముల బనిపి చలమలూర జేయలేదా రామ ! ॥ఎ॥

3. గర్వించిన యారావణ బాధల నోర్వలేకను విభీషణుడు నిన్ను
సర్వలోక శరణ్యా వందనమన నిర్వికారుడై నీవు
సర్వదా రక్షించెద ననుచును సార్వభౌమలంకాధిపత్యమును
సర్వజ్ఞుని లక్ష్మణు నిమ్మనగా సర్వసన్నుత త్యాగరాజుని !

ANNAMACHARYA KALA MANDIRAM ★ LIBRARY ★ No. TIRUPATI.

ప. - స స ని దా ద నీ ద పా | పా - మ మ ద పా | ప మ గ స రి ||
- ఎ న్న - - డో - - ర | క్షిం - - చి - - | తే - - - నీ ||

- స రి సా - ని ధ ధ ధ ని సా | ని స రి స రీ | మ గ మా పా ||
- వి పు డీ - - వ గ ను - - | నుం - - - డ | వ - లె నా || ||౨||

అ. ప. - ప పా - మ మ గ మా మ గ రి | గ మ పా - మ | ద ని సా ||
- ప న్న - - గ - - శ - య | న - పె - - | ద్ద ల న్న ||

- స రి గ మ ప మ గ రి రీ సా | స రి స ని ద ని ద ప |
- భా - వ - - - మ - - ట్లుం | డ - గ - బా - గు - |

ప ద ప మ గ మ ప మ
గా - న - న్నే - నీ -

- స స ని దా ద నీ ద పా | పా - మ మ ద పా | ప మ గ స రి ||
- వె న్న - - డో - - ర | క్షిం - - చి - - | తే - - - - ||

చ. - ప పా దా ని ద పా | మ ప ద ప | ప మ గా స రి ||
- గ ర్వించి - న యా | రా - వ ణ | బా - - ధ ల ||

సా రి గ రి స సా ని ని ధ ధ | సా ప రి గా గ రి | గా - - ||
నో ర్వ - లే - క - - ను వి | భీ - ష ణు డు ని | న్ను - - ||

- గ మ పా ద ని ద | పా పా - మ | మ గ రి గ మ ||
- స ర్వ లో క శ - | ర ణ్యా - - | వం - - ద న ||

స రి గా మ పా మ | దా ని సా ని | ద నీ ద పా ||
మ న ని ర్వి కా రు | డై - - - | నీ - - వు ||

ద ద దా ప ప మ । మ గ మా మ గ రి । స రి గ మ ॥
సర్వ దా - ర - । ఊం - - చె - ద । సను చను ॥

గ మ పా మ దా । దా ని స । - రి స స ॥
సార్వ భౌ మ లం । కా ధి ప । - త్య ము ను ॥

ప పా - మ మ గ మా మ గ రి । గ మ పా ప మ । దా ద ని సా ॥
స ర్వ - - జ్ఞ - ని ల - - । తన్హ ణు ని - - । మన్మ న - గా ॥

- స రి గ మ ప మ గ రి రి స స । స రి స ని ద ని ద ప ।
- స - ర్వ - - - స - - న్న త । త్యా - - - గ - - - ।

ప ద ప మ గ మ ప మ ॥
రా - - - జు - ని - ॥

ద స స ని దా ద ని ద పా । పా - మ మ ద మ । ప మ గ స రి
- ఎన్న - - డో - - ర । ఊం - - చి - - । తే - - - -

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నా కోరికలను తీర్చెడి వాడవు నీవేనని నిన్నారాధించితిని నన్నారడి బెట్టుట న్యాయముగాదు. నీయందలి భక్తియే నిజమగు భక్తియని నిశ్చయముగా నమ్మియున్నాను శివశక్తియు సంతతము నిన్నేనుతి జేయునట. ఇది తెలిసిన నీ నిజభక్తులు పొగడగ విని నిన్ను జూచుటకు ఆరాట పడు చున్నాను. ఓ భక్తజన పరిపాలకా ! రామనామ వ్రతమును నూనియున్న నాయందు నీవే కన్నడ జేసితే నేనెవరికి మొరవిడుదునయ్యా !" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రునితో మొఱబెట్టుకొనుచున్నారు

## సౌరాష్ట్ర – చాపు

ప. నీవే కన్నడ జేసితే నేనెవరితో దెలుపుదునయ్యా ! ॥నీ॥

అ. ప. భావాభావ మహానుభావ శ్రీరామచంద్ర
భావజ జనక నాభావము దెలిసియు ! ॥నీ॥

చ. కోరనకోరిక నీడేరు ననుచు నిన్ను
ఆరాధించిన నన్ను యారడి బెట్టుట
మేరగాదు నాదు నేరమేమి న
న్నేలు కోర యీ లోకమున నింక ! ॥నీ॥

2 భక్తిలో శ్రీరామ భక్తి మేలని శివ
శక్తి సంతతము విరక్తితో నుతిజేయ
శక్తి జూచి నిజ భక్తులు పొగడ
వ్యక్తినిజూచి నాశక్తి గలిగెను ! ॥నీ॥

3. పతితపావన సమ్మతమున నడిన సం
గతిసేయుటకు సమరహిత రామనామము
సతతము సేయ నీవ్రతము గోరితిగాని
నతజనక కలాబ్జ హితత్యాగరాజునిపై ! ॥నీ॥

ప. - - స రి | గా మా || ప ప మ | ప ద ని ద ప మ గ మ ||
- - నీ - | వే క || న్న ద - | జే - - - సి - తే - ||

గ స రి స రి | స ని ధ ని ధ ఫ ధా || సా రి గా మ | పా - మ మ గ రి ||
నే - - ఎ - | వ - రి - తో - - || తె - ల్పు - | దు - - న - - ||

2. సా స ర | గా మా || పా మ దా - | ద ని స ని ద ని ద ప ||
య్యా నీ - | వే క || న్న - ద - | జే - - - సి - తే - ||

ప మ గ రి స రి | స ని ధ ని ధ ఫ మా || స రి గ మ ప ద |
నే - - - ఎ - | వ - రి - తో - - || తె - ల్పు - - - |

ని ద ప మ గ స రి ||
దు - - - న - - ||

సా స రి | గా మా || ప ప మ | ప ద ని ద ప మ గ మ || గ స రి | సా సా
య్యా నీ - | వే క || న్న ద - | జే - - - సి - తే - || - - - | - - ||

అ. ప. - - ని ద | పా - మ మ గ మా || ప ప ప మ | దా ని స ||
- - భా - | వా - - భా - - || వ - మ - | హో - ను ||

- - ద ని | సా రి స రి || స ని ద ప | ద ని సా ||
- - భా - | వ శ్రీ - - || రా - - మ | చం - ద్ర ||

- - ద ని | సా - రి గ రి || మ గ గా ప మ గ రి | సా సా ||
- - భా - | వ - - జ - || జ - న - - క - | నా - ||

- - ద ని | స రి స రి స ని ద ని ద ని ద ప || మ ప మ మ ద ప |
- - భా - | వ - - - - - ము - - - - - || తె - - లి - - |

ని ద ప మ గ మ గ రి ||
సి - - - యు - - - ||

సా స రి | గా మా || ప ప మ | ప ద ని ద ప మ గ మ || గ స రీ | సా సా ||
- నీ - | వే ళ || న్న ద - | తే - - - సి - తే - || - - - | - - ||

చ. - - మ మ | మా మా || గ మా ద పా | ప మ గ మ గ స రీ ||
- - వ ళి | త పా || వ - న - | స - - - - - - - ||

స సా | స ని ధా ధ సా ని || రి స రి | గా మా ||
మ్మ త | ము - - న - - || సు జ - | న సం ||

మ గ మా | మ ద ద ప || ద ద ని | స ని దా ని ద పా ||
గ - తి | సే - యు - || ట కు - | స - - మ - - ||

మ ప దా ని ద ప | ని ద ద ప ప మ గ రి || గ మ పా - మ | దా పా ||
ర - హి - - - | త - - - రా - మ - || నా - - - - | మ ము ||

- - ని ద | పా - మ మ గ మా || ప ప ప మ | దా ని స ||
- - స త | త - - ము - - || నే - - - | యు నీ - ||

- - ద ని | సా రి స రీ || స ని ద ప | ద ని సా ||
- - వ్రత | యుకో - - || రి - తి - | గా - ని ||

- - ద ని | సా - రి గ రి || మ గ గా ప మ గ రి | సా సా ||
- - న త | జ - - న - || క - - - - - - | కు లా ||

- - ద ని | స రి స రి స ని ద ని ద ని ద ప || మ ప మ మ ద ప
- - జ్జ - | హి - - - - - త - - - - - - || త్యా - - గ - -

ని ద ప మ గ మ గ రి ||
రా - - జ ని - పై - ||

సా స రి | గా మా || ప ప మ || ప ద ని ద ప మ గ మ || గ స రీ | సా సా ||
- నీ - | వే ళ || న్న ద - || తే - - - సి - తే - || - - - | - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు పరమేశ్వరుడగు గంగాధరుని కీర్తించుచు "నీవు బాలభక్తుడగు మార్కండేయుని సంరక్షించుటకై నీవాడైన యమధర్మరాజునే కడతేర్చితివి కృపాసముద్రుడవై మార్కండేయుని చిరాయువుగా చేసితివి. జన్మరాహిత్యమగు కైవల్యమును నాకును అనుగ్రహింపవే ! నీవు కార్యకారణ స్వరూపుడవు. దయాకరుడవు." అని అయ్యవారు సాంబశివుని ప్రార్థించుచున్నారు. ఈ కీర్తనమునందలి సాహిత్యము కొంత అన్వయము కాక, అక్షరముల పొందికయు సరిగాలేక దొరకినది ఐనను ఇందలి సంగీతపు పోకడయందలి గౌరవమును, అయ్యవారి పేరుతో దొరకినదను భక్తి భావముతోను దీనినిచ్చట పొందుపరచితిని.

సౌరాష్ట్రి - ఆది

ప. కాలసంహార కరుణాకర
కైవల్యప్రద కమనీయానన ! ||కా||

అ. ప. శీల పరివారములతో శూలధారి వేగమే
బాల సుచరితుని పాలించిన ! ||కా||

చ. పూర్ణ కటాక్షములతో పునర్జన్మము లేక
పుణ్యుఁ జేయు కీర్తితో నాయెడ
గణ్యకార్యమును గురుతు తెల్పవే జ
గాన శ్రీత్యాగరాజు నమ్మిన ! ||కా||

ప. - - - సా స సా - స ని దా | ద నీ ద పా ప ప | మ ద పా ప మ గ మ ||
- - - కా ల సం - హా - - | ర - - - క రు | ణా - - - - క - ||

రీ - సా - సా - స ని ధా | ని స రి స రీ గ మ | - ద పా ప మ గ మ ||
ర - కై - వ - ల్య - - | ప్ర - ద - - క మ | - నీ - యా - - - ||

2. ద ప దా సా - స స ని స రి గ రి | స ని ద ని ద ప గ మ | - ద పా ప మ గ మ ||
న - న కా - ల సం - హా - - - | ర - - - - - క రు | - ణా - - - క - ||

గ స రీ సా - సా - స ని ధా | ని స రి స రీ స గ రీ | సా - ని ద ప మ గ ||
ర - - కై - వ - ల్య - - | ప్ర - ద - - క - మ | నీ - - యా - - - ||

రి గ మ ప దా సా - స స ని స ని దా | ని స రీ సా | - - - - ||
న - న - - కా - ల సం - హా - - | ర - - - | - - - - ||

ప. - - - ని ద ప మ గ మ దా | రి స స స | స ం నీ స ని ||
- - - శీ - ల - ప రి వా | రు ల తో శూ | ల - ధా రి - ||

ద నీ ద పా ద స నీ స రి గ మ గ రి | సా స ని ద నీ ద | పా ప మ గ మ గ రి ||
వే - గ మే కా - ల ను - చ - రి - | తు ని - పా - - | లిం - - చి - - - |

గ మ ద ప దా సా - స స ని స ని దా | ని స రీ సా | - - - - ||
న - - - - కా - ల సం - హా - - | ర - - - | - - - - ||

చ. - - - పా ప పా - ప మ గ మ | రి రి రి గ మ | మ పా మ మ గ రీ ||
- - - పూ ర్ణ క - టా - - - | క ము తో పు - | న ర్జ న్మ ము - - ||

సా స స రీ గ మా పా - మ | మ గ మా గ మ | - ద పా ద ని స ని ||
తే క పు - ణ్య ము చే - - | యు - - కీ - | - ర్తి తో వా - - - ||

ద ని ద ప పా ని ద ప మ గ మ ద ద | ṙి సా సః సః | సః ṙి నీ సః ని ||
ఉ - డ - - గ - ణ్య - కా - - ర్య | ము ను గు రు | తు - తె ల్ప - ||

ద నీ ద పా ద ని సా సః ṙి గ మ గ ṙి | సా సః ని ద నీ ద | పా - మ గ మ గ రి ||
వే - - జ గా - న శ్రీ - - - త్యా - | గ - - రా - - | జు - - న - - - ||

గ మ ద ప పా సా - సః సః ని సః ని దా | ని సః రీ సా | - - - - ||
మ్మ - - - న శా - ల సం - హో - - | ర - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "అనేక జన్మలయందు చేసిన పూజలు, తపస్సులు, ఫలించి శ్రీరామ చంద్రుడు ఉన్నాడని నమ్మిన వారికి స్వామిదర్శనమైనచో ఎంత ఆనందించెదరో కదా ! అట్టి ఆనందపారవశ్యమున మునిగియే మహర్షులు సహితము శ్రీరామచంద్రుని కౌగిలిని కోరినారట !" అని త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు.

**రాగ లక్షణము :**

సూర్యకాంతము యిప్పటి వాడుక ప్రకారము 17వ మేళకర్త సంపూర్ణసంపూర్ణము. ఇందు యితర వాగ్గేయకారుల రచనలంతగా కానవచ్చుట లేదు. పూర్వాంగ ఉత్తరాంగముల యందలి స్వరములను, గమక వరికాదులతో సందర్భముల ననుసరించి ప్రయోగించుటవలన రాగ స్వరూపము స్పష్టమగుచున్నది.

ఇందు షు, రి, అం.గ, శు. మ. ప, చ. ధై, కా, ని అను స్వరములు పలుకుచున్నవి.

**సూర్యకాంతము — ఆది**

ప. ముద్దు మోము ఏలాగు చెలంగెనో
మును లెట్లు గని మోహించిరో ! ॥ము॥

అ. ప. కద్దనుచును చిరకాలము హృదయము
కరగి కరగి నిల్చువారి కెదుటరాముని ! ॥ము॥

చ. మనసు నిర్మలముగ భూసుర కృతమో
మంచి పూజాఫలమో తొలుతటి తపమో
ఘన నిభదేహుని జనన స్వభావమో
ధనపతి సఖ నుతుని త్యాగరాజార్చితుని ! ॥ము॥

ప. - - స రి గా రీ । గా - - । - - గ మ ॥
- - ము ద్దు మో - । ము - - । - - ఏ - ॥

పా ద ప ప మ ద ప ప మ । గా రీ । రి స నీ ॥
లా - - - - గు - చె - । లం గె । నో - - ॥

2 నీ స రి గా రీ । గా - - । - - గ మ ప ద ॥
- ము ద్దు మో - । ము - - । - - ఏ - - - ॥

ప మ మ గ మ పా ద ప మా ప మ । గా రీ । రి స నీ ॥
లా - - - - గు - - చె - - । లం గె । నో - - ॥

3. నీ స రి గా రీ । గా - - । - - గ మ ప ద ॥
- ము ద్దు మో - । ము - - । - - ఏ - - - ॥

ని సా స ని ద ద ప । పా ద ప మా ప మ । గా రీ ॥
లా - గు - - చె - । లం - - - - - । గె నో ॥

స ని ధ ధ సా - ని సా । సా - రి గ రి । రీ - గ మ గ ॥
- - ము ను తె - - - । ట్లా - - - - - । గ - - ని - ॥

గ మ ప దా ద ప మ । గా రి గ । రి స నీ ॥
మో - - హిం - - - । చి - - । రో - - ॥

2 గ మ పా మ ప దా ద ని స నీ । స ని దా ద ప । ప మ గా గ రి ॥ ప నీ ॥
మో - - - - - హిం - - - । చి - - - - । రో - - - - ॥ - - ॥
॥ము॥

అ ప - - దా - ద దా । దా - ని సా । - స ని సా ॥
- - క - ద్ద ను । చు - - - । - చి - ర ॥

- - సా - రీ గ రీ గా । మా గా । - రి సా ॥
- - కా - - - ల ము । హృ ద । - య ము ॥

రి స సా ని నీ ద దా | ప ద నీ స ని | ద ద పా ||
- - - క ర గి క | ర - గీ - - | - ని ల్చి ||

- అ వ నీ - శు - ల - గా - | - చి - - - - | సు - ఖ - ము - ||

- గ మా ప పా ని ద మా గ గ మా | - గ మా ని దా | నీ స స ||
- తే - జ నా యా - - న - ము | - న - నౌ - | ల కి - ||

- ని ని సా ని స గ రి గా గ మ | ప మ గ మ గ రి సా | ని ప నీ స స ||
- వి వి ధ ము - ల - గు నీ - | - - మా - - - య | తో - - వ ల ||

- ని గా రి సా స స ని ద ని స | స ద నీ ద మా |
- త గి లి న త - న - కి - | య వ ధూ ల ను |

గ మ పా ని ప మా ప మ గ రి || రి స
రా - లి - - సి - - - - - || - - ||సి||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు రఘువంశమునం దవతరించి లోకములను పునీతము గావించిన పరమాత్ముడగు శ్రీరామచంద్రునికి మానసికపూజ నొనర్చుకొనుచూ 'తనువు దేవాలయము, మనస్సు సింహాసనము, ధ్యానము గంగాస్నానము, అభిమానము చేలము, కీర్తిగానము గంధము, నామస్మరణయే కుసుమములు, తొలి దుష్కృత కర్మములు ధూపములు, పాదభక్తి దీపారాధనము పూజాఫలము భోజనము, నీదర్శనము దీపారాధనము, నిన్నెడబాయని సుఖము విడెము' అని చెప్పుకొనుచూ త్యాగరాజస్వామి గానముచేయుచున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలిదగు రచనయే!

**రీతిగౌళ రూపకం**

ప. పరిపాలయ పరిపాలయ పరిపాలయ రఘునాథా ! ॥ప॥

చ. తనువే నీ కనువైన సదనమౌర రఘునాథా ! ॥ప॥

2. స్థిరచిత్తము వరచామీకర పీఠము రఘునాథా ! ॥ప॥

3. సువద ధ్యానము సురగంగాజల మౌర రఘునాథా ॥ప॥

4. ఇతపాలక యభిమానము శుభచేలము రఘునాథా ! ॥ప॥

5. ఘనకీర్తిని బల్కే వాసన గంధము రఘునాథా ! ॥ప॥

6. హరినామస్మరణంబులు విరులౌరా రఘునాథా ! ॥ప॥

7. తొలిదుష్కృత ఫలమెల్ల గుగ్గులు ధూపము రఘునాథా ! ॥ప॥

8. నీపదభక్తే ప్రొద్దును దీపంబగు రఘునాథా ! ॥ప॥

9. నే చేయు సుపూజాఫలము భోజనము రఘునాథా ! ॥ప॥

10. నినుజూచుటె ఘన దీపారాధనమౌ రఘునాథా ! ॥ప॥

11. ఎడబాయని నాయెడ గల్గు సుఖము విడెము రఘునాథా ! ॥ప॥

12. పూజావిధినైన త్యాగరాజకృతము రఘునాథా ॥ప॥

ప. ప ప | ని ద మ మ || గ రి | గ మ ప మ ||
ప రి | పా - ల య || ప రి | పా - ల య ||

గ రి | సా ని ధ || ని స | గ రి రి గా రి || సా | - - - - ||
ప రి | పా ల య || ర ఘు | నా - థా - - || - | - - - - ||

చ. ని ని | సా ని ద || ప ద | ని ద మ మ ||
త ను | వే నీ - || త ను | వై - - న ||

గ మ | ప ని ద మ || గ రి | రి గా రి సా ||
ప ద | న మో - ర || ర ఘు | నా - - థా || ||ప||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'నైగమములు, ఆరు శాస్త్రములు, పురాణములు, మొదలగునవి వాని యర్థమును కలిగి యుండునవియు, యోగవరులుకూడ ఆనందమునొందెడి సన్మార్గము నుపదేశించునవియు, భాగవతోత్తములు గూడి పాడుకొనునవియునగు త్యాగరాజు రచించిన కథ రాగమాలికలచే శ్రీహరి ఆనందించు' నని అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

**రీతిగౌళ – రూపకం**

ప. రాగ రత్నమాలికచే రంజిల్లు నట హరి కథ ! ॥రా॥

అ. ప. బాగసేవించి సకల భాగ్యమందు దాము రారే ! ॥రా॥

చ. నైగమ షట్శాస్త్ర పురాణాగమార్థ సహితమట
యోగివరులు యానందమునొందే సన్మార్గమట
భాగవతోత్తములు గూడి పాడెడి సంకీర్తనమట
త్యాగరాజు కడతేర తారకమని చేసిన కథ ! ॥రా॥

౨. పా | మ ప మ గ రి స || స ని̣ ధ̣ | ని̣ ని̣ సా ||
రా | గ ర - - - త్న || మా - - | లి క చే ||

- స ని̣ | స గ రి రి గ మ || పా | మ ప మ గ రి గ మ ||
- రం - | జి - ల్లు న - ట || శ్రీ | హ రి - కీ - త - ||

పా ని ద | మ ప మ గ రి స || స ని̣ ధ̣ | ని̣ ని̣ సా ||
రా - - | గ ర - - - త్న || మా - - | లి క చే ||

౩. పా ని ద | మ ప మ గ రి స || రి స ని̣ ధ̣ | ని̣ ధ̣ సా ||
రా - - | గ ర - - - త్న || మా - - - | లి క చే ||

- స ని̣ | స మ గ రి రి గ మా || పా | మ ప మ గ రి గ మ
- రం - | జి - ల్లు - న - ట || శ్రీ | హ రి - కీ - త -

4. పా రి̇ స̇ | ని ద మా ప మ గ రి స || సా రి స ని̣ ధ̣ | ని̣ ని̣ సా ||
రా - - | గ - ర - - - - త్న || మా - - - - | లి క చే ||

- స ని̣ | స మ గ రి రి గ మా || ద ని సా | స̇ స̇ ని ద మ గ మా ||
- రం - | జి - ల్లు - న - ట || శ్రీ - - | హ - రి - కీ - త ||

5. పా రి̇ స̇ | ని ద మా ప మ గ రి స || సా రి స ని̣ ధ̣ | ని̣ ని̣ సా ||
రా - - | గ - ర - - - - త్న || మా - - - - | లి క చే ||

- స ని̣ | స మ గ రి గ మ ని ని || స̇ మ̇ గ̇ రి̇ | సా ని ద మ గ మా ||
- రం - | జి - ల్లు - న - ట - || శ్రీ - - - | హ రి - - కీ త || ||రా||

అ. ప. - గ̇ | గా̇ గా̇ || గ̇ మ̇ గ̇ రి̇ | స̇ ని స̇ స̇ స̇ ||
- జా | గ సే || విం - - - | చి - స క ల ||

ద ని స | స ద సి ని ద మ || గ మ ప | మ మా ప మ గ రి గ మ
భా - - | గ్య మం - - - దు || దా - - | ము రా - - - - రే - ||

2 - గ | గా గా || గ మ గ రి | సి ని స స స ||
- భా | గ సే || విం - - - | చి - స క ల ||

ని స గ రి | స ని స ని ద మ || గ మ ప | మ మా ప మ గ రి గ మ ||
భా - - - | గ్య మం - - - దు || దా - - | ము రా - - - - రే - ||

3. ని స ని ద | మా ప మ గ రి || గ మ | ని ని స స
భా - - - | గ సే - - - || విం - | చి స క ల

ని స గ రి | స ని స ని ద మ || గ మ ప | మ మా ప మ గ రి గ మ ||
భా - - - | గ్య మం - - - దు || దా - - | ము రా - - - - రే - ||

4. ని స ని ద | మా ప మ గ రి || గ మ | ని ని స స ||
భా - - - | గ సే - - - || విం - | చి స క ల ||

గ మ గ రి | సా ని స ని ద మా || గ మ పా ని ప | మ మా ప మ గ రి గ మ ||
భా - - - | గ్య మం - - - దు || దా - - - - | ము రా - - - - రే - ||
||రా||

చ. పా | ప స ని ద మా || మ గ మా | ప మ ప మ గ రి ||
నై | గ - మ - ష || ట్యా - - | త్రి పు రా - - - ||

పా రి స ని ధ | ని ని స స || గ గ | మ గ మా ||
ణా - - - - | గ మా - ర్ధ || స హి | త మ ట ||

మ గ మ | ని ని స స || గ మ గ రి | సా ని ద ||
యో - - | గి వ రు లు || ఆ - - - | నం ద ము ||

ద ప ద । ని ద మా ॥ గ మ పా ని ప । ప మ గ రి గ సా - ॥
నాం - - । దె డి న ॥ న్నా - - - - । గ్గ - మ - ట - - ॥

మ గ మా । ని ద మా ॥ గ రి । ప గ గ మ ॥
భా - - । గ వ తో ॥ త్త ము । లు గూ - డి ॥

మ గ మా । ని ద మా ॥ ని ని । స స ని సా ॥
పా - - । డె డి కీ ॥ ర్త న । ము ల - ట ॥

- గ । గ గా గ ॥ గ మ గ రి । స ని స స స ॥
- త్యా । గ రా జు ॥ క - డ - । తే - - ర గ ॥

1. ద ని స । స ని స ని ద మ । గ మ ప । మ మా ప మ గ రి గ మ ॥
తా - - । ర క - మ - ని । చే - - । సి న - - క - త - ॥

2. ని స గ రి । స ని స ని ద మ ॥ గ మ ప । మ మా ప మ గ రి గ మ ॥
తా - - - । ర క - మ - ని ॥ చే - - । సి న - - క - త - ॥ ॥రా॥

**అవతారిక :**

ఈ కీర్తనమున పంచనదక్షేత్రమున వెలసియున్న **లలితామహాదేవిని**, శ్రీరామ సోదరిని, బాలేందు భూషణియగు అమ్మవారిని భక్తిపురస్సరముగా త్యాగరాజస్వామి ప్రార్థించి తన్ను రక్షింపుమని వేడుకొనుచున్నారు.

**రీతిగౌళ — ఆది**

ప. బాలే బాలేందు భూషణి భవరోగ శమని ! ||బా||

అ.ప. ఫాలలోచని శ్రీధర్మసంవర్ధని సకలలోకజనని ! ||బా||

చ. శీలే నను రక్షింపను జాగేలే పరమపావని సుగుణ
జాలే నతజన పరిపాలన లోలే కనకమయ సుచేలే
కాలవైరికి ప్రియమైన యిల్లాలవై యిందు వెలసినందుకు
శ్రీలలితే నీ తనయుడని నను కుశాలుగా బిలువవలె నమ్మా ! ||బా||

2. సారే సకల నిగమ వనసంచారే చపలాకోటి నిభ శ
రీరే దేవతాంగనా పరివారే పామరజన దూరే
కీరవాణి శ్రీపంచనద పురవిహారిణివై వెలసినందు కీక
నేరకోటుల నెల్ల సహించి గారవింప వలెనమ్మ శివే ! ||బా||

3. రామే ప్రణతార్తి హరాభిరామే దేవకామినీ ల
లామే త్యాగరాజ భజన సకామే దుర్జనగణ భీమే
నామనసు నీచరణముల సదా నేమమున బూజసేయనీ శ్రీ
రామసోదరివై వెలసిన శ్రీ శ్యామళే ధర్మసంవర్ధనీ ! ||బా||

ప. స ని ఫా ని సా స గ | రి గ మ ప మ | ప మ గ రి రి స ||
శా - - తే - శా - | - లేం - - - దు | భూ - - - ష ణి ||

2. రి స ని ఫా - ని సా సా ని ద | ని ని ద ద మ | ప మ గ రి రి స ||
శా - - - - లే - శా - - | - లేం - - దు | భూ - - - ష ణి ||

3 రి ప ని ఫా - ని ఫా గ మ ని ని | స రి స ని ద మ | మ గ మ ప మ గ రి ||
శా - - - - తే - శా - - - | - లేం - - - దు | భూ - - - ష - ణి ||

4. సా రి స ని ప ని సా ని ప ని స | గ రి సా రి స ని ద మా | మ గ మ ప మ గ రి ||
శా - - - - తే - శా - - - | లేం - - - - - - - దు | భూ - - - ష - ణి ||

ని ని స గ రి గ మా | ద ని సా రి స ని ద మా | గ మ ప మ మ గ రి ||
శ వరో - - - గ | శ - మ - - - - - | ని - - - - - - - ||

అ. ప. ని ద మ మా ప మ గ రి రి గా రి | సా - ని | ధ ని సా ||
ఫా - ల లో - - - చ ని - - | శ్రీ - ధ | - ర్మ సం ||

స గ రి గ ప మ గ రి సా ని స గ రి | స రి స ని ద మ |
వ - - ర్ధ నీ - - - - స - క - | ల లో - - - క |

మ గ మ ప మ గ రి ||
జ - న - ని - - || ||శా||

చ. స స ని ని ఫా - ని సా గ మ | పా ని ప మా ప మ | గ రి రి స ||
రా - - - మే - - - | ప ణ | తా - - ర్థి హా - | రా - - భి ||

స ని ని ఫా - ని సా స ప | ద ప ద ని ద | మ ప మ గ రి ||
రా - - - - షే - దే - | వ శా - - మి | ని - - - ల ||

స ని̣ ని̣ ఫా - ని̣ సా స̇ ని | నీ రి̇ స̇ ని ద మా | మ గ ప మ గ రి ||
లా - - - - మే - శ్యా - | గ రా - - - జ | శ - జ - న న ||

స ని̣ ని̣ ఫా - ని పా నీ̣ | స గ రి రి గ మా | పా మా ||
కా - - - - మే - దు | ర్జ - న గ - ణ | శీ మే ||

పా ని ద ద మ గ రి రి స | ప ని̣ ని̣ ఫ ని̣ స | గ గ మా ||
నా - - మ న సు న నీ - | చ - ర - ణ ము | ల స దా ||

పా గ గ మా ని ద నీ | స̇ స̇ స̇ ని ద మ | ప మ గ రి రి స ||
నే మ ము తో పూ - - | జ - చే - - సి | తి - ని - (శ్రీ) - ||

సా స̇ సా స̇ ని స̇ గ రి̇ | గ̇ గ̇ ప మ గ రి | రి̇ గా రి̇ సా ||
రా మ సో ద - రి - వై | వె ల సి - న - | (శ్రీ) - - - ||

ని స̇ గ రి̇ సా రి̇ స̇ ని ప ని స̇ | సా రి̇ స̇ ని ద మా | మ గ మ ప మ గ రి̇
శ్యా - మ - తే - - ధ - - ర్మ | సం - - వ - - | ర్థ - - - ని - -
- - - - ||శా||

**అవతారిక :**

ఈ కీర్తనమున భూజాలోలుడును, నిర్గుణరూపుడును, మృదుతర భాషణుడును, ఫణివరశయనుడును, భక్తసమాజుడును నగు శ్రీరామచంద్రునికి త్యాగరాజస్వామి పవళింపు సేవ చేయుచున్నారు. ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తనములలోని దగు ఒక రచన.

**రీతిగౌళ – ఆది**

ప. జోజో రామ ఆనంద ఘన జోజో జో రామ ॥జో॥

చ. జోజో దశరథ బాల రామ జోజో భూజాలోల రామ ॥జో॥

2. జోజో రఘుకుల తిలక రామ జోజో కుటిల తరాలక రామ ॥జో॥

3. జోజో నిర్గుణరూప రామ జోజో సుగుణ కలాప రామ ॥జో॥

4. జోజో రవి శశి నయన రామ జోజో ఫణి వరశయన రామ ॥జో॥

5. జోజో మృదుతర భాష రామ జోజో మంజులవేష రామ ॥జో॥

6. జోజో త్యాగరాజార్చిత రామ జోజో భక్తసమాజ రామ ॥జో॥

ప. పా మా మ గ ప మ గ రి | సా - స ని | స మ గ రి రి గ మ ||
జో జో - - - - రా - | మ - ఆ - | నం - ద - ఘ - న ||

౨. ప ని ద ద మ గ మ ప ని ప మ ప మ గ రి |
జో - - - జో - - - - - రా - - - - |

రి స స స ని | స మ గ రి రి గ మ ||
మ - - ఆ - | నం - ద - ఘ - న ||

౩. ద ని స ని ద మ గ మ ప ప మ గ రి | రి స స స ని | స మ గ రి రి గ మ ||
జో - - జో - - జో - - రా - - - | మ - ఆ - - | నం - ద - ఘ - న ||జో||

చ. - ద ని ద మా - మ గ ప మ గ రి గ | గ గ మా నీ - | సా - ని సా ||
- జో - - జో - ద - శ - ర - థ | - బా - లా - | జో - - జో ||

- ని ద ని ని సా ని ద ని ద మా | మ గ మ ప మా | ప మ గ రి గ మ ||
జో - - జో - ఘూ - - - జా | లో - - - ల | రా - - - మ - || ||జో||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు దుష్టశిక్షణ శిష్టరక్షణ, చేయుటకు పరమాత్ముడు తన యోగ నిద్రను వదలి బ్రహ్మాది దేవతలను కాపాడుటకు అనేక అవతారములను ఎత్తుచున్నాడు. అట్టి యవతారములలో శ్రీరామచంద్రుని యవతారము ఉత్తమోత్తమైనది. ఇందు భగవంతుడగు శ్రీమహావిష్ణువు భూమియందవతరించి మరియాదాపురుషోత్తముడై లోకమునందలి జనులకు తన నడవడికయే ఉదాహరణమగునట్లు నడచుకొని, పంకజాక్షియగు శ్రీమహాలక్ష్మిని సీతమ్మగా జన్మింపజేసి రావణాది రాక్షసులను సంహరించి, తనయందు భక్తిగల విభీషణాదులను పాలించి లోకులను లాలించి వనవాసాది కష్టములననుభవించి యలసి నాడని యెంచి 'స్వామీ ! బడలికదీర పవ్వళింపవయ్యా' ! అని లాలనతో శ్రీరామచంద్రునికి అయ్యవారు విన్నవించుకొనుచున్నారు.

**రీతిగౌళ – ఆది**

ప. బడలికదీర పవ్వళించవే ! ॥బ॥

అ ప. పడలని దురితమ్ములను దెగగోసి
సార్వభౌమ సాకేతరామ ! ॥బ॥

చ. పంకజాసనుని పరితాపముగని
పంకజాప్త కుల పతివై వెలసి
పంకజాక్షితో వనముకేగి
జింకను వధియించి

మంకురావణుని మదములణచి ని
శ్శంకుడగు విభీషణునికి బంగారు
లంకనొసగి సురల బ్రోచిన నిష్క
ళంక త్యాగరాజుని హృదయమున ! ॥బ॥

ప. - - ప మా గ రి | రి మ గా | పా - - ||
- - ఐ ద లి క | తీ - - | ర - - ||

- - ని ని సా | - - స గ | గా మా ||
- - ప వ్వ ళిం | - - చ - | - వే ||

2. గ రి గ మా ప ని ద | మా గ రి | రి గా రి సా ||
- - ఐ ద లి క - | దీ - - | - - - ర ||

- - ని ధ ని సా | - - స గ | గా మా ||
- - ప - వ్వ ళిం | - - చ - | - వే ||

3. గ మ ని దా మ గ రి | గ మ పా ని ప | మా ప మ గ రి
- - ఐ ద లి క - | దీ - - - - | - - - ర -

సా ని ధ ని ని సా | - - ని స | గ గ మా ||
- ప - వ్వ - ళిం | - - చ - | - - వే ||

4. గ మ ని సా ని ద మా | గ మ పా ని ప | మా ప మ గ రి ||
- - ఐ ద లి - క | దీ - - - - | - - - ర - ||

సా ని ధ ని ని సా | ప మ గా మా | ని ని సా ||
- ప - వ్వ - ళిం | - - - చ | వే - - ||

5. - - ని ని సా రి స ని ద మా | మ గ మా పా ని ద | మా గ రి ||
- - ఐ - ద - - లి - క | - - - దీ - - | - ర - ||

సా ప గ ప గ ప ని ని ధా | ని సా - ని | సా - - ||
- ప - - - వ్వ - - ళిం | - చ - - | వే - - ||

అ. - - సా - స ని ని ద మా | గ ప గా | మా - - ||
- - స - ద - - ల ని | దు - రి | తం - - ||

- - మా గ మా - ని ద మా | నీ - - | సా - - ||
- - బు - ల - తె - గ | కో - - | సి - - ||

2. ని స గ రి స గ స స ని ని ద గ మ ద ని |
- - - - స - - ద - - ల ని - - - |

సా రి స ని ద మా - గ | మా - - ||
దు - - - - రి - - | తం - - ||

- - మా గ మా - ని ద మా | ని ప ని | సా - - ||
- - బు - ల - తె - గ | కో - - | సి - - ||

- - గ మ గ రి సా | ని స ని ద | మా ని ని ||
- - పా - - - ర్వ | భా - - - | మ సా - ||

సా - ని గ సా ని దా మా | గ రి సా | - - గ మ ||
కే - - - - త రా - | - - - | - - మా - ||

ని ని స ని సా రి స ని ద మా | మ గ మా పా ని ద | మా గ రి ||
- - జ - ద - - లి - క | - - - దీ - - | - ర - ||

చ. - - పా పా పా | - - పా | ని ద మా ||
- - వం క జా | - - స | ము - ని ||

- - మ మ ని ద మా | రి మ గ రి | రి గా రి సా ||
- - శ రి - - జా | వ - ము - | గ - - ని ||

- - మా ని ద మా | మాప మ గ రి || రి గా రి సా ||
- - వం - క జా | - - - ప్తే | కు - - లు ||

- - స ని సా రి స ని ని ప | ని ధి పా | గ గ మా ||
- - వ - రి - - యై - - | వె - లు | సే - - ||

- - గా మా మా ని ద | మా గ రి | గా మా ||
- - వం క జా - - | కు తో - | - - ||

- - మా గ మా - ని ద మా | ని ని సా - ని | సా -
- - వ - న - ము - న | కే - - - - | గి -

- - సా ని సా - ని దా | మా గ రి | గా - - ||
- - జం - - - క ను | వ ధి - | యిం - - ||

ప మ గ రి రి గా రి సా | సా - - | - - - - ||
- - - - - - - - చి | - - - | - - - - ||

- - నీ నీ ద నీ ద | మా మా ప మ | గ రి గా ||
- - మం కు రా - - | - వ - - | ణు - ని ||

- - మా గ మా - పా - మా - | గ రి రి గా రి | సా - - ||
- - మ - ద - ము - ణ - | చి - - - - | ని - - ||

- - నీ పా గ రి | సా గా | గా మా
- - శ్రేం కు డ - | గు వి | - బే ||

- - గ మా ని దా | మా గ మ | ని ని సా ||
- - వ ణు ని కి | జం - డ | గా - రు ||

- - ని సనిదమా | నీని | సా - ని సా ||
- - లం - క - నొ | సగి | సు - - ర ||

- - ని దా ద నీ సా - | నిపనీ | సా సా ||
- - ల - ను - క్రో - | చి - వ | నిష్క ||

- - గ మ గ రి సా | నిసనిద | మా ని ని ||
- - శం - - - క | త్యా - - - | గ రా - ||

సా - ని గ సా ని దా మా | గ రి సా | - - గ మ ||
జు - - ని - హృద య | - - ము | - - న - ||

ని ద స ని సా రి స ని ద మా | మ గ మా పా ని ద | మా గ రి ||
- - బ - ఢ - - లి - క | - - - దీ - - | - ర - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "ఉదరపోషణార్థమై తిరుగుటకు కాలమంతయు వ్యర్థమగుచున్నది. ఇంకను ఎన్ని దేహములనెత్తి సంసారమను మహాటవియందు చరింపవలసివచ్చుచున్నదో కదా! నాయందు గల దోషములను తెలుసుకొంటిని. ఇతరులను ఆశ్రయింపను. నీయందే లగ్నమగు మనస్సుగల నన్ను బాయక రక్షింపు" మని శ్రీహరిని త్యాగరాజస్వామి వేడుకొనుచున్నారు.

**రాగ లక్షణము :**

మాళవశ్రీ రాగము ప్రాచీనము. ఇది 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా ఇప్పటి వాడుక ప్రకారము వ్యవహరింపబడుచున్నది!

ఆరోహణ : స మ గ మ ప ని ద ని ప ద ని స

అవరోహణ : స ని ద మ గ స

అని కొందరు గ్రంథకర్తలు చెప్పియున్నారు. 'సంగీతసంప్రదాయప్రదర్శిని' యందు సుబ్బరామ దీక్షితులవారు 'స గ గ మ ప ని ని స – ని ని ద ప మ ప ని ద మ గ స' అని ఆరోహణావరోహణములను చెప్పియున్నారు. కాని అయ్యవారి కీర్తనమునందు మధ్యస్థాయి పంచమము వరకును, మంద్రస్థాయి గాంధారము వరకును సంచారములు కనబడుచున్నవి గనుక సంప్రదాయజ్ఞులైన విద్వాంసులవద్ద తెలుసుకొని యీ రాగమును అభ్యసింపవలసి యుండును.

ఈ రాగమునందుగల ముద్దుస్వామి దీక్షితులవారి రచనయందు మధ్యస్థాయి పంచమము నుండి మంద్రస్థాయి గాంధారము వరకు గల స్వరములయందే సంచారములు కనబడుచున్నవి గనుక ఇదియే పూర్వసంప్రదాయము కావచ్చునేమోనని తోచుచున్నది.

**మాళవశ్రీ – ఆది**

ప. ఎన్నాళ్ళు తిరిగేది ! ‖ఎ‖

చ. ఎన్నరాని దేహాలెత్తి ఈసంసార గహనమందు
పన్నుగ జోయలటితి బయలను పవగించుచు ! ‖ఎ‖

2. ఉప్పుకర్పూరము వలెను ఉంఛవృత్తిచే నార్జించి
మెప్పులకు బొట్టలింపి మేమే పెద్దలమనుచు ! ‖ఎ‖

౩. రేవతి కూటికి లేదని రేయిపగలు వెసనమంది
శ్రీపతి పూజలు మఱచి చేసినట్టి వారివలెనే ।

4. భ్రమనుకొని ఇరుగు పొరుగు భక్షింప రమ్మనిబిల్వ
అమరుచుకో పూజజపము నాసాయము చేతుననుచు ।

౫ సాయుందు ఉంచేశవప్పులు నాదే తెలును కొంటిగాని
శాయవిడువక మహానుభావ త్యాగరాజ వినుత !

ప. - స ని స గ మా మ ప మా । మ గ సా స ని । ని ధ నీ సా ॥
- ఎ - న్నా - ళ్ళు తి - - । రి - - గే - ।

చ. - స పా సా స ని । ధ ని సా । ని ధ ని ధ ॥
- ఎ న్న రా ని - । దే - హా । లె - త్తి - ॥

- మ మ ని ని ధ ని । స స స గ । గ స సా ॥
- ఈ సం - సా - ర । గ హ న - । ము - దు ॥

- మ గ మా పా ప మ । మ గ గ ప । గ గ మా ॥
- ప - న్న గ చో - । రు - ల - । రీ - తి ॥

మ గ మ పా మా గ స । స ని ధ ని స ప ని । సా - - ॥ - స ని
- ప రు ల ను వే - । గిం - - - - చు - । చు - - ॥ - ఎ - న్నా ళ్ళు ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'చిన్న తనము నుండియు నిన్ను నమ్మటకు నాకు సద్బుద్ధి నొసగి కాపాడితివి. నా సేవలను ప్రీతితో గైకొని నన్ను పాలింతువని నమ్మియున్నాను. నన్ను కష్టములలో ఆదుకొని పలుకొందమనియా లేక విడనాడుదమనియా ? నా గుట్టును రట్టుచేయకు మయా ! నీవు సుగుణవారి నిధివి. గొప్పదైవమవు. చిన్ననాడే నాచేయి బట్టితివి.' అని అయ్యవారు తన యిష్టదైవమైన శ్రీరామచంద్రుని వేడుకొనుచూ తన కష్టములను చెప్పుకొను చున్నారు.

**రాగ లక్షణము :**

కళానిధి యిప్పటివాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహర ప్రియ జన్యము.

**ఆరోహణ :** స రి గ మ స ప మ ద ని స

**అవరోహణ :** స ని ద ప మ గ రి స

ఇది ప్రాచీనముకాదు. ఇందు యితరుల రచనలు దొరకుటలేదు. బహుశః అయ్యవారు సృష్టించిన రాగములలోనిది యొకటి కావచ్చును.

**కళానిధి – ఆది**

ప. చిన్ననాడె నా చెయి బట్టితివి ! ॥చి॥

అ. ప. ఎన్నరాని యూడిగము గైకొని
యెంతో నన్ను పాలనము సేతునని ! ॥చి॥

చ. ఇట్టివేళ విడనాడుద మనియో
పలుకొంద మనియో యెంచి నావో తెలియ
గుట్టుబ్రోవవే సుగుణ వారినిధి
గొప్పదైవమా త్యాగరాజనుత ! ॥చి॥

ప. - - - స రి గా మ | పా - ప | ప మా మ రి ||
- - - చి న్న నా డె | నా - చె | యి - ప ట్టి - ||

మ గా రి స ని స రి గా మ | పా - మ ద | ని ప సా ద ప ||
రి - వి - - చి న్న నా డె | నా - చె - | యి - త ట్టి - ||

మ గా రి స ని స రి గా మ | పా - - | - - - -
రి - వి - - చి న్న నా డె | నా - - | - - - -

అ. ప. - - - దా ద ని సా స ని | సా - ద ని | స సా స ని ||
- - - ఎ న్న - రా ని - | యూ - డి గ | ము గై కొ - ||

2. ద ప మ పా మ దా ద ని సా స ని | సా - ని ద | ప మ దా ని ||
ని - - - - ఎ న్న - రా ని - | యూ - డి గ | ము - గై కొ ||

3. ద ప మ పా మ దా ద ని సా స ని | సా - రి గ | మ సా స ని ||
ని - - - - ఎ న్న - రా ని - | యూ - డి గ | ము గై కొ - ||

ద ప మ పా మ మ ద ద ని సా స ని | సా - ని ద | ప మ గా ప మ ||
ని - - - - యెం తో న - - న్న - | పా - ల న | ము - చే తు - ||

గా - రి స ని స రి గా మ | పా - - | - - - - ||
న - ని - - చి న్న నా - | డే - - | - - - - ||

చ. - - - మ మ దా ద | ని ద ని ని ద | ప మ గా మ గ ||
- - - ఇ ట్టి వే ళ | వి - ద నా - | డు - దా మ - ||

రి - సా - ప మ మ గ రి | రి రి సా - స | స పా ప మ ||
ని - యో - యే లు కొం ద - | మ ని యో - ఎం | చి నా వో - ||

సిద నీదా దని సా సని | సా - రిగ | మ సా సని ||
తెలియగుట్టు - బ్రోవ - | - వే - సుగు | ణ వా రి - ||

దపమ పా మమ దద ని సా సని | సా - నిద | పమ గా పమ ||
ని - ధి - - | గో ష్పదై - - వ - | ము - త్యా - | గ - రా జ - ||

గా - రిసనిసరి గా మ | సా - - | - - - - ||
ను - త - - చిన్నణా - | దే - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు అనఘుడైన శ్రీరామచంద్రుని భక్తపోషణ పరాయణత్వమును కొనియాడుచు "సత్యవాక్య పరిపాలకుడవైనను నీవు మృదుభాషణుడవు, నతవిభీషణుడవు. అనగా నీకు శత్రువులు మిత్రులు అను పక్షపాతబుద్ధి లేదని భక్తులు నమ్ముచున్నారు. ఓ శ్రీరామచంద్రా! నిన్ను కీర్తించెడి నాయందు కృప జూపవయ్యా!" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

**రాగ లక్షణము :**

మారువధన్యాసి బహుశః ప్రాచీనరాగము కాదు. పేరును బట్టి ప్రాచీనమనిపించు చున్నను ఇందు యితరవాగ్గేయకారుల రచనలు కానవచ్చుట లేదు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 22 వ మేళకర్తయగు ఖరహరప్రియజన్యము. ఇదియు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి కావచ్చును.

ఆరోహణ : స గ మ ప ద సా

అవరోహణ : సా ని ద ప మ ద మ గ రి స

**మారువధన్యాసి – ఆది**

ప. మృదు భాషణా నత విభీషణ ! ॥మృ॥

అ.ప సుదురాశమాన్పగ లేని నను
సుఖ చిత్తుగ నెవరు సేతురే ! ॥మృ॥

చ వరదానవ బుధ సమీరణ
వరదా నఘామర పాలక
దరహాస సద్గుణ భూష వరా
త్పర త్యాగరాజ కరార్చిత ! ॥మృ॥

ప. - - - రి స గా మ | పా - మ ద | మ గా మ ||
- - - మృదు భా ష | ణ - న త | వి భీ ష ||

౨. గా - రి స గా మ | ప ద సా ని ద | మ దా మ ||
ణా - మృదు భా ష | ణ - - న త | వి భీ ష ||

౩ గా - రి స గా మ | ప ద స రి స ని ద | మ ప ద ప ||
ణా - మృదు భా ష | ణ - - - - న త | వి భీ - ష ||

౪. గా - రి స గా మ | పా - - | ||
ణా - మృదు భా ష | ణ - - | ||

- - - ప ద సా ని | సా - గ రి | రి సా ని ||
- - - సు దు రా న | మా - న్వ - | గ లే ని ||

దా - పా - ప ద సా స | స ని నీ ద ప | మ ధా మ ||
న - ను - సు ఖ చి త్తు | గ - - నె వ | రు చే తు ||

౨. గా - ప ద సా స | గా - మ గ | రి సా ప ని ||
లే - సు దు రా న | మా - న్వ - | గ లే ని - ||

దా - పా - ప ద సా స | స ని నీ ద ప | మ ధా మ ||
న - ను - సు ఖ చి త్తు | గ - - నె వ | రు చే తు ||

గా - రి స గా మ | పా - - | - - - - ||
లే - మృదు భా ష | ణా - - | - - - - ||

చ. - - - ప మ పా ప | ప మ మా ప ద | స నీ ద ||
- - - వ ర దా న | వ - - బు ధ | స మీ ర ||

ప మ మా ద మ గా గ । గ రి రీ రి స । గ మా ప ॥
ణి - - వ ర దా న । ఘా - - మ - । ర పా లి ॥

పా - ప ద సా సీ । సా - గీ రీ । రీ సా ని ॥
క - ద ర హో స । స - ద్గు - । ణ భూ ష ॥

దా - పా - ప ద సా సీ । స ని నీ ద ప । మ దా మ ॥
ప - రా - త్ప ర త్యా గ । రా - - జ - । క రా ర్చి ॥

గా - రి స గా మ । సా - - । - - - - ॥
త - మ్మ దు భా ష । ణా - - । - - - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు 'అరిషడ్వర్గములను జయించి ఇతర విషయముల యందు ప్రొద్దు పోగొట్టుకొనక, కాసు వీసములకాస పడక, తంబుర బట్టి హరి కీర్తనములను పాడుచు, ఆనంద నృత్యములను చేయుచు, సీతాపతి పాదయుగములను నమ్మినవాడే నిజమగు భక్తి యందలి యానందమును తెలిసి యనుభవించు ధన్యుడుసుమా!' అని త్యాగరాజస్వామి చెప్పుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనములలో నొకటి.

రాగ లక్షణము :

కాపీ ప్రాచీనరాగము. ఇప్పటి వాడుక ప్రకారము యిది 22వ మేళమగు ఖరహర ప్రియ జన్యము.

ఆరోహణ : స రి గ రి మ ప ని స

అవరోహణ : స ని ద ని ప మ గ రి స

ఇది ఒకప్పుడు రుద్రప్రియ యనియు పిలువబడు చుండెడిదట. ఇప్పుడు అంతర గాంధార, శుద్ధధైవత, కాకలి నిషాదములను సందర్భానుసారముగ ప్రయోగించుచు మిశ్రకాపీ యనియు పిలువబడుట కలదు ఇందుగల క్షేత్రజ్ఞుల వారి పదమును, అయ్యవారి రచనలలో 'రామ, రఘు కుల జలనిధి సోమ!' అను కీర్తనమును పరిశీలించి చూచినచో అంతర గాంధార, శుద్ధధైవత, కాకలి నిషాద ప్రయోగములు లేకయే 'కాపి' మనోజ్ఞమగు స్వరూపమును చూపుచున్నది. శుద్ధకాపి యని చెప్పుటయు కలదు. వెంకటమఖ సంప్రదాయమున అంతర గాంధార కాకలి నిషాదములను మాత్రము చూపుచూ, దీనిని భాషాంగమని చెప్పియున్నారు. శ్రీ భద్రగిరి రామదాసులు, క్షేత్రజ్ఞులు, త్యాగరాజస్వామి మొదలగు మహా భక్తులుఎన్నియో రచనలు యీ రాగమునందు చెప్పియున్నారు. వాడుక యందును ఎన్నియో రచనలు గలవు గాని, రాగ స్వరూపము మాత్రము వేరు వేరు విధములుగా కనబడుచూ, ముఖేముఖే సరస్వతి యనునట్లుగా తోచుచున్నది.

కాపీ — చాపు

ప. అతడే ధన్యుడురా ఓ మనసా! ॥అ॥

చ. సతత యాన సుత ధృతమైన
సీతాపతి పాద యుగములను సతతము స్మరియించు ॥అ॥

2. వెతల తీర తన మనసు రంజిల్లగ
ఘనమైన నామకీర్తన పరుడైనట్టి ! ॥అ॥

3. తుంబురు వలె దన తంబుర బట్టి, ద
యాంబుధి సన్నిధానంబున నటియించు ! ॥అ॥

4. చాయకు సుజనుల బాయక తాను
పాయము నను పొద్దు పోయిగ గడిపిన ! ॥అ॥

5. కరి వరదుని తత్త్వ మెరుకను మరిగించి
అరిషడ్వర్గములను పరవలేక తిరుగు ! ॥అ॥

6. ఉల్లపు తాపము చల్ల జేసి యన్ని
కల్లలనుచు నెంచి సల్లాపమున నుండు ! ॥అ॥

7. ఆర్తిని మరియు ప్రవృత్తిని తొలగించే
కీర్తిని గలిగిన రామ మూర్తిని నెరనమ్మ ! ॥అ॥

8. కలుగని నిజ విప్రకులమున జన్మించి
నిలువరమగు ముక్తి ఫలమును జేకొన్న ! ॥అ॥

9. కాసు వీసముల కోసము యాసతో
వేసము ధరియించి మోసము జెందని ! ॥అ॥

10. కర్మ నిష్ఠుడైన ధర్మ శీలుడైన
శర్మ రామ నామ మర్మము దెలిసిన ! ॥అ॥

11 అందముగా నామ మందలు జేసిన
సుందర రాముని యందు లక్ష్యము బెట్టు ! ॥అ॥

12. ఇన్ని పాట్లకు సర్వోన్నతమో సుఖ
మున్న యనుభవించు కొన్న వాడెవడో ! ॥అ॥

13. రాజస జనుల దా జతగూడక
రాజిల్లు శ్రీ త్యాగరాజ నుతుని నమ్ము ! ॥అ॥

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No. ...
2180

ప. - - మ ప | పా సా || ద ని ఠి స ని ప | మ గ రి సా - - ని ||
- - అ త | దే - || ధ - - - - - - | న్యు - - డు - - ||

సా - - | - - - - || మ గ రి మ | పా ప ని || స ని ద ని
రా - - | - - - - || ఓ - - మ | న సా - || - - - - ||అ||

చ. - - మ ప | సా - ని స ఠి || ఠీ - | ఠి మ గ ఠి గ స ఠి ||
- - స త | వా - - యు - || సు - | త - - - - - - - ||

ఠీ గ ఠి | గ మ గ ఠి సా || స ని ద నీ - | సా - - ||
- ధృ త | మై - - - న || సీ - - - - | తా - - ||

- - మ ప | ఠి స సా || సా స ని ద ని | పా - మ పా ||
- - వ లి | పా - ద || యు - గ - - | ము - - లు ||

- - రి మ | ప ని స ని పా - మ || మ గ రి ప రీ | మా పా ||
- - స త | త - - - ము - - || స్మ - - రి - | యిం చు || ||అ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు భగవంతునియందు భక్తిభావము గలవారికి కష్టములు కలిగినప్పుడు ఆతడు ఆదుకొని రక్షించుచునే యుండునను విషయమును మననము చేసికొనుచూ, 'మున్ను జడ భరతుడు జింక శిశువును రక్షించినట్లు, ధర్మజుడు అశ్వద్ధామను రక్షించినట్లు నాయన్న జపేశుని బారినుండి నీవు రక్షించినట్లు, అన్యాయము చేయక నన్ను అన్యునిగా చూడక కాపాడుము శ్రీరామచంద్రా !' అని త్యాగరాజ స్వామి చెప్పుకొనుచున్నారు.

**కాపి – ఆది**

ప. అన్యాయము సేయకురా రామ
అన్యునిగా చూడకురా నాయెడ ! ॥అ॥

అ. ప ఎన్నో తప్పులు గల వారిని రా
జన్య నీవు బ్రోచినావు గనుక ! ॥అ॥

చ. జడభరతుడు జింకశిశువునెత్తి
బడలిక తీర్చగ లేదా
కడలి మునిగిన గిరినొక కూర్మము
కాపాడగ లేదా ! ॥అ॥

2. పుడమిని పాండవద్రోహిని ధర్మపుత్రుడు
బ్రోవగ లేదా
నడిమిప్రాయమున త్యాగరాజనుత
నాపూర్వజు బాధ తీర్చ లేదా ! ॥అ॥

ప. - ప మ ద ప మ గ రి ప మ గ రి ¦ స ని సా | - - మ గ రి ||
- అ న్యా - - - య ము సే - - - | య కు రా | - - రా - - ||

2. మ పా ని ప స స మ గ రి ప మ గ రి | సా స ని సా | రి మ ప ని పా స ని ||
మ అ న్యా - - య - ము - సే - - - | య కు - రా | రా - మ - న - - ||

3. ప మ పా స ని ద ని ప మ ప మ గ రి | స ని సా | రి మ ప ని స రి స ని ||
- - న్న న్యా - - - య ము సా - - - | య కు రా | రా - మా - - - న - ||

ద ని ప రి మ పా దా నీ | స రి సా | - - స ని ద ని ||
- - న్న - న్య ని గా చూ | డ కు రా | - - రా - - - ||

4. ప మ మ రి మ పా ప ని సా రి మ గ రి | సా స ని సా | - - ద స ని ని ||
మా - అ - న్య ని గా - - చూ - - - | డ కు - రా | - - రా - మ - ||

5. ప మ రి మ పా ప ని సా స రి గ రి | ప మ గ రి సా | సా స ని ద ని ||
- అ - న్య ని గా - - చూ - - - | డ - కు - రా | - రా - మ - ||

6. ప మ రి మ పా ప ని సా రి గ మా ప మ | గ రి స ని గ రి స ని | స ని ద ని
- అ - న్య ని గా - - చూ - - - - | డ - కు - రా - - - | వా - - -

7. ప మ గ రి || మ ప స ని ప మ గ రి ప మ గ రి | సా ప ని సా | - - - - ||
రా - డ - || - అ న్యా - - - య ము సే - - - | య కు - రా | - - - - ||

అ.ప. - ప నీ ప మ పా పా స ని స స | - స రీ గ మ గ రి | సా ప ని సా ||
- ఎ - న్నో - - త - - ప్పు లు | - గ ల వా - - - | రి - - ని ||

[--
2. - ప నీ ప మ గ రి మ ప స ని స స | స రి గ రి ప మ గ రి | సా స ని సా ||
- ఎ - న్నో - - - త - - - ప్పు లు | గ - - - వా - - - | రి ని - రా ||

ద ని రీ గ రి స ని ద ని ప ని మ ప ని స |
జ - - న్య - - నీ - - వు - ద్రో - - - |

గ రి స ని ద ని ప మ | ప ని స ని ప మ గ రి ||
చి - నా - - - పు - | గ - ను - క - న - ||

మ ప స ని ప మ గ రి ప మ గ రి | సా స ని సా | - - - - ||
న్న - న్యా - - - య ము సే - - - | య - కు రా | - - - - ||

చ. - ప పా ప పా ని ని ప మ పా |
- జ డ భ ర తు - డు - జిం |

ప మ రి మా ప ప ని | స ని ప మ గ రి రీ ||
- క శి శు వు నె - | - - - - త్రి - - ||

- స రీ గ మా రి మ గ రి స ని సా | రి మ ప ని ప ని స ని | ప మ గ రి సా |
- బ డ లి క తీ - - - ర్చ - గ | లే - - - - - - - - | - - - - - దా

- రి మా ప దా ద ద ద ని ప ద | ని స ని ని ప ప | మా ని ప ప మ గ రి ||
- క డ లి ని ము ని గి - న - | గి - రి - నొ క | కూ - - - ర్మ ము - ||

- రి మా గ రీ రి స రీ సా | రి మ ప ని ప ని స ని | పా - మ పా ||
- శా - పా - - డ గ లే | దా - - - - - - - - | - - - - ||

- ద సా ని పా మ గ గ రి మ ప | - ప నీ మ ప ని | స రి గ రి సా ||
- పు డ మి ని పాం - - - డ వ | - ద్రో - హి ని - | ధ - - - ర్మ ||

- ని దా ని సా స ని ద ని ప ప | ని ప ప మ గ రి | పా - - ||
- పు - త్రు డు ద్రో - - - వ గ | లే - - - - - | దా - - ||

- ద ని ప ప మ పా ని స రి గ రి | - గ రి గ మ | గ రి సా స ని స
- న డి మి ప్రా - - య - ము - న | - త్యా గ రా - | - - జ మ - త

- ని ద ని గ రి స స స ని ద ని | పా మ ప ని స గ రి |
- నా - పూ - - ర్వ జు బా - - - | ధ తీ - - - ర్చ - |

స ని ద ని ప మ గ రి ||
తే - - - దా - - - ||

మ ప స ని ప మ గ రి ప మ గ రి | సా స ని సా | - - - -
- అ న్యా - - - య ము సే - - - | య కు - రా | - - - -

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'నా శరీరము నీది. నీ కొరకై ఎన్నాళ్ళు వేచియుందును? నీ వాడనగు నన్ను యేలుకొనకుండుటకు కారణము నా పూర్వకర్మముల ఫలమా? లేక నీ యుదాసీనమా?' అని త్యాగరాజస్వామి తమ ఇష్టదైవమును అడుగుచున్నారు. ఇది దివ్య నామ సంకీర్తనములలోనిది.

కాపి – చాపు

ప. ఎన్నాళ్ళు నీ దోవ జూతు రామ ఏమని నే ప్రొద్దు ప్రోతు ! ॥ఎ॥

చ నీకే మనసిచ్చి నేను రామ నీ మేనని పెంచినాను ! ॥ఎ॥

2. ధరను కర్మములను గోరియుంటి దలచుకొన్నది వేరేదారి ! ॥ఎ॥

3 అందఱివలెనే నీ భువిలో బొమ్మలాట లాడుదుగాని మదిలో ! ॥ఎ॥

4. రామయ్య నలుగురిలోన నాలో మర్మములు దెలుపవలెనా ! ॥ఎ॥

5. రసిక లకే సరిబోను పట్టి తపసులకె హాస్యమౌను ! ॥ఎ॥

6. తొలి భక్తుల వద్ద కొలువో గావు కలుగు ధనములకు సెలవో ! ॥ఎ॥

7. ఎందుకు యింక పరాకు రామ ఇకను దప్పులు పెట్టబోకు ! ॥ఎ॥

8. ఎంతని రాల్తు కన్నీరు జాలి ఎవరితో దెలిపితే తీరు ! ॥ఎ॥

9. తనకే పుట్టిన యిల్లు నీవు తప్పక నీ కృప చెల్లు ! ॥ఎ॥

10. ఆశించినదే తప్పా నీకా బుద్ధి వద్దు మా యప్పా ! ॥ఎ॥

11. కలి మర్మము తెలియలేని నావలె దీను డిలలోన గలడా ! ॥ఎ॥

12. పలుమాఱు నిను దూఱుకొంటి ఆ ఫలము ననుభవించుకొంటి ! ॥ఎ॥

13 తొలికర్మము రాకబోనా భక్తి వెలుగుచే దీరక బోనా ! ॥ఎ॥

14. పూలమ్మి బ్రతికినవారు రామ పుల్లలము బిల్వరారు ! ॥ఎ॥

15. ఆ చులకన నీకు గాదా రామ ఏచుబుద్ధి విడరాదా ! ॥ఎ॥

16. ఓ జగదీశ ఖరారే త్యాగరాజు నీ వాడని పేరే ! ॥ఎ॥

ప - శ | పా పా || ప మా | గ రి రి స || స గ రి ని | సా - -
- ఎ | న్నా ళ్లు || యూ - | త్రో - వ - || జూ - - - | తు - -

గ రి | పూ పా || - - గ రి | సా సా || స ని ద ని | ప ద మ ప
శ్రీ - | రా మా || - - ఏ - | మ ని || నే - - - | ప్రా - ద్దు -

పా ని | సా - - || ప ని స ని ప మ | గ రి రి స || సా
భో - | తు - - || శ్రీ - - - - - | రా - మ - || - ||ఎ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'దుష్టశిక్షణార్థమై నీ కరములయందు నెలకొనియున్న ఆయుధములను ప్రయోగించి నీ బాహుబలమును చూపకున్నావేమి? వరుస దప్పిన దుర్మతులను శిక్షించుటకు ఏల యుపేక్షించుచున్నావు? యోగనిద్ర యందున్నావా యేమి?' అని తన యిష్టదైవమైన శ్రీరామచంద్రుని త్యాగరాజస్వామి అడుగుచున్నారు.

**కాపి – ఆది**

ప. ఏది నీ బాహుబల పరాక్రమ మెన్నాళ్ళ కెన్నాళ్ళు!

అ ప. ఆదిదేవ నిజదాసులకు గన
నాసయుండగా కరివరదా! ॥ఏ॥

చ. కరమున మెఱసే శరచాపము ఆకలి గొనలేదా
మురఖర శోణిత పానము బహుదినములు గాలేదా వాదా! ॥ఏ॥

౨. సరస భూసురుల బాధలు విని రోసము రాలేదా
మొఱలిడగా యోగనిద్దుర నిలిపి మోము జూపరాదా వాదా! ॥ఏ॥

౩. వరుస తప్పు బుద్ధులు నీచులకు వచ్చినది తెలియదా
వెరపు లేక తిరిగేరు చాలనుచు వేగమే శ్రీత్యాగరాజనుత! ॥ఏ॥

ప. రి ప మ పా ద ని పా | ద ని ప మ | గ రి రి స ||
ఏ - ది నీ బా - - | హు బ ల ప | రా - క్రమ ||

2. రి ప మ పా ద ని పా | దా ని స ని ప | ప మ గ రి రి స ||
మే - ది నీ బా - - | హు బ - ల ప | రా - - - క్రమ ||

రి ప మ పా ద ని పా | స ని ప మ | ప మ గ రి రి స ||
మే - ది నీ బా - - | హు బ ల ప | రా - - - క్రమ ||

4 - రి ప మ పా ద ని స రి | స రి స ని ద స పా | ప మ గ రి రి స
- మే - ది నీ బా - - - | హు - బ - ల - ప | రా - - - క్రమ

5. - రి ప మ పా ద ని స రి | గ రి స ని ద ని స రి | ప మ గ రి రి స
- - మే - ది నీ బా - - - | హు - బ - ల - ప - | రా - - - క్రమ

1. - ని ద ప మ గ రి ని | సా - - | రి మ ప ద ని ద ప మ ||
- మె - - న్నా - ళ్ల - | కె - - | న్నా - - - - - ళ్లు - ||

2. గ రి ని ద ప మ గ రి ని | సా - - | స ని ద ని ప మ గ రి ||
- - మె - - న్నా - ళ్ల - | కె - - | న్నా - - - - - ళ్లు - ||

3. - ని ద ప మ గ రి స | రి మ ప ని సా - ని | గ రి స ని ప మ గ రి || రి స
- మె - - న్నా - ళ్ల - | కె - - - - - - | న్నా - - - - - ళ్లు - || - - ||ప||

చ. - రి రి రీ రి గ రి మ గ | గ రి రీ సా స ని | సా స స ||
- ఆ ది దే వ ని - జ - | దా - - సు ల - | కు గ న ||

- గ రి గ రి సా స ని ద ని ప మ | ప ద ని సా ని ద ని | ప మ గ రి రి స || -
- అ - - - స యుం - - - - డ | గా - - - శ రి - | వ - ర - ద - || -
||ఏ||

- ప ప పా పా ప ప ద నీ | స ని ద ని ప మ | గ రి రి స ||
- - వరు స దౌవ్వు బు - - | ద్ది - - - నీ - | చు ల కు - ||

- ప ని ద పా మ గ రి స రి | మా పా | - - - - ||
- వ - - చి్ న - ది తెలి | య దా | - - - - ||

- రి రి రీ రీ రి రి గ ప మ | గ రి స స ని | స స స స ||
- వె ర పు లే క తి - రి - | గె ద రు చా - | - ల చు ను ||

- స రి గ రి సా స ని ద ని ప మ | ప ద ని స రీ గ రి స ని |
- వే - గ - మే (శ్రీ) - - - త్యా గ | రా - - - - - - జ - |

ద ని ప మ గ రి రీ || స
స - - - న్న - త || -

||౬||

**అవతారిక :**

నౌకాచరిత్రమను యక్షగానమునందలి యీ కీర్తనమునందు శ్రీకృష్ణుని అలంకరించి తామలంకరించుకొని ఒయ్యారము లొలుకబోసికొనుచూ, గోపికలు యమునానదియందు విహరించుచున్న దృశ్యమును త్యాగరాజస్వామి వర్ణించుచున్నారు.

ఇందు ప్రేమ, భక్తి, అనురాగములతో నిండిన మనసులుగల వారైన గోపికలకు వొడలు తెలియనిస్థితి యేర్పడి, వారిలో వారే ప్రక్కనున్న వ్యక్తి కృష్ణుడని భావించుకొనుచూ తబ్బిబ్బగుచున్నారు,' అను భావమును అయ్యవారు మనోజ్ఞముగా చిత్రించుకొన్నారు.

కాపి – త్రిపుట

ప. చూతాము రారే ఈ వేడ్కను సుదతులార నేడు

అ. ప. పురుహూతాదుల కరుదైన యోడలో
యువిదలెల్ల హరిని గూడి యాడెదరు ! ॥చూ॥

చ. ఒకరి కొకరు గంధము నలదెదరు
ఒకరి కొకరు తిలకము దిద్దెదరు
ఒకరి కొకరు పీడెము లొసగెదరు
ఒకరి కొకరు హారము వేసెదరు ! ॥చూ॥

2. ఒకరి కొకరు వలువలు గట్టెదరు
ఒకరి కొకరు రవికెలు తొడిగెదరు
ఒకరి కొకరు కౌగిట చేర్చెదరు
ఒకరి కొకరు తమలో నొక్కెదరు ! ॥చూ॥

3. ఒకరి కొకరు పాటలు పాడెదరు
ఒకరి కొకరు పరసము లాడెదరు
ఒకరి కొకరు హరియని చూచెదరు
ఒకరి కొకరు కానక భ్రమసెదరు ! ॥చూ॥

ప. - - ని ద | ని రి సా || స స ని ద స ని నీ | పా పా ||
- - చూ - | తా - ము || రా - - - - రే - - | ఈ వే ||

ప ని స ని ప మ | గ రి సా || మ మ గ రి స రి | మా పా ||
ద్కృ - ను - - - | సు ద తు || లా - రా - - - | నే డు || ||చూ||

అ. ప. - - ని ద | నీ సా || రి రి స | మ మ గా రీ ||
- - పు రు | హూ తా || దు ల - | క - - రు ||

స స ని స | స రి గ రి || స ని ద ని సా | స స ని ని పా
దై - - - | న - యో - || ద - - - - | లో - - - -

- - రి మ | ప ద ని ద నీ || సా - | స స ని ని పా ||
- - యు వి | ద - - - లె || ల్ల - | హా - రి - ని ||

- - మ రి | మ రి మా పా ని ప || ప మ గ రి | పా రి మ || పా
- - కూ - | డి - - యా - - || డె - - - | ద రు - || - ||చూ||

చ. - - ద స | ద ని ప ద || మ పా | ని ప మ గ రీ ||
- - ఒ క | రి - కొ క || రు - | గం - - - ధ ||

సా గ రి | సా స ని సా || మ గ రి మ | పా పా ||
ము న - | అ - - దె || ద - - - | రు - ||

- - ప ని | మ ప సా స ని || పా - | స ని దా నీ ||
- - ఒ క | రి - కొ క - || రు - | తి - ల క ||

పా ని ద | పా ని ప మ రి ప మ || గ రీ | ప ని సా ||
ఘు టి - | ద్ది - - - - - - - || ద - | రు - - ||

- - ని ద | సి స స || రి స స | మ మ గా రీ ||

- - ఒ క | రి కొ క || రు - - | వీ - - డె ||

స స ని పా | స రి గ రి || ప ని ద ని పా | స స ని ని పా ||

ము ల - - | నొ - స - || గె - - - - | ద - - - రు ||

- - రి మ | ప ద ని ద నీ || సా - | ప స ని ని పా ||

- - ఒ క | రి - - - కొ || క - | రు - - - - ||

- - మ రి | మ రి మా పా ని ప || ప మ గ రి | సా మ రి || పా

- - పో - | ర - - ము - - || వే - - - | సె ద - || రు ||చూ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'నిత్యమును, సత్యమును, అవాఙ్మానస గోచరమును నగు పరమాత్ముడవైన నీ ఆజ్ఞ మీరుటకు తరమగునా?' అని చెప్పుచు "ఉదాహరణకు సూర్యచంద్రులు, శేషుడు మొదలగువారు తమ విధులను నిర్వర్తించుటకు ప్రాలుమాలగలరా ? అట్లే చరాచరమయమగు సృష్టియంతయు నీ యాజ్ఞానవర్తమై యుండునుగదా !" అని పరమాత్మ తత్త్వమును త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు. కాశియందు మరణించెడు ప్రతిజీవికిని విశ్వనాథుడు ప్రాణోత్క్రమణ సమయమున తారకమంత్రమును చెవిలో చెప్పుచున్నాడను విషయమును ఉటంకించుచు, అదియు సత్యస్వరూపుడవగు నీమహిమయేయని అయ్యవారు పురాణప్రసిద్ధమగు ఒక విషయమును ఇందు చెప్పుచున్నారు.

ఈ కీర్తనము దర్బారు రాగమునందు కొందరు పాడుచున్నారు.

**కాపి — రూపకం**

ప. నిత్యరూప ఎవరి పాం
డిత్యమేమి నడచురా ! ॥ని॥

అ. ప. సత్యమైన యాజ్ఞ మీర
సామర్థ్యము గలదా ! ॥ని॥

చ. భానుపగలు రేయి రత్న
సాను జుట్టడా
పూని శేషు డమిత భార
భూమి మోయడా
వీనులందు కాశిపతి
నీ నామము బల్కడా
మాని త్యాగరాజ వినుత
మహిమాస్పదమగు నీముందు ! ॥ని॥

ప. - ని ద పా ప || - మ గ ప మ గ రి స || స గ రి సా స ని సా ||
- ని త్య రూ ప || - ఎ వ రి - పాం - - || - డి - త్య మే - మి ||

స గ రి మ పా - ||
న - డ చు రా - ||

౨. - ప స స ని ద ని ప || - మ గ ప మ గ రి స || - స గ రి సా స ని సా ||
- ని త్య రూ - - - ప || - ఎ వ రి - పాం - - || - డి - త్య మే - - మి ||

౩. - ప గ రి స ని ద ని ప || - స ని ద ని ప మ గ రి ప మ ||
- ని త్య - రూ - - - ప || - ఎ వ రి - పాం - - - - - ||

గ రి స గ రి సా స ని సా || రి మ రి మ ప మ ప ని స ని పా ||
- - డి - త్య మే - - మి || న - డ - చు - రా - - - - || ||ని||

౧. ఉ. - మ ప ప స ని స || రి గ రి స స ని స ||
- స త్య మై - - న || యా జ్ఞ - మీ - - ర ||

౨. - మ మ ప స ని స || మ ప ని స రి మ గ రి స ని సా ||
- స త్య మై - - న || యా - - - జ్ఞ - మీ - - - ర ||

౩. - మ ప ప స ని స || రి గ మా ప మ గ రి స స ని సా ||
- స త్య మై - - న || యా - - - - జ్ఞ - మీ - - ర ||

సా స ని ద ని ప మ || ప ని స ని ప మ ప మ గ రి మా ||
పా మ - - - ర్గ ము || గ - ల - - - దా - - - - ||

4 - మ ప ప స ని స || రి గ మా ప మ గ రి స స ని సా ||
- స త్య మై - - న || యా - - - - జ్ఞ - మీ - - ర ||

గ రి రి స స ని ద ని ప మ గ రి || స రి మ ప ద ని ద ప మ గ రి స || రి మ
సా - - - మ - - - ర్థ్య - ము - || గ - ల - దా - - - - - - - - - || - - ||వి||

చ. - ప ప ప ప ప || మ గ మా ని ప మ గ రి రి ||
- భా ను ప గ లు || రే - - యి - ర - - త్న ||

- గ రి ప స ని స || రి మ గ స రి - - ||
సా ను చు - - ట్ట || డా ||

2. ప ప ప ని స ని ప || రి మ ప ని స ని ప మ గ రి సా
భా ను ప - గ - లు || రే - - - యి - ర - - - త్న

- గ రి స స ని స || రి మ గ స రి - - ||
- సా ను చు - - ట్ట || డా - - - - - - ||

- గ గ గా గ రి || రి మ గ రి సా గ రి స ని సా ||
- పూ ని శే షు - || డ - మి - త భా - - - ర ||

- రి మ ప ని స ని ప మ || పా - - - - ||
- భూ మి మో - - - య - || డా - - - - ||

- ప ప ని ని మ ప || ప ని స రి గ రి ||
- వీ ను లం - - దు || కా - శీ - ప తి ||

సా స ని ద ని ప మ || గ రి మ పా - ||
నీ నా - - - మ ము || బ - ల్క డా - ||

- మ ప ప స ని స || రి గ రి స స ని స ||
- మ్యా ని త్యా - - గ || రా జ - వి ను - త ||

2. - మ ప ప స ని స || మ ప ని స రి మ గ రి స ని సా ||
-మా ని త్యా - - గ || రా - - - జ - వి - ను - త ||

3. - మ ప ప స ని స || రి గ మా ప మ గ రి స స ని స ||
- మా ని త్యా - - గ || రా - - - - జ - వి ను - త ||

1. స స స ని ద ని ప మ || ప ని స ని ప మ ప మ గ రి మా || ప
మ హి మా - - - స్వ ద || మ - గు - నీ - - - ముం - - || దు

2. - మ ప ప స ని స || రి గ మా ప మ గ రి స స ని స ||
- మా ని త్యా - - గ || రా - - - - జ - వి ను - త ||

గ రి రి స స ని ద ని ప మ గ రి || స రి మ ప ద ని ద ప మ గ రి స ||
మ - హి - మా - - - స్వ - ద - || మ - గు - నీ - - - ముం - దు - ||

రి మ ని ద పా ప || - మ గ ప మ గ రి స ||
- - ని త్య రూ ప || - ఎ వ రి - పాం - - ||

స గ రి సా స ని సా || స గ రి మ పా - ||
- డి - త్య మే - మి || న - డ చు రా - ||

**అవతారిక :**

భాస్కరుని వంటి తేజస్సుగల శ్రీరామచంద్రునియందు మనోవాక్కాయకర్మలను నిలుపుకొన్న త్యాగరాజస్వామి మధురభక్తిభావముతో 'నీకు మ్రొక్కితిని, నిన్ను నమ్మితిని, నీ కీర్తిని పలుకుచుంటిని. నన్ను అక్కున చేర్చుకొనరాదా' అని తన ప్రేమ భావములను చిన్న చిన్న మాటలతో చెప్పుచున్నారు.

ఇదియు దివ్యనామ సంకీర్తనములలో నొకటి.

**కాపి – చాపు**

ప. పాహిమాం శ్రీరామచంద్ర ! ॥పా॥

చ అక్కరతో పాదములకు మ్రొక్కితి పలుపరాకు ॥పా॥

2. దిక్కునీవై యుండగాను గ్రక్కున వేడుకొన్నాను ॥పా॥

3. మక్కువతో రామ నీవు యెక్కువ జేసి నను బ్రోవు ॥పా॥

4. చక్కని నీ ముద్దు మోము నొక్కసారి కనిపింపుము ॥పా॥

5. అన్నిటను నెలకొన్న నిన్ను మించిన వారెవరన్న ॥పా॥

6. పన్నగభూషణుడు చాల నిన్ను గొనియాడు నేవేళ ॥పా॥

7. చిన్ననాడె యనుసరించుకొన్నవాడను నను పాలించు ॥పా॥

8 మన్నన జేసేలవయ్యా పన్న రక్షక రామయ్య ॥పా॥

9. పన్నగ శ్రీ త్యాగరాజ సన్నుత భాస్కర తేజ ॥పా॥

ప. సా స | స నిదనిపా || మ గ రి స | రి - ని సా ||
పాహి | మాం - - - శ్రీ || రా - - మ | చం - - ద్ర || ||పా||

మ గ రి మ | పా - -
పా - - హి | మాం - -

ప ని స రి గ రి | స ని ద ని పా || స ని ప మ | గ రి స ||
పా - - - హి - | మాం - - - శ్రీ || రా - - మ | చం - ద్ర ||

మ గ రి మ | పా - - ||
పా - - హి | మాం - - ||

8. ప ని స రి గ రి | స ని ద ని ప ద ని స || స ని ప మ గ రి | ప మ గ రి సా ||
పా - - - హి - | మాం - - - శ్రీ - - - || రా - - - మ - | చం - - - ద్ర ||

మ గ రి మ | పా - - ||
పా - - హి | మాం - - ||

చ. సా - ని స | రి గ రి సా || స ని ద ని | ప ద మ ప ||
అ - - క్క | ర - - తో || పా - - ద | ము ల కు - ||

ప ని స ని | ప మ గ రి || గ ప రి | మా పా ||
మ్రొ - క్క - | రి - వే - || ల ప - | రా కు || ||పా||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు రఘుకుల జలనిధి సోముడైన శ్రీరామచంద్రుని సౌందర్యమును, గాంభీర్యమును, బాహుబలమును బ్రహ్మాదులకైన పొగడుటకు వశమా ? అందుకే నిటలనేత్రుడు ఆరాముని నామమును కాశికానగరమునందు జీవులకు మరణసమయమునందుపదేశించు చున్నాడని త్యాగరాజస్వామి ఆనంద తన్మయత్వమున చెప్పుకొనుచున్నారు.

**కాపి – రూపకం**

ప. రామ రఘుకుల జలనిధి సోమ లోకాభి ! ॥రా॥

అ. ప. తామరసాక్షునికైన నీమహిమలు పొగడగ వశమా ! ॥రా॥

చ. శరణాగత జనరక్షక సురపాల ముఖజిత సుధా
కర నిన్ను విభీషణుడు శరణనగానే
సురమునివైరి సహోదరు డనుచును యెంచక నీ
బిరుదును పొగడుచు లంకా పురపతిగా చేసిన శ్రీ ! ॥రా॥

2. సురపూజితపదనీదు వరరూపము గనజాలక
గిరిరాజ రిపుమర్దన శంకరసౌమిత్రి
ధరజానిలతనయ విభాకరసుత దశవదనానుజ
భరతులు పొగడగ తొమ్మిదిగురికి దివ్యదృష్టిచ్చిన ! ॥రా॥

3. జలజారుణ చరణాసుగ జలదాభగ శ్రీరఘుకుల
తిలకాద్భుతగుణ శుభములుగల త్యాగరాజ
కులపావన కలియుగ మనుజులకును నీతారకము ని
టల నేత్రుని చేతను వీనుల బల్కనుగా జేసిన ! ॥రా॥

ప. సా | సనిదనిపమ || పా సని | పాపమగరి ||
రా | మ - - - రఘు || కు ల - | జ ల - నిధి ||

సరిగరి | పమగరిసా || - నిస | రిమరిమపమపని ||
సో - - - | - - - - మ || - లో - | కా - - - - - - - ధి ||

2. సరిసరిగరి | సనిదనిపమ || పా సని | పాపమగరి ||
రా - - - - - | మ - - - రఘు || కు ల - | జ ల - నిధి ||

సరిగరి | పమగరిసా || - నిస | రిమరిమపమపని ||
సో - - - | - - - - మ || - లో - | కా - - - - - - - ధి ||

3. సరిసరిగరి | సనిదా సనినిపమా || పా గరి | సనిపపమగరి ||
రా - - - - - | మ - - - - - రఘు || కు ల - | జ - ల - ని - ధి ||

సరిసరిగరి | మా పమగరిసా || - నిస | రిమరిమపమపని ||
సో - | మ || - లో - | కా ధి || రా ||

4. సరిసరిగరి | సనిదా సనినిపమా || పా గరి | సనిపపమగరి ||
రా - - - - - | మ - - - - - రఘు || కు ల - | జ - ల - - నిధి ||

సరిసరిగరి | మా పమగరిసా || - ని స | రిమరిమపనిసరి ||
సో - - - - - | - - - - - మ || - లో - | - కా - - - - - - ధి ||

రిమగరి | సనిదా సనినిపమా || పా గరి | సనిపపమగరి ||
రా - - - | మ - - - - - రఘు || కు ల - | జ - ల - - నిధి ||

సరిసరిగరి | పమగరిసా || - ని స | రిమరిమపనిసరి ||
సో - - - - - | - - - - మ || - లో - | కా - - - - - - ధి - ||

సా - ఱి | సనిదనిపమా || పాసని | పాపమగరి ||
రా - - | - - మ - రఘు || కుల - | జల - నిధి ||

సా - ని | సా - - ||
సో - - | మ - - ||

అ. ప. పానిప | పాసనిసా || ఱిగ | ఱిగపమగఱి ||
తా - - | మర - సా || క్షుని | కై - - - - న ||

సా | - - || పనిసఱి | గరిసనిదనిపమ ||
(శ్రీ) | - - || రా - - - | - - - - మ - - - ||

2. పానిప | పాసనిసా || ఱిగ | ఱిగపమగరి ||
తా - - | మర - సా || క్షుని | కై - - - - న ||

సా - ఱి | గఱిసనిదనిపమ || సా | సనిదనిపమపా ||
(శ్రీ) - - | - - రా - - - మ - || నీ | మ - హి - మ - ను ||

సనిదని | పమగరిసనిసా || రి మరిమ | పమపనిపనిసఱి ||
పొ - గ - | డ - గ - వ - శ || మా - - - | - - - - - ట - - - ||

సా - ఱి | సనిదనిపమా || పాసని | పాపమగరి ||
రా - - | - - మ - రఘు || కుల - | జల - నిధి ||

సా - ని | సా - - ||
సో - - | మ - - ||

చ. పప | పాపనిపమ || మమ | మగపమగరి ||
జల | జారు - ణ - || చర | ణా - - - సుర ||

సా గ రి । సా స ని సా ॥ స ని సా । రి మ ప ప ॥
జ ల - । దా సు - గ ॥ శ్రీ - - । ర ఘు కు ల ॥

రి మ । పా ని ద ని ని ॥ ని ద । ని సే ని ద ప ప ॥
క ల । శా - - ద్భు త ॥ గు ణ । శు - భ - ము లు ॥

మ మ । మ రి మ రి మ రి మ రి ॥ రి మ గా । రీ - - ॥
గ ల । త్యా - - - - - - గ - ॥ రా - - । జ - - ॥

సా గ రి । సా స ని సా ॥ స ని సా । రి మ స ప ॥
కు ల - । పా వ - న ॥ క - లి । యు గ మ ను ॥

రి మ । పా ని ద నీ ॥ ని ద । ని స ని ద ప మ ॥
జు ల । కు సు - నీ ॥ నా - । మ - ము - ను ని ॥

పా ని ప । పా స ని స స ॥ రి గ । రి గ ప మ గ రి ॥
త ల - । నే - - । తు ని ॥ చే - । త - ను - పీ - ॥

ని స । స ని ద ని ప మ పా ॥ స ని ద ని ; ప మ గ ర స ని సా ॥
ను ల । బ - - - ల్కు - ను ॥ గా - - - । జే - - - సి - - ॥

రి మ రి మ । ప మ ప ని ప ని స రి ॥
న - - - । - - - - ఓ - - - ॥

సా - రి । స ని ద నీ ప మా ॥ పా స ని । పా ప మ గ రి ॥
రా - - । ను - - - ర ఘు ॥ కు ల - । జ ల - ని ధి ॥

స రి స రి గ రి । ప మ గ రి పా ॥
సో - - - - - । - - - - మ ॥

అవతారిక

ఈ కీర్తనమునందు పంచభూతముల సాక్షిగా ప్రపంచ సుఖములను వర్ణించి నిన్ను నమ్మిన నన్ను కరుణించుమని శ్రీరామచంద్రుని త్యాగరాజస్వామి వేడుకొనుచున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనములలో నొకటి.

కాపి – చాపు

ప. రామ పాహి మేఘశ్యామ పాహి గుణ
ధామ మాం పాహి ఓ రామ ! ॥రా॥

చ మూడు లోకములలో ఈడు లేదని నిన్ను
వేడుకొంటిని నేను ఓ రామ ! ॥రా॥

2 లోకుల నెఱనమ్మకోక నే నీకే
లోకువ నైతిని ఓ రామ ! ॥రా॥

3. ఏవేళ నాపాలి దేవాదిదేవుడు
నీవే యనుకొంటిని ఓ రామ ! ॥రా॥

4. అన్ని కల్లలని నిన్నే నిజమను
కొన్నవాడనైతిని ఓ రామ ! ॥రా॥

5. తలచి నంతనే మేను పులకరించగ నీపై
వలచి నీవాడైతిని ఓ రామ ! ॥రా॥

6. దుర్జన గణముల వర్ణించుటకు నామ
గర్జనె గతి యంటిని ఓ రామ ! ॥రా॥

7. మనసున నిత్యనూతనమైన చక్కని
తనమును గనుగొంటిని ఓ రామ ! ॥రా॥

8. అవని సుతాధవ భవమున ఎవ్వరి
కెవరు లేదనుకొంటిని ఓ రామ ! ॥రా॥

9. మంచికృత్యములు నీకంచు ఇచ్చితినా
పంచభూత సాక్షిగా ఓ రామ ! ||రా||

10. వనజనయన నా వచనములెల్ల సత్య
మనుచు యాలకించుమీ ఓ రామ ! ||రా||

11. ఇకనైన శంకర సఖ బ్రహ్మానంద
సుఖసాగర బ్రోవుమీ ఓ రామ ! ||రా||

12. ఆజానుబాహా సరోజానన త్యాగ
రాజ సన్నుత చరిత ఓ రామ ! ||రా||

ప. సా ధ̣ | సా రి || రి రి | గ రి గ స ||
రా మ | పా హి || మే - | ఘ - - - ||

రి గ మ | పా పా || ప దా | నీ సా ||
శ్యా - మ | పా హి || గు ణా | ధా మ ||

స̇ ని ద ని | పా మా || ప ద ని స̇ రి̇ గ̇ | రి̇ స̇ ని ద ప మ గ రి ||
మాం - - - | పా హి || ఓ - - - - - - | రా - - - మ - - - || రామ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శ్రీరామచంద్రుని భక్తులెల్ల గొలుచుచూ, పరిచర్యలు చేయుచూ, పరివేష్టించి యుండగా, తానును వారి యందొకడై త్యాగరాజ స్వామి మనో నేత్రములయందు దర్శించుచూ కీర్తించుచున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలిదే.

**కాపి — ఆది**

ప. సుందర దశరథ నందన, వందన మొనరించెదరా! ॥సు॥

చ. పంకజ లోచన ధరజ యంకమున వెలుగంగ గని! ॥సుం॥

2. పరమ దయాకర శుభకర గిరిశ మనోహర శంకర! ॥సుం॥

3. కరమున గొడు గిడుకొని సోదరు భరతుడు కరగగ గని! ॥సుం॥

4. సుగుణుడనిల తనయుడు గవయ గవాక్షులు గొలువగ గని! ॥సుం॥

5. ఘటజ వశిష్ఠ మృకండుజ గౌతమాదులు బొగడగ గని! ॥సుం॥

6. అకళంకముఖ త్యాగరాజును బ్రోచిన అవ్యాజ కరుణాసాగర! ॥సుం॥

ప. - స రి ని॒ సా రి గ రి గ రి స రి | - మ గా మ పా | మ గ ప మ గ రి ||
- సుం - ద ర ద - శ - ర - ధ | - నం - ద న | వం - - - ద న ||

స రి మ ప స॑ ని సా॑ | ప ద ని రి॑ సా॑ - ని | ప మ గ రి సా ||
మొ న రిం - చె ద రా | (ఀ) - - - - - - | రా - - - మా || ||సుం||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు క్షీరసాగర శయనుడైన శ్రీహరి స్వరూపుడగు శ్రీరామ చంద్రుని 'ఆగమ సారమా, దేవాదిదైవమా, పరమైన బ్రహ్మమా, నిర్వికల్పమా ! మాయా తీతమా' ! అని పిలుచుచూ 'నాయౌవనము, నాయైదవతనము, నానోము ఫలము నీవేసుమా నన్నేలు కొనవా ?' అని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములలో నొకటి.

కాపి – ఆది

ప. పాహి కల్యాణరామ పావనగుణరామ ! ॥పా॥

2 నాజీవాధారము నాశుభాకారము ! ॥పా॥

3. నానోము ఫలము నామేని బలము ! ॥పా॥

4. నావంశధనము నాదైతనము ! ॥పా॥

5. నాచిత్తానందము నాసుఖకందము ! ॥పా॥

6. నామనసంతోషము నాముద్దువేషము ! ॥పా॥

7. నామనోహరము నాదుశృంగారము ! ॥పా॥

8. నాపాలిభాగ్యము నాదువైరాగ్యము ! ॥పా॥

9. నాదుజీవనము నాదుయౌవనము ! ॥పా॥

10. ఆగమసారము అసుర దూరము ! ॥పా॥

11. ముల్లోకాధారము ముత్యాలహారము ! ॥పా॥

12. దేవాదిదైవము దుర్జనాభావము ! ॥పా॥

13. పరమైనబ్రహ్మము పాపేభసింహము ! ॥పా॥

14. ఇదినిర్వికల్పము ఈశ్వరజన్మము ! ॥పా॥

15. ఇదిసర్వోన్నతము యిది మాయాతీతము ! ॥పా॥

16. సాగరగుప్తము త్యాగరాజాప్తము ! ॥పా॥

ప. - - - స రి రి గ మ గ । మ గ రి స రి గ । మా పా ॥
- - - పా హి క - - - । ల్యా - - - ణ - । రా మ ॥

పా - గ రి సా స ని ద ని । పా మా । ప ని స ని ప మ గ రి ॥
- - పా - వ న - - - । గు ణ । నా - - - మా - - - ॥

ప మ గ రి స ని
రా - - - మ - ॥పా॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "ఆజాను బాహుడవు, నళిన దళలోచనుడవు, అగు నీవల్ల దోషమేమి యున్నది? అనేక జన్మలనుండి నేను కూడబెట్టు కొనుచు వచ్చుచున్న కర్మ ఫలము అనుభవింపక తప్పునా? నీ కరుణ నాపై కలుగకుండుటకు కారణము అదియే కావచ్చును." అని శ్రీరాముని తలచు కొనుచూ త్యాగరాజస్వామి వాపోవుచున్నారు.

ఈ కీర్తనము అయ్యవారి రచనకాదు అను ప్రతీతి గలదు. ఎంతవరకు నిజమో పరమాత్ముడైన శ్రీరామునికే యెరుక. అచ్చైన అయ్యవారి సాహిత్యముల పుస్తకములలో యీ కీర్తన కానవచ్చుట లేదు.

ఇందుగల ముద్రాచరణము నందు చివరి రెండు పంక్తుల యందును ప్రాస తప్పు చున్నది. కాని వేటికవి సంపూర్ణ అర్థభావముగలిగి యతులు సరిగా కల్గియున్నవి, గనుక మాటలయందు తప్పులు దొర్లినవేమో యనుకొనుటకు వీలులేకున్నది. చరణమునందలి నాల్గు పంక్తులనూ పాడి పల్లవి యెత్తుటచే పాఠముగా స్థిరపడి యున్నది. ఇదియెట్లు దొరికినదో అట్లే పొందుపరచడమైనది.

కాపీ — ఝంపె

ప. నీ వల్ల గుణ దోషమేమి శ్రీరామ! ||నీ||

అ. ప నా వల్లనే గాని నళిన దళ నయన! ||నీ||

చ. బంగారు బాగుగ పదివన్నెగా కుంటె
అంగలార్చుచు బచ్చునాడు కోనేల
తన తనయ ప్రసవవేదన కోర్వలేకుంటె
అనయ మల్లునిపై యహంకార పడనేల! ||నీ||

2 ఏ జన్మమున పాత్రమెరిగి దానం బీక
పూజింప మరచి వేల్పుల నాడుకోనేల
నా మనసున ప్రేమ నన్నలయ జేసిన
రాజిల్లు శ్రీ త్యాగ రాజనుత చరణ! ||నీ||

ప. సా | స ని ద ని ప మ || ప స ని ద | ప మ గ రి రి స ||
ని | వ - - - ల్లి - || గు - ణ - | దో - - - ష - ||

రి గ రి స ని | సా - - || ని స రి మ | రి మ ప ని మ ప ||
మే - - - - | మి - - || శ్రీ - - - | రా - - - మ - ||

2. ని స గ రి | స ని ద ని ప మ || ప స ని ద | ప మ గ రి రి స ||
నీ - - - | వ - - - ల్లి - || గు - ణ - | దో - - - ష - ||

రి గ రి స ని | సా - || ని స రి మ | రి మ ప ని స రి ||
మే - - - - | మి - || శ్రీ - - - | రా - - - మ - ||

3. గ రి స ని | స ని ద ని ప మ || ప స ని ద | ప మ గ రి రి స ||
నీ - - - | వ - - - ల్లి - || గు - ణ - | దో - - - ష - ||

రి గ రి స ని | సా - || ని స రి మ | రి మ ప ని స రి ||
మే - - - - | మి - || శ్రీ - - - | రా - - - మ - ||

4 గ మ గ రి | స ని ద ని ప మ || ప స ని ద | ప మ గ రి రి స ||
నీ | వ గు - ణ - | దో - - - ష - ||

రి గ రి స ని | సా - || ని స రి మ | రి మ ప ని మ ప ||
మే - - - - | మి - || శ్రీ - - - | రా - - - మ - ||

సా | స ని ద ని ప మ || ప స ని ద | ప మ గ రి రి స || రి గ రి స ని | సా - ||
ని | వ - - - ల్లి - || గు - ణ - | దో - - - ష - || మే - - - - | మి - ||

అ. ప. - మ ప | పా స ని సి || రి మ గ రి | సా - ని సి ||
నా - | వ - - ల్లి || నే - - - | గా - - ని ||

2 - ని స | గా మ || రి మ గ రి | సా - ని స ||
- నా - | వ ల్ల || నే - - - | గా - - ని ||

3. - ని స | గా మ || స గ మ ప | మ గ రి స ||
- నా - | వ ల్ల || నే - - - | గా - - ని ||

మ గ గ రి | రి స స ని ని ద || స ని ని ద | ప మ గ రి మ ప ||
న - రి - | న - ద - శ - || న - యు - | న - - - - || ||ని||

చ. - ప | పా ప || ప ప | ని ని మ ప ||
- ఏ | జ న్మ || ము న | పా - - త్ర ||

- మ గ | - మ గ మ ని ప || మ గ గ రి | స ని స
- మె రి | - గి దా - - - || నం - - - | బి - క

- ని స | గా గ || గ స | గ మ ప ||
- పూ - | జిం ప || సు ర | చి వే - ||

రి మ | ప ని స ని ప మ || గ రి | రి స స ||
ల్పు ల | నా - - - డు - || కో - | నే - ల ||

- మ ప | - ని స రి || రి మ గ రి | సా - ని స ||
- నా - | - మ న సు || న - - - | ప్రే - - మ ||

- స ని | స గ రి || స ని ద ని | ప మ గా ||
- న - | న్న ల యి || జే - - - | సి - న ||

- ని స | గా మ || స గ మ ప | గ రి స ||
- రా - | జి ల్లు || శ్రీ - - - | త్యా - గ ||

ని స గ రి | రి స స ని ని ద || స ని ని ద | ప మ గ రి మ ప ||
రా - - - | జ - ను - త - || చ - ర - | ణ - - - - - || ||ని||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'రామనామ ధ్యానము నందలి ఆనందము నాదోపాసియును, నాదస్వరూపుడును నగు శ్రీ శంకరునకు తెలిసిన తెలియవచ్చునేమో గాని ఇతరులకెట్లు తెలియును ?' అని రామ నామము నందలి ఆనందమును త్యాగరాజస్వామి కీర్తించు చున్నారు. ఏలంబ కాలమందు పాడెడి ఒక పాఠాంతరము కూడ ఈ కీర్తనమునకు కలదు. మా గురువుల వద్ద నభ్యసించిన పాఠమును ఇందు పొందుపరచు చున్నాను.

**కాపి – ఆది**

ప. ఇంత సౌఖ్యమని నే జెప్ప జాల
ఎంతో ఏమో యెవరికి తెలుసునో ! ॥ఇం॥

అ. ప. దాంత సీతాకాంత కరుణా
స్వాంత ప్రేమాదులకే తెలియును ! ॥ఇం॥

చ. స్వరరాగ లయ సుధారసమందు
వర రామనామ మనే కండ చ
క్కెర మిశ్రము జేసి భుజించే శం
కరునికి తెలుసును త్యాగరాజ వినుత ! ॥ఇం॥

ప. - - సా సి స స ని ద స ని ని । ప మ ప స ని ని ప మ ।
- - ఇం త సౌ - - - ఖ్య - - । మ - ని - నే - - చె ।

గ రి రి స రి గ రి స ని ॥
- - ప్ప - జా - - - - ॥

సా - ని స రి మ రి రి మ । ప ని పా మ ప । - ని సా సి ని ద ని ॥
ల - ఎం - తో - - ఏ - । మో - - ఎ వ । - రి కి తె - లు - ॥

ప మ ప స రి గ మ గ రి స ని ద ని ప మ ।
సు - ను ఇం - - - త - సౌ - - - ఖ్య - ।

ప మ ప స ని ని ప మ । గ రి రి స రి గ రి స ని ॥
మ - ని - నే - - చె । - - ప్ప - జా - - - - ॥

8. సా - ని స రి మ ప ని మ మ ప । ప స ని స రి మ । - గ రి స ని ద ని ॥
ల - ఎం - తో - - - - ఏ - । మో - - - ఎ వ । - రి కి తె - లు - ॥

ప మ ప ని
సు - ను - ॥ ఇం॥

అ. ప. - - - ప ని మ ప స ని । సా - స గ । రి గ స రి ॥
- - - దాం - - త సీ - । తా - కాం - । - త క రు ॥

2 సా - ప ని మ ప స ని । సా - రి గ । రి మ గ రి స రి ॥
దా - దాం - - త సీ - । తా - కాం - । - - త - క రు ॥

8. సా - ప ని మ ప స ని । స రి గ రి గ రి గ । ప మ గ రి స స ని ॥
దా - ధాం - - త సీ - । తా - - - - కాం - । - - త - క రు - ॥

4. సా - ని ద ప మ గ రి స రి మ ప | ని ప ప ని స రి | గ రి గ మ గ రి సా ||
ణా - దాం - - - త - సీ - - - | తా - కాం - - - | త - క - రు - ణ ||

సా - సా స స ని ద ని | ప మ ప ని స ని | ప మ మ గ రి || మ ప
- - స్వాం త ప్రే - - - | మా - దు - ల - | కే - తె - లి || యును ||ఇం||

చ. - - - మ ప పా ని | మ పా స | స ని ద ని ప మ ||
- - - స్వ ర రా గ | ల య సు | ధా - - - ర స ||

గ రి స స గ రి సా స ని | సా - సా - స గ | రి రి మ మ ||
మం - దు వ - ర రా మ - | నా - మ - మ - | నే కం - డ ||

పా - ప ని మ ప స | ని సా రి | గ రి గ ప మ గ ||
చ - క్కె ర మి - శ్ర | ము చే సి | భు జిం - - - చే ||

రి స స స స స స ని ద ని | ప మ పా స ని ప మ | గ రి స రి || మ ప
- శం క రు ని కి తె - లు - | సు - సు త్యా - గ - | రా జ వి ను || త - ||ఇం||

**అవతారిక :**

ఈ కీర్తనము పోతనగారి భాగవతము నందలి 'కమలాక్షునర్చించు కరములు కరములు' అను పద్యమును తలపునకు తెచ్చుచున్నది, 'నీసేవకు లేక నీదు చెంతకు రాక, అలకు దాసులై అటునిటు తిరిగెడు దేహము నీ దృష్టిని అర్జింపలేక, యితరులభామలను యోరగంట జూచెడి కన్నులు, నామస్మరణ చేయక యూరిబాసలెల్ల వదరెడినోరు, నీ పూజలకు వినియోగింపక దుష్టదానములకు జూచెడి కరములు, నీ ప్రదక్షిణము సేయక యూరకె తిరిగెడి చరణములు, నిన్నుభావింపక దుర్విషయముల భావించుచుండెడి మనస్సు గల యీ దేహమును ఇందుకా పెంచుట!. అయ్యో! ధరలో నీ వాడను పేరు వహించని వీనిని యముడు తన వాడని దండించునే' అని త్యాగరాజస్వామి సంసార విషయముల యందు తగిలి యుండెడి వారలను గూర్చి చింతించుచూ, శ్రీరామచంద్రునికి విన్నవించుకొనుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనములలోనిది.

**రాగ లక్షణము :**

ముఖారి ప్రాచీన రక్తిరాగము. భాషాంగము ఇది యిప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము.

**ఆరోహణ** : స రి మ ప ద స

**అవరోహణ** : స ని ద ప మ గ రి స

అవరోహణము నందు వచ్చెడి ధైవతములు శుద్ధధైవతములు. ఇందు రక్తిగల రచనలను ఎన్నింటినో త్యాగరాజస్వామివారు, వారికి పూర్వులైన వాగ్గేయకారు లనేకులు రచించియున్నారు.

శుద్ధధైవతము భాషాంగ స్వరముగా యెంచి దీనిని ఖరహరప్రియ జన్యముగా పెద్దలు చెప్పియున్నారు. చతుశ్రుతి ధైవతమును భాషాంగ స్వరముగా ఎంచినచో యిది భైరవి జన్యమని యనుటకును అవకాశము కలదు.

**ముఖారి - చాపు**

**ప. ఇందుకా ఈ తనువును పెంచిన** ॥ఇం॥

**చ. నీ సేవకు లేక నీదు చెంతకు రాక**
**అలకు దాసులై యటునిటు తిరిగేరు** ॥ఇం॥

2 నిరతము నీ దృష్టినే నార్జించక
ఒరుల భామలను ఓరజూపు జూచేరు ||ఇం||

3. సారెకు నామస్మరణ సేయక
ఊరి మాట లెల్ల నూఱకె వదరేరు ||ఇం||

4. కరములతో పూజగావింపక దాచేరు
ధరలోన లేని దుర్దానసులకు జాచే ||దిం||

5. వారమున క్షేత్ర వరముల జుట్టక
ఊరికి ముందుగ పారి పారి తిరిగేరు ||ఇం||

6. నీ వాడను పేరు నిందు వహించడు
నా వాడని యముడు నవ్వుచు బాధించేను ||ఇం||

7. రామయ్య (శ్రీ) త్యాగరాజ వినుత నిన్ను
భావింపక ప్రొద్దు పొరగొట్టు కొనేరు ||ఇం||

ప. - మ గ రీ | మా పా || పా - | రి మ పా సఁ ని ద మ ||
- ఇం - - | దు కా || - - | ఈ - - - - - - ||

పా ద సా ని | ని ద దా పా || ప మ ద ప ప మ | మ గ రి రి స ||
త - ను - | వు - - ను || పెం - - - - - | చి - - న - ||

2. - మ గ రీ | మా పా || పా - | రి మ పా సఁ ని ద మ ||
- దిం - - | దు కా || - - | ఈ - - - - - - ||

ప ద సా రిఁ గఁ రిఁ గఁ | రిఁ సా ని ని ద పా || మ ప ద ప సఁ ని | ద ప మ గ రి ప ||
త - ను - - - - | వు - - ను - - || పెం - - - - - | చి - - - న - ||

చ. - - ని ద | దా ని ద దా ని ద || ద ప ద సా ని | ని ద దా పా ||
- - నీ - | నే - - - - - || వ - - కు - | లే - - క ||

ని దా మ రి మ | పా - ద స̇ ని దా || ద ప ద సా ద | సా సా ||
- - - నీ - | దు - - చెం - - || త - - కు - | రా క ||

- - ప ద | సా రి̇ గ̇ రి̇ గ సా || సా ధ̇ రి̇ స̇ ని | ని ద దా పా ||
- - ఆ - | స - - - - కు || దా - - - - | సు - - లై ||

ప రి రి మ | ప ద ప ని ద ప || ప ప మ మ గ రి | గ రి గ స సా ||
- - అ టు | ని - - - - టు || తి - - రి - - | గే - - - రు || ||౧౦||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "మహిమాస్పదమగు రామావతారమును ఏలయెత్తితివయ్యా! భవమగు రోగముచే బాధలను పొందు జీవులను రక్షించుటకా? యోగులైన వారికి సాకార దర్శనమును ప్రసాదించుటకా? దుష్టులగు రాక్షసులను సంహరించుటకా? నీ కీర్తిని శతరాగ మాలికలుగా పాడుకొనెడి నావంటివారికి వరములనిచ్చుటకా?" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రుని ప్రశ్నించుచున్నారు.

**ముఖారి - ఆది**

ప. ఏలావతార మెత్తుకొంటివో
ఏమికారణమో రాముడై ! ॥ఏ॥

అ. ప. ఇలను సేయుటకా అయోధ్యా
పాలనము సేయుటకా ఓ రాఘవా !

చ. యోగులను చూచుటకా భవ
రోగులను బ్రోచుటకా శత
రాగ రత్నమాలికను రచించిన
త్యాగరాజుకు వరమొసంగుటకా ! ॥ఏ॥

ప.  - - పా - ద సా స ద రీ | స ని దా పా | ప మ ప మ ప ని ||
- - ఏ - - - లా - - | - - - వ | శా - - - - - - ||

ద ప ప మ గ రి రి స | రి మ రి మ | పా - - ||
ర - మె - - - త్తు - | కొం - - టి | వో - - ||

2. ప మ పా - ద సా - ద ద స రీ గ రి | రి స ని ద ద ప | ప మ ప మ ప ని ||
- - ఏ - - - - - లా - - - - | - - - - వ - | శా - - - - - - ||

ద ప మ ప ద ప ప మ గ రి రి స | రీ - ప మ రి మ | పా - ని ||
ర - మె - - - - - - - త్తు - | కొం - - - - టి | వో - - ||

ద మ పా - మ పా - ని ని ద దా | పా మ ప ద ప | ప మ గా గ రి రీ ||
- - ఏ - - - - - మి - - | శా - - - - | ర - - ణ - - ||

సా - - - - సా - ని | ని ధ ధా సా | రీ - ప మ రి మ ||
మో - - - - రా - - | - - - ము | దై - - - - - - ||

3. - - పా - ద సా - ద స ద రి స | గ రి రి స ని ని ద ప | మ ప ద ప స ని ద ప
- - ఏ - - - - - లా - - - | - - - - వ - - - | శా - - - - - - - -

మ ప ద ప ప మ గ రి స రి గ రి రి గ సా | రీ - ప మ మ రి మా | పా ప మ ||
ర - - - మె - - - - - - - - త్తు - - | కొం - - - - - - టి | వో - - ||

పా - ద సా స ని ని ద | సా - - |
ఏ - - - - - - - - | లా - - | ||

అ. ప. - - సా - స ని ని ద దా | సా - - | సా రి గ రి గ ||
- - అ - ల - ము - - | నే - - | యు ట - - - ||

రీ - - - - - రి స | రీ రి గ | గ రి రీ సా ||
కా - - - - - - అ - | యో - - | ధ్యా - - - ||

2. - - ద స రీ గ రి స ని దా సా | సా - - | మ రి ప మ మ ప మ గ ||
- - ఆ - - - - - ల - - ము | సే - - | యు - - - ట - - - - ||

రి గ రి గ స రీ - - - - రి స | రీ రి గ | గ రి రీ సా ||
కా - - - - - - - - - - - అ - | యో - - | ధ్యా - - - ||

స రి స రీ స ని ద సా | సా - - | స రి గ రి ప మ గ రి
ఆ - - - - ల - ము | సే - - | యు - - - ట - - -

రి గ రి గ స రీ - - - - రి స | రీ రి గ | గ రి రీ సా ||
అ - | యో - - | ధ్యా - - - ||

- - - స ద గ రి సా | స ద రీ స ని దా | ద ప ప ద మా ||
- - - పా - - ల న | సే - - - - - - | యు - ట - - ||

పా - - రి మ ప మ గ రి | రి స రి - ప మ | మ రి మా పా ||
కా - - ఓ - - - - - | - - రా - - - - | - - ఘ వా || ||ప||

చ. - - పా - ప పా | ప మ గ రి | గ రి గ స ||
- - యో - గు ల | ను - - - | జూ - - - ||

సా రి మ రి మా | ప మ గ రి | మా పా ||
- చు ట కా - | థ - - - | వ - ||

- - పా ని ద పా | మ ప ద ప ప మ గా | రి పా ||
- - రో - గు - | ల - - - - - - | ను - ||

- - రి - ప మ మ రి మ మా । పా - ద పా - ద । మా పా ॥
- - శ్రీ - - - - - చు ట । కా - - - - - - । శ త ॥

- - సా - స ని ని ద దా । సా సా । సా రి గ రి గ ॥
- - రా - గ - - - ర । - త్న । మా లి - - - ॥

రి - - రి - రి స । రి రి గ । గ రి రి సా ॥
క - - ను - ర - । చిం - - । చి - - న ॥

- - - స ద గ రి సా । స ద రి స ని దా । ద ప ప ద పా ॥
- - - త్యా - - గ రా । - - - జు - - । న - కు - - ॥

పా - - రి మ ప మ గ రి । రి స రి - ప మ । మ రి మా పా ॥
- - - వ ర - - - మొ । స - గు - - - । - - ట కా ॥ ॥ప॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు తాను రుచిచూచిన పండ్లను శ్రీరామచంద్రునికి నివేదించిన మహాభాగ్యవతియగు శబరిని కీర్తించుచూ, "ఈ జగత్తునందు ఎందరో మహానుభావులైన యోగులు సిద్ధులు, మహాపతివ్రతలగు స్త్రీలు వుండియున్నను, నీకు కలిగిన భాగ్యము వారికి కలుగలేదే! తల్లీ! నీవెంత యదృష్టవంతురాలవు! ఇనకులపతి సముఖమున పునరావృత్తి రహితమగు పదమును పొందితివిగదా!" అని త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు. దాంతులు అనగా పండితులగు విద్వాంసులు, వేదాంతులనగా పరబ్రహ్మమును తెలిసికొనినవారు. అయ్యవారు తమకీర్తనములలో అనేక సందర్భములయందు దాంతులు, వేదాంతులు అను మాటలను సందర్భానుసారముగ ఉపయోగించియున్నారు.

**ముఖారి – రూపకం**

ప. ఎంతని నే వర్ణింతును శబరీ భాగ్య ॥మెం॥

అ. ప. దాంతులు వరకాంతలు జగమంత నిండియుండగ ! ॥ఎం॥

చ. కనులార సేవించి కమ్మని ఫలముల నొసగి
తనువు పులకరించ పాదయుగములకు మ్రొక్కి
యినకుల పతి సముఖంబున పునరావృత్తిరహిత పద
మును పొందిన త్యాగరాజ నుతురాలి పుణ్యమ్మును ! ॥ఎం॥

ప. గ రి | మ మ పా || మ ప ద ప | ప మ గ రి స ||
ఎం - | త ని నే || వ - - - | - - - - - - ||

రి | మ మ ప ద ప ద || మ పా - | ప మ గ రి రి స ||
ణ్ణిం | తు ను శ - బ - || రీ - - | భా - - - - గ్య ||

2. మ గ రి | మ మ ప ని దా ప || మ ప ద ప | ప మ గ రి స ||
మెం - - | త ని - నే - - || వ - - - | - - - - - - ||

రి రి | మ మ ప ద || సా | స స ని ద ప ||
ణ్ణిం - | తు ను శ బ || రీ | భా - - - గ్య ||

3; మ గ రి | మ ప ని దా ప || మ ప ద ప | ప మ గ రి స ||
మెం - - | త ని నే - - || వ - - - | - - - - - - ||

రి రి | మ మ ప ద || సా | స స ని ద ప ||
ణ్ణిం - | తు ను శ బ || రీ | భా - - - గ్య ||

4. మ గ రి | మ ప ని ని ద ప || మ ప ద ప | ప మ గ రి రి స ||
ఎం - - | త ని నే - - - || వ - - - | - - - - - - ||

గ రి | మ ప ద స || స రి మ | గ రి స ని ద ప మ ||
ణ్ణిం - | తు ను శ బ || రీ - - | - - భా - - - గ్య ||

5. ప ద స రి | మా గ రి స ని ద ప || మ ప ద ప | ప మ గ రి స ||
మెం - - - | త ని - నే - - - || వ - - - | - - - - - - ||

రి రి | మ ప ద స || స రి మ ప మ | గ రి స ని ద ప మ గ ||
ణ్ణిం - | తు ను శ బ || రీ - - - - | - - భా - - - గ్య - || ||మెం||

అ.ప. స ని దా | స స స స || రీ | గ రి రి స ||
దాం - - | తు లు వ ర || కాం | త లు జ గ ||

గ రి రి | స స ని ద ప || మ ప ద ప | ప మ గ రి మ ప ||
మం - - | త నిం - - డి || యుం - - - ; - - - - - డ గ ||

2. స ని ద | స స రి రి || రి స రీ | ప మ గ రి రి స ||
దాం - - | తు లు వ ర || కాం - - | త - లు - జ గ ||

స రి గ రి | రి స స ని ద ప || మ ప ద ప | ప మ గా రి స ||
మం - - - | త - నిం - - డి || యుం - - - | - - - డ గ ||

మ గ రీ | మ మ పా ||
ఏం - - | త ని నే ||

చ. ప ప | పా పా || మ ప ద ప | ప మ గా రి స ||
క ను | లా ర || సే - - - | విం - - చి - ||

స రి | మ ప మ ప మ గ రి || రి స రీ | మ ప ద మ పా - ||
క - | మ్మ - ని - ఫ - ల || ము - ల | నొ స - గి - - ||

స ని దా | స రి మ మ || మ ప మ గ | రి రి స రి ||
త - ను | వు పు ల క || రిం - - - | వ పా - ద ||

రి మ | పా ప ద స ని ని ద || పా | - - - - ||
యు గ | ము ల - కు - మ్రొ - || క్క | - - - - ||

స ని ధ | స రి మ మ || మ గ రి | మా ప ప || ప ద | సా స రి గ రి ||
ఘ న - | కు ల వ తి || న - ము | ఖం బు న || పు న | రా వృ - - - ||

రి స స ని | ద ప ద మ || ప ద | సా రి రి || స రి మ | మ రి గ రి రి స ||
శి - ర - | హి త వ ద || ము ను | బొం ది న || త్యా - - | గ - రా - - జ ||

ని రి గ రి | రి సా ని ని ద ప || మ ప ద ప |
ను - తు - | రా - - - - లి || పు - - - |

ప మ గ రి రి స || మ గ రి | మ మ పా - || - -
ణ్యం - - - ము ను || ఎం - - | త ని నే - || - -

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శ్రీరామచంద్రుని రాజ్యపాలనా ధురంధరత్వమును పొగడుచూ. "రామా ! నీరాజ్యమునందు నెలకు మూడువానలు కురియుచూ సుఖితమైయుండగా దీర్ఘాయువు గలిగిన జనులతో భూమియందంతటను సుఖశాంతులు నిండి యుండినవటగదా ! నీ వలెరాజ్యము నేలినవారు ఏ కాలమునందును లేరుసుమా ! భళి !" అని త్యాగరాజస్వామి రామచంద్రుని రాజ్యపాలనమును చెప్పుకొనుచున్నారు. నాటికిని నేటికిని రామరాజ్యమను ఖ్యాతి యట్లే నిలచి పోయినది. ఇది మానవుని మధుర స్వప్నమని కొందరనుకొనవచ్చును గాని ద్రష్టలగు అయ్యవారి వంటి మహానుభావులు తమ భావజంగత్తునందు ఇట్టిది చూచియున్నారేమో !

**ముఖారి — ఆది**

ప. కారుబారు సేయువారు గలరే
నీవలె సాకేతనగరిని ! ॥కా॥

అ. ప. ఊరి వారు దేశజనులు వర మును
లుప్పొంగుచు భావుకులయ్యే ! ॥కా॥

చ. నెలకు మూడువాన లఖిలవిద్యల
నేర్పు కలిగి దీర్ఘాయువు గలిగి
చలను గర్వరహితులు గాలేదా
సాధుత్యాగరాజ వినుత రామ ! ॥కా॥

ప. - - ర్ గ రి గ రీ స రి గ రి । రి సా ని ని ద దా । ప ద ప ని ద ప ॥
- - శా - - - రు శా - - - । - - - - - - । రు - - - - - ॥

పా - - - - ద ప । మ ప ద ప ప మ గా । రి మ ప ॥
సే - - - - యు - । వా - - - - - - । - రు - ॥

2. ద స - - - - ద ప । మ ప ద ప ప మ గా । రి రి గ రి ॥
సే - - - - - యు - । వా - - - - - - । - రు - - ॥

రి గ సా గ రి మా గ రి । రి రి ప మా । పా - ద ॥
- - - గ ల రే - - । నీ - - - । వ - లె ।

3 స ని ని ద ద ప మ ప ద ప । ప మ గా రి । గ రి గ స ॥
సే - - - - - యు - - - । వా - - - । రు - - - ॥

సా గ రి మా గ రి । రి రి ప మా । పా - ద ॥
- గ ల రే - - । నీ - - - । వ - లె ॥ ॥శా॥

4. ప ద సా స ని దా ద ప మ ప ద ప । ప మ గా రి । గ రి గ స ॥
సే - - - - - - - యు - - - । వా - - - । రు - - - ॥

సా గ రి మా గ రి । రి రి ప మా । పా - ద ॥
- గ ల రే - - । నీ - - - । వ - లె ॥ ॥శా॥

5. స రి గ రి రి సా ని ని దా ప మ ప ద ప । స ని ద ప మ గ రి । రి గ స ॥
సే - - - - - - - - - యు - - - । వా - - - - - - - । - రు - ॥

సా గ రి మా గ రి । రి మ ప మ । పా - ద ॥
- గ ల రే - - । నీ - - - । వ - లె ॥

రీ గ రి రీ స రి గ రి రి స నీ | దా ప ద ద ప ప | - ద స్ రి గ రీ ||
సా - - కే త - - - - - - - | న గ - - - - | - రి - - - - ||

గ స రి గ రి గ రీ సా - | రి స ని ద సా | - - - - ||
ని - కా - - - రు ణా - | రు - - - - - | - - - - ||

అ. ప. - - ని ద స ని నీ ద ప | ప ద ద ప ప మ | పా మ దా ప ని ద ||
- - ఊ - రి - - వా - | రు - - - - - - | దే - - - - - ||

ద ప స ని ని ద దా సా | - - మ ప | - ద సా ||
శ - జ ను - - లు | - - వ ర | - ము ను ||

రీ రీ - - రి గ రీ | రి గ రి గ రీ | రీ సా ||
లు ఉ - - ప్పొం - - | - - - - గు | చు ను ||

స రి గ రి స రి స స స ప | ప ద స రి | రి మా గ ||
భా - - - - - - - పు కు - | ల - - - | యో - - ||

రి స రి గ రి గ రీ సా - | రి స ని ద సా | - - - - ||
దు - కా - - - రు ణా - | రు - - - - | - - - - ||

చ. - - ప ద పా మ ప ద ప | ప మ గా గ రి రీ | మా - - ||
- - నె ల కు మూ - - - | - - - దు - - | వా - - ||

- - రి మ ప ని ని ద దా | సా - - | - - స స ||
- - న ల ఖ - ల - - | వి - - | - - ద్య ల ||

- - రి స నీ ని ద దా పా | మ ప ద ప ప మ గా | రి రి గ రి ||
- - నే - - ర్పు - - గ | లి - - - గి - - | - దీ - - ||

గ స స ని ధ స రి మ | ప ద ద ప ప మ | పా - - ||
- - ఙ్ఞా - - యు వు - | గ - ళి - - - - | గి - - ||

- - ని ద స ని నీ ద ప | ప ద ద ప ప మ | పా మ దా ప ని ద
- - చ ల ము - - గ - | ర్వ - - - - - | ర - - - - -

ద ప ప ని ని ద దా సా | - - మ ప | - ద సా ||
హి - తు - లు - - గా | - - తే - | - - - ||

రీ రీ రి గ రి మ గ రి | రి గ రి గ రీ | రీ సా ||
దా సా - - - - ధు - | శ్యా - - - - - | గ - ||

స రి గ రి స రి స స స ప | ప ద స రి | రి మా గ
రా - - - - - జ - వి - | ను - త - | రా - మ

రి స రి గ రి గ రీ సా - | రి స ని ద సా | - - - - ||
- - కా - - - రు జా - | రు - - - - | - - - - ||

**అవతారిక :**

భక్తి కీర్తనము నందు సంగీత శాస్త్ర జ్ఞానమును సరియగు విధమున నారాధించెడు వారికి కలుగబోవు శుభములను చెప్పుచున్నారు. 'శృంగార రసాద్యఖిల సారపూరిత రామకథానందాదియుతమై' నప్పుడు ఈ విద్య సారూప్య సౌఖ్యదమగును, సద్విషయములందు ప్రేమ, సజ్జనులయందు భక్తి, సుజనులయందు వాత్సల్యము, కలిగిన వారికి శ్రీమద్రమా వరుని కటాక్షములు అలవడిన పిదప యశస్సు ధనము కలుగును. యశస్సు, ధనము, అనునవి ముందుగా కలిగినచో మానవుడు కామక్రోధాది గుణములకు లోబడి దుష్టుడగునని, ప్రేమ, భక్తి మొదలగు మంచి గుణములను మొదట కలిగించి పిదప యశస్సును, ధనమును ఇచ్చినచో వాని వలన కలుగు దుష్ఫలితములను తప్పించుకొన వచ్చునని త్యాగరాజ స్వామి తన మనస్సునకు తాను చెప్పుకొనుచున్నట్లు గాన విద్యను ఆరాధించువారికి చెప్పుచున్నారు. ఐహిక ఆముష్మిక ములను కలిగించెడు విద్యయగుటచే సంగీతజ్ఞులు, జ్ఞానవంతులు కానిచో ఈ విద్యను ఆరాధించి నప్పుడు కలుగవలసిన ఆముష్మికము దూరమై ఐహికములలోనే పొరలాడుచూ తమకు అబ్బిన యీ మహత్తరమగు అవకాశమును జారవిడుచుకొను ప్రమాదము గలదని అయ్యవారు హెచ్చరించు చున్నారేమో!

**ముఖారి – ఆది**

ప. సంగీత శాస్త్ర జ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా ! ॥సం॥

అ ప. శృంగార రసాద్యఖిల సారపూరిత రామకథానందాది యుత ! ॥సం॥

చ. ప్రేమ భక్తి సుజన వాత్సల్యము శ్రీ మద్రమా వరకటాక్షము
నేమ నిష్ఠ యశోధనము కల్గునే నేర్పుగల్గు త్యాగరాజు నేర్చినట్టి ! ॥సం॥

- - - రి మ పా ద | పా - ప | - మ గ రి స రి ||
- - - సం - గీ త | శా - స్త్ర జ్ఞా - - - న

2. మా - రి మ ప ని ద | సా - స ని | ద పా మ ||
ము - సం - గీ - త | శా - స్త్ర - | - జ్ఞా న ||

3. ద ప మ గ రి స రి మ పా ద | ప ద స రి గ రి స ని | ద పా మ ||
ము - - - - - - సం - గీ త | శా - - - - - - స్త్ర - | - జ్ఞా న ||

1. ద ప మ గ రి స రి మ ప ద ప | ప మ గ రి గ స స ని | ధ సా రి ||
ము - - - - - - సా - రూ - ప్య | సౌ - - - - - ఖ్య - | ద మే మ ||

2 మా మ గ రి స రి మ ప ద ప | ప మ గ రి గ స స ని | ధ స రి మా ప ద
న సా - - - సా - రూ - ప్య | సౌ ఖ్య - | ద మే - - మ - ||

స ని ద ప మ గ రి మ పా ద | పా - ప |
న - - సా - - సం - గీ త | సా - స్త్ర |

- మ గ రి స రి || మా పా - - | - - - - ||
జ్ఞా - - - న || ము - - - - - - | - - - - ||

అ. ప. - - - ప మ పా ద | సా - సా - రి గ | - రి సా స ||
- - - శృం - గా ర | ర - సా - ద్య ఖి | - ల సా ర ||

గ రి స నీ ద ద ద దా ద | ద ప ద సా - స ని | ద పా మ ||
పూ - - - - రి త రా మ | క - - ధా - నం - | - దా ది ||

2 ద ప మ గ రి స ప మ పా ద | సా - సా - రి గ | - రి సా స ||
ము - త - - - శృం - గా ర | ర - సా - ద్య ఖి | - ల సా ర ||

గ రి సి ని ద ద ద దా ద । ప ద స రి గ రి స ని । ద పా మ ॥
పూ - - - - - రి త రా మ । క - ధా - - - నం - । - దా ది ॥

ద ప మ గ రి స రి మ పా ద । పా - ప ।
యు - త - - - నం - గీ త । శా - స్త్ర ।

- మ గ రి స రీ ॥ మా - - - - - - - । పా - - । - - - - ॥
- జ్ఞా - - - న ॥ ము - - - - - - । - - - । - - - - ॥

చ. - - - ప ద ప మా గ రి । స రీ మా - రి । మ పా ద ॥
- - - ప్రే - మ భ క్తి - । సు జ న - వా । - త్స ల్య ॥

పా - - మ ప ద ప ప మ గ రి । స రి గ రి గ స ని ధ । స రి మ ॥
ము - - శ్రీ - - - మ - - ద్ర । మూ - - - - వ - ర । క టా క్ష ॥

పా - ప మ పా ద । సా - సా - రి గ । - రి సా స ॥
ము - నే మ ని ష్ఠ । య - శో - ధ న । - ము క ల్గు ॥

గ రి స ని ద ద ద దా ద । ద ప ద సా - స ని । ద పా మ ॥
నే - - - - నే ర్పు క ల్గు । త్యా - - గ - రా - । జు నే ర్చి ॥

2. ద ప మ గ రి స ద ద దా ద । ప ద స రి గ రి స ని । ద పా మ ॥
న - ట్టి - - నే ర్పు క ల్గు । త్యా - గ - - - రా - । జు నే ర్చి ॥

ద ప మ గ రి స రి మ పా ద । పా - ప । - మ గ రి స రీ ॥
న - ట్టి - - - సం - గీ త । శా - స్త్ర । - జ్ఞా - - - న ॥

మా - - - - - - - । పా - - । - - - - ॥
ము - - - - - - - । - - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "నాద బ్రహ్మానంద స్వరూపమును, వేదసారమును నగు నీ నామమును తలచినచో నా తనువు పులకించును. త్రిగుణాతీతములగు నీ గుణములు కోటి మదన లావణ్యమగు నీ రూపము, లోకుల సంసార ఛిద్రములను తీర్పగల నీ శక్తి బ్రహ్మాదులకైన వర్ణింప దరమా ?" అని శ్రీరామచంద్రుని దివ్యమంగళ విగ్రహమును, నామ మహిమను తలచుకొనుచు అయ్యవారు ఆనందించు చున్నారు.

**ముఖారి – ఆది**

ప. తలచి నంతనే నా తనువైతే ఝుల్లనెరామ ! ॥త॥

అ. ప జలజవైరి ధరాదివిధీంద్రుల చెలిమి పూజలుగొన నిను నే ! ॥త॥

చ. కోటికి కట్టదగిన నీ లీలలు
మూటికెక్కువైన నీదు గుణమ్ములు
కోటి మదన లావణ్యములైన
సాటిగాని నీ దివ్య రూపమును ! ॥త॥

2. నిద్రాలస్య రహిత శ్రీరామ
భద్రా నిలజ సులభ సంసార
ఛిద్రార్తిని దీర్చే శక్తిని విధి
రుద్రాదుల నుతమౌ చరితంబును ! ॥త॥

3. పాద విజితముని తరుణీ శాప
మోద త్యాగరాజ నుత ధరాప
నాద బ్రహ్మానంద రూప
వేద సారమౌ నామ ధేయమును ! ॥త॥

ప. ద ప దా సా రి గ రి సా | సా గ రి రి సా ని | ని ద ప ద ||
త - ల చి నం - - త | నే - - నా - - | త ను వై - ||

సా - - పా స ని ని ద దా | పా - - | మ గ రి మ ప ||
తే - - ఝు - - ల్ల - నే | రా - - | రా - - మా - ||

౪. ప ద ని ద ప ద స రి గ రి స రి ప మ గ రి | సా రి సా ని | ని ద ప ద ||
త - ల - - - చి - నం - - - త - - - | నే నా - - | త ను వై - ||

సా - - పా స ని ని ద దా | పా ప మ గ రి | స రి మ ప ని ద ని ద ||
తే - - ఝు - [illegible] - నే | ర - - - - | రా - - - మా - - - ||

ద ప దా సా రి స ని ద ద ప దా | సా - - | - - - - ||
త - ల చి నం - - - త - - | నే - - | - - - - ||

అ.ప. రి రి రి రి స ని ద మ ప | ద ప దా స రి | ప మ గ రి రి స ||
జ ల జ వై - - - రి ధ | రా - ది - వి | ధీం - - - ద్రు ల ||

స రి గ రి మ గ రి స స ద రి స | గ రి రి స ని ని దా | పా ప ని ద మ ||
చె - లి - మి పూ - జ లం - - - | ది - న - ను - - | నే - - - - ||

ద ప దా సా రి స ని ద ద ప దా | సా - - | - - - - ||
త - ల చి నం - - - త - - | నే - - | - - - - ||

చ. పా ద ప మ పా ప మ గ రి | రి స రి మా - ప | మ గ రి రి స రి ||
పా ద వి - జి త - ము ని | త - రు ణి - - | శా - - వ - - ||

సా స గ రి స ని ధ సా | రి రి స రి మ | పా స ని ని ద పా ||
మో ద త్యా - - - గ రా | జ ను - త ధ | రా - - - - వ ||

రీ రీ రి స ని ద మ ప | ద ప దా స రి | ప మ గ రి రి స ||
నా ద బ్ర - - - హ్మ - | నం - - ద - | రూ - - - - - ప ||

స రి గ రి మ గ రి స స ద రి స | గ రి రి స ని స దా | పా ప ని ద మ ||
వే - - - ద సా - ర మౌ - - - | నా - మ - ధే - - | య ము - ను - ||త||

**అవతారిక :**

ఈ కీర్తననునందు "జ్ఞానశూన్యులై బ్రహ్మమైన మాటలు నేర్చుకొని జనులను వంచించుచూ తమను తాము మోసగించుకొనుచు పరకాంతలకు ఆశించి వారికి అన్నపానముల నొసగుచు పవలు రేయను విచక్షణలేక సరసములాడుచుండెడి వారిని నేనొల్లను. ఈ కలియుగము నందు బ్రాహ్మణీకము పోయి నీచుల బ్రతుకైనదిగదా" యని శ్రీరామచంద్రునికి త్యాగరాజ స్వామి విన్నవించుకొని వాపోవుచున్నారు.

బ్రహ్మజ్ఞానము తెలిసి ఇతరులకు ఉపదేశించగల శక్తిని పొంది త్రికరణశుద్ధిగ సత్కర్మల నాచరించెడి జనులులేక, వేషధారులు, ఆడంబరులునై ద్విజులమని చెప్పుకొనుచూ ఇతరులను మోసగించెడివారే అయ్యవారికి, వారి కాలమున ఎక్కువగా కనబడుచుండిరో యేమో ! అది చూచి వేదనను భరింపలేక రామభద్రునికి ఈ రచనయందు విన్నవించుకొని నారోయేమోనని తోచుచున్నది.

**ముఖారి – ఆది**

ప. సరసీరుహానన రామ సమయమురా బ్రోవగనిదే ! ॥స॥

అ. ప. పరకాంతలనాశించి యన్నమిడి పగలు రేయి సరసమాడువారి నొల్ల ॥స॥

చ. బ్రాహ్మణీకము బాయ నీచుల బ్రతుకైనది యీ కలిలో<br>బ్రహ్మమైన మాటలు నేర్చుకొని బ్రతికేరయా త్యాగరాజనుత ! ॥స॥

ప. - - - రి మ మ గ రి స రి | మా - ప ద | పా - ప ||
- - - స ర సీ - - - రు | హో - న - | న - రా ||

2. - మ గ రి స రి మ మ గ రి స రి | స రి మా రి మ | పా - మ ప ||
- మా - - - స ర సీ - - - రు | హో - - న - | న - రా - ||

1. ద ప మ గ రి స రి మ పా ప ప మ గ రి | రి సా ధ | స రి మ మ ||
- - మా - - - స - మ య - - - ను | రా - బ్రో | - వ గ ని ||

2. ద ప మ గ రి స రి మ పా ప ప మ గ రి | రి సా రి మ | పా ప ద సా స ని ||
దే - - - - - స - మ య - - - ను | రా - బ్రో - | - వ - గ ని - ||

3 ద ప మ గ రి స రి మ పా ప ప మ గ రి |
దే - - - - - స - మ య - - - - |

స రి గ రి గ స రి మ | ప ద స రి గ రి స ని ||
రా - - - - - బ్రో - | - - వ - గ - ని - ||

ద ప మ గ రి స రి మ మ గ రి స రి | మా - ప ద | పా - - ||
దే - - - - - స ర సీ - - - రు | హో - న - | న - - ||

అ. ప. - - - ద ప ద సా స | రి గ రి గా - రి స | రీ స రి గ రి గ ||
- - - వ - ర భా మ | అ - - కా - సిం - | చి య - - - న్న ||

గ రి రి సా - ద ప ద సా స | రి గ రి గా - స రి | మ ప మ మ గా రీ ||
మి - - డి - వ - ర భా మ | అ - - కా - సిం - | చి - - య - న్న ||

1. స రీ సా - ప ద సా స ని ద ప | ద మా పా - రి మ |
మి - డి - వ గ లు రే - - యి | న ర స - మా - |

ప ప ద ప || మ ప మ గ రి ప
డు వా - రి || నో - ల్ల - - -

౨. - - - ప ద స రి గ రి రి స | ని దా మా - మ ప | ద ప స ని ద ప మ ప ||
- - - ప గ లు - రే - - యి | స ర స - ము - | గు - వా - - - రి - ||

మ గ రి స రి మ మ గ రి స రి | మా - ప ద | పా - - ||
నొ - - ల్ల న ర సీ - - - రు | హా - న - | న - - ||

చ. - - - రి మ పా ద | నీ - ప ద | స స ని ద ద ||
- - - బ్రాహ్మ ణీ క | ము - కా - | య నీ - - చు ||

పా - మ ప ప ప మ గ రి | సా - ధ | స రి మా ||
ల - బ్ర తు కై - - - న | ది - యా | - క లి ||

2. - ద ప మ గ రి స రి మ పా ద | ప ద ని ద ని ప ద | స రి స ని - ద
లో - - - - - బ్రాహ్మ ణీ క | ము - - - - కా - | య - - నీ - చు

పా - మ ప ద ప స ని ద ప మ గ | రి - సా - ధ | స రి మా ||
ల - బ్ర - తు - కై - - - న - | ది - - - యా | - క లి ||

1. ద ప మ గ రి స ద ప ద సా స | రి గ రి గా - రి స | రీ స రి గ రి గ ||
లో - - - - - బ్ర - హ్మ మై న | మా - - - - ట - | లు నే - - - ర్చు ||

2. గ రి రి సా - ద ప ద సా స | రి గ రి గా - స రి | మ ప మ మ గా రీ ||
కొ - - ని - బ్ర - హ్మ మై న | మా - - - - ట - | లు - - - నే ర్చు ||

1. స రీ సా - ప ద సా స ని ద ప | ద మా పా - రి మ | ప ప ద మ ||
కొ - ని - బ్ర - తి కే - - ర | యా - - - త్యా - | గ రా - జ ||

2. మ ప మ గ రి స ప ద స రి గ రి రి స |
ను - త - - - బ్రి - తి - కే - - ర |

ని దా మా - మ ప | ద ప స ని ద ప మ ప ||
యా - - - శ్యా - | గ - రా - - - జ - ||

మ గ రి స రి మ మ గ రి స రి | మా - ప ద | పా - - ||
ను - త - స ర సీ - - - రు | హా - న - | న - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "యజ్ఞయాగాదులు, జప తపాదులు చేసి పుణ్యఫలములను ఆర్జించుకొనినను, అది క్షీణించిన పిదప తిరిగి భూమి యందు జన్మమెత్తక తప్పదుగదా ! అట్టి క్షుద్ర ఫలములను ప్రసాదించు వానియందు బుద్ధిని, సమయమును, వెచ్చింపక గన్నాధుని తలచుచూ అతని భజనయను సన్మార్గమును అనుసరించు"మని తన మనస్సునకు త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు

**ముఖారి – ఆది**

ప. క్షీణమై తిరుగ జన్మించే
సిద్ధిమానురా ఓ మనసా ! ॥క్షీ॥

అ. ప గీర్వాణ నాటకాలంకార వేద
పురాణ యజ్ఞ జప తపాదుల ఫలములు ! ॥క్షీ॥

చ. పదిచేసిన జగన్నాధుడు శిరమున
హృదయమున వహించి
పదిలమైన సత్పదమొసంగే
బాట త్యాగరాజ వినుతుని భజనరా ! ॥క్షీ॥

ప. - - ని ద స ని ని ద । ద ప పా । - - ని ద ॥
- - ణీ - ణ - మై - । - - - । - - శిరు ॥

సా - - - - రీ । సా - - । స రి ని ని ద ॥
గ - - - - జ । న్మిం - - । చు - - - - ॥

2 ద ప ని ద స ని ని ద । ద ప పా । - ప స ని ని ద ద ॥
- - ణీ - ణ - మై - । - - - । - శి - - రు - - ॥

సా - ప ద సా రీ । స రి గ రి సా । స రి ని ని ద ॥
గ - - - - జ । న్మిం - - - - । చు - - - - ॥

3. ద ప ని ద స ని ని ద । ద ప పా । - ప స ని ని ద ద ॥
- - ణీ - ణ - మై - । - - - । - శి - - రు - - ॥

సా - ప ద సా రీ గ రి । స రి గ రి స రి మా । గ రీ స రి ని ॥
గ - - - - జ - - । న్మిం - - - - - - । చు - - - - ॥

ద ప దా పా మ ప ద ప । మ ప మా । మ ప గా రి
- - సి ద్ధి మా - - - । । ను ॥

సా - - - - రి మ । ప ని ని ద దా । స నీ సా ॥
రా - - - - ఓ - । - - - - - । మ న సా ॥

4. - - స రి నీ ని ద ద ప । పా స ని ని ద దా । మ ప స ని ని ద ద ॥
- - ణీ - - ణ - మై - । - - - - - - । - శి - - రు - - ॥

సా - - - - రీ । స రి గ రి ప మ గ రి । సా స రి నీ
గ - - - - జ । న్మిం - - - - - - - । చు - - -

ద ప దా పా మ ప ద ప । మ ప మా । మ ప గా రి ॥
- - సి ద్ధి మా - - - । - - - । - - - ను ॥

సా - - - - రి మ । ప ని ని ద దా । స స స రి గ రి ॥
రా - - - - ఓ - । - - - - - । మ న సా - - - ॥

స రి గ రి ని ద స ని ని ద । ద ప పా । - - - - ॥
- - - - ఊ - ణ - వై - । - - - । - - - - ॥

అ ప. సా సా - ని ని ద దా సా । - - రీ - గ । స రీ - - - ॥
గి ర్వా - - ణ - - నా । - - ట - - । కా - - - - ॥

- - సా రి గ రి రి గ రి । రీ సా । రీ గ రి స రి గ రి
లం - కా - - । ర వే । ద - - గి - - -

2. సా సా - ని ని ద దా సా । - - రీ - గ । సా - రి మా ॥
- ర్వా - - ణ - - నా । - - ట - - । కా - - - ॥

గ రి సా రి గ రీ ప మ గ రి । రీ సా । రీ గ రి స రి గ రి ॥
- - లం - - - కా - - - । ర వే । ద - - పు - - - ॥

సా స రి గ రి రీ గ రి । రీ సా । స గ రీ సా ॥
- రా - ణ - యు - - । - జ్ఞ । జ - - వ ॥

సా సా స ని ద రి సా । ప ద స రి । గ రి ప మ గ రి ॥
త పా - - - దు ల । ఫ - ల - । ము - లు - - - ॥ ॥మై॥

సా ని ద స ని ని ద । ద ప పా । - - - - ॥
- ఊ - ణ - మై - । - - - । - - - - ॥

చ. - - దా పా పా | మ ప ద ప ప మ గా | రి మ మా ||
- - ఏ ది చే | సి - - - న - - | - [illegible] గ ||

- - రి మ ప ప స ని | ని ద ద ప | పా ద మ పా ||
- - న్నా - ధు డు - - | శ్రీ - ర - | ము - - న ||

1. - - ని ద స ని ని ద | ద ప పా | మ ప ద ప ప మ గా ||
- - హృ ద య - ము - | న - వ | హిం - - - - - - ||

రి గ సా - - - - | రి ప మా ప సా ని | ని ద దా పా ||
చి - - - - - - | శ్రీ - - ర - - | ము - - న ||

2 - - ని ద స ని ని ద | ద ప పా | మ ప ద ప ప మ గా ||
- - హృ ద య - ము - | న - వ | హిం - - - చి - - ||

రి సా - - - - | - - - - | - - - - ||
- - - - - - | - - - - | - - - - ||

- - స ని ని ద దా సా | - - రీ - గ | స రీ - - - ||
- - ప ది ల - - మై | - - న - - | స - - - - ||

- - సా రి గ రి రి గ రి | రీ సా | రీ గ రి స రి గ రి ||
- - హృ ద - - ము నో - | సం - | - - - గు - - - ||

సా స రి గ రి రీ గ రి | రీ సా | స గ రీ సా ||
- శా - ట - శ్యా - - | - గ | రా - - - ||

సా సా స ని ద రి సా | ప ద స రి | గ రి ప మ గ రి ||
[illegible] వి ను - - తు - | శ - [illegible] - | న - రా - - - ||

- - ని ద స ని ని ద | ద ప పా | - - - - ||
- - [illegible] - [illegible] - మై - | - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు “భూలోకమునం దంతటను సంకీర్తనములు చేయుచూ హరి భక్తులైన జనులు సన్మార్గవర్తనులైనచో యమునికి పని యేమి యుండును ? అతని యనుచరులును, యమలోకమునందలి పాపులను దండించు భయంకరము లగు పరికరములును పనిలేనివగును కదా ! అట్లు జరిగినచో నెంతబాగుండును ?” అని యూహించుకొనుచూ త్యాగరాజస్వామి పాడుకొను చున్నారే యని తోచుచున్నది.

**ముఖారి — ఆది**

ప. చింతిస్తున్నాడే యముడు ! ॥చిం॥

అ. ప. సంతతము సుజనులెల్ల సద్భజన జేయుట జూచి ! ॥చిం॥

చ. శూలపాశ ధర భట జాలముల జూచి మఱి మీ
కోలాహలము ఉడిగే కాలమాయెనే యనుచు ! ॥చిం॥

2 వారధి శోషింపజేయు క్రూర కుంభజుని రీతి
ఘోర నరకాదు లణచే తారకనామమును దలచి ! ॥చిం॥

3 దారితెలియలేక తిరిగే వారలైన చాలునంటే
సారమని త్యాగరాజు సంకీర్తనము పాడేరనుచు ! ॥చిం॥

ప. - రి మా ప ని ని ద ద | సా - - | స ని ద ద ప ||
- చిం తి స్తు - న్నా - - | దే - - | య - ము డు - ||

- రి మ పా ద ప ప మ ప మ మ గ రి | రి స సా || ప రి ప మ గ రి గ స ||
- చిం - - తి - స్తు - - - న్నా - - | దే - - || య - ము - డు - - - ||

కి. - రి మా ప ని ని ద దా | స రి గ రి రి గ సా | రి స ని ద ద మ ||
- చిం తి స్తు - న్నా - - | దే - - - - - - | య - ము - డు - ||

- - రి మ పా ప ని ద ప మ గ రి | సా - - | - - - - ||
- - చిం - తి - - స్తు - న్నా - - | దే - - | - - - - ||

అ. ప. - ప దా సా రి స | రి రి మ గ రి | రి స సా ||
- సం త త ము - | సు జ - ను - | లె - ల్ల ||

- ప ద స రి సా - ని ని ద | ద ప ప మ | గ రి రి స ||
- స - ద్భ జ న - - జే - | యు - ట - | జూ - చి - ||

- - రి మ పా ప ని ద ప మ గ రి | సా - - | - - - - ||
- - చిం - తి - - స్తు - న్నా - - | దే - - | - - - - ||

చ. - మ మా ప ద ని ద | ప ద సా - ని | ని ద ద ప ||
- కూ లా పా - ళి - | ధ - రా - - | శి - ట - ||

- రి మ పా ద ప మ ప ద ప | ప మ గ రి రి ప రి | మ మ పా ||
- జా - ల ము - ల - - - | జూ - - - చి - - | మ రి మీ ||

- ప ద సా రి స రి | రి గ రి మ గ రి | రి స సా ||
- కో - లా హా - ల | ము - - - లు - | కి - గే ||

- ప ద సా ఠి గ ఠి గ సా - ని ని ద । ద ప ప మ । గ రి రి స ॥
- కా - లా - - - - మా - - కొ - । వ - ను - । చు - - - ॥

- రి మా ప ని ని ద ద । సా - - । - - - - ॥
- చిం - స్తు - నా్న - - । దే - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "సకల సంపదలతో తులతూగుచూ వైభవోపేతముగా నున్న చోళసీమ యందుగల పంచనద క్షేత్రమునందు వెలసియున్న శ్రీరామచంద్రుని పలుకరించుచూ, ఇందలి మలయమారుతములు, మేడలు, మిద్దెలు, అందు నిత్యాగ్న్యనుష్ఠానపరులై యొప్పెడి, భూసురులు, వారు చేయు వేద ఘోషలు, సకల సుగంధములను వెదజల్లెడు పుష్పములు గల తోటలు, అందు నివసించుచూ వీనులవిందుగా పాడెడి పక్షి సంతతులు, నీకు ఆనందము గలిగించు చున్నవేమో! అందుకే వాణి ఇంద్రుడు, సనకసనంద నాదులు మొదలగు భక్త గణములు కొలుచుచుండ, సీతాలక్ష్మణ హనుమత్సమేతుడవై పంచనద స్వామికి సన్నిహితుడవై ఇందు నెలకొంటివి," అని కావేరీ తీరమునందలి పంచనద క్షేత్రవైభవమును, అచట నెలకొనియున్న శ్రీరామచంద్రుని ఆనందమంగళ స్వరూపమును త్యాగరాజ స్వామి వర్ణించుచున్నారు.

**ముఖారి – ఆది**

ప. మురిపెము గలిగె గదా రామ స
న్ముని నుత కరి వరద శ్రీరామ! ॥ము॥

అ. ప. పరమ పురుష జగదీశ వర మృదు
భాష సుగుణ మణి కోశ నీకు! ॥ము॥

చ. ఈడు లేని మలయ మారుతము చే
గూడిన కావేరీ తట మందు
మేడల మిద్దెలతో శృంగారము
మించు సదనములతో
వేడుచు భూసురు లగ్ని హోత్రులై
వేద ఘోషములచే నుతియింప
జూడ శివుడు గోరు యోగ్యమైన
సుందర మగు పురము దొరికెననుచు! ॥ము॥

సకల సుగంధ రాజ సుమములు
సలలిత మగు కోకిల నాదమ్ములు
శుకముఖ సన కాదుల నుతమైన
సుర తరువులు గలిగి
నికటె మందు వాణి కొలువ సురపతి
నీలమణి నిభ శరీర నేడు
ప్రకటమైన నవరత్న ఖచిత హా
టక మంటప వాసము గలిగెననుచు! ॥ము॥

ఈ మహిలో సొగసైన చోళ
సీమ యందు వరమైన పంచనద పుర
ధాముని చెంతను వసించుటకై
నీమది నెంచగ
కామజనక త్యాగరాజ సన్నుత
నామ పవన తనయ విధృత చరణ
క్షేమముగ నర్దిల్లు నట్టి పురమున సీతా
భామ సౌమిత్రి ప్రక్క గొలిచెదరని ॥ము॥

ప. రి స రీ మా ప మ గ రి మ ప ని ద దా । సా - - । స ని ద ప మ గ రి స ॥
ము - రి పె - - ము - క లి గె - గ । దా - - । రా - - - మ - - - ।

2 రి స రీ మా ప మ గ రి మ ప ని ద దా ।
ము - రి పె - - ము - క లి గె - గ ।

స రి గ రి రీ గ స । స ని ని ద ద మ ॥
దా - - - - - - - । రా - - - మ స ॥

పా స ని ని ద దా ప ప మ గ రి రి । సా - ద । పా - ప మ గ రి స ॥
మ్మని - ను - త క - రి - వ ర । దా - శ్రీ । రా - - మ - - - ॥

2. పా సి ని ని ద దా ప ప మ గ రి రి । స రి మా ప ద సా ।
న్మ ని - ను - త క - రి - శ ర । దా - - (శ్రీ) - - ।

స ని ద ప మ గ రి స ॥
రా - - - మ - - - ॥

రి స రీ మా ప మ గ రి మ ప ని ద దా । నీ - - । - - - - ॥
ము - రి పె - - ము - క ల గె - గ । భా - - । - - - - ॥

అ. ప. ద ప దా స రి రి గ రి రి స రీ । రి స మ గ రి రి స । స స స స ॥
ప - ర మ పు రు ష - జ - గ । దీ - - - - - శ । వ ర మ్మ ృ దు ॥

ప ద స రి గ రి స స । దా రీ స ని ద ద ప । పా ప మ గ రి రి స ॥
భా - ష ను గు ణ మ ణి । కో - - - - - శ । నీ - - - - - - కు ॥

2. ప స దా ద రి సా స గ రీ రి రి స ని ని ద దా ప ।
భా - - - - - ష - - సు - గు - ణ - మ ణి ।

ప మ ప మ ప ని ద ప । పా ప మ గ రి రి స ॥
కో - - - - - శ - । నీ - - - - - - కు ॥

రి స రీ మా ప మ గ రి మ ప ని ద దా । సా - - । - - - - ॥
ము - రి పె - - ము - క ల గె - గ । దా - - । - - - - ॥

చ. పా ద ప మా రి మ గ రి రి స । స ని ద సా రి మ రి । మా మ ప మ గ రి స ॥
ఈ మ హి లో సొ గ సై - - న । చో - శ సీ మ యం - । దు వ ర మై - - - ॥

రి - మ ప ని ద మ ప ద ని ద సా స స ।
వం - చ న ద పు ర ధా - ము వి చెం త ను ।

ద రి స ని ద ద పా । మ ప మ గ రి స ప ॥
వ సి యిం - చు ట కై । సీ - మ ది నెం చ గ ॥

ర మ ప ప ని ద ద మ ప ప ని ద పా ని స ॥
కా - మ జ న క ల్యా - గ రా - జ స న్ను త ॥

రి స రి రి ప మ గ రి । గ ని రి స ని ద పా ॥
నా - మ ప వ న త న । య వి ధృ త చ ర ణ ॥

ద స రి మ గ రి స ని ద ద మ ప ని ద స ।
హే - మ ము గ వ ర్ధి - ల్లు న ట్టి పు ర ము న ।

ద గ రి స ని ద ప మ । ప ద ప మ గ రి రి స ॥
సీ - త భా - మి - త్రి । ప్రక్క గో - చె ద ర ని ॥ ॥ము॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'నేనెంత లాలించి సేవించి వేడుకొన్నను ప్రియుడగు శ్రీరామచంద్రునికి నాపై దయరాకున్నది. నన్ను, తొల్లిటి స్నేహమెల్ల మరచి పరదేశివలె చూచుచున్నాడు. ఏమని వేగింతు? ఎంతని కాగుదు?' అని మధుర భక్తి భావముతో త్యాగరాజ స్వామి చెప్పుకొను చున్నారు.

రామ పంచాయతన విగ్రహములను అన్న జపేశుడు దొంగిలించి పారవైచిన పిదప ఆ దుఃఖములో అయ్యవారు పాడుకొనిన రచనలలోని దగు ఒక దివ్యనామ సంకీర్తనమిది యని తోచు చున్నది.

**రాగ లక్షణము :**

హుసేని ప్రాచీన భాషాంగ రాగము. ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని ద ని స

అవరోహణ : స ని స ప ద మ ప మ గ రి స

శుద్ధధైవతము భాషాంగ స్వరము. మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదములు, ఇంకను యితర వాగ్గేయకారుల రచనలును యీ రాగము నందెన్నియో కలవు. రాగ స్వరూపము ఇంచుమించు అందరి రచనలలోను ఒకే విధముగా కానవచ్చుచున్నది. ఆరోహణావరోహణము లిట్లున్నను 'స స పా' – 'ప ని ద మా' – 'ప ద ని సా', 'ప స ని సా' – 'ని ద పా', 'ద పా' – 'మ గ ప మ గ రీ' మొదలగు రక్తి గల ప్రయోగ సందర్భము లనేకములు యిందు వచ్చుచున్నవి. 'మా ప ద పా' – 'స ని స ప ద ప' అనునప్పుడు శుద్ధ ధైవతము పలుకుట పద్ధతి. దీనిని హుశాని, హుస్సేని అనియు కొందరు గ్రంథకర్తలు వ్రాసియున్నారు. ఇప్పుడు దీనిని 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా చెప్పుకొను చున్నను యిది మేళకర్తల వ్యవస్థ పర్పడుటకు పూర్వమే మంచి ప్రచారమునందున్న భాషాంగ రక్తి రాగములలో నొకటి యనుట నిర్వివాదాంశము.

**హుసేని – ఆది**

ప. ఏమని వేగింతునే శ్రీరామ రామ ! ॥ఏ॥

చ. ఏమని వేగింతు నెంతని సైరింతు

నా ముద్దు దేవుడు నను బాసెనయ్యయ్యో ! ॥తే॥

పాలించి లాలించి పలుమారు గౌగిలించి
తేలించి నను బర దేశి సేయ దోచెనో ! ॥ప॥

ఆడిన ముచ్చట నాదంతరంగము నిండ
నీడు లేదని యుంటి నిందారు సరివారిలో ! ॥ప॥

ఎడ బాయక త్యాగరాజు నేలు శ్రీహరిని దొల్లి
బడలిక లార్చి నా చెయి బట్టినది తలచుచు ! ॥ప॥

ప. ప ని ద ని సా స ప । పా స స ని । సా పా ॥
ఏ - మ ని వే - - । గిం - తు - । నే - ॥

పా మ గ రి స గ రి ని । సా పా స ని । స ప ద ప మ గ రి స ॥
శ్రీ రా - - మ రా - - । మా నే - - । - - - - - - - - - ॥ ॥ప॥

చ. ప ని ద ని సా సా । రి గ మ ప మ గ రి స । గ రి ని సా ॥
ఏ - మ ని వే - । గిం - - - - - - కు । నే - - - ॥

స రి స రి మ గ రి సా సా । స ని స రి స ని ద । పా ప మ ప మ ॥
నెం - - - - త - ని సై । రిం - - - - - - - । తు నే - - - ॥

పా గ రి స స ని సా । స స ని సా । పా పా ॥
నా ము - ద్దు - - దే । - వు - డు । న ను ॥

సా - ని స ప మ గ రి । సా పా స ని । స ప ద ప మ గ రి స ॥
బా - - - సె న - య్య । య్యో నే - - । - - - - - - - - - ॥

ప ని ద ని సా స ప । పా స స ని । సా సా ॥
నే - మ ని వే - - । గిం - తు - । నే - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'సామాది వేదసారమైన వాడవును, సుగుణ పారావారుడవును, సుజన హృత్పంజర కీరమవును, భూజానాయకుడవును నగు ఓ శ్రీరామచంద్రా! నిన్నే నమ్మినాను. నీ పదములయందు భక్తినిచ్చి నన్ననుగ్రహింపు' మని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు.

ఈ కీర్తనమున గమనించవలసిన విశేషమొకటి కలదు. ప్రాచీనకాలమునుండియు మధ్యమకాల స్వర సాహిత్యములను కీర్తనలకు పల్లవి అంత్యమునందో లేక అనుపల్లవి, చరణముల అంత్యమునందో యుంచుట యొక ప్రాచీన సంప్రదాయము. దీనిని దీక్షితులవారి రచనలయందు నేటికినీ మనము గమనించుచున్నాము. ఇట్టికోవకు చెందినవే అధ్యాత్మ రామాయణ కీర్తనలు మొదలగునవి యింకను తెలుగుదేశమునందు వినబడుచున్నవి. ఇట్టి రచనా చమత్కారములు అక్కడక్కడ అయ్యవారి రచనలయందును మనకు కనబడుచున్నవి. అట్టివానిలోనిది యొకటి. ఇందలి చరణాంత్యమునగల సాహిత్యము కీర్తనయందుగల కాలప్రమాణమునకు రెట్టింపుగా వచ్చి ఒక మెరపువలె హృద్యంగముగా సాగుచున్నది.

**హుసేని — ఆది**

ప. రామా నిన్నే నమ్మినాను నిజముగ సీతా ! ॥రా॥

అ. ప. కామ జనక కమనీయ వదన నను గావవే కారుణ్యజలధే ! ॥రా॥

చ. సార సామాది వేదసార సంతత బుధవిహార రాజిత ముక్తా
హార కనక కేయూరధర సుగుణ పారావార సురారాధిత పద ! ॥రా॥

౨. ధీర సుజన హృత్పంజర కీర నీపదభక్తిమా
కీర మదన సుందరాకార దనుజసంహార దుష్టజన
దూర రఘుకులోద్ధారోదార ! ॥రా॥

౩. రాజ రాజవందిత భూజానాయక సుర స
మాజ శ్రీకర త్యాగరాజ మానస సరోజ కుసుమ దిన
రాజ పఙ్క్తిరథ రాజతనయ శ్రీ ! ॥రా॥

౧. సా రి గ రి గ రి - రి గ | మ ప పా ద ప | మ గా రి రి ||
రా మా - - - - - - ని - | న్నే - న - - | మ్మి - ॰ నా ||

సా - - - రి గ మ | పా పా ద ప | మ గ మ ప మ గ రి స ||
ను - - - ని జ ము | గా - - - | సీ - - - - తా - - ||

2. రి గ రి గ స రి రి - రి గ | మ ప పా ద ప | మ గా రి రి ||
రా - - - మా - - - ని - | న్నే - న - - | మ్మి - - నా ||

సా - - - రి గ మ | పా పా ద ప | మ గ మ ప మ గ రి స ||
ను - - - ని జ ము | గా - - - | సీ - - - తా - - - ||

౩ రి గ రి గ స రి రి - రి గ | మ ప ప ని ద ప | మ గా రి రి ||
రా - - - మా - - - ని - | న్నే - న - - - | మ్మి - - నా ||

సా - - - రి గ మ | పా పా ద ప | మ గ మ ప మ గ రి స ||
ను - - - ని జ ము | గా - - - | సీ - - - - - తా - - ||

4. రి గ రి గ స రి రి - రి | ని ద ప మ పా ద ప | మ గా రి రి ||
రా - - - మా - - - ని | న్నే - - - న - - | మ్మి - - నా ||

సా - - - రి గ మ | పా ని ద ని ప ద ప | మ గ మ ప మ గ రి స ||
ను - - - ని జ ము | గా - - - - - - - | సీ - - - - త - - ||

5. రి గ రి గ స రి రి - రి గ | మ ప స ని ద ప | మ గా రి రి ||
రా - - - మా - - - ని - | న్నే - న - - - | మ్మి - - నా ||

సా - - - రి గ మ | పా ని ద ని ప ద ప | మ గ మ ప మ గ రి స ||
ను - - - ని జ ము | గా - - - - - - - | సీ - - - - త - - ||

6. రి గ మా ప మ మ గా రి రీ - ప । స ని సా పా ద ప । మ గా రి రీ ॥
రా - - - - - - - - మా - ని । న్నే - - న - - । మి్మ - - నా ॥

సా - - - రి గ మ । పా స ని స ప ద ప । మ గ మ ప మ గ రి స ॥
ను - - - ని జ ము । గా - - - - - - - । సీ - - - - - త - - ॥

7. రి గ రి గ మా గ మ పా మ ప ద ప మ గా రి రి ప ।
రా - - - - - - - - - - - - మా - - - ని ।

స ని సా పా ద ప । మ గా రి రీ ॥
న్నే - - న - - । మి్మ - - నా ॥

సా - - - రి గ మ । పా స ని స ప ద ప । మ గ మ ప మ గ రి స ॥
ను - - - ని జ ము । గా - - - - - - - । సీ - - - - - తా - - ॥

రి గ రి గ స రి రీ సా । - - - - । - - - - ॥
రా - - - మా - - - । - - - - । - - - - ॥

అ ప. - పా - మ ప ని ని ద దా ద ని । సా స స ని । రి స ని ద పా ని ద ॥
- కా - మ జ న క - - క మ । నీ య వ - । ద - న - న ను - ॥

2. ద మ పా - మ ప ని ని ద దా గ రీ । సా స ద ని । సా రి స ని ద పా ని ద ॥
- - కా - మ జ న క - - క మ । నీ య వ - । ద - - న - న ను - ॥

8. ద మ పా - మ పా స ని ని ద దా ద ని ।
- - కా - మ జ న - క - - క మ ।

సా రి గ ప మ । గ రి సా సా గ రి ॥
నీ యు - వ - । ద - న న ను - ॥

1. రి ని పా స స ని ద ని పా | మ గ మా పా ద ప | మ గ ప మ గ రి రి స ||
-- కా వ వే - - - - | కా - రు - ణ్య - | జ - ల - ధే - - - ||

2. - ప ద ని స రీ గ రి సా స స ని ద ప మ |
- కా - - - వ - - వే - - - - - - |

ప ద ని ద ని ప ద ప | మ గ ప మ గ రి రి స ||
కా - రు - - - ణ్య - | జ - ల - ధే - - - ||

చ. ప ద ప ద మ ప పా ప ని ద ని | సా - - | రి స ని ద పా ప మ ||
గా - - - జ - - రా - - - | జ - - | వం - - - ది త - ||

ప ద ప ద మ ప పా రి గ మా | పా ద ప మ గా రి | రి రి సా ||
భూ - - - జ - - నా - - | య - - క - - | సు ర స ||

గ రీ ని సా - - రి గ మా | పా ద ప మ గా రి | రీ సా ||
మా - - జ - - శ్రీ - - | క - - ర - - | త్యాగ ||

పా మ ప ని ద ని స రి గ రి స ని ద ప మ |
రా జ వా - న న స రో - జ కు సు మ ది న |

పా స స ని ద ని ప మ | ప ద ప మ గ రి రి స ||
రా జ పం - - క్తి ర థ | రా - జ త న య శ్రీ - ||

**అవతారిక :**

ప్రహ్లాదభక్తవిజయమను యక్షగానమునందలి యీకీర్తనమునందు వినతాసుతుడగు గరుత్మంతుని బలపరాక్రమములు, భక్త్యాదిగుణములు వినుతించుచూ, ప్రహ్లాదకుమారునికి నాగబంధవిముక్తిని ప్రసాదింపుమని త్యాగరాజస్వామి చెప్పుచున్నారు

హుసేని – ఆది

ప. వినతాసుత రారా నా వినుతిగైకొనరా ! ॥వి॥

అ. ప. ఘన నాగపాశంబుల ఖండించరారా ! ॥వి॥

చ. అమరేశుని గెలిచి నీ వమృతముదెచ్చి
విమలకీర్తి వహించి విలసిల్లిన వీరా ! ॥వి॥

౨. హరికి వాహనమౌ మామయ్య వేగరారా నీ
సరియౌ భక్తుని బ్రోవ సమయమిది రారా ! ॥వి॥

౩. త్యాగరాజనుతుని దాసుడౌ ధీరా
నాగాశన నిన్ను వినా గతి యెవ్వరురా ! ॥వి॥

ప. సస పా పని దమ | ప నిదని | సా - ని సా ||
వినతా - - సు త | రా - - - | రా - - నా ||

పపస రి సని దపదప | మగపమ దపమగ | రి సా ||
విను తి - - గై - కొ - - | న - - - - - - - - | రా - ||    ||వి||

అ.ప. పప రి గ రి ప మ గ రి సా | గ రి ని సా | స స సా ||
ఘ నా - - - - గ - పా | శం - - - | బుల ను ||

ప స స ని స ప ద మ ప | మ గ రి | ప మ గ రి సా ||
ఖం - డిం - - - - - - చ | రా - - | - - - - రా ||

స స పా ప ని ద ని | సా - - | - - - - ||
వి న తా సు త రా - | రా - - | - - - - |.

చ. స స పా ప ని ద మ | ప ని ద ని | సా - ని సా ||
త్యా - గ రా - - జ | ను - - - | తు - - ని ||

ప ప సా రి స ని ద పా ద ప | మ గ ప మ ద ప మ గ | రి సా ||
దా - - - - సు - డా - - | ధీ - - - - - - - - | రా - ||

పా రి గ రి ప మ గ రి సా | గ రి ని సా | స స సా ||
నా గా - - - - శ - - | న - - - | ని న్ను వి ||

ప స స ని సా ప ద మ ప | మ గ రి | ప మ గ రి సా ||
నా - - - గ తి - ఎ - | వ్వ - రు | రా - - - - ||

స స పా ప ని ద ని | సా - - | - - - - ||
వి న తా సు త రా - | రా - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శ్రీరామచంద్రుని కరుణాకటాక్షమును కాంక్షించుచూ విరహోర్తయగు నాయిక, నాయకునికై పరితపించెడి విధమున త్యాగరాజస్వామి శ్రీరామ చంద్రునికై పరితపించుచున్నారు ఇందు అయ్యవారు అంత్యానుప్రాసను ఎంతో చక్కగా పాడుకొన్నారు. ఇది అన్నమయ్యవారు చెప్పిన సంకీర్తనలక్షణములలోగల ఏకధాతుకమను వర్గమునకు చెందిన దివ్యనామ సంకీర్తన. ఇట్టి రచనలను నేటి విద్వాంసులు గానముచేయక వదలి వేయుచున్నారు. నిజమునకు ఐహికాముష్మికములను ఇవ్వగల మన సంగీతమునకు యిటువంటి రచనలు మూలకోశములవంటివి. మహానుభావులైన రామదాసులు, నారాయణతీర్థులు మొదలగు వారు యిట్టి రచనలనెన్నిటినో చెప్పియున్నారు.

ఇదియు దివ్యనామసంకీర్తనములలో నొకటి.

హుసేని — రూపకం

ప. రామ రామ రామ సీతారమణ పాపహరణ ! ॥రా॥

చ. చెంతరాకయుండు టెవరి చెలిమో నిందుకలిమో ! ॥రా॥

2. మనమే చేమనుచు ఇంతమదమా కామదమా ! ॥రా॥

3. ననువినా గతి యెవ్వరనుచు నగవో లేక బిగువో ! ॥రా॥

4. కరుణజూతుననుచు పలుకు కరవా బ్రోవ బరువా ! ॥రా॥

5. ఇలరక్షణ సేయలేని కుల మావ్యాకులమా ! ॥రా॥

6. రామాయని మొఱలిడ మది రాయా దేవరాయా ! ॥రా॥

7. ఇన్ని విన్నపములకు మది ఇనుమా మాట వినుమా ! ॥రా॥

8. శశిముఖ నన్నే చేది యశమా నాదువశమా ! ॥రా॥

9. భళి భళి తన కర్మమెంత బలమో లేక చలమో ! ॥రా॥

10. భజించి పాడి ఇంత బల్కవలెనా తాళగలవా ! ॥రా॥

11. లేమి దెల్పు పెద్దలెవరు లేదో నీదు పోరో ! ॥రా॥

12. ఉండి నన్ను నిన్ను తోలుందురే యాడుకొందురే ! ॥రా॥

13. వశముగాదు త్యాగరాజ వరద కుందసురద ! ॥రా॥

ప. పా | ప పా మ || పా | ద ని సా || ప ప | స ని స ప || పా | మ గ రి స ||
రా | మ రా మ || రా | మ సీ తా || ర మ | ణా - - - || పా | ప హ ర ణ ||

రి | గ మ ప మ || గ రి | స స గ రి ని || సా | - సా - || పా | పా - - ||
రా | మ రా - మ || రా - | మ సీ తా - - || రా | - మా - || రా | మ - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు 'పంచ భూతములకు నాధుడవును, పాలమున్నీటి యందు యోగ నిద్రయందున్న వాడవును, జ్ఞానవైరాగ్య భక్తి దానము నొసగు వాడవును, ఆగమ నిగమాశ్రితుడవును, అగు ఓ సర్వలోకదయా నిధే, సార్వభౌమా ! దాశరథే !' అని త్యాగరాజ స్వామి పరమాత్మని కీర్తించు చున్నారు.

త్యాగరాజ స్వామి విచిత్రములగు కొన్ని పద ప్రయోగములను తమ రచనలయందు చేయుచుందురు. వ్యుత్పత్తి యర్థము దృష్టియందుంచుకొని ఆ మాటలను గమనించినచో అవి కొంతవరకు అసందర్భములుగా తోచుట కవకాశమున్నది. ఈ రచనయందు వ్యోమకేశుడగు పరమశివుని 'అంతరిక్షకేశ' అనినారు. ఇట్లే 'ఘటకర్ణ', రిపుఘ్న మొదలగు ప్రయోగములు ఎంతో చమత్కారముగాను, అందముగాను అయ్యవారు వాడుకొన్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలి దగు నొకరచనయే.

హుసేని – త్రిశ్రఏక

ప. సర్వ లోక దయానిధే సార్వభౌమ దాశరథే ! ॥స॥

చ. పంచ భూతములకు నాధుడంచు నే దెలిసికొంటి ! ॥స॥

2. భూసుతాకరమును బట్టి భూమి వెలయు వాడు నీవు ! ॥స॥

3. నీరధిపై బాగ యోగనిద్ర సేయువాడు నీవు ! ॥స॥

4. కమలబంధు కులజ వరుల గడతేర్చినవాడు నీవు ! ॥స॥

5. పవమాన కుమారుండు బంటైన వాడు నీవు ! ॥స॥

6. అంతరిక్ష కేశ నుతానంత నామ రూప రహిత ! ॥స॥

7. జ్ఞాన వైరాగ్య భక్తిదాన మొసగు వాడ నీవు ! ॥స॥

8. ఆగమ నిగమా శ్రిత త్యాగరాజ వినుత చరిత ! ॥స॥

ప. సా స | పా మ || ప ని ద | ని సా || సా ని | సా ప || ద ప మ | గ రి స ||
స ర్వ | లో క || ద యా - | ని ధే || సా ర్వ | భౌ మ || దా - శ | ర ధే - ||

రి గ | మా ప || మ గ రి | రి సా || సా ని | సా ప || ద ప మ | గ రి స ||
స ర్వ | లో క || ద యా - | ని ధే || సా ర్వ | భౌ మ || దా - శ | ర ధే - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'పాపతిమిర విభాకరుండును, పరమ కపాలియగు శివునిచే నుతింపబడు నామముగల వాడును, భవమను జలధిని దాటుటకు నావ వంటి వాడును, శతముఖుడగు ఇంద్రునిచే వినుతింపబడు వాడును నగు శ్రీరామ చంద్రుని వాతాత్మజ సులభుని భజింపవే మనసా ?' అని త్యాగరాజ స్వామి తన మనస్సునకు చెప్పుకొను చున్నారు.

ఇది అన్నమాచార్యులవారు చెప్పిన ద్విధాతుకమను సంకీర్తనల కోవకు చెందినది. ఇట్టివి రామదాసులవారు, నారాయణ తీర్థులు, మొదలగు వాగ్గేయకారు లెందరో ఎన్నియో రచనలు చెప్పియున్నారు. నేడు భజన కూటముల యందు అక్కడక్కడ వినబడుట తప్ప యిట్టివి సంగీత సభలయందు మనకు వినవచ్చుటలేదు ఇదియు దివ్యనామ సంకీర్తనలలోనొకటియే!

హుసేని — ఆది

| | | |
|---|---|---|
| ప. | భజ రామం సతతం మానస ! | ॥భ॥ |
